

www.andhrajyothy.com
విజయవాడ సిటీ
ఆంధ్రజ్యోతి
సంపుటి: 59
సంచిక: 265
వెల: రూ. 6.50



బుధవారం | 9-1-2019 | పేజీలు: 20 + 20

శ్రీవిళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: తదియ మ. 2.39 తదుపరి చవితి; నక్షత్రం: ధనిష్ఠ రా. 2.50 తదుపరి శతభిషం; వర్జ్యం: లేదు; దుర్ముహూర్తం: మ. 12.01-12.45; అమృతఘడియలు: మ. 3.04-4.52; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.54; సూర్యాస్తమయం: 5.52

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



● **చరిత్రాత్మక సన్నివేశం: మోదీ**

'సబ్‌కా సాథ్... సబ్‌కా వికాస్' సిద్ధాంతానికి మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం. కులం, జాతితో సంబంధం లేకుండా ప్రతీ పేద వ్యక్తికీ గౌరవంగా జీవితం గడిపే అవకాశం కల్పించడం, వారు సాధ్యమైనన్ని అవకాశాలు అందుకొనే విధంగా మార్గం సుగమం చేయడమే లక్ష్యంగా అకుంఠిత దీక్షతో పని చేస్తున్నాం.

లోక్‌సభలో 124వ రాజ్యాంగ సవరణ బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీల ఎంపీలకూ నా కృతజ్ఞతలు. ఈ బిల్లుకు లోక్‌సభ ఆమోదం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఘట్టం. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభావవంతమైన చర్యలకు నేడు లోక్‌సభ శ్రీకారం చుట్టింది.

-ప్రధాని మోదీ





రాజ్యాంగానికి ఇది 124వ సవరణ

15,16 అధికరణాలకు మరో క్లాజును జోడించారు

కొత్త కోటా

ఆర్థిక బలహీన వర్గాలకు 10% రిజర్వేషన్



సమగ్ర కథనాలు 16,17లో..

రాజ్యాంగానికి సవరణ

బిల్లుకు లోక్‌సభ ఆమోదం

323 ఓట్లతో భారీ మద్దతు

వ్యతిరేకించిన అన్నాడీఎంకే, మజ్లిస్.. టీఆర్ఎస్ సహా మిగతా అన్ని పక్షాల మద్దతు

నాలుగున్నర గంటల అర్థవంతమైన చర్చ.. సభలోనే ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ

బిల్లుపై మాట్లాడని ఇద్దరు.. నేడు రాజ్యసభ ముందుకు బిల్లు.. ఆమోదం లాంఛనమే

న్యూఢిల్లీ, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు! ఇప్పటి వరకూ రిజర్వేషన్ల పరిధిలోకి రాని వర్గాలకు కొత్త కోటా! కులాలు, మతాలకతీతంగా రిజర్వేషన్లకు పార్టీలకతీతంగా మద్దతు! దాదాపు నాలుగున్నర గంటలపాటు అర్థవంతమైన చర్చ! అన్నాడీఎంకే, మజ్లిస్ మినహా పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి ముక్తకంఠంతో ఓకే! చరిత్రాత్మక బిల్లుకు చరిత్రాత్మక ఆమోదం! లోక్‌సభలో మంగళవారం ఆవిష్కృతమైన అపూర్వ దృశ్యమిది. ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు 10 శాతం రిజర్వేషన్లు కల్పించే ద కాన్‌స్టిట్యూషన్ బిల్ (124వ రాజ్యాంగ సవరణ) 2019కు లోక్‌సభ ముక్తకంఠంతో ఆమోదం తెలిపింది. మూడింట రెండు వంతులకుపైగా సభ్యులు అనుకూలంగా ఓటేశారు. సాధారణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టే కీలక బిల్లులకు ప్రతిపక్షాలు అడ్డు తగులుతూ ఉంటాయి. దానిని జేపీసీకి పంపాలని, సెలెక్ట్ కమిటీకి నివేదించాలని డిమాండ్ చేస్తూ ఉంటాయి. కానీ, ఈడబ్ల్యూఎస్ బిల్లు విషయంలో అందుకు భిన్నమైన వాతావరణం

మిగతా 16వ పేజీలో...

ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ రిజర్వేషన్

10 శాతం ఈడబ్ల్యూఎస్‌లకు ఇవ్వాలి


124వ సవరణ బిల్లులో కేంద్రం ప్రతిపాదన

అమలుకు అదనంగా 10 లక్షల సీట్లు!

విధివిధానాలు ఖరారు చేస్తున్న హెచ్చార్డీ

ప్రైవేటులో రిజర్వేషన్లు కుదరనే కుదరవు

2005లోనే రాజ్యాంగ ధర్మాసనం తీర్పు



సమానత్వ సాధనకే

50 శాతం పరిమితిని ఈ బిల్లు ఉల్లంఘించదు

కులం ఆధారిత రిజర్వేషన్లకే సుప్రీం పరిమితి

సమాన హోదాపై రాజ్యాంగ సభలోనూ చర్చ

రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అక్కర్లేదు: జైట్లీ

"ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్ బిల్లు సుప్రీం కోర్టు నిర్దేశించిన 50% కోటా పరిమితిని ఉల్లంఘించదు. ఎందుకంటే, ఆర్టికల్ 16 (4)లో పేర్కొన్న కులం ఆధారిత రిజర్వేషన్లకే ఆ పరిమితి."-ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

ఈడబ్ల్యూఎస్ కోటా ఓకే!

మరి... మా ప్రతిపాదనల మాటేమిటి?

కాపు, వాల్మీకి, రజకుల బిల్లులూ ఆమోదించాలి: బాబు

పన్నుల వరాలు!



ఆదాయ పన్ను నుంచి ఊరట

80-సి సేవింగ్స్ పరిమితి పెంపు!

మధ్యతరగతికి మరిన్ని తాయిలాలు

పెన్షనర్లకూ మినహాయింపులు?

గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గింపు

మోదీ అమ్ముల పొదిలో అస్త్రాలు

న్యూఢిల్లీ, జనవరి 8: ఆర్థిక బలహీన వర్గాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించి మాస్టర్ స్ట్రోక్ కొట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వం రాబోయే రోజుల్లో మధ్య తరగతికి మరిన్ని తాయిలాలు అందించే దిశగా ఆలోచన చేస్తోంది. ఉన్నతస్థాయి వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మరో మూడు వారాల్లో ప్రవేశపెట్టబోయే తాత్కాలిక బడ్జెట్‌లో ఈ వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ రాయితీలు ప్రకటించే అవకాశం ఉంది. ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 80-సి కింద సేవింగ్స్ పన్ను పరిమితిని పెంచే అవకాశం ఉంది. ఇంతవరకూ లక్షా 50వేల రూపాయలను పన్ను ఆదాయం నుంచి నేరుగా మినహాయించుకోవచ్చు. సేవింగ్స్ పరిమితి పెంపుతోపాటు పింఛనుదారులకు వరాలు, గృహరుణాల వడ్డీ రేట్ల తగ్గింపు మొదలైన వాటిపై కూడా ఆర్థికశాఖ కసరత్తు చేస్తోంది. బీజేపీ సంప్రదాయక

మిగతా 16వ పేజీలో...

ఆదేశిక సూత్రాల మేరకే!

స్థోమత లేక ఉన్నత విద్యకు దూరం

ప్రభుత్వోద్యోగాలూ అందట్లేదు: కేంద్రం

అందరూ అర్హులే?

ఐదెకరాలలోపు భూమి ఉన్నవారు 86 శాతం

99% కుటుంబాల ఆదాయం 8 లక్షల లోపే

గ్రామాల్లో అందరూ ఆదాయపరిమితిలోపే

చివరిదాకా రహస్యం!

కేబినెట్లోకి వచ్చేవరకు మంత్రులకే తెలియదు

యూపీఏ కాలం నాటి నివేదికే ప్రాతిపదిక

ఉద్యోగులకు సెలవుల పండగ

7

17, 18ల్లో స్పెషల్ క్యాజువల్

12-20 వరకూ ఇక వరుసే

ఐకానిక్ బ్రిడ్జ్‌కు 12న శంకుస్థాపన!

8

పరిశ్రమకు ప్రకాశం

నేడు రామాయపట్నం పోర్టు, పేపర్ మిల్స్‌కు శంకుస్థాపన

వెనుకబడిన జిల్లాలో కొత్త వెలుగులు

రూ.24 వేల కోట్లతో ఆంధ్రా పేపర్ ఎక్స్‌లెన్స్

ఇండోనేషియా కంపెనీ ఏపీపీ మిల్స్ స్థాపన

దేశానికి వచ్చిన అతిపెద్ద ఎఫ్‌డీఐ ఇదే

ఐటీసీ పేపర్ మిల్స్‌కంటే పది రెట్లు పెద్దది

ఎట్టకేలకు రామాయపట్నం రేవుకు శ్రీకారం

తొలి విడతలో రూ.4,240 కోట్ల పెట్టుబడి



సీఎం చంద్రబాబు ఆవిష్కరించనున్న పోర్టు పైలాన్

ఒంగోలు/అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): పేరుకు కోస్తా జిల్లా అయినప్పటికీ... వెనుకబాటు, వర్షాభావ పరిస్థితుల్లో రాయలసీమతో పోటీపడే ప్రకాశం జిల్లాకు పారిశ్రామిక కళవస్తోంది. అటు భారీ కాగితపు పరిశ్రమ, ఇటు రామాయపట్నం పోర్టుకు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. ఇండోనేషియాకు

మిగతా 7వ పేజీలో...

కర్నూలు జిల్లా కోసిగిలో జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా మిద్దెలపై బారులు తీరిన ప్రజలకు సీఎం చంద్రబాబు అభివాదం



జగనే.. అవినీతి చక్రవర్తి

ఆయనకు అంతటా అదే కనిపిస్తుంది.. బడ్జెటే 6 లక్షల కోట్లు లేదు

పాత ధరలకే పోలవరం పనులు.. ఇక... అవినీతి ఉన్నదెక్కడ?

జగన్‌కు తెలిసింది కోడికత్తి, సీబీఐ కత్తి.. ఆ ముగ్గురివి నాటకాలు

కర్నూలు ఎయిర్‌పోర్టు, సోలార్ పవర్ ప్లాంటు ప్రారంభం

మరింత అభివృద్ధికి మళ్లీ గెలిపించండి.. జన్మభూమిలో సీఎం

కర్నూలు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రను అస్థిరపరిచేందుకు ప్రధాని మోదీ, విపక్ష నేత జగన్, పొరుగు రాష్ట్ర సీఎం కేసీఆర్ నాటకాలు ఆడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. "వాళ్లంతా

మిగతా 15వ పేజీలో...



సీబీఐ బాస్‌గా మళ్లీ అలోక్

కేంద్రానికి ఎదురుదెబ్బ

సెలవులో పంపడాన్ని తప్పుబట్టిన సుప్రీం

ఆ అధికారం 'ఎంపిక కమిటీ'కే ఉంది

కమిటీయే తదుపరి నిర్ణయం తీసుకోవాలి

అప్పటిదాకా అలోక్ అధికారాలకు కత్తెర

సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు



న్యూఢిల్లీ, జనవరి 8: సీబీఐలో అర్ధరాత్రి ప్రక్షాళనపై కేంద్రానికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మను సెలవులో పంపడం చెల్లదని కోర్టు స్పష్టం చేసింది. దీనిపై కేంద్రం, సీవీసీ జారీ చేసిన ఆదేశాలను కొట్టివేసింది. అలోక్ వర్మను వెంటనే డైరెక్టర్ పదవిలో కూర్చోబెట్టాలని కేంద్రాన్ని ఆదేశించింది. అదే సమయంలో, అలోక్ వర్మ అధికారాలకూ కత్తెర వేసింది. ఆయన పునర్నియామకంపై తదుపరి నిర్ణయాన్ని సీబీఐ డైరెక్టర్‌ను ఎంపిక చేసే ఉన్నతస్థాయి కమిటీకే వదిలేసింది. ఈ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, విపక్ష నేత సభ్యులుగా ఉంటారు. సెలెక్షన్ కమిటీ తేల్చేదాకా అలోక్ వర్మ ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. డైరెక్టర్ అలోక్ వర్మ, స్పెషల్ డైరెక్టర్ రాకేశ్ అస్థానా మధ్య విభేదాలు, పరస్పర కేసుల నేపథ్యంలో సీవీసీ సిఫారసుల మేరకు గత ఏడాది అక్టోబరు 28 అర్ధరాత్రి సమయంలో కేంద్రం ఇద్దరినీ సెలవులో పంపింది. తెలుగు ఐపీఎస్ అధికారి ఎం.నాగేశ్వరరావును

మిగతా 5వ పేజీలో...

పార్ట్‌టైమ్ వీఆర్‌వోలకు

సంక్రాంతి బొనాంజా

15 వేలకు పెరిగిన వేతనం

తక్షణమే అమలయ్యేలా రెవెన్యూశాఖ ఉత్తర్వులు

7



70 ఏళ్లు నిండితే 10% అదనపు పెన్షన్

రిటైర్డ్ ఉద్యోగుల పట్ల సీఎం ఉదారత: బొప్పరాజు

అప్పు చేసి

రుణమాఫీ!

21-25 తేదీల్లో బ్యాంకర్లతో చర్చలు

నెలాఖరులోగా నిధుల విడుదల

ఫిబ్రవరి 20లోగా జమ ప్రక్రియ పూర్తి

రాష్ట్ర ఆర్థిక శాఖ కసరత్తు

2



విద్యుత్ చార్జీలు

పెంచం

వినియోగదారులకు సర్కారు భారీ ఊరట

భారం అయినా భరించాలని నిర్ణయం

గతేడాదీ లోటును భర్తీ చేసిన ప్రభుత్వం

ఈఆర్‌సీ సమావేశంలో కీలక ప్రకటన



Paramjyothi
పరంజ్యోతి

గోదాదేవి.. భక్తి పారవశ్యం



నీలాతుంగ స్తనగిరి తటీ సుప్త ముద్బోధ్య కృష్ణం
పారార్థం స్వం శృతిశతశిరస్సిద్ధం అధ్యాపయంతీ
స్వోచ్ఛిష్టాయాం స్రజినిగళితం యా బలాత్కృత్యభుంక్తే
గోదా తస్యై నమ ఇదమిదం భూయయేవాస్తుభూయః
స్వోచ్ఛిష్టమాలికా బంధ గంధ బందుర జిష్ణవే
విష్ణుచిత్త తనూజాయై గోదాయై నిత్యమంగళం

భక్తుడికి భగవంతుడిపై సర్వాధికారాలూ ఉంటాయని ప్రపంచానికి తెలిపిన తన్మయి, ఆండాళ్ గోదాదేవి. తులసి వనంలో జన్మించి, భట్టనాథ ఆళ్వార్‌కి పెంపుడు బిడ్డయై వటపత్రశాయి భక్తురాలై.. స్వామితో అనన్య సంబంధం పెంచుకొని, తాను ధరించిన పూదండనే తనకి ప్రియమైన దని ఆ దేవుడితోనే అనిపించుకొన్న మహాభక్తురాలు. ఆ స్వామిని పొందడానికి, అలనాటి గోపికల కాత్యాయినీ వ్రతం లాగా, తానూ ప్రధాన గోపికగా ఊహించుకొని, తన స్నేహితురాండ్లని గోపికలుగా తీర్చిదిద్ది, అనన్య భక్తురాలిగా కీర్తింపబడి భక్తులందరూ చూచుచుండగా, శ్రీరంగనాథుడి ఆకాంక్షల మేరకు, జ్యోతిలా మారి ఆయన్ను చేరిన భక్త శిరోమణి. ఆమె 30 పాశురములు/పాటలు రాసి, పాడి మన కోరికలు తీరడానికి తిరుప్పావై పేరిట భక్తులకు ధారపోసింది. ప్రస్తుతం కొనసాగుతున్న ధనుర్మాసం.. భక్తపారవశ్యంతో కూడుకున్న పండుగ. గోదాదేవి స్వామి వ్రతం చేసి, నారాయణుని పలువిధాల కీర్తించి కృష్ణమందిరం చేరి, కృష్ణ కుటుంబాన్ని లేపి తాము వచ్చిన కార్యం గురించి విన్నవించుకుంటుంది. తమని ఎలా కటాక్షించాలో కూడా తానే భక్త వివశయై సూచిస్తుంది. సింహం గుహ నుండి వచ్చిన విధంగా కృష్ణుడు వచ్చి సభలోకి తమని ఆహ్వానించాలనీ, తమ గురించి స్వయంగా అడిగి తెలుసుకోవాలని.. అప్పుడు తమ కోరికలేమిటో వివరంగా విన్నవించుకోవాలనీ కృష్ణుడికి, ద్వారపాలకుల ద్వారా తెలియపరుస్తుంది. ఆమె సూచించిన మేరకే కృష్ణుడు కొలువు తీరి కుశల ప్రశ్నలు వేసి 'మీ కోరికలేమిట'ని అని అడుగుతాడు. దానికి గోదాదేవి.. 'కల్యాణ గోవిందా! మీరు ఈ ఆడపిల్లలందరికి సన్మానం చేయాలి. చేతి ఆభరణాలు గాజులు కంకణాలు, భుజకీర్తులు కర్ణాభరణాలైన చెవిదిద్దులు, పాదా భరణాలు, మాకు సరిపడే సరిపోయే దుస్తులు ఇవ్వాలి. అవి మాకు నచ్చునట్లుగా మీరే సవరించాలి. మాకు భజించడానికి సంగీత పరికరాలు కావాలి. ఆ తరువాత పాలల్లో మునిగిన అన్నం తింటుంటే నోటి నుండి కారి మోచేతుల మీదుగా ప్రవహించేట్టుగా నెయ్యి ఉండాలి. ఇంతేకాదు గోవులను కాచే గోవిందా! నీవు మాలో ఒకడిగా ఉంటూ భుజించాలి. నీకు, మాకు ఉన్న సంబంధం విడదీయరానిది. మనం అంతా గొల్లవారమే తెంపినా తెగని సంబంధం. మేము అజ్ఞానులమని విదిలించుకోవద్దు. నీ మీద ప్రేమతో చనువుగా ఉన్నందుకు కోపగించుకోవద్దు. నీ పాదాలని మేము తనివితీరా స్పృశించే విధంగా కడిగే విధంగా మీరు సహకరించాలి" అంటూ గోదాదేవి భగవత్ సాన్నిధ్యాన్ని, అనుభవించి అకారత్రయములైన జ్ఞానభక్త ప్రపత్తులను అనన్యగతిత్వమును, అనన్య శరణత్వమును, అనన్య భోగ్యత్వమును అదేవిధముగా పరమాత్ముడి భక్తవశంకరత్వాన్ని అశేష జనానికి ప్రసారం చేసింది.

-వేదాంతం జగన్నాథాచార్య, 9885950072

లోకం తీరు



అప్పుచేసి రుణమాఫీ!

- 21-25 తేదీల్లో బ్యాంకర్లతో చర్చలు
- నెలాఖరులోగా నిధులు.. వెంటనే రైతు ఖాతాల్లో
- ఫిబ్రవరి 20లోగా పూర్తి .. ఆర్థిక శాఖ కసరత్తు

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ లోటు ఉన్నా.. ఆడినమాట తప్పకూడదన్న ఉద్దేశంతో రైతు రుణ మాఫీని పూర్తి చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఒక్కో రైతుకు రూ.లక్షన్నర మాఫీ చేస్తామని 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు వాగ్దానం చేశారు. ఆ ప్రకారం లక్షన్నరలో మొదట రూ.50 వేలు ఏకమొత్తంగా మాఫీ చేసింది. ఆర్థిక పరిమితుల దృష్ట్యా మిగతా మొత్తాన్ని 5 విడతలుగా ఇవ్వాలని నిర్ణయించింది. 58.29 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు 3 విడతల్లో 10% వడ్డీతో కలిపి రూ.15,147 కోట్లను జమచేసింది. చివరి విడతల సొమ్మును ఒకేసారి ఇచ్చేస్తామని సీఎం ప్రకటించారు. ఇందుకు రూ.8,100 కోట్లు అవసరం. దాదాపు 36 లక్షల మంది రైతులకు మాఫీ అమలు చేయాలి. అప్పుతెచ్చి రుణ మాఫీ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈనెల 21 నుంచి 25 వరకు ఆర్థిక శాఖ అధికారులు పలు బ్యాంకులతో చర్చించనున్నారు. ఆర్థిక శాఖ గ్యారెంటీగా ఉండి బ్యాంకుల నుంచి కొంత మొత్తాన్ని రుణం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. బ్యాంకులు రుణమిచ్చాక ఆ నిధులను రైతు సాధికార సంస్థ ద్వారా రైతుల ఖాతాల్లో జమచేస్తారని అధికార వర్గాలు తెలిపాయి. రుణ మాఫీ కోసం గతేడాది రైతుసాధికార సంస్థ ప్రభుత్వ గ్యారెంటీతో ఒక జాతీయ బ్యాంకు నుంచి రూ.2 వేల కోట్లు అప్పు తీసుకుంది. ఈసారి ప్రభుత్వ గ్యారెంటీతో ఆర్థిక శాఖే రుణం తీసుకోవాలని భావిస్తోంది. బ్యాంకులతో సంప్రదింపులు పూర్తయ్యాక.. జనవరి చివరి వారంలో బ్యాంకులు నిధులు విడుదల చేస్తే తర్వాత రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేయనున్నారు. రుణమాఫీ ప్రక్రియను ఫిబ్రవరి 20లోగా పూర్తిచేయాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. వాస్తవంగా గత డిసెంబరులోపే ఈ ప్రక్రియను ముగించాలని భావించినా, ఆర్థిక సమస్యల కారణంగా కొంత జాప్యం జరిగిందని అధికారులు చెబుతున్నారు.

సమ్మెకే 'ఆశా' మొగ్గు!

- మంత్రితో చర్చించాక తుది నిర్ణయం
- 250 కోట్ల విడుదలపై సందేహం
- 50% అడ్వాన్స్‌పై జీవోకు డిమాండ్
- అత్యవసర సేవలు కొనసాగింపు

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్(ఆశా) సమ్మెను కొనసాగించాలని నిర్ణయించింది. మంగళవారం విజయవాడలో సమావేశమైన ఆశా ప్రతినిధులు సమ్మెపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటివరకు ట్రస్ట్ విడుదల చేసిన నిధులు, ఆశా డిమాండ్లపై ప్రభుత్వం స్పందించిన తీరుపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు రూ.250 కోట్లపైన ఆస్పత్రులకు బిల్లులు విడుదల చేసినట్లు ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. కానీ, నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఉన్న పెండింగ్ బిల్లుల్లో 10% మాత్రమే ఖాతాల్లోకి వచ్చినట్లు ప్రతినిధులు చెప్పారు. మరోవైపు క్లెయిమ్స్‌కు సంబంధించిన 50% బిల్లులు ముందే ఇస్తామని ట్రస్ట్ ప్రకటించింది. కానీ, దీనిపై జీవో విడుదల లేదా.. లిఖితపూర్వక హామీ ఇవ్వాలని ఆశా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మె విరమణతోఉపయోగం లేదని ప్రతినిధులు వాదించారు. మరోవైపు మూడు రోజుల తర్వాత చర్చలకు రావాలని మంత్రి ఫరూక్ వారిని ఆహ్వానించారు. దీంతో మంత్రితో చర్చల అనంతరం తుది నిర్ణయం తీసుకోవాలని ఆశా రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. ప్రస్తుతానికి ఎమర్జెన్సీ, డయాలసిస్, కీమోథెరపి సేవలను కొనసాగించాలని నిర్ణయించారు.

250 కోట్లపై వివాదం!

తమ బకాయిల విషయంపై ఆశా సభ్యులు.. ఎన్టీఆర్ ట్రస్ట్ అధికారులతో ఫోన్‌లో సంప్రదించారు. ట్రస్ట్ ఇప్పటివరకు రూ.250 కోట్లు విడుదల చేసినట్లు చెబుతున్నా.. తమ ఖాతాల్లోకి రాలేదని ఆశా ప్రతినిధులు వివరించారు. దీనిపై స్పందించిన ట్రస్ట్ అధికారులు కావాలంటే నిధులు విడుదల చేసిన వివరాలను ఆశాకు అందిస్తామన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచం

- ఈఆర్‌సీ సమావేశంలో కీలక ప్రకటన
- ఎన్నికలకు సంబంధం లేదు: ఈఆర్‌సీ



అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ చార్జీల పెంపు ఉండబోదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రభుత్వంపై భారమే అయినప్పటికీ వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. గతేడాదీ చార్జీలు పెంచలేదని గుర్తుచేసింది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణీ వ్యాపారంపై మంగళవారం విజయవాడలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) ఛైర్మన్ భవానీ ప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ సభలో ప్రభు త్వం తరపున ఇంధన సలహాదారు కే రంగనాథం పాల్గొని.. ఈ ప్రకటన చేశారు. అనంతరం ఏపీఎస్‌పీడీసీఎల్ ఎండీ ఎంఎం నాయక్ కూడా అదే విషయాన్ని ఉద్ఘాటించారు. అనంతరం ఛైర్మన్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికలకు విద్యుత్ సంస్థలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గతేడాది రూ.6వేల కోట్ల లోటు ఏర్పడిందని, దాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడంతో చార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. ఈ ఏడాది సుమారు రూ.8,963కోట్ల లోటు ఉందని, ఆ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఆ లోటును ప్రభుత్వమే భరిస్తామంటే ఎవరిపైనా భారం పడదన్నారు. ఏ ప్రైవేటు ఆస్తిలో అయినా విద్యుత్ పనులు చేపడితే ఆ యజమానికి పరిహారం దక్కాలని, ఈ విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా చెప్పాలని విద్యుత్ ఉద్యోగులకు భవానీ ప్రసాద్ సూచించారు.

లెక్కల్లో ఎక్కువ తక్కువలు లేవు..

విద్యుత్‌లో వృథాను 9.7శాతానికి తగ్గించగలిగామని ఇంధన సలహాదారు రంగనాథం తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 1.64 కోట్ల విద్యుత్ కనెక్షన్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ప్రభు త్వ లక్ష్యమని చెప్పారు. ప్రజాభిప్రాయసేకరణలో వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సలహాలను పరిశీలిస్తామని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎండీ ఎం.ఎం.నాయక్ తెలిపారు. కాగా.. ఓవైపు రాష్ట్రాన్ని మిగులు విద్యుత్‌గా మార్చామని చెబుతూనే, పక్క రాష్ట్రాల నుంచి కొనాల్సిన అవసరం ఏమొచ్చిందని వివిధ సంఘాలు, సంస్థల ప్రతినిధులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత పీపీఏలను సమీక్షించాలని, అనుమతి లేని పీపీఏలను రద్దుచేయాలని కోరారు. మిగులు విద్యుత్ ఉన్నా రైతులకు ఉచిత విద్యుత్ ఎందుకివ్వడం లేదని అడిగారు.

చేయాల్సినంత చేయలేదేమో..

- త్వరలో పదవీ విరమణపై భవానీ ప్రసాద్

మరో ఏడెనిమిది నెలల్లో తన పదవీకాలం ముగియబోతోందని, మరోసారి ధరల ప్రజాభిప్రాయ సేకరణలో కలిసే అవకాశం ఉండకపోవచ్చని వినియోగదారులు, వివిధ సంస్థల ప్రతినిధులనుద్దేశించి ఈఆర్‌సీ ఛైర్మన్ భవానీ ప్రసాద్ అన్నారు. కానీ గత నాలుగున్నరేళ్లలో తాను చేయగలిగినంత చేయలేకపోయానేమోనని, స్వతంత్రంగా ఉండలేదేమోనని అనిపించిందన్నారు. కాగా, భవానీప్రసాద్ ఈ సమావేశంలో ఓ రైతును ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'మీకు తెలిసినన్ని చట్టాలు నాకు తెలిసుంటే ఇంకా మంచి జడ్జిని అయ్యేవాడ్ని' అని వ్యాఖ్యానించారు. అసలు ఏం జరిగిందంటే.. ఈఆర్‌సీ భేటీకి ఓ రైతు హాజరయ్యారు. విద్యుత్ చట్టాలు తెలియకపోవడంతో రైతులు ఎలా నష్టపోతున్నారో ఆయన వివరించారు. ఈ సమస్యపై తాను చేస్తున్న పోరాటాలను వెల్లడించారు. ఈ క్రమంలో నాలుగైదు చట్టాలను ఆ రైతు ఆంగ్లంలో టకటకా చదివి వినిపించగా, భవానీ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు.

చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఏలూరు	13.0	33.0
హైదరాబాద్	13.9	29.2
కడప	14.0	33.0
గుంటూరు	14.1	30.2
విశాఖపట్నం	15.0	29.8
విజయవాడ	16.6	29.7

కొనసాగుతున్న చలి

విశాఖపట్నం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోంది. మధ్యభారతంలో వాతావరణం ప్రభావంతో తెలంగాణ, కోస్తా, రాయలసీమల్లో చలి గాలులు వీస్తున్నాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. మంగళవారం విశాఖ ఏజెన్సీలోని చింతపల్లిలో 5.5, పాడేరులో 9, అరకులోయలో 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు రోజులు చలి ప్రభావం కొనసాగుతుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు.

మళ్లీ మోదీనే ప్రధాని



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ సునాయాసంగా విజయం సాధిస్తుంది. మోదీ మరోసారి ప్రధాని అవుతారు. మోదీ రెండోసారి ప్రధాని అవుతారనే గట్టి నమ్మకం ఉంది. కానీ ప్రజలే న్యాయనిర్ణేతలు. ఏ నిర్ణయమైనా వాళ్లే తీసుకుంటారు

- బిహార్ సీఎం నితీశ్ కుమార్


పాలకమండలి నిర్ణయాలను వివరిస్తున్న టీటీడీ చైర్మన్, ఈవో

31న శ్రీవారి ఆలయానికి భూకర్షణ

- అమరావతిలో ఆగమోక్తంగా చేపట్టనున్న టీటీడీ
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- ఫిబ్రవరి 10 నుంచి నిర్మాణ పనులు
- అర్చకుల పదవీ విరమణపై అప్పీలు
- టీటీడీ పాలకమండలి నిర్ణయం

తిరుమల, జనవరి 8(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఈనెల 31న భూకర్షణ (భూమి శుద్ధి) కార్యక్రమాన్ని ఆగమోక్తంగా నిర్వహించనున్నట్లు టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడించారు. మంగళవారం అన్నమయ్య భవనంలో జరిగిన పాలకమండలి సమావేశ నిర్ణయాలను వారు మీడియాకు వివరించారు. అమరావతిలో భూకర్షణ నిర్వహించేందుకు ఆ రోజు ఉదయం 9.10-9.40 గంటల మధ్య శుభముహూర్తాన్ని ఆగమ సలహాదారులు ఖరారు చేశారన్నారు. ఈ వైదిక క్రతువుకు సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 10న భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి కేటాయించిన మొత్తం రూ.142 కోట్లలో రూ.130 కోట్ల విలువైన పనులు త్వరలో మొదలవుతాయని, మిగతా రూ.12 కోట్ల పనులకు టెండర్లు ఆహ్వానిస్తామని చెప్పారు. అర్చకుల పదవీ విరమణ విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై న్యాయనిపుణుల సలహాలు తీసుకుని అప్పీల్ చేయాలని బోర్డు తీర్మానించిందన్నారు.

పాలకమండలి నిర్ణయాలు...

- అమరావతిలో శ్రీవారి ఆలయ మహారాజగోపురం, వాహన, రథ మండపాలు, పుష్కరిణి నిర్మాణానికి రూ.27.29 కోట్లతో టెండర్లు ఖరారు.
- అలిపిరి వద్ద నిర్మించనున్న వసతి భవన సముదాయం మొదటి బ్లాకులోని 384 గదులకు రూ.67.29 కోట్లతో టెండర్ల ఖరారు.
- తిరుమలలో రెండో దశలో 1,050 సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.15.79 కోట్ల నిధులు మంజూరు.
- సర్వదర్శనం క్యూ కాంప్లెక్స్ నుంచి ఆళ్వార్‌ట్యాంకు రెస్ట్‌హౌస్ గేటు వరకు రూ.17.21 కోట్లతో అధునాతన క్యూలైను నిర్మాణానికి టెండర్ల ఖరారు.
- టీటీడీ అర్చకులు అనంతశయన దీక్షితులను రెండేళ్ల కాలపరిమితితో ఆగమ సలహాదారుగా నియమించేందుకు ఆమోదం.
- తిరుచానూరు అమ్మవారి ఆలయం సమీపంలో నిర్మిస్తున్న వసతి భవన సముదాయంలో నాన్‌ఏసీ గదికి అద్దె రూ.600, ఏసీ గదికి రూ.1,200గా నిర్ణయం.
- పలమనేరులోని గోశాలలో దేశవాళీ గోవుల సంరక్షణ, గో పర్యాటకాభివృద్ధి, పాడిరైతులకు శిక్షణ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు, ఇతర అభివృద్ధి పనులకు రూ.40.77 కోట్లు మంజూరు.
- విజయనగరం జిల్లా పార్వతీపురంలో 2.9కోట్లు, శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో 2.86కోట్లు, తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలో 2.99 కోట్లతో శ్రీ వేంకటేశ్వర దివ్యక్షేత్రాల నిర్మాణానికి టెండర్లకు ఆమోదం.

'జుమ్మా'కు కువెంపు పురస్కారం

విజయవాడ కల్చరల్, జనవరి 8: ప్రముఖ కథకుడు వేంపల్లె షరీఫ్ రచించిన కథల పుస్తకం 'జుమ్మా'కు వరుసగా రెండోసారి కన్నడ పురస్కారం లభించింది. కన్నడంలో అనువాదమైన ఉత్తమ కథల పుస్తకంగా 'జుమ్మా'ను ప్రతిష్ఠాత్మక కువెంపు భాషా భారతి ప్రాధికార సంస్థ ఎంపిక చేసింది. రాయలసీమ గ్రామీణ ముస్లిం జీవితాలను నేపథ్యంలో ఈ కథలను షరీఫ్ రాశారు. కర్ణాటకలోని హోస్పేటకు చెందిన ప్రముఖ అనువాదకుడు సృజన్ ఈ కథలను 2017లో అనువాదం చేశారు. పురస్కారం కింద రూ.25 వేలను త్వరలో బెంగళూరులో జరగనున్న కార్యక్రమంలో ప్రదానం చేస్తారు.

జన్మభూమి నివేదికలతో వచ్చే ఐదేళ్ల ప్రణాళిక

మంగళగిరి, జనవరి 8: జన్మభూమిలో సేకరించిన వివరాల మేరకు వచ్చే ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఓ విజన్ డాక్యుమెంటరీని ఈ నెల 11న విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠా చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 16వేల గ్రామాల్లో జన్మభూమి సభలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ సభలలో గ్రామాలవారీ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గత నాలుగన్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి గురించి విస్తృతంగా చర్చిస్తున్నామన్నారు.

జనరంజకంగా శిల్పారామాలు!

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రలో శిల్పారామాలను అభివృద్ధి చేసి జనరంజకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ శిల్పారామం, ఆర్ట్స్, క్రాఫ్ట్స్, కల్చరల్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరును మంగళవారం సచివాలయంలో ఆయన ఆవిష్కరించారు.

ఫిబ్రవరి 19న మాదిగల విశ్వరూప మహాసభ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 8: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వచ్చే నెల 19న అమరావతిలో మాదిగల మరో విశ్వరూప మహాసభ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వరరావు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రవర్ణాల్లో పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

విద్యార్థినికి వేధింపులు.. ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 8: కడప జిల్లా రైల్వేకోడూరు మండలం వీపీఆర్ కండ్రికలో విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు దారితప్పాడు. తొమ్మిదో తరగతి విద్యార్థినిని లైంగిక వేధింపులకు గురిచేస్తుండటం తో బాలిక బంధువులు అతడిని చితకబాదారు. గ్రామస్తుల కథనం మేరకు.. వీపీఆర్ కండ్రిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు జనార్దన రాజు(50) అదే పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థినికి అసభ్యంగా వాట్సాప్ మెస్సేజ్‌లు పెట్టాడు. ఈ విషయం తెలిసి బాలిక బంధువులు మంగళవారం పాఠశాలకు వెళ్లి జనార్దనరాజును చితకబాదారు.

సీఐడీ కస్టడీకి నౌహీరా షేక్

చిత్తూరు లీగల్, జనవరి 8: హీరా గోల్డ్ కంపెనీల సీఈవో నౌహీరా షేక్‌ను సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ చిత్తూరు జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నౌహీరాతోపాటు ఆమె పీఏ మౌళి థామస్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బీజు థామస్‌లను మూడురోజులపాటు కస్టడీకి అప్పగిస్తూ జిల్లా న్యాయమూర్తి ఏవీ రవీంద్రబాబు మంగళవారం ఆదేశాలిచ్చా రు. తిరిగి వీరిని ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4గంటలకు కోర్టులో హాజరుపర్చాలని స్పష్టం చేశారు. ముంబై జైలులో ఉన్న నౌహీరా షేక్‌ను ఈ మధ్యే పీటీ వారెంట్‌పై తీసుకొచ్చి చిత్తూరు కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ఆమెకు ఈ నెల 10వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. ఆ తర్వాత మౌళి థామస్, బీజు థామస్‌లను అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురి నుంచి మరింత సమాచారం తెలుసుకోవాల్సి ఉందని, వారిని కస్టడీకి అప్పగించాలని సీఐడీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం జిల్లాకోర్టులో వాదనలు జరిగాయి. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ ముగ్గురినీ బుధవారం ఉదయం చిత్తూరు సబ్‌జైలు నుంచి సీఐడీ అధికారులు కస్టడీలోకి తీసుకోనున్నారు.

వైఎస్ జగన్

అవినీతికి అంబాసిడర్

చంద్రబాబు గురించి ఆయన మాట్లాడటం విడ్డూరం

- మానసిక వ్యాధితో బాధపడుతున్న విపక్ష నేత
- పాదయాత్రతో సాధించిందేంటి?: మంత్రులు ఫైర్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంటా

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్): వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అని, అవినీతి గురించి ఆయన మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ 341 రోజులు 3,648 కిలోమీటర్ల పాదయత్ర చేయగా, అందులో 47 శుక్రవారాలు క్రమం తప్పకుండా కోర్టుకు హాజరయ్యారని, ఆ కేసులన్నీ ఆయన అవినీతికి సంబంధించినవేనని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని పుస్తకం విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరు కమిషన్‌కు రెండు పేజీల అఫిడవిట్ సమర్పిస్తే జగన్ 78 పేజీల అఫిడవిట్ అందజేశారని.. అందులో 76 పేజీలు తన నేర చరిత్ర, అవినీతి ద్వారా దోచుకున్న కోట్ల రూపాయల కేసులకు సంబంధించిన వివరాలతో కూడినవన్నారు. గూగుల్‌లో అవినీతి గురించి వెదికితే మొదట జగన్ పేరే వస్తుందన్నారు. చంద్రబాబు అవినీతి గురించి జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి 26 కమిటీలు, ఎంక్వయిరీలు, సభా సంఘాలు వేసినా ఏమీ నిరూపించలేక పోయారని ఆయన గుర్తుచేశారు. దేశం గర్వపడే విధంగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డు సాధించడంపై తెలుగువాడి సత్తాను అభినందిస్తుంటే ప్రతిపక్ష నేత జగన్ మంచిని అంగీకరించలేని మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం విజయవాడలోని తన కార్యాలయంలో మంత్రి విలేకరులతో మాట్లాడారు. 24 గంటల్లో 32వేల 315.5 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డులోకి ఎక్కితే జగన్ అవినీతి పత్రికలో విషం చిమ్మడం దుర్మార్గమని అన్నారు. వేలాది మంది కార్మికులు, ఇంజనీర్లు 24 గంటల పాటు శ్రమిస్తే కనీసం వారి శ్రమను ప్రతిపక్ష నాయకుడు గుర్తించకుండా మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ముఖ్యమంత్రి సీటుపై కలలుకంటూ మంత్రులను, ముఖ్యమంత్రిని తిట్టకుండా జగన్‌కు రోజు గడవడంలేదని అన్నారు. మోదీ, కేసీఆర్ ఇచ్చే డబ్బులకు జగన్ కక్కుర్తిపడి లాలూచి రాజకీయాలు చేస్తూ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్‌కు ఓటువేసే రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీకి వేసినట్టేనని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి కళా వెంకటరావు అన్నారు. ప్రధాని మోదీ జగన్, కేసీఆర్‌లతో కలిసి కుట్రలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలం కొండాపురంలో జన్మభూమి గ్రామసభలో మాట్లాడారు. మోదీ ముసుగు తీస్తే జగన్ కనిపిస్తున్నాడని, జగన్ ముసుగుతీస్తే కేసీఆర్ కనిపిస్తున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ పాదయాత్రతో సాధించేదేమిటని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం సౌడాంలో మంగళవారం జన్మభూమి గ్రామసభలో మంత్రి పాల్గొన్నారు. తితలీ తుపాను సమయంలో పక్క జిల్లాలో ఉన్న జగన్ బాధితులను పరామర్శించలేదని.. ఇప్పుడు వచ్చి సాధించేదేమిటని ప్రశ్నించారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

కొలకలూరి ఇనాక్‌కు ఘన సన్మానం


కొలకలూరి ఇనాక్‌ను సత్కరిస్తున్న రోశయ్య తదితరులు

రవీంద్రభారతి/హైదరాబాద్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహితీ రంగంలో కొలకలూరి ఇనాక్ తనదైన ముద్ర వేశారని తమిళనాడు మాజీ గవర్నర్ కె.రోశయ్య అన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటించిన సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, మానస ఆర్ట్ థియేటర్స్, కవన వేదిక, శిఖరం ఆర్ట్ థియేటర్స్, జంటనగరాల సాహితీ సాంస్కృతిక సంస్థ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో ఆయనకు ఘన సత్కారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోశయ్య ఇనాక్‌ను సన్మానించి అభినందించారు. తెలుగు ప్రజలంతా గర్వించదగిన వ్యక్తిత్వం కలిగిన మహోన్నతుడని ప్రశంసించారు.

అసోంలో 'పౌరసత్వ' పోరు

పౌరసత్వ సవరణ బిల్లు బీజేపీకి మందిబలం ఉన్న లోక్‌సభలో నెగ్గింది. జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సగంమంది బీజేపీ వారే కనుక, అక్కడ విపక్షాల వాదనలన్నీ వీగిపోయి ప్రభుత్వం ఆశించిన రీతిలోనే బిల్లు తయారై వచ్చిన విషయం తెలిసిందే. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌లనుంచి వలస వచ్చిన ముస్లిమేతర మతాలకు చెందినవారికి భారత పౌరసత్వాన్ని ఇచ్చే ఈ బిల్లు దేశవ్యాప్తంగా వర్తించేదే కావచ్చును కానీ, ఈశాన్యాన్నీ, ముఖ్యంగా అసోంను తీవ్రంగా ప్రభావితం చేయబోతున్నది. అసోంలోని లక్షలాదిమంది బంగ్లాదేశీ హిందూ అక్రమవలసదారులకు చట్టబద్ధంగా పౌరసత్వం కల్పించడం ఈ బిల్లు అసలు లక్ష్యమని అక్కడివారి నమ్మకం. సవరణ బిల్లు ప్రవేశపెట్టిన మరుక్షణమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంనుంచి తప్పుకుంటానని ఎప్పుడో ప్రకటించిన అసోం గణ పరిషత్ తదనుగుణంగా తప్పుకుంది. ర్యాలీలు, నిరసనలు, బంద్‌లతో అసోం తిరిగి రాజుకుంది.

ఈ బిల్లు ప్రకారం మూడుదేశాలనుంచి 2014 డిసెంబరు చివరినాటికి దేశంలోకి ప్రవేశించిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులకు భారత పౌరసత్వం దక్కుతుంది. ఈశాన్యరాష్ట్రాలన్నీ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ అసోం ఆగ్రహానికి ప్రధాన కారణం ఈ బిల్లు కోటిమంది అక్రమ వలసదారులను స్థిరపరుస్తుందని. అసోం ఒడంబడిక ప్రకారం 1971 మార్చి 25 తరువాత రాష్ట్రంలోకి ప్రవేశించిన వారందరూ అక్రమవలసదారులు. వీరిని వెనక్కు పంపించివేయాలన్న షరతు, హామీ అందులో ఉన్నాయి. అసోం సమస్యకు మూలం వలసలే కనుక వివాదం సుప్రీంకోర్టు మెట్లెక్కినప్పుడు 1951నాటి ఎన్ఆర్‌సి జాబితాను అప్‌డేట్ చేసి అసలు పౌరులు ఎవరో తేల్చమని ఆదేశించింది. ఒడంబడికలోని తేదీ ప్రాతిపదికనే అస్సాంలోకి వచ్చిన బంగ్లాదేశీయులందరినీ విదేశీయులుగా గుర్తించాలని 2015లో మోదీ ప్రభుత్వం సైతం ఆదేశాలు ఇచ్చింది. కానీ, మరుసటి ఏడాది ఇందుకు భిన్నంగా పొరుగుదేశాలనుంచి వలస వచ్చిన హిందువులకు భారత పౌరసత్వం ఇచ్చేట్టుగా పౌరసత్వ (సవరణ) బిల్లు ప్రతిపాదించడంతో అసోంలో ఆందోళనలు ఆరంభమైనాయి. అక్రమ వలసలను ఎవరూ సమర్థించడం లేదు. కేవలం మతం కారణంగా కొందరిని మినహాయించడమే అందరూ వ్యతిరేకిస్తున్నారు. లౌకిక దేశంలోకి ఒక వ్యక్తి అక్రమప్రవేశాన్ని మతం ప్రాతిపదికన తూచడాన్ని రేపు న్యాయస్థానాలు సైతం సమర్థిస్తాయని అనుకోలేం. బ్రిటిష్‌కాలం నుంచి అసోంకు వలసలు సాగుతూనే ఉన్నాయి. ఉత్తరాది వ్యాపారులు సహా జార్ఖండ్, బిహార్, బెంగాల్ రాష్ట్రాలవారు వస్తూనే ఉన్నారు. ఇక బంగ్లాదేశ్ వలసలు సరేసరి. బయటివారి రాక రాష్ట్ర జనాభా లెక్కలు మార్చేసింది. అస్సామీ మాట్లాడేవారి సంఖ్య సగం పడిపోయింది. ఉద్యోగాలు, ఉపాధి, భూమి ఇత్యాదివన్నీ వలసదారులు కొల్లగొడుతున్నారనీ, సంస్కృతిని ధ్వంసం చేస్తున్నారని అస్సాంలో సాగిన సుదీర్ఘపోరాటాల ఫలితమే అసోం ఒప్పందం. అది పూర్తిగా అమలుకాకపోవడంతోపాటు, మోదీ ఈ బిల్లుతో తమ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అస్సామీయుల ఆగ్రహం.

ఎన్ఆర్‌సిలో మతం కోణం లేదు. తగిన ఆధారాలుంటే పౌరులుగా గుర్తింపు పొందవచ్చు. కానీ, ఈ బిల్లు వడబోత ప్రక్రియకు మతకోణాన్ని జోడిస్తున్నది. బంగ్లాదేశ్‌నుంచి వలసవచ్చిన హిందువులమీద అక్రమవలసదారులన్న ముద్ర చెరిపివేసి, ఏడేళ్లుగా ఈ దేశంలో ఉంటే చాలన్న ఏకైక నియమంతో లక్షలాదిమందికి భారత పౌరసత్వాన్ని సులభంగా కట్టబెట్టబోతున్నది. ఒకపక్కన మతంతో నిమిత్తంలేని ఎన్ఆర్‌సి యథావిధిగా సాగుతుందని అంటూనే, ఈ బిల్లును ముందుకు తోయడంలో బీజేపీ రాజకీయ లక్ష్యాలు స్పష్టంగా తెలిసిపోతున్నాయి. మరొకపక్కన, ఎన్ఆర్‌సి ప్రక్రియ ముగిసిన తరువాత ఎవరినీ వెనక్కుపంపబోమని ప్రభుత్వం బంగ్లాదేశ్‌కు హామీ ఇవ్వడం కూడా అస్సామీయులకు ఆగ్రహం కలిగిస్తున్నది. ఈ బిల్లు మీద అస్సామీ భూమిపుత్రుల్లో ఉన్న వ్యతిరేకతను చీల్చడానికి కాబోలు, ఆరు తెగలకు కేంద్రప్రభుత్వం కొత్తగా ఆదివాసీ హోదా ప్రకటించింది. ఇప్పటికే ఎస్టీలుగా ఉన్నవారి సర్వ ప్రయోజనాల పరిరక్షణకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోబోతున్నట్టు, అటానమస్ కౌన్సిల్స్ బలోపేతానికి రాజ్యాంగ సవరణ చేయబోతున్నట్టు కూడా రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో ప్రకటించారు. అస్సామీల భాష, సంస్కృతి ఇత్యాది అంశాల పరిరక్షణకు హామీ పడిన అసోం ఒప్పందంలోని ఆరవ క్లాజ్ అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు కనిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని ప్రకటించింది. రెండు దశాబ్దాలుగా ప్రశాంతంగా ఉన్న అసోం వీటితో సంతృప్తిపడుతుందో, తిరిగి రాజుకుంటుందో చూడాలి.

తుట్టెను కదిపిన మోదీ సర్కార్

గత సార్వత్రిక ఎన్నికలలో మన ప్రధానమంత్రి మోదీ కోటి ఉద్యోగాల తేనెతుట్టెను చూపి కోటి ఆశలతో ఉన్న నిరుద్యోగ యువత మద్దతు పొందగలిగారు. తీరా నాలుగున్నర ఏళ్ళ పాలన తర్వాత, అది డొల్ల వాగ్దానమేనని నిరుద్యోగులు అర్థంచేసుకునే లోపే, మోదీ సరిగ్గా ఎన్నికల ముందు అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్లు ప్రకటించి, మరోమారు నిరుద్యోగులలో ఆశలు రేకెత్తిస్తున్నారు. ఇప్పటికే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదాన్ని పొందింది.

ఈ బిల్లు ముసాయిదా మధ్యతరగతి వర్గాలలో ఆశలు కల్పించేదిగా ఉంది. బిల్లులో అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ అర్హతగా ఆస్తి పరిమితిలో ఐదు ఎకరాల లోపు సాగు భూమి, పట్టణాల్లో అయితే వంద గజాల లోపు నివాస స్థలం అన్నవి ఒకింత ప్రామాణిక కొలమానాలే అయినప్పటికీ, ఎనిమిది లక్షల రూపాయల లోపు వార్షికాదాయం మాత్రం వైవిధ్య భరితంగా ఉంది. ఆదాయ పన్ను చెల్లింపుకు ఐదు లక్షల రూపాయల ఆదాయ పరిమితిని విధించిన కేంద్ర ప్రభుత్వమే అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు ఆదాయ పరిమితిని రూ.8లక్షలుగా నిర్ణయించడం ఆత్మహత్యా సదృశమే. అంటే పన్ను పరిధిలోకి వచ్చే అగ్రవర్ణాలకు ఇది వర్తిస్తుందని చెప్పకనే చెప్పినట్లయింది. లేదా తర్వాతి బడ్జెట్ సెషన్‌లో పన్ను చెల్లింపు ఆదాయ పరిమితిని ఎనిమిది లక్షల రూపాయల వరకు పెంచే యోచనైనా కేంద్ర ప్రభుత్వానికి ఉండి వుండాలి. ఈ విషయంపై స్పష్టతలేకపోతే అగ్రవర్ణ పేదలకు ఉద్దేశించిన పదిశాతం రిజర్వేషన్ బిల్లు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. దారిద్ర్య రేఖ అనబడే కొలమానం ఒకటి ఉండగా కేంద్రం సరికొత్త కొలమానాలను చూపించడంలోనే ఈ చట్టం అమలులోని డొల్లతనం బయట పడనుంది.



మోదీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ బిల్లును తేవడం వెనుక రెండు కారణాలు ఉన్నాయి: 1) ఎన్నో ఏళ్ళుగా బిజెపికి పటిష్ఠమైన పునాది అందించిన సంఘ పరివార్ శక్తులను సంతృప్తిపరచడం. 2) డిమానిటైజేషన్, రాఫేల్ డీల్, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని స్వతంత్ర సంస్థలలో జోక్యం పెరిగిందన్న విమర్శల నుంచి దృష్టిని రిజర్వేషన్ల వైపు మళ్ళించడం. మధ్యతరగతి పునాదులు కలిగిన ఆరెస్సెస్ సంస్థ రిజర్వేషన్లు అనేవి ఆర్థిక ప్రాతిపదికన ఉండాలని, కులం, సామాజిక వర్గ ప్రాతిపదికన ఉండరాదని వాదిస్తూ వచ్చింది. అదే భావజాలం నుండి ఎదిగి వచ్చిన ప్రధాని మోదీకి అదే ప్రాతిపదిక కావచ్చును. పైగా స్వరాష్ట్రం గుజరాత్లో నడిచిన పటేళ్ల ఉద్యమం తనకు రాజకీయంగా కలిగించిన నష్టాన్ని ఆచరణాత్మకంగా గమనించిన మోదీ దిద్దుబాటుగా ఈ ఎన్నికల అస్త్రాన్ని చేపట్టి ఉండచ్చు.

ఏ దేశంలో లేని విధంగా మనదేశంలో పని చేయగల వయస్సున్న యువత 53 శాతం ఉంది. అయితే పాలకవర్గాల ఆలోచన ఎంతసేపు నిరుద్యోగ భృతి, రిజర్వేషన్లు వంటి తాత్కాలిక ఉపశమనాలకై వెంపర్లాడడం దురదృష్టకరం. ప్రస్తుతం అగ్రవర్ణ పేదలకు ఉద్దేశించిన రిజర్వేషన్లను మానవీయ కోణం నుంచి ఆలోచించి బలపరుద్దాం. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కూడా ఇబిసి రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ చేద్దాం.

ఇబిసి రిజర్వేషన్లు ఏ ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టినా సామాజికంగా వెనుకబడిన వర్గాలు అయిన ఎస్సి, ఎస్‌టి, బిసీ వర్గాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఎందుకంటే జనరల్ కోటా నుండే వారికి రిజర్వేషన్లు కల్పిస్తున్నందున తక్షణం ఒనగూడే నష్టం ఏమీలేదు. ఇక పోతే అంబేడ్కర్ 1948లో రాజ్యాంగ సభ ద్వారా రిజర్వేషన్లను ఆమోదింపచేసినప్పుడు విధించిన కాలపరిమితి పదేళ్లు. కాని 70సంవత్సరాలు గడిచినా బడుగు బలహీన వర్గాలకు ఆశించిన స్థాయిలో రిజర్వేషన్ల ఫలాలు అందలేదు. దేశంలో 25%గా ఉన్న ఎస్సి, ఎస్టి వర్గాలు వినియోగించుకున్న రిజర్వేషన్లు కేవలం 3శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. అయితే రిజర్వేషన్లు అమలులోను, ఉపాధి కల్పనలోను పాలకుల వైఫల్యం వలన అగ్రవర్ణ పేదల్లో తమకు అన్యాయం జరుగుతుందనే భావం బలపడుతూ వచ్చింది. అందులో భాగమే పటేళ్లు, గుజ్జర్లు, రాజ పుత్రులు, బనియాలు, జాట్లు, బ్రాహ్మణులు, కాపులు, కమ్మలు, రెడ్లు తదితర వర్గాల నుంచి వస్తున్న ఆందోళనలు. అందుకే మోదీ ఎన్నికల ముందు ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు.

ఇక రిజర్వేషన్ల మొత్తం 50శాతం దాటరాదని ఇందిరా సహానీ కేసులో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు ఉండనే ఉంది. కేవలం ఆర్థిక స్థితి ఆధారంగా రిజర్వేషన్లు అనే అంశం రాజ్యాంగంలో లేదన్న విషయాన్ని ఈ సందర్భంగా ఎత్తి చూపింది. దీన్ని బట్టి అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ల చట్ట సవరణ ఏవిధంగా గట్టెక్కుతుందో వేచిచూడాలి. అనుకోకుండా ఇబిసి బిల్లు మరో సమస్యకు పరిష్కారం వెతకాల్సిన ఔచిత్యాన్ని ముందుకు తెస్తుంది. అగ్రవర్ణ పేదలలో స్పష్టమైన క్రీమీ లేయర్ విధానం ముందుకు తెస్తున్నందున, ఎన్నో ఏండ్లుగా చర్చనీయాంశంగా ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి సామాజిక వర్గాల క్రీమీ లేయర్కు పునాదులు పడగలవు.

ఇక మన ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బిల్లును రాష్ట్రాలలో అమలు పరుస్తాయా లేదా? అన్న విషయాన్ని వేచిచూడాలి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు రెండూ ఉపాధి, నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెయ్యి రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తుండగా, తాజాగా తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 3016/- రూపాయల నిరుద్యోగ భృతి వాగ్దానంతో రెండవ సారి అధికారంలోనికి వచ్చింది. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాలలో సైతం కేంద్రం ప్రవేశపెడుతున్న అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లు అమలు జరపాలన్న డిమాండ్ వచ్చే అవకాశం ఉంది.

ఏ దేశంలో లేని విధంగా మనదేశంలో పని చేయగల వయస్సున్న యువత 53శాతం ఉంది. ఇప్పటికీ యువశక్తిని వాడుకొని ప్రపంచంలో అగ్రశ్రేణి దేశంగా నిలబడగలిగే అవకాశం మనకి ఉంది. అయితే పాలకవర్గాల ఆలోచన ఎంతసేపు నిరుద్యోగ భృతి, రిజర్వేషన్లు వంటి తాత్కాలిక ఉపశమనాలకై వెంపర్లాడడం దురదృష్టకరం. ప్రస్తుతం అగ్రవర్ణ పేదలకు ఉద్దేశించిన రిజర్వేషన్లను మానవీయ కోణం నుంచి ఆలోచించి బలపరుద్దాం. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కూడా ఇబిసి రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ చేద్దాం.

■ యన్. తిర్మల్

రిజర్వేషన్ల వేడిలో రాజకీయం

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఉన్నట్లుండి వేడి రాజుకుంది సమావేశాలు మరో నాలుగు రోజుల్లో ముగియనుండగా ప్రభుత్వం రాఫెల్‌పై చర్చించేందుకు దిగివచ్చింది. 193వ నిబంధన క్రింద చర్చకు తాము సిద్ధమేనని కేంద్రం ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ద్వారా ప్రతిపాదన పంపింది. అదునుకోసం చూస్తున్న కాంగ్రెస్ అందుకు అంగీకరించింది. రాఫెల్‌పై జరిగే చర్చలో జవాబు చెప్పలేని ప్రశ్నలు కొన్ని ఉంటాయని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టగలమని భావించింది. రాఫెల్ పై చర్చ ప్రారంభించే సమయంలో గందరగోళం సృష్టిస్తున్న అన్నాడిఎంకె, తెలుగుదేశం సభ్యులను స్పీకర్ ఉపేక్షించడంతో ఆ రణగొణ ధ్వనులను తట్టుకోలేని రాహుల్ గాంధీ వెనక బెంచికి వెళ్లి మాట్లాడాల్సి వచ్చింది. కాని ఆశ్చర్యకరంగా మరుసటి రోజు నుంచే స్పీకర్ గందరగోళం సృష్టిస్తున్న ఎంపిలను సస్పెండ్ చేయడం ప్రారంభించారు. రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ రాహుల్ ప్రశ్నలకు జవాబిచ్చే సమయంలో సభ ప్రశాంతంగానే సాగింది. పార్లమెంట్ సమావేశాలు రేపు ముగుస్తాయనగా చివరగా మిగిలిన ఒకరిద్దరు సభ్యులను కూడా స్పీకర్ సస్పెండ్ చేశారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోను, శీతాకాల సమావేశాల్లో దాదాపు మూడువారాల పాటు గందరగోళం సృష్టిస్తున్న ఎంపిలను ఉపేక్షిస్తూ, సభను మాటిమాటికీ వాయిదా వేస్తున్న స్పీకర్ సుమిత్రా మహాజన్ ఉన్నట్లుండి సభ చివరి రోజుల్లో వారిని సస్పెండ్ చేయడం ఎందుకు ప్రారంభించారు? కేవలం రెండు రోజుల్లో 45 మంది ఎంపీలను అసాధారణమైన రీతిలో సస్పెండ్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? సభ్యులను సస్పెండ్ చేసే నిబంధనలను మార్చాలని స్పీకర్ డిసెంబర్ 22న చేసిన ప్రతిపాదనలను పూర్తిగా ప్రతిపక్ష సభ్యులు అంగీకరించనే లేదు. స్పీకర్ నోట సస్పెన్షన్ గురించి ప్రస్తావ వచ్చినప్పుడు, సభ్యులను సస్పెండ్ చేసినప్పుడు, ప్రభుత్వానికి ఏదో ఎజెండా ఉండి ఉంటుందని ఎవరూ ఊహించలేదు. రాఫెల్ పై చర్చకు అంగీకరించిన కాంగ్రెసూ ఊహించలేదు. సరిగ్గా పార్లమెంట్ సమావేశాలు ముగిసే సమయానికి పౌరసత్వ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ హడావిడిగా నివేదిక సమర్పించడం, ఆ బిల్లుతో పాటు ఎవరూ ఊహించని విధంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన బిల్లును కూడా కేబినెట్ ఆమోదించడం, బిల్లులను లోక్ సభ సమావేశాల చివరిరోజు ప్రవేశపెట్టడం, వాటిని ఆమోదించడానికి రాజ్యసభ సమావేశాలను ఒకరోజు పొడిగించడం మొదలైన పరిణామాలు నాటకీయంగా జరిగాయి. ఇవన్నీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభలో లేనప్పుడే జరిగాయి. ఉన్నట్లుండి పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగాలని ప్రభుత్వం ఎందుకు భావించిందో బహుశా ప్రతిపక్షాలకు అర్థమై ఉండాలి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్‌కు రానక్కర్లేదు. కాని బిజెపి రాజకీయాలకు అనుగుణంగా పార్లమెంట్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆయనకు బాగా తెలుసు, నిజానికి పౌరసత్వ చట్టానికి సవరణ చేస్తామని 2014లో ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి హామీ ఇచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వలస వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులకు ఎలాంటి డాక్యుమెంట్లు లేకపోయినా పౌరసత్వం కల్పించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకున్నది. మత ప్రాతిపదికన పౌరసత్వం కల్పించే ఈ చర్య వల్ల ఈశాన్య రాష్ట్రాల్లో తమకు కొంత నష్టం కలిగినా పశ్చిమ బెంగాల్‌లో ప్రయోజనం కలుగుతుందని బిజెపి భావిస్తోంది. 2019లో బిజెపి గతంలో గెలుచుకున్న రాష్ట్రాల్లో సీట్లు తగ్గినా పశ్చిమబెంగాల్‌లో పెరుగుతాయని ఆ పార్టీ నేతలు ఆశిస్తున్నారు. ఇక ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలన్న విషయంపై ప్రభుత్వం ఇంతవరకూ ఎలాంటి ప్రతిపాదనను ముందుకు తీసుకురావడంకాని, అఖిలపక్షంలో చర్చించడంకానీ చేయలేదు. ప్రధానమంత్రి నివాసంలోనే మూడురోజుల ముందు జరిగిన ఒక సమావేశంలో దీని గురించి నిర్ణయించారని, అత్యంత గోప్యంగా ఈ బిల్లును ఆమోదించారని తెలుస్తోంది. సరిగ్గా ఒక రోజు ముందు కేబినెట్‌లో ఆమోదించడం, లోక్ సభ సమావేశాల చివరి రోజు ఎజెండాలో లేకున్నా ప్రశ్నోత్తరాల సమయం తర్వాత అదనపు ఎజెండాలో చేర్చడం, దానిపై సభలో రాత్రిపొద్దుపోయేవరకూ చర్చ జరపడం వంటి పరిణామాలు సర్జికల్ దాడుల మాదిరి అనూహ్యంగా, అసాధారణంగా జరిగాయి. ఒక రాజ్యాంగ సవరణ బిల్లును ఇంత వేగంగా ప్రవేశపెట్టిన దాఖలాలు చాలా తక్కువ. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్లు మోదీ తలుచుకుంటే ఏదైనా సాధ్యమన్నట్లు దీన్ని బట్టి అర్థమవుతోంది. నిజానికి ఈ శీతాకాల సమావేశాలతోనే పార్లమెంట్ ముగియనుంది. ఈ సమావేశాలను బుధవారం వాయిదా వేసి మళ్లీ జనవరి 29న ప్రారంభించి నాలుగైదు రోజుల్లో ముగించే అవకాశాలున్నాయి.

నాలుగున్నరేళ్లపాటు మౌనంగా ఉండి పౌరసత్వ బిల్లును, అంతకన్నా ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును ఈ చివరి సమావేశాల్లో ప్రవేశపెట్టవలసిన అవసరం మోదీకి ఎందుకు వచ్చింది? ఈ రెండు బిల్లులూ పూర్తిగా కొన్ని వర్గాలను బిజెపికి అనుకూలంగా మార్చేందుకు ఉపయోగపడేవే. నిజానికి ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టం మూలంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల్లో బిజెపికి అగ్రవర్ణాలు దూరమయ్యారు. ఉత్తర ప్రదేశ్‌లో కూడా అగ్రవర్ణాలను తిప్పుకోవాల్సిన అవసరం బిజెపికి కనపడింది. బలహీనవర్గాలకు విద్యాసంస్థల్లో, ఉద్యోగాల్లో



అవినీతి, అరాచకత్వం, వ్యవస్థల వైఫల్యం, కుటుంబ పాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు మొదలైన కాంగ్రెస్ మార్క్ సంస్కృతి గురించి మోదీ చెప్పింది నిజమే కావచ్చు. కాని ఈ సంస్కృతికి సంబంధించిన విష లక్షణాలు బిజెపిలోనూ ఉన్నాయి. దీనికి తోడుగా మోదీ తన మార్కు సంస్కృతిని కూడా దేశంలో ప్రవేశపెట్టారు. అది పారదర్శకమైన, ప్రజాస్వామికమైన పాలన కాకుండా కుట్రపూరితమైన, మతపరమైన రాజకీయాలను అమలు చేసే నియంతృత్వ సంస్కృతి. ప్రస్తుతం ఈ సంస్కృతినే ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రిజర్వేషన్లు కల్పించడం వల్ల తమలో ప్రతిభావంతులకు నష్టం కలుగుతుందనే కడుపుమంటతో ఉన్న పేద అగ్రవర్ణాల వారు తమకు అనుకూలంగా మారుతారనే ఆలోచనతో బిజెపి వర్గాలు ఉన్నాయి. ఈ ఆలోచన బిజెపిలో కలుగడం కొత్త విషయం కాదు. విపి సింగ్ హయాంలో మండల్ కమిషన్ నివేదికను అమలు చేయాలని నిర్ణయించినప్పుడు అద్వాణీ రథయాత్ర ప్రారంభించిన రోజుల్లోనే ఆ పార్టీకి ఈ ఆలోచన ఉన్న విషయం బహిర్గతమైంది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమంలో బిజెపి, దాని అనుబంధ సంస్థలు పాల్గొన్నప్పుడే బిజెపి ఆలోచనా విధానం ఏమిటో స్పష్టమైంది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలన్న ఆలోచన బిజెపికి సంబంధించినంతవరకు సైద్ధాంతికమైనది. అగ్రవర్ణాల ఓటు బ్యాంకుపైనే ప్రధానంగా ఆధారపడిన బిజెపికి ఈ వర్గాలను సంఘటితం చేసుకునేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుంది. అయితే దీని వల్ల అగ్రవర్ణాల్లో మొత్తం పేదలు బిజెపి వైపు మళ్లుతారా? రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ వంటి వెనుకబడిన రాష్ట్రాల్లో మాత్రమే కొంత ఉపయోగం జరుగుతుందా? అసలు ఎంత మంది అగ్రవర్ణ పేదలు ప్రభుత్వోద్యోగాలపై ఆధారపడి బతుకుతున్నారు? చదువు, వివేకం ఉన్న అగ్రవర్ణ పేదలు, దిగువ మధ్య తరగతి వారు ఎంత మంది నరేంద్రమోదీని, భారతీయ జనతా పార్టీని అభిమానిస్తున్నారు? దేశంలో కాపులు, గుజ్జర్లు, ముస్లింలు, పటీదార్లు మొదలైన వర్గాలు తమకు రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో మోదీ ప్రభుత్వ చర్య వారిని సంతృప్తి పరుస్తుందా? ఈ డిమాండ్లతో పాటు వర్గీకరణ వంటి డిమాండ్లు ఎంతో కాలంగా కొనసాగుతున్న రీత్యా ప్రభుత్వం కేవలం ఈబీసీలపై నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సరైనది? రాజ్యాంగం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిందని ఆర్థికంగా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యపడదని సుప్రీంకోర్టు పీవీ నరసింహారావు హయాంలో స్పష్టీకరించిన నేపథ్యంలో ఈ బిల్లును న్యాయవ్యవస్థ ఆమోదిస్తుందా? ఒకసారి రిజర్వేషన్ల కోసం రాజ్యాంగాన్ని సవరించాలని, సుప్రీంకోర్టు తీర్పును విస్మరించాలని కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించిన తర్వాత బీసీలు, ఇతర వర్గాలు, రాష్ట్రాల నుంచి రాజ్యాంగ సవరణలకు కొత్త డిమాండ్లకు ఆస్కారం ఇచ్చినట్లు కాదా? మొదలైన ప్రశ్నలకు కూడా విలువ లేకపోలేదు.



ఇండియాగేట్

■ ఎ. కృష్ణారావు

ఏమైనా చర్చను రాఫెల్ నుంచి రిజర్వేషన్ల వైపు మళ్లించడంలో బిజెపికి కొంత విజయం సాధించినందనే చెప్పాలి. కాని పార్లమెంట్‌లో ఈబీసీలకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన రోజే సుప్రీంకోర్టు సిబిఐ డైరెక్టర్‌గా అలోక్ వర్మను తిరిగి నియమిస్తూ తీర్పు నిచ్చింది. నిర్మలా సీతారామన్ ఎంత ఆవేశంతో మాట్లాడినా, రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో ధర, అనిల్ అంబానీకి కాంట్రాక్టు, హెచ్ఎఎల్‌కు కాంట్రాక్టు దక్కకపోవడం గురించి ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. హెచ్ఎఎల్‌కు లక్ష కోట్ల వ్యాపారం ఇచ్చామన్న నిర్మలా సీతారామన్ దానిపై ప్రతిపక్షాలు సభాహక్కుల తీర్మానం ప్రవేశపెడతామనేసరికి ఇప్పటివరకు 26,570 కోట్ల ఆర్డర్లు ఇచ్చామని, ఇంకా 73వేల కోట్ల ఆర్డర్లు ఇవ్వబోతున్నామని మాటమార్చారు. రాఫెల్ కుంభకోణంపై సిబిఐ విచారణ చేస్తుందనే అనుమానంతోనే సిబిఐ అధినేతను మార్చారని రాహుల్ ఆరోపించారు. సిబిఐ అధినేతను తిరిగి నియమించడం మళ్లీ ఈ చర్చకు ఆస్కారం కలిగించింది. ఈ రీత్యా ఈబీసీ రిజర్వేషన్ వల్ల రాఫెల్ అంశం మరుగునపడుతుందని అనుకోవడానికి వీల్లేదు.

ఈబీసీ రిజర్వేషన్ల తర్వాత ఇక మోదీ అమ్ముల పొదిలో ఏ ఆయుధాలున్నాయో అన్న అనుమానాలు ప్రతిపక్షాలకు మొదలైంది. కొత్త సంవత్సరం ప్రారంభంలో మోదీ ఒక ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అయోధ్యపై ఆర్డినెన్స్ గురించి ప్రస్తావించారు. సుప్రీంకోర్టు రామజన్మభూమి గురించి తేల్చని పక్షంలో ఆర్డినెన్స్ విషయం యోచిస్తామనే సంకేతాలను ఆయన అందించారు. ఇక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో మోదీ మరికొన్ని అనూహ్యమైన నిర్ణయాలు ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఇదే ఇంటర్వ్యూలో మోదీ, కాంగ్రెస్ సంస్కృతిని నిర్మూలించే విషయం మాట్లాడారు. అవినీతి, అరాచకత్వం, వ్యవస్థల వైఫల్యం, కుటుంబ పాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు మొదలైన కాంగ్రెస్ మార్కు సంస్కృతి గురించి ఆయన చెప్పింది నిజమే కావచ్చు. కాని ఈ సంస్కృతికి సంబంధించిన విష లక్షణాలు బిజెపిలో కూడా ఉన్నాయి. కాంగ్రెస్ కుసంస్కృతిని బిజెపి కొనసాగిస్తున్నట్లు చెప్పడానికి ఎన్నో ఉదంతాలున్నాయి. దీనికి తోడుగా మోదీ తన మార్కు సంస్కృతిని కూడా దేశంలో ప్రవేశపెట్టారు. అది పారదర్శకమైన, ప్రజాస్వామికమైన పాలన కాకుండా కుట్రపూరితమైన, మతపరమైన రాజకీయాలను అమలు చేసే నియంతృత్వ సంస్కృతి. ప్రస్తుతం ఈ సంస్కృతినే ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

కేసీఆర్ గారూ, మీ తిట్లు సరి కాదు

మీకు ఒక సూటి ప్రశ్న కేసీఆర్ గారూ. మీ తిట్లని ఆంధ్ర జాతి ఎందుకు భరించాలి? విభజనకు ముందు ఆంధ్ర జాతిని తిట్టారు. ఆంధ్ర ఆచార వ్యవహారాలని తిట్టారు. విభజన తర్వాత, మొన్నటి ఎన్నికల్లో ఆంధ్రోళ్ళని తిట్టారు. ఎన్నికల్లో మీ గెలుపు తర్వాత, నిన్న ప్రజలు ఎన్నుకొన్న ఆంధ్ర ముఖ్యమంత్రిని అనరాని మాటలు అన్నారు. మాకు 50 లక్షల అడుగుల సచివాలయం ఎందుకని హేళన చేసారు. రాజకీయ విమర్శలని వ్యక్తిగత విమర్శలుగా మార్చేసి ఆంధ్ర ప్రజలు ఎన్నుకొన్న ముఖ్యమంత్రిని అంత నీచంగా తిట్టిన మీకు ఆంధ్ర ప్రజలంటే మాత్రం ఏం గౌరవం వుంటుంది? మా ప్రజల ఎంపికను అంత నీచంగా తిడితే, మీ ఎంపిక కూడా మీ రాష్ట్ర ప్రజల వల్లనే కదా? మరి మిమ్మల్నీ మేము అలాగే తిట్టాలా? ఈ తిట్లేనా రాజకీయం అంటే? ఏమౌతోంది రాజకీయ హుందాతనం?

ఆంధ్ర జాతి మొత్తాన్ని కొన్ని సంవత్సరాల పాటు రాయటానికి వీల్లేని భాషలో తిట్టిన మీరు, గెలిచిన సంభ్రమంలో అదే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వేలు పెడతాను అంటూ సెలవిచ్చారు! సువిశాల భారతదేశంలో ఎవ్వరికైనా, ఎక్కడైనా వుండే హక్కు, రాజకీయాలు చేసే హక్కు కూడా వుంది. ఎలాంటి సంశయం లేదు. కానీ ఇక్కడ ఉద్భవించే మౌలికమైన ప్రశ్న ఏంటంటే, ఆంధ్ర ప్రజలు మీకు ఎందుకు స్వాగతం పలకాలి? మీ తిట్లని ఎందుకు భరించాలి? మీ హేళనలను ఎందుకు సహించాలి?

ప్రజాస్వామ్యంలో రాజకీయాలు ప్రజలతో ముడిపడి వుంటాయి. ఆ ప్రజలపై వివిధ రూపాల్లో విద్వేషాన్ని చిమ్మిన మీరు, ఆ ప్రజల ప్రజాస్వామ్య ఎంపిక ప్రక్రియలో వేలు పెట్టాలంటే మీరు ఇంతకు ముందు మాట్లాడిన మాటలు, చేసిన వ్యాఖ్యలు, వేసిన అభాండాలు ఇవ్వన్నింటినీ బేషరతుగా తప్పని ఒప్పుకొంటూ, ఆంధ్ర ప్రజలకి క్షమాపణ చెప్పి, అటుపై మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియలో వేలుపెట్టాలి–అని ఆంధ్రులు భావించడం తప్పేమీ కాదేమో. అది మీ కనీస ధర్మం కూడా. ప్రజలకి ఆ క్షమాపణ లేకుండా, వారి భావాలని పట్టించుకోకుండా, ఆంధ్రలో అడుగుపెడతాను అనడం సాంకేతికంగా సాధ్యమే అయినా, నైతికంగా చౌకబారుతనం.

ప్రతి రాష్ట్రానికి ఒక భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలూ వుంటాయి. మీ ప్రాంతపు భాష, సాంస్కృతిక ఆచార వ్యవహారాలను గొప్పగా చెప్పుకోవడంలో ఎలాంటి తప్పూ లేదు. కానీ అదే సమయంలో మా ఆంధ్రప్రదేశ్ ఆచార వ్యవహారాలని మీరెలా తిట్టారో మేమింకా మరచిపోలేదు సర్. మొత్తం తెలంగాణ దృష్టిలో ఆంధ్ర ప్రాంత ప్రజలని ఒక దోపిడీదారుగా చిత్రీకరించారు.

ఆంధ్రా బిర్యాని పేడ లాగా వుంటుంది అని మీరన్న మాటలు అంత త్వరగా మరచిపోయేవా? లంకలో పుట్టిన వాళ్ళందరూ రాక్షసులే అన్నట్లు ఆంధ్రా వారందరూ దోపిడీదారులే అన్న మీ బహిరంగ వ్యాఖ్యలు అంత సులభంగా ఆంధ్రుల మది లోనుంచి తొలగిపోతాయా? ఆంధ్రోళ్ళు కర్రీ పాయింట్లు పెట్టుకోవాల్సిందే అని మీరన్న ఎగతాళి మాటలు మేమెలా మరచిపోవాలి సర్? ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు. కొన్ని సంవత్సరాల పాటు అదే పనిగా, మీరు ఆంధ్రాకి వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం అది. మీ ఉద్యమాన్ని మేము తప్పు పట్టము కూడా. ఎందుకంటే, మీ ప్రాంత అస్తిత్వం కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలనుకోవడం తప్పేమీ కాదు. కానీ ఆ క్రమంలో మా మీద వేసిన అభాండాలు, చేసిన అతిపరుష వ్యాఖ్యలు, చిత్రీకరించిన తీరు, మా మనసుల్లో ఇప్పటికీ ఆ నొప్పి పచ్చిగానే వుంది. అంత ఆవేదనకు కారణమైన మీరు, ఆ ఆవేదనను తొలగించే ప్రయత్నం అణుమాత్రమైనా చెయ్యకుండా మళ్ళీ ఇప్పుడు తాజాగా ఆంధ్ర అంతటా అవినీతి అనడం, మా ముఖ్యమంత్రిని తిట్టడం, ఎంతవరకు సబబు?

విభజన విద్వేషాలు మరచిపోయి రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి మెలసి వుండాలి అని విజ్ఞులు చెప్పిన మాటలు మన్నించి ఆంధ్రులు దాదాపుగా విభజన నాటి వైషమ్యాలు మరచిపోవడానికి ప్రయత్నిస్తూ వచ్చారు. మా రాజధాని అమరావతి శంకుస్థాపనకు మిమ్మల్ని ప్రధానితో పాటుగా అతిథిగా పిలిచారు కూడా. కానీ మీరు మొన్నటి ఎన్నికల్లో చేసినదేమిటి? మీ వోట్ల కోసం, మళ్ళీ మా మీద విషం చిమ్మారు. ఆంధ్రులు ఏదో దోపిడీదార్లని, కొన్ని పార్టీలకు ఓట్లు వేస్తే వారు మళ్ళీ దోపిడీలకు పాల్పడుతారని సెంటిమెంటును, ఎమోషన్‌ను రంగరించి, ఆంధ్రుల మీద మళ్ళీ విషం చిమ్మారు. ఎన్నికలలో గెలిచారు కాబట్టి ఆంధ్రాలో వేలు పెడతాము అంటూ, మా ముఖ్యమంత్రిని నీచంగా తిడుతున్నారు. అంటే, మీకు మోజు వచ్చినప్పుడు మీరు పిలిస్తే మేము అన్నీ మరచిపోయి వచ్చేయాలి. మళ్ళీ మీకు సెంటిమెంటు కావాల్సి వస్తే ఆంధ్రుల మీద విరుచుకుపడుతారు. అప్పుడు ఆంధ్రులు మళ్ళీ నిశబ్దంగా వుండిపోవాలి. రెండు తెలుగు రాష్ట్రాలు అనే మిషతో మీ రాజకీయ అవసరాలకు తగినట్లుగా వ్యవహరించాల్సిన అవసరం మాకేమిటి? ఇదేనా మీ రెండు తెలుగు రాష్ట్రాల స్ఫూర్తి? మీకు కావాలంటే రెండు తెలుగు రాష్ట్రాలు గుర్తొస్తాయా? లేకుంటే, ఆంధ్రోళ్ళు దోపిడీ దార్లు అయిపోతారా?



సరే, రెండు తెలుగు రాష్ట్రాలు మనవి, మనము ఒకరికొకరు సహకరించుకోవాలి అనే ప్రక్రియని నిజంగా మీరు గత నాలుగున్నర సంవత్సరాల్లో పాటించారా? లేదే! మీరు నిజంగా రెండు తెలుగు రాష్ట్రాలు అనే స్ఫూర్తిని పాటించి వుంటే, ఈ పాటికి, విభజన చట్టంలో షెడ్యూల్ 9లోని 115 పైచిలుకు సంస్థలు మా రాష్ట్రానికి బదిలీ అయి ఉండేవి కదా? షెడ్యూల్ 10లో వున్న 120 పైగా సంస్థలు విభజన ఈ పాటికి జరిగి వుండాలి కదా? ఆస్తులను మదింపు వేసి వాటి విలువని కానీ, లేదా ఆస్తులను 58:42 నిష్పత్తిలో, ఇరు రాష్ట్రాలు పంచుకొని, వుండాలి కదా? మరి అవేమీ జరగలేదే? పైగా ఆస్తుల పంపకానికి వ్యతిరేకంగా కోర్టుకు కూడా వెళ్ళారే? మీ విద్యుత్ సంస్థల గొప్పదనాన్ని మా రాష్ట్రంలోని పత్రికల ఎడిషన్లలో కూడా మొదటి పేజీ ప్రకటనలు ఇస్తారు. కానీ మాకివ్వాల్సిన అయిదువేల కోట్ల విద్యుత్ బకాయిలు మాత్రం చెల్లించరు. పైపెచ్చు, మా ముఖ్యమంత్రినే తిట్టడం ఏమి న్యాయం?

నీటి లభ్యత తక్కువవుతున్న కృష్ణా నదిలో, కొత్త ప్రాజెక్టులు అయితే కేంద్ర జల సంఘం అనుమతి ఇవ్వదని, పాత ప్రాజెక్ట్‌ని రీడిజైనింగ్ పేరుతో చేస్తుంటే టెయిల్ ఎండ్ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు ఇంకా నష్టం జరుగుతుంటే, అవన్నీ మరచిపోయి, మీకు స్వాగతం పలకాలా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా వున్నప్పుడు, లక్షల మంది ఆంధ్రులు ఆ రోజు హైదరాబాదు రాజధాని కాబట్టి, తమ పెట్టుబడులు అన్నీ హైదరాబాదులోనే పెట్టారు. విడిపోయిన తర్వాత, హైదరాబాదు మీకు మిగిలిపోగా, రాజధాని కూడా లేకుండా, నడివీధిలో ఆంధ్రులు నిలబడ్డారు. అందుకనే, విభజన చట్టంలో ఆంధ్రకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలి అని పేర్కొన్నారు. విభజన సమయంలో ఆంధ్రాకు స్పెషల్ స్టేటస్ ఇస్తే మాకేమీ ఆభ్యంతరం లేదు, మా రాష్ట్రం మాకిస్తే చాలు అన్న మీరు, విభజన జరిగిన పిమ్మట, మా స్పెషల్ స్టేటస్‌కు మోకాలు అడ్డుపెట్టడం ఎంతవరకు భావ్యం? స్పెషల్ స్టేటస్ కోసం కేంద్రానికి ఉత్తరం రాస్తామని మాపైన దయ చూపడం ఆపైన వేరొకటి. లోక్‌సభలో మేము స్పెషల్ స్టేటస్ కోసం పోరాడుతుంటే మాత్రం మమ్మల్ని సపోర్ట్ చెయ్యరు, పైగా మమ్మల్ని అడ్డగిస్తారు. ఇదెక్కడి న్యాయం? మరింకెక్కడి రెండు తెలుగు రాష్ట్రాల స్ఫూర్తి? ఇంకెక్కడి రెండు తెలుగు రాష్ట్రాల సహకారం?

వ్యవసాయిక రాష్ట్రం అయిన ఆంధ్రాకి పోలవరం అత్యావశ్యకం. సాగు నీటి ప్రాజెక్టుల గురించి అనర్గళంగా చెప్పే మీకు, పోలవరం లేకపోవడం వలన ఎన్ని లక్షల ఎకరాలు నీటి సౌకర్యం లేకుండా ఎండిపోతున్నాయో, తత్కారణంగా ఎన్ని లక్షలమంది ప్రజలు ఆదాయలేమితో అలమటిస్తున్నారో కూడా అవగాహన వుంటుంది. అన్ని విషయాల తెలిసిన మీరు, పోలవరానికి వ్యతిరేకంగా కేంద్ర జల సంఘానికి లేఖలు వ్రాసి, అనుమతులు ఆలస్యం చేస్తూ ఆంధ్రకు అన్యాయం చేయడం సమర్థనీయమా? పోలవరం ఆపేసేందుకు మీరు చేస్తున్న ప్రయత్నాలకు సంతసించి ఆంధ్ర ప్రజలు మీకు స్వాగతం పలకాలా?

గెలిచిన పేరోలగంలో, ఆంధ్ర ముఖ్యమంత్రిని నీచంగా తిడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వేలు పెడతా అంటూ, మా సచివాలయాన్ని హేళన చేయడం, అనైతికత మాత్రమే కాదు, ఆంధ్రులు హర్షించరు కూడా. ఆంధ్ర దూషణలకు క్షమాపణ చెప్పండి, మాకు రావాల్సిన ఆస్తుల పంపకాలు చేయండి. విద్యుత్ బకాయిలు చెల్లించండి. అప్పుడు నిరభ్యంతరంగా వచ్చి మా ఆతిథ్యాన్ని స్వీకరించండి.

ఇక పార్టీల రాజకీయానికి వస్తే, లోక్‌సభలో మా అవిశ్వాసానికి మద్దత్తు పలకరు, పైపెచ్చు, బీజేపీకి రహస్య సపోర్టుగా ఆ అంశం రాకుండా సభా కార్యక్రమాలను అడ్డుకొంటారు! మీ రాష్ట్రంలో మీరు గెలిస్తే, ఇక్కడ ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్, కొత్తగా వచ్చిన జనసేన పార్టీలు టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకొంటారు. మీ వలన వచ్చిన కష్టనష్టాలన్నీ వదిలేసి మీ గెలుపును వారు సంబరాలు జరుపుకోవడమేమిటో సామాన్య ప్రజలమైన మాకు అర్థం కాదు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీగా వున్న వైఎస్సార్ పార్టీ మొన్న జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చెయ్యలేదు. జనసేన అసలే పట్టించుకోదు. తెలంగాణ రాష్ట్రంలో మీకు వ్యతిరేకంగా కావడం వారికి ఇష్టం లేదేమో. మీరేమో వారితో స్నేహ సంబంధాలు నెరుపుతూ తరుచూ సమావేశం అవుతుంటారు. ఒక వైపు ఆంధ్ర రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ కావాలి అంటూనే, ఆ ఆంధ్రా స్పెషల్ స్టేటస్‌కు వ్యతిరేకంగా, ఆంధ్రాకిస్తే, మాకూ ఇవ్వాలి అంటూ కేంద్రానికి లేఖలు వ్రాసే టీఆర్ఎస్‌తో ఈ రహస్య అనైతిక సంబంధాలేమిటో మా ప్రజలకు అర్థం కాదు.

మా ఆతిథ్యం కావాలంటూనే, మమ్మల్ని తిట్టిన, మా పైన విషం చిమ్మిన ఘటనలకి కనీసం విచారం కూడా వ్యక్తం చెయ్యకుండా, నిన్న మొన్న జరిగిన ఎన్నికల్లో కూడా అదే వైఖరి అవలంబించి, గెలిచిన పేరోలగంలో, ఆంధ్ర ముఖ్యమంత్రిని నీచంగా తిడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వేలు పెడతా అంటూ, మా సచివాలయాన్ని హేళన చేయడం, అనైతికత మాత్రమే కాదు, ఆంధ్రులు హర్షించరు కూడా. ఆంధ్ర దూషణలకు క్షమాపణ చెప్పండి, మాకు రావాల్సిన ఆస్తుల పంపకాలు చేయండి. విద్యుత్ బకాయిలు చెల్లించండి. అప్పుడే రెండు తెలుగు రాష్ట్రాలు అనే పేరుకి సార్థకత. అప్పుడు నిరభ్యంతరంగా వచ్చి మా ఆతిథ్యాన్ని స్వీకరించండి. అవేమీ జరుగకుండా, నేను తిట్టేది తిట్టేదే అంటే ఆంధ్రులు ఇకపై అంగీకరించరు. సాంకేతికంగా నేను రావచ్చు అంటే, టూరిస్ట్‌గా, జీవనోపాధి కోసం, లేదా రాజకీయాల కోసం కూడా ఈ భారతదేశంలో ఎక్కడికైనా వెళ్ళవచ్చు. కానీ ఆ ప్రజల మనసుల్లోకి పోవాలంటే మాత్రం న్యాయ బద్ధమైన, ధర్మనిష్ఠతో, నైతికమైన ఋజు ప్రవర్తన గల ప్రక్రియ ద్వారానే సాధ్యం. అదే నిజమైన రెండు తెలుగు రాష్ట్రాలు అనే స్ఫూర్తి.

■ కుమార్

సీబీఐ బాస్‌గా మళ్లీ అలోక్

(మొదటి పేజీ తరువాయి)



డైరెక్టర్ పదవిలో కూర్చోబెట్టింది. దీనిపై అలోక్‌వర్మతోపాటు పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై చీఫ్ జస్టిస్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం వాదనలు ఆలకించింది. సెలెక్షన్ కమిటీతో సంబంధంలేకుండా కేంద్రమే సీబీఐ డైరెక్టర్‌ను సెలవులో పంపడం, తాత్కాలికంగా మరొకరికి బాధ్యతలు అప్పగించడాన్ని అప్పుడే తప్పుపట్టింది. గత ఏడాది డిసెంబరు 6వ తేదీన తీర్పును రిజర్వు చేసింది. చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ మంగళవారం సెలవులో ఉండటంతో... ఆయన రాసిన 44 పేజీల తీర్పును జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ వెలువరించారు. "సీబీఐ డైరెక్టర్‌ను సెలవులో పంపడం, సస్పెన్షన్ చేయడం, మధ్యలోనే తొలగించడం... వంటి అధికారాలు కేంద్రానికి లేవు. ఏ నిర్ణయమైనా ఎంపిక కమిటీయే తీసుకోవాలి" అని తీర్పులో స్పష్టం చేశారు. సీబీఐలాంటి వ్యవస్థ అన్ని రకాల బాహ్య ప్రభావాలకు అతీతంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అప్పుడు మాత్రమే... స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు సాగించగలదని తెలిపారు. ఈ నేపథ్యంలో... సీబీఐ అధిపతి (డైరెక్టర్) స్వచ్ఛంగా, ఇతరులకు ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు.

వారంలో కమిటీ భేటీ...

అలోక్‌వర్మ అవినీతిపై వచ్చిన ఆరోపణలపై సీవీసీ ఇంకా విచారణ జరుపుతున్నందున... ఆయనపై చర్యలు తీసుకునే విషయాన్ని ఎంపిక కమిటీకే సుప్రీంకోర్టు వదిలేసింది. కమిటీ వారంలోపు సమావేశం కావాలని కూడా ఆదేశించింది. అలోక్ వర్మ ఈనెల 31వ తేదీన రిటైర్ అవుతున్నారు. ఆలోపు సుప్రీం నిర్ణయం వెలువడక పోవచ్చునని, 'సెలవులో' ఉండగానే రిటైర్ అవుతారని తొలుత భావించారు. కానీ... అంతకు ముందే ఆయనకు ఊరట లభించినట్లే! కమిటీ సమావేశమై... ఆయనకు ఉద్వాసన పలికితే మాత్రం పరిస్థితి వేరుగా ఉంటుంది. ఈ కేసులో 'కామన్ కాజ్' స్వచ్ఛంద సంస్థ, కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే కూడా భాగస్వాములయ్యారు.

దురదృష్టకర పరిణామం!

'దురదృష్టకర పరిస్థితుల'వల్లే అలోక్ వర్మను సెలవులో పంపాలని సీవీసీ సిఫారసు చేసిందని సుప్రీం తన తీర్పులో వ్యాఖ్యానించింది. "అలోక్ వర్మపై కేంద్ర కేబినెట్ సెక్రటరీకి ఫిర్యాదులు వచ్చాయి. దీనికి సంబంధించిన సమాచారాన్ని సీబీఐ డైరెక్టర్‌గా ఉన్న వర్మను కోరారు. ఆ సమాచారం ఇచ్చే బదులు, తనపై ఎవరు ఫిర్యాదు చేశారనే అంశంపై ఆయన దృష్టి సారించారు. ఇదేక్రమంలో సీబీఐ స్పెషల్ డైరెక్టర్ రాకేశ్ అస్థానాపై నిర్దిష్టంగా ఆరోపణలు చేశారు" అంటూ సీవీసీ నివేదికను ఉటంకించింది.

ఇదీ నేపథ్యం..!

న్యూఢిల్లీ, జనవరి 8: సీబీఐలో వివాదం.. సుప్రీంకోర్టులో విచారణ జరిగిందిలా..!

- 2017 జనవరి 19: సీబీఐ చీఫ్‌గా అలోక్ కుమార్ వర్మ నియామకం.
- 2017 అక్టోబరు 22: సీబీఐ స్పెషల్ డైరెక్టర్‌గా ఆస్థానా నియామకం.
- 2017 నవంబరు 2: ఆస్థానా నియామకాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.
- 2017 నవంబరు 28: పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు
- 2018 జూలై 12: అలోక్ వర్మ విదేశీ పర్యటనలో ఉండగా.. పదోన్నతులపై సీవీసీ ఒక సమావేశం నిర్వహించింది. ఆస్థానాను పిలిచింది. దీనిని వర్మ వ్యతిరేకించారు. యాక్టింగ్ డైరెక్టర్‌గా తాను ఎవరినీ ప్రతిపాదించలేదని చెప్పారు.
- 2018 ఆగస్టు 24: అలోక్ వర్మ ప్రవర్తన సరిగా లేదంటూ కేబినెట్ కార్యదర్శికి ఆస్థానా ఫిర్యాదు. దీనిని సీవీసీకి పంపారు.
- 2018 అక్టోబరు 15: లంచం తీసుకున్నారన్న ఆరోపణలపై ఆస్థానా, సీబీఐ డీఎస్పీ దేవేంద్ర కుమార్‌తో పాటు మరికొందరిపై సీబీఐ ఎఫ్ఐఆర్.
- 2018 అక్టోబరు 22: సీబీఐ కేసుల నుంచి మాంసం ఎగుమతిదారు ఖురేషీని బయటపడేస్తానన్న వ్యాపారవేత్త సతీశ్ సానా వాంగ్మూలాన్ని మార్చారన్న ఆరోపణలపై దేవేంద్ర కుమార్ అరెస్ట్.
- 2018 అక్టోబరు 23: అర్ధరాత్రి అలోక్ వర్మను సెలవుపై పంపిన కేంద్రం. తాత్కాలిక సీబీఐ చీఫ్‌గా ఎం.నాగేశ్వరరావు నియామకం.
- 2018 అక్టోబరు 24: కేంద్రం ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన అలోక్ వర్మ. ఇదే రోజున వర్మ, ఆస్థానా, ఖురేషీకి సంబంధించిన ఫైళ్లను స్వాధీనం చేసుకున్న సీబీఐ బృందం. 13 మంది సీబీఐ అధికారుల బదిలీ.
- 2018 అక్టోబరు 26: అలోక్ వర్మపై 2 వారాల్లోగా దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని సీవీసీని ఆదేశించిన సుప్రీంకోర్టు.
- 2018 డిసెంబరు 5: సీబీఐలోని ఇద్దరు అత్యున్నత అధికారుల తీరు సంస్థను హేళన చేసే విధంగా ఉందని సుప్రీంకోర్టుకు చెప్పిన కేంద్రం.
- 2018 డిసెంబరు 7: తీర్పును వాయిదా (రిజర్వ్) వేసిన సుప్రీంకోర్టు.
- 2019 జనవరి 8: వర్మను సెలవుపై పంపుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టేసిన సుప్రీంకోర్టు. తిరిగి సీబీఐ చీఫ్‌గా నియమిస్తూ తీర్పు.

మోదీ వైదొలగాలి

'సుప్రీంకోర్టు మోదీని, ఆయన కార్యాలయాన్ని తప్పుబట్టింది. మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి.'

- సీతారాం ఏచూరి, సీపీఎం

వర్మ పదవీకాలాన్ని పొడిగించాలి

'సుప్రీంకోర్టు తీర్పు మోదీకి, సీవీసీకి చెంపపెట్టు. వీరిద్దరినీ బాధ్యుల్ని చేయాలి. సీబీఐ డైరెక్టర్‌గా అలోక్ వర్మను ఎన్ని రోజులు సెలవుపై పంపారో అన్ని రోజులూ ఆయన పదవీకాలాన్ని పొడిగించాలి.'


- సురవరం సుధాకర్‌రెడ్డి, సీపీఐ

రాఫెల్ దర్యాప్తు నుంచి..
ఇక మోదీని రక్షించలేరు: రాహుల్



న్యూఢిల్లీ, జనవరి 8: సీబీఐ డైరెక్టర్ అలోక్‌వర్మ పునర్నియామకంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ హర్షం వ్యక్తం చేశారు. రాఫెల్ వ్యవహారంపై దర్యాప్తు నుంచి ప్రధాని మోదీని ఇక ఎవరూ రక్షించలేరని తెలిపారు. రూ.30 వేల కోట్ల ప్రజాధనాన్ని తన మిత్రుడు అనిల్ అంబానీకి ఇచ్చారని నిస్సందేహంగా దేశమంతా తెలుస్తుందన్నారు. మంగళవారం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడారు. 'రాఫెల్‌పై అలోక్‌వర్మ దర్యాప్తు చేయబోతున్నారని తెలిసి.. అర్ధరాత్రి ఆయన్ను పదవి నుంచి తొలగించారు. ఇప్పుడు సుప్రీంకోర్టు మళ్లీ ఆయనకు పదవి కట్టబెట్టింది. చర్చకు రాకుండా మోదీ పారిపోయారు. ఇప్పుడు ఆయన, ప్రభుత్వం దర్యాప్తు నుంచి తప్పించుకోవడం అసాధ్యం. ఇక ఏం జరుగుతుందో చూద్దాం. సత్యం నుంచి ఎవరూ తప్పించుకోజాలరు' అని వ్యాఖ్యానించారు.రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం వరుసగా అబద్ధాలు చెబుతూ వస్తున్నారని ధ్వజమెత్తారు.

వర్మ, అస్థానాలను సెలవుపై పంపడం సబబే
సీబీఐని రక్షించేందుకే: జైట్లీ



సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మ, ప్రత్యేక డైరెక్టర్ రాకేశ్ అస్థానాలను కేంద్రం సెలవుపై పంపడాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గట్టిగా సమర్థించుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థను పరిరక్షించడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని పార్లమెంటు ఆవరణలో వెల్లడించారు. 'పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న వీరిద్దరిపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) సిఫారసు మేరకు నిర్ణయం తీసుకున్నాం. ఇది పూర్తిగా చట్టబద్ధమే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత దర్యాప్తు, విశ్వసనీయత దృష్ట్యా సీబీఐ విశాల ప్రయోజనాల కోసం ఇద్దరినీ బాధ్యతలకు దూరంగా ఉంచాలని ప్రభుత్వం భావించింది.

ఇలాంటి వాటిలో ఆయనే తొలి ప్రధాని

'సుప్రీంకోర్టు ముందు సీబీఐని నాశనం చేయజూసిన తొలి ప్రధాని మోదీ. సీవీసీ విశ్వసనీయతనూ ధ్వంసంచేశారు. సీబీఐ డైరెక్టర్‌పై ఇచ్చిన చట్టవిరుద్ధ ఆదేశాలను సుప్రీం కొట్టివేసింది. ఇలాంటిది ఎదుర్కొంటున్న తొలి ప్రధాని కూడా ఆయనే. మోదీ అంటే 'మజిలింగ్ ఆఫ్ డెమోక్రటిక్ ఇన్‌స్టిట్యూషన్స్.'

- రణదీప్ సుర్జేవాలా, కాంగ్రెస్

ప్రభుత్వానికి గుణపాఠం

'సుప్రీంకోర్టు తీర్పు మోదీ ప్రభుత్వానికి గుణపాఠం. మేం ఏ వ్యక్తికీ వ్యతిరేకం కాదు. తీర్పును స్వాగతిస్తున్నాం. ఇతరులపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ రోజు ఆయా ఏజెన్సీలను ఉపయోగిస్తే.. రేపు ఇంకొకరు వాటిని మీపై ప్రయోగిస్తారు. అప్పుడు ప్రజాస్వామ్యం ఏమవుతుంది?'

-మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్

అయోధ్యపై రాజ్యాంగ ధర్మాసనం
సీజే నేతృత్వంలో నలుగురు జడ్జిలు

న్యూఢిల్లీ, జనవరి 8: రామజన్మభూమి-బాబ్రీ మసీదు స్థల వివాదంపై సుప్రీంకోర్టు మంగళవారం ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. అయోధ్య అప్పీళ్లపై విచారణను ఎప్పుడు చేపట్టాలో రాజ్యాంగ ధర్మాసనం గురువారం ప్రకటించనుంది. సీజే రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లు ఉన్నారు. అయోధ్య కేసులపై తగిన ధర్మాసనం ఈనెల 10న తదుపరి ఉత్తర్వులు ఇస్తుందని సుప్రీంకోర్టు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. రామాలయ నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు చట్టం లేదా ఆర్డినెన్స్ తీసుకురావాలంటూ హిందూత్వ సంస్థలు ప్రభుత్వంపై ఒత్తిళ్లు పెంచుతున్న నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టీ సుప్రీంకోర్టుపై పడింది.

జగన్ నడక చివరకు..
నేడు ప్రజా సంకల్ప యాత్ర ముగింపు

- 341 రోజులు... 3,656 కిలోమీటర్లు
- కవిటి నుంచి ఇచ్ఛాపురం చేరుకొని యాత్ర ఆపనున్న ప్రతిపక్ష నాయకుడు
- పైలాన్ ఆవిష్కరించి..సభలో ప్రసంగం
- సభకు భారీగా ఏర్పాట్లు చేసిన వైసీపీ


శ్రీకాకుళం, ఇచ్ఛాపురం, కవిటి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర బుధవారం ముగియనుంది. ప్రస్తుతం ఆయన యాత్ర శ్రీకాకుళం జిల్లా కవిటి మండలంలో సాగుతుండగా, బుధవారం ఉదయం అక్కడి నుంచి బయలుదేరి ఇచ్ఛాపురం చేరుకుంటారు. మధ్యాహ్నం 1.15 గంటలకు జాతీయ రహదారిని ఆనుకుని బహుదా నదికి సమీపంలో నిర్మించిన పాదయాత్ర పైలాన్‌ను ఆయన ఆవిష్కరిస్తారు. అక్కడే 341 రోజులుగా 3,656 కిలోమీటర్ల మేర సాగిన తన యాత్రను ఆయన ముగిస్తారు. ఊరేగింపుగా ఇచ్ఛాపురం పాతబస్టాండ్ వరకు నడిచి.. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ సభను భారీఎత్తున విజయవంతం చేయడం కోసం ఇప్పటికే ఆ పార్టీ కీలక నేతలంతా మంగళవారం రాత్రి ఇచ్ఛాపురం చేరుకున్నారు. 2017 నవంబరు 6న కడప జిల్లా ఇడుపులపాయ నుంచి వైఎస్ జగన్ తన పాదయాత్రను ప్రారంభించారు. 13 జిల్లాల్లో 134 నియోజకవర్గాల మీదుగా 231 మండలాలు, 2516 గ్రామాలు, 54 మున్సిపాలిటీలు, ఎనిమిది కార్పొరేషన్ల మీదుగా ఈ యాత్ర సాగింది. ఈ క్రమంలో 124 సభలు, సమావేశాలు, 55 ఆత్మీయ సమావేశాల్లో జగన్ పాల్గొన్నారు. రోజుకు 12 నుంచి 15 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగినట్టు ఆ పార్టీ నేతలు తెలిపారు. కడప జిల్లాలో ప్రారంభమయిన ఆయన యాత్ర, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల మీదుగా శ్రీకాకుళం చేరుకొంది. అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలో 50 రోజులపాటు ఆయన నడిచారు. కాగా, ప్రజా సంకల్ప యాత్ర ముగింపు సభకు తరలిరావాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశీల రఘురాం పిలుపునిచ్చారు.



పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

పలకరింపులతో సాగిన యాత్ర..

మంగళవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా కొత్తూరు వద్ద ప్రారంభమైన పాదయాత్ర కవిటి మీదుగా ఆసుపత్రి రోడ్డు గుండా శ్రీహరిపురం, తొత్తిడిపుట్టుగ, బొర్రపుట్టుగ , రాజపురం మీదుగా కొజ్జిరియా వరకూ సాగింది. మహిళలు, చిన్నారులను పలకరిస్తూ జగన్ నడిచారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తొత్తిడిపుట్టుగలోని కొందరు బాధితులను ఆయన కలుసుకొని మాట్లాడారు. తాను అధికారం చేపట్టిన వెంటనే కిడ్నీ రోగులకు రూ.10 వేలు పింఛన్, బెహరా, సామంత సామాజికవర్గాలకు ఆర్థిక భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు. అభివాదాలు, ఆత్మీయ పలకరింపులు, సెల్ఫీలు దిగుతూ పాదయాత్ర కొనసాగించారు. సాయంత్రం కొజ్జిరియా జంక్షన్ వద్ద పాదయాత్రను ముగించారు. విజయవాడ టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సోదరుడు, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుద్దా నాగేశ్వరరావు జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు.



ఇచ్ఛాపురంలో ఆవిష్కరణకు సిద్ధమైన పైలాన్

ముగ్గురి యాత్రకు గుర్తుగా..

పాదయాత్రకు గుర్తుగా ఇచ్ఛాపురంలో నిర్మిస్తున్న పైలాన్‌కు గెలాక్సీ గ్రానైట్ వాడారు. రూ. రెండు కోట్లను ఈ నిర్మాణం కోసం వెచ్చించారు. గతంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన కుమార్తె షర్మిల చేపట్టిన పాదయాత్ర, ఇప్పుడు జగన్ పాదయాత్ర కలిపి మొత్తం ముగ్గురి పాదయాత్రలు గుర్తుకు వచ్చేలా ప్రజాప్రస్థాన ప్రాంగణాన్ని నిర్మించారు. జగన్ పాదయాత్ర 13 జిల్లాల్లో సాగిందనేదానికి గుర్తుగా ఈ స్థూపం అడుగునుంచి అన్నే మెట్లు నిర్మించారు. మొత్తం నాలుగు పిల్లర్లపై మూడు అంతస్తులో ఈ స్థూపం నిర్మాణం జరిగింది. మొదటి అంతస్తులోలో వైఎస్ జగన్ పాదయాత్ర ఫొటో, రెండో అంతస్తులో వైఎస్ ఫొటోను ఉంచారు. స్థూపం అడుగు నుంచి పై వరకు 15 అడుగుల ఎత్తులో పార్టీ పతాకాన్ని ఏర్పాటు చేశారు. అలాగే పాదయాత్ర స్థూపం చుట్టూ ఉన్న ప్రహరీపై పాదయాత్ర విశేషాలు పొందుపరిచారు.

విరాళాల కోసమే ఢిల్లీకి బాబు

- బడ్జెట్‌కు మించిన అవినీతి: విజయసాయి

న్యూఢిల్లీ, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామికవేత్తలను కలిసి పార్టీ విరాళాలు సేకరించడానికే సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వచ్చారని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపించారు. చంద్రబాబు రాష్ట్ర బడ్జెట్‌కు మించి అవినీతి చేశారని, ప్రతి కేబినెట్ సమావేశంలో కారుచౌకకు భూములను విక్రయించాలని నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. చంద్రబాబుపై వైసీపీ ముద్రించిన 'అవినీతి చక్రవర్తి' పుస్తకాన్ని ఎంపీలు విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాద్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. రాజధాని భూముల్లో, లోటు బడ్జెట్‌లో అవినీతి చేశారని ఆరోపించారు. కేం ద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన రుణాలకు రికార్డు లేదు. ఈ అంశాలపై దర్యాప్తు చేయాలని, లేకపోతే కోర్టుకు వెళ్తామని చెప్పారు. వైసీపీ ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనుగోలు చేశారని, చంద్రబాబు నిజస్వరూపం చెప్పడానికే ఈ పుస్తకాన్ని తెచ్చామని మేకపాటి చెప్పారు. బాబు అవినీతిపై కేంద్రం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు 600 హామీలిచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని వేమిరెడ్డి ఆరోపించారు. అవినీతి డబ్బుతో ఎన్నికల్లో గెలవడానికి సీఎం ప్రయత్నిస్తున్నారని వరప్రసాద్ విమర్శించారు.



అవినీతి చక్రవర్తి పుస్తకాన్ని చూపిస్తున్న విజయసాయి

పత్రికా ప్రకటనల రేట్లు 25% పెంపు

- ప్రింట్ మీడియాకు మోదీ సర్కారు బొనాంజా

న్యూఢిల్లీ, జనవరి 8: ప్రింట్ మీడియాలో ఇచ్చే ప్రభుత్వ ప్రకటనల ధరలను మోదీ సర్కారు 25 శాతం పెంచింది. ఇది చిన్న, మధ్యతరహా పత్రికలకు బొనాంజా. సమాచార, ప్రసార శాఖ మంగళవారం టారిఫ్ పెంపు విషయాన్ని ప్రకటించింది. ఈ రోజు నుంచే కొత్త రేట్లు అమలులోకి వస్తాయని తెలిపింది. ఎనిమిదో రేట్ స్ట్రక్చర్ కమిటీ సిఫారసు మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పెరిగిన న్యూస్‌ప్రింట్ ధరలు, ప్రాసెసింగ్ చార్జీలతో పాటు ఇతర అంశాలను కమిటీ పరిగణించింది. చాలా కాలంగా వివిధ పత్రికలు అడ్వర్టైజ్‌మెంట్ టారిఫ్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. వాస్తవానికి 50-80 శాతం పెంచాలని ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ డిమాండ్ చేసిందని సమాచార శాఖ అధికారి ఒకరు తెలిపారు.

'ప్రజాపంపిణీ'లో సమ్మెలకు చెక్
అత్యవసర సేవల పరిధిలోకి పీడీఎస్
6 నెలలపాటు సమ్మెలు నిషేధం

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రజాపంపిణీ వ్యవస్థలో సమ్మెలకు రాష్ట్ర ప్రభుత్వం చెక్ పెట్టింది. ఈ వ్యవస్థలో సేవలందించేవారు ఎవరూ ఇకపై సమ్మెలకు దిగకుండా 'ప్రజాపంపిణీ వ్యవస్థ'ను అత్యవసర సేవల పరిధిలోకి తీసుకొచ్చింది. ఏపీ అత్యవసర సేవల చట్టం-1971లోని (నంబరు 20) సెక్షన్ 2ను అనుసరించి అందులో చేర్చినట్టు స్పష్టం చేసింది. దీంతో సమ్మెలు, సామూహిక సెలవులు, పంపిణీకి ఆటంకం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం కుదరదంటూ జీవో నంబరు-1ని విడుదల చేసింది. అలాగే ఆ చట్టం మేరకు ప్రజాపంపిణీ వ్యవస్థలో ఆరు నెలల పాటు సమ్మెలను నిషేధిస్తూ మరో ఉత్తర్వు జారీచేసింది. ఇక నుంచి ప్రతి ఆరు నెలలకోసారి ఈ ఉత్తర్వు జారీచేస్తారు. దీనివల్ల ప్రజాపంపిణీ వ్యవస్థలో సేవలందిస్తున్నవారెవరూ సమ్మెలోకి వెళ్లడం సాధ్యం కాదు.



సీవీ (కరిక్యులం విటే).. జాబ్ సెర్చ్‌లో ప్రొఫెషనల్ అప్రోచ్‌కు ప్రతిరూపం. సాధించిన విజయాలు, భవిష్యత్ లక్ష్యాల ఆధారంగా సానుకూల ధోరణితో మనల్ని మనం ప్రెజెంట్ చేసుకోవడానికి దోహదపడే కీలకమైన డాక్యుమెంట్. అటువంటి సీవీలో రిక్రూటర్లను ఆకట్టుకునే అంశాలు ఏమిటి? వేటిని క్రాస్‌చెక్ చేసుకుంటారు? అసలు సీవీని మొదట చూడగానే వారు ఏయే విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు? అనే అంశాలను ఒకసారి చూద్దాం..

రిక్రూటర్లు ఏం చూస్తారు?

వ్యక్తిగత నైపుణ్యాలు, అర్హతలు, సాధించిన విజయాలు వంటి వాటిని సంక్షిప్తంగా ఆసక్తితో, ఆకట్టుకునేలా రీడర్ ఫ్రెండ్లీగా సీవీని రూపొందించుకోవాలి. ఈ విషయంలో కొన్ని అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది.

స్కిల్ - టాలెంట్

రిక్రూటర్లు ముందుగా సీవీలోని స్కిల్, టాలెంట్ కాలమ్‌ను పరిశీలిస్తారు. అయితే చాలా మంది జాబ్ సీకర్స్ నైపుణ్యాలు (స్కిల్స్), ప్రతిభ (టాలెంట్) రెండిటిని ఒకటే అంశంగా సీవీలో పేర్కొంటారు. కానీ ఇవి రెండు వేర్వేరు అంశాలు. ఉదాహరణాకు జావా / హెచ్‌టిఎంఎల్ / సిఎస్ఎస్‌లో ప్రావీణ్యం ఉండడాన్ని నైపుణ్యంగా భావిస్తారు. ఈ లాంగ్వేజెస్‌ను ఉపయోగించి ప్రోగ్రామ్స్ లేదా కోడ్స్ రాసే సామర్థ్యాన్ని ప్రతిభ (టాలెంట్)గా పరిగణిస్తారు. ఉద్యోగ నిర్వహణలో కీలకమైన ఇటువంటి అంశాలకు రిక్రూటర్లు చాలా ప్రాధాన్యం ఇస్తారు.

కాబట్టి స్కిల్, టాలెంట్ రెంటిని మిక్స్ చేయకుండా వేర్వేరుగా సీవీలో ప్రెజెంట్ చేయాలి. వీటికి సంబంధించిన సమాచారాన్ని 2-3 లైన్లలో సంక్షిప్తంగా, విడివిడిగా వివరించాలి. అంతేగానీ ఎక్కువ సమాచారాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో సుదీర్ఘ పేరాగ్రాఫ్‌లతో సీవీని రూపొందించడం సరికాదు. రిక్రూటర్లు అంత సుదీర్ఘ సమాచారాన్ని చదవడానికి ఆసక్తి చూపించరు.

గ్యాప్.. సాధారణమే

అనుభవం విషయంలో జాగ్రత్తలు ఉండాలి. ఈ సందర్భంగా పేర్కొంటున్న సంవత్సరాలన్నీ వరుస క్రమంలో ఎటువంటి గ్యాప్‌లు లేకుండా ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ ఏదైనా గ్యాప్ ఉంటే ఆ విషయాన్ని, అందుకు గల కారణాన్ని వివరించాలి. గ్యాప్ విషయంలో స్పష్టతతో లేకపోతే దాని ప్రభావం నెగిటివ్‌గా ఉంటుంది. సొంతంగా బిజినెస్ చేయడం, ఉన్నత చదువులు తదితర కారణాలతో ప్రస్తుతం చాలా మంది కెరీర్ మధ్యలో బ్రేక్ తీసుకుంటున్నారు. దీంతో ఎక్స్‌పీరియెన్స్ కాలమ్‌లో గ్యాప్ వస్తుంది. కాబట్టి ఆ గ్యాప్ ఎందుకు వచ్చింది, దానికి గల కారణాలను సవివరంగా పేర్కొనాలి. ప్రస్తుతం చాలా కంపెనీలు కెరీర్ గ్యాప్‌ను సాధారణ అంశంగానే భావిస్తున్నాయి. కాబట్టి నెగిటివ్ ఇంప్రెషన్ క్రియేట్ అవుతుందనే ఉద్దేశంతో కెరీర్ గ్యాప్‌ను దాచిపెట్టే ప్రయత్నం చేయవద్దు.

ఒకటికి రెండుసార్లు

సీవీ అనేది ప్రొఫెషనల్ అప్రోచ్‌కు ప్రతిరూపం వంటింది. కాబట్టి అందులోని ఫ్యాక్ట్స్‌ను ఒకటి రెండుసార్లు జాగ్రత్తగా చెక్ చేసుకోవాలి. స్కూలింగ్, కాలేజ్, స్కిల్స్, ఎక్స్‌పీరియెన్స్, అఛీవ్‌మెంట్స్ వంటి అంశాలు తప్పులు లేకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే వీటి ఆధారంగానే ఉద్యోగ బాధ్యతలు అప్పగిస్తారు. సీవీలో ఫ్యాక్ట్స్‌కు అనుగుణంగా సామర్థ్యం లేకపోవడం కెరీర్ పరంగా రెడ్ సిగ్నల్‌గా పరిణమిస్తుంది.

బ్యాడ్ రిఫరెన్స్

చాలా మంది జాబ్ సీకర్స్ రిఫరెన్స్‌ను కూడా షేర్ చేస్తుంటారు. ఎంతో కీలకమైన రిఫరెన్స్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వీటిని క్రాస్ చెక్ చేసే రిఫర్ చేసిన వ్యక్తి సరిగ్గా స్పందించకపోతే బ్యాడ్ ఇంప్రెషన్ క్రియేట్ అవుతుంది. అంతేకాకుండా రిక్రూటర్లు రిఫరెన్స్‌ను తప్పకుండా క్రాస్‌చెక్ చేసుకుంటారు. కాబట్టి బాగా తెలిసి, ఫోన్ చేయగానే చురుగ్గా స్పందించే వ్యక్తి నుంచి మాత్రమే రిఫరెన్స్ తీసుకోవడం ప్రయోజనకరం. రిఫరెన్స్ అవసరం అనే ఉద్దేశంతో ఏదో ఒకటి షేర్ చేస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందనే విషయాన్ని మర్చిపోకూడదు.

పరిధి దాటొద్దు

ఆకర్షణీయమైన నమూనా (టెంప్లేట్)లో అందమైన, అర్థవంతమైన పదాలతో చూడగానే ఆకట్టుకునే విధంగా సీవీని రూపొందించడం ప్రయోజనకరమే. రిక్రూటర్లు వారానికి కొన్ని వందల సంఖ్యల్లో సీవీ, రెజ్యూమెలను పరిశీలిస్తుంటారు. వాటిలో ఏ రెజ్యూమె ఏ నమూనా (టెంప్లేట్)లో ఉందో చెప్పడం రిక్రూటర్లకు కూడా కష్టమే. కాబట్టి టెంప్లేట్ వంటి అంశానికి అంతగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. కాబట్టి ఒక నమూనాలో పరిధి మేరకు సింపుల్‌గా చదవడానికి సౌకర్యవంతంగా ఉండేలా సీవీ రూపొందించుకోవాలి. అంతేకానీ పిక్చర్స్, డిజైన్స్ వంటి వాటితో సీవీని అడ్డదిడ్డంగా రూపొందించడం సమంజసం కాదు.

క్రమానుసారంగా

విజయాలు.. చాలా కీలకమైనవి. విద్యార్థి లేదా ఉద్యోగ జీవితంలో సాధించిన విజయాలను సీవీలో కాలక్రమానుసారం క్రమ పద్ధతిలో పేర్కొనాలి. కానీ చాలా మంది ఎటువంటి టైమ్‌లైన్‌ను ఫాలోకాకుండా అడ్డదిడ్డంగా అఛీవ్‌మెంట్స్‌ను మిక్స్ చేస్తుంటారు. అలా కాకుండా ఒక క్రమంలో అఛీవ్‌మెంట్, సమయం, దాని వల్ల ఏర్పడిన ప్రభావం వంటి అంశాలను విపులంగా వివరించాలి. రిక్రూటర్లకు ఈ అంశమే ఎక్కువ ఆసక్తిని కలిగిస్తుంది.

సోషల్ నెట్‌వర్కింగ్

చాలా మంది రిక్రూటర్లు ఇంటర్వ్యూ చేయబోయే వ్యక్తి గురించిన సమాచారాన్ని ముందుగానే తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఇందుకు సోషల్ నెట్‌వర్కింగ్ సైట్స్‌ను ఉపయోగించుకుంటారు. కాబట్టి ఆన్‌లైన్ ప్రొఫైల్‌ను జాబ్ సెర్చ్‌కు అనుకూలంగా ఉండేలా చూసుకోవాలి. జాబ్ / ఇండస్ట్రీకి సంబంధించిన కీ వర్డ్స్ ప్రొఫైల్ హెడ్డింగ్‌లో ఉండేలా జాగ్రత్తపడాలి. సంబంధిత రంగంలోని లేటెస్ట్ న్యూస్, అప్‌డేట్స్‌ను షేర్ చేస్తూ ఉండాలి. తద్వారా రిక్రూటర్లు ఒక నిర్ణయానికి రావడానికి కావల్సిన మంచి రిఫరెన్స్ లభించనట్లవుతుంది.



ఇంజనీరింగ్, మెడిసిన్, కంప్యూటర్ కోర్సులకు దీటుగా ఉపాధి పరంగా నెంబర్ వన్‌గా నిలుస్తోన్న కోర్సు.. చార్టర్డ్ అకౌంటెన్సీ (సీఏ). ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, వ్యాపార, వాణిజ్య రంగాల్లో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా సీఏ నిపుణులకు డిమాండ్ ఏర్పడింది. దీంతో సీఏ కోర్సు పట్ల యువతలో ఆదరణ పెరిగింది. మన దేశంలో సీఏ కోర్సును ఐసీఏఐ (ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా) నిర్వహిస్తుంది. వ్యాపార, వాణిజ్య రంగాల్లో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఐసీఏఐ సీఏ కోర్సును మరింత ప్రభావవంతంగా రూపొందించే లక్ష్యంతో ఎన్నో సంస్కరణలను ప్రవేశపెడుతూనే ఉంది. అందులో భాగంగా ఇటీవల కాలంలో తీసుకొచ్చిన మార్పులను పరిశీలిద్దాం..

సీఏ ఫైనల్ పరీక్షలో.. మల్టిపుల్ ఛాయిస్!

దిక్సూచి

30 శాతం మల్టిపుల్ ఛాయిస్

సీఏ కోర్సులో సాధారణంగా ఫౌండేషన్, ఇంటర్, ఫైనల్ అనే మూడు దశలు ఉంటాయి. వీటిల్లో ఇంటర్మీడియెట్, ఫైనల్ దశల్లో నిర్వహించే పరీక్షలకు సంబంధించి ఐసీఏఐ కీలక మార్పులు చేసింది. వీటి ప్రకారం ఇంటర్మీడియెట్, ఫైనల్ దశల ఫైనల్ పరీక్షల్లో ఇక నుంచి 30 శాతం మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలను ఇవ్వనున్నారు. ఈ ఏడాది మే నెలలో జరిగే ఫైనల్ పరీక్షల ద్వారా ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. సబ్జెక్టివిటీని తగ్గించడంతోపాటు ఆయా అంశాల్లో విద్యార్థుల లోతైన అవగాహనను పరీక్షించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని ఐసీఏఐ భావిస్తుంది. మారుతున్న కాలానికనుగుణంగా విద్యార్థులను మరింత నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు సీఏ విద్యలో ఐసీఏఐ ఎన్నో సంస్కరణలను తీసుకురాలని నిర్ణయించింది. అందులో భాగంగానే ఫైనల్ పరీక్షలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలను ప్రవేశపెట్టింది. సీఏ ఇంటర్మీడియెట్, ఫైనల్ దశల్లో రెండు గ్రూపులు ఉంటాయి. అవి.. గ్రూప్-1, గ్రూప్-2. గ్రూప్-1లో నాలుగు పేపర్లు, గ్రూప్-2లో నాలుగు పేపర్లు మొత్తమ్మీద ఎనిమిది పేపర్లు ఉంటాయి.

నూతన ఐచ్ఛికాలు

ప్రపంచవ్యాప్తంగా ఆయా రంగాల్లో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ఐఏఈఎస్‌బీ (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అకౌంటింగ్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్ బోర్డ్) మార్గదర్శకాల మేరకు గతేడాది నుంచి సీఏ విద్యలో నూతన ఐచ్ఛికాల (ఎలెక్టివ్స్)ను ప్రవేశపెట్టింది. అవి.. రిస్క్ మేనేజ్‌మెంట్, ఇంటర్నేషనల్ ట్యాక్సేషన్, ఫైనాన్షియల్ - క్యాపిటల్ మార్కెట్స్, గ్లోబల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్. రాబోయే కాలంలో సీఏ చేసే వారికి తాము ఎంచుకున్న రంగంపై పరిపూర్ణ అవగాహన ఉండేందుకు ఈ స్పెషలైజేషన్స్‌ను సిలబస్‌లో చేర్చారు.

మూల్యాంకనంలోనూ...

మూల్యాంకన ప్రక్రియలో ఐసీఏఐ మరిన్ని సంస్కరణలను తీసుకొచ్చే దిశగా ఆలోచనలు చేస్తుంది. అందులో భాగంగా గతేడాది నవంబరులో నిర్వహించిన ఫైనల్ పరీక్షల నుంచి సెంట్రలైజ్డ్ ఎవల్యూషన్ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేసింది. దీని ప్రకారం ఎగ్జామినర్ సమాధాన పత్రాలను హెడ్ ఎగ్జామినర్ /అసోసియేట్ ఎగ్జామినర్ సమక్షంలో మూల్యాంకనం చేస్తాడు. అయితే ఈ పైలట్ ప్రాజెక్ట్‌లోని లోటుపాట్లను సమీక్షించిన తరవాతే దీని అమలుపై ఐసీఏఐ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

పారదర్శకతకు.. డిజిటల్

మూల్యాంకనంలో మరింత పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఐసీఏఐ ఇంటర్మీడియెట్ స్థాయిలో డిజిటల్ ఎవాల్యూయేషన్‌ను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం గతేడాది నవంబరులో నిర్వహించిన ఐదు పరీక్ష పేపర్లను మూల్యాంకనం చేశారు. ఈ విధానంలో అప్పటికే రూపొందించిన సాంకేతిక వ్యవస్థ ద్వారా సంబంధిత కార్యకలాపాలను పర్యవేక్షించడం, ఎగ్జామినర్ సామర్థ్యాన్ని పరీక్షించడం చేస్తారు. దీంతో మూల్యాంకన సమయం తగ్గడంతోపాటు నాణ్యత కూడా పెరుగుతుంది.

అన్నీ ఆన్‌లైన్‌లో

విద్యార్థులు, ఔత్సాహికులు సంబంధిత విషయాల కోసం రీజనల్ / బ్రాంచ్ ఆఫీసులు చుట్టూ తిరగకుండా ఉండేందుకు అన్ని వ్యవహారాలను ఆన్‌లైన్‌లో పూర్తి చేసే విధంగా ఐసీఏఐ ఏర్పాట్లు చేస్తోంది. తద్వారా ఈ-మెయిల్, ఫోన్ నెంబర్స్, చిరునామా వంటి విషయాల అప్‌డేట్, వివిధ రకాల దరఖాస్తులను పూరించడం, వాటి స్టేటస్‌ను తెలుసుకోవడం తరహా పనులను ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చు. త్వరలోనే ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. అంతేకాకుండా గతేడాది ఆగస్టులో 50 శాతం ఫీజు రాయితీతో లైవ్ వర్చువల్ క్లాసెస్ (ఎల్‌వీసీ)ను ఐసీఏఐ ప్రవేశపెట్టింది.

8 లక్షల మంది విద్యార్థులు

దేశంలో సీఏ విద్యకు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షించే సంస్థ ఐసీఏఐ.. చార్టర్డ్ అకౌంట్స్ యాక్ట్, 1949 మేరకు ఏర్పాటైంది. దీనికి స్వయం ప్రతిపత్తి హోదా ఉంది. ప్రపంచంలో రెండో అతి పెద్ద అకౌంటింగ్ బాడీగా ఐసీఏఐ గుర్తింపు పొందింది. ఈ సంస్థ కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో పని చేస్తుంది. ప్రస్తుతం ఇందులో 2.70 లక్షల మంది సభ్యులు, 8 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ఐసీఏఐకు ఐదు రీజనల్ ఆఫీసులు, 163 బ్రాంచ్‌లు, విదేశాల్లో 31 చాప్టర్లు ఉన్నాయి.

> **నిరంతర ప్రక్రియ**
>
> విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, కాలానుగుణంగా వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని సీఏ విద్యను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో అవసరమైన సంస్కరణలను ప్రవేశపెడుతున్నాం, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది. సీఏ వృత్తి ఔన్నత్యాన్ని మరింత పెంచే దిశగా ఐసీఏఐ ప్రయత్నాలు చేస్తోంది.
>
> *- నవీన్ ఎన్.డి.గుప్తా, అధ్యక్షుడు, ఐసీఏఐ.*



డెంటల్ డాక్టర్లు

ఖాళీలు **2200**

తెలంగాణ రాష్ట్రంలోని హార్మోనీ కన్సల్టెన్సీ - ఈఎన్‌టీ / డెంటల్ స్క్రీనింగ్ క్యాంప్ కోసం ఒప్పంద ప్రాతిపదికన వైద్యుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలవారీ ఖాళీలు: డెంటల్ డాక్టర్లు 2000, ఆడియాలజిస్టులు 200
- ఒప్పంద వ్యవధి: 8 నెలలు
- అర్హత: డెంటల్ డాక్టర్లు బీడీఎస్, ఆడియాలజిస్టులు బీఎస్సీ / ఎమ్మెస్సీ (ఆడియాలజీ) పూర్తిచేసి ఉండాలి. డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొంది ఉండాలి.
- వేతనం: డెంటల్ డాక్టర్లకు నెలకు రూ.40,000 ఆడియాలజిస్టులకు నెలకు రూ.30,000
- ఈ-మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 9 (నేడే)
- ఈ-మెయిల్: harmonytelangana@gmail.com

ఆఫీసు సిబ్బంది

ఖాళీలు **128**

జోధ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఉద్యోగాలు: చీఫ్ క్యాషియర్ 1, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 1, స్టోర్ కీపర్ 21, క్యాషియర్ 11, స్టోర్ కీపర్ కం క్లర్క్ 85, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ ఆఫీసర్ 1, సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఆయుష్ గ్రూప్-ఎ 1, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ 5, చైల్డ్ సైకాలజిస్ట్ 1, సీనియర్ డైటీషియన్ 1.
- అర్హత: ఉద్యోగ నిబంధనల ప్రకారం డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఎంబీబీఎస్, ఎండీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
- ఎంపిక: స్క్రీనింగ్ ఎగ్జామ్ / రాత పరీక్ష / ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1,000, ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులు / మహిళలకు రూ.200
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 4
- వెబ్‌సైట్: www.aiimsjodhpur.edu.in

జూనియర్ ఇంజనీర్లు

ఖాళీలు **24**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) - జూనియర్ ఇంజనీర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలవారీ ఖాళీలు: సివిల్ 15, ఎలక్ట్రికల్ 9
- వయసు: జనవరి 1 నాటికి 20 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి
- అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిప్లొమా / ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డిప్లొమా అభ్యర్థులకు కనీసం రెండేళ్లు, డిగ్రీ అభ్యర్థులకు ఏడాది అనుభవం తప్పనిసరి
- ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామ్, లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
- దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.450 ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులు / ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.50
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 27
- వెబ్‌సైట్: www.rbi.org.in

జూనియర్ రెసిడెంట్లు

ఖాళీలు **74**

న్యూఢిల్లీలోని లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజ్ - నాన్ పీజీ జూనియర్ రెసిడెంట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలు: యాక్సిడెంట్ అండ్ ఎమర్జెన్సీ, అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్, డెంటల్ అండ్ ఓరల్ సర్జరీ, మెడిసిన్, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ, ఆర్థోపీడిక్స్, సర్జరీ, సైకియాట్రీ, ఆప్తల్మాలజీ, న్యూరాలజీ, పీఎంఆర్, పీడియాట్రిక్స్ క్యాజువాలిటీ, పీడియాట్రిక్స్ మెడిసిన్, పీడియాట్రిక్స్ నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్ సర్జరీ, పీడియాట్రిక్స్ నియోనాటాలజీ
- అర్హత: ఎంబీబీఎస్ లేదా బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ / డెంటల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి కావాలి.
- వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించ కూడదు.
- ఎంపిక: రాత పరీక్ష, కౌన్సిలింగ్ ఆధారంగా
- దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.500 ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులకు రూ.300
- ఎంపిక: రాత పరీక్ష, కౌన్సిలింగ్ ద్వారా
- రాత పరీక్ష జరుగు తేదీ: ఎంబీబీఎస్ అభ్యర్థులకు ఫిబ్రవరి 11, డెంటల్ అభ్యర్థులకు ఫిబ్రవరి 27
- కౌన్సిలింగ్ జరుగు తేదీ: ఎంబీబీఎస్ అభ్యర్థులకు ఫిబ్రవరి 21
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఎంబీబీఎస్ అభ్యర్థులకు ఫిబ్రవరి 5, డెంటల్ అభ్యర్థులకు ఫిబ్రవరి 18
- వెబ్‌సైట్: www.lhmc-hosp.gov.in

అప్రెంటీస్‌లు

ఖాళీలు **200**

కోల్‌కతాలోని గార్డెన్‌రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్ - ట్రేడ్, టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ట్రేడ్ అప్రెంటీస్‌లు (మాజీ ఐటీఐ 135, ఫ్రెషర్స్ 25), గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లు 14, టెక్నీషియన్ అప్రెంటీస్‌లు 26
- ట్రేడ్ అప్రెంటీస్ విభాగాలు: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్, పైప్ ఫిట్టర్, కార్పెంటర్, పీఏఎస్ఏఏ, ఎలక్ట్రానిక్ మెకానిక్, పెయింటర్, డీజిల్ మెకానిక్, సెక్రటేరియల్ అసిస్టెంట్, మెకానిక్ మెషిన్ టూల్ మెయింటెనెన్స్, ఇన్ఫర్మేషన్ & కమ్యూనికేషన్ టెక్నాలజీ సిస్టం మెయింటెనెన్స్
- గ్రాడ్యుయేట్ అప్రెంటీస్ విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటి
- టెక్నీషియన్ అప్రెంటీస్ విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ & టెలికమ్యూనికేషన్, సివిల్
- అర్హత: ట్రేడ్ అప్రెంటీస్‌లకు పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఏఐటీటీ / ఎన్‌టీసీ / ఎన్‌సీవీటీ / ఐటిఐ సర్టిఫికెట్ పొంది ఉండాలి. గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లకు సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. టెక్నీషియన్ అప్రెంటీస్‌లకు సంబంధిత విభాగంలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి
- శిక్షణ వ్యవధి: ఏడాది
- స్టయిపెండ్: గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లకు నెలకు రూ.10,000, టెక్నీషియన్ అప్రెంటీస్‌లకు నెలకు రూ.8,000, ట్రేడ్ అప్రెంటీస్‌లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్టయిపెండ్ చెల్లిస్తారు.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ ఆధారంగా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 22
- వెబ్‌సైట్: www.grse.in

డాక్టర్లు

ఖాళీలు **11**

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ - మెడికల్ & హెల్త్ సర్వీసుల్లో వైద్యుల ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు పీజీ డిప్లొమా / ఎంఎస్ / ఎండి / డీఎన్‌బీ ఉత్తీర్ణులై ఉండాలి
- వయసు: 32 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలి
- ఇంటర్వ్యూలు: మార్చి 11, 18, 25
- వెబ్‌సైట్: www.hindustancopper.com



కార్మిక సమ్మె సందర్భంగా విజయవాడలో కార్మిక సంఘాల ర్యాలీ

'శ్రీచైతన్య' భవనం పైనుంచి పడి విద్యార్థి దుర్మరణం

- కృష్ణా జిల్లా కంచికచర్లలో ఘటన
- కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన
- మెజిస్ట్రీరియల్ విచారణకు కలెక్టర్ ఆదేశం
- పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు?

కంచికచర్ల, జనవరి 8: కృష్ణా జిల్లా కంచికచర్లలోని శ్రీచైతన్య స్కూల్ భవనంపై నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి ఓ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతుండడంతో కలెక్టర్ లక్ష్మీకాంతం మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశించారు. ప్రాథమిక సమాచారం మేరకు.. వీరులపాడు మండలం కొణతాలపల్లికి చెందిన శీలం తిరుపతిరెడ్డి, మంగమ్మల కుమారుడు సాయిబాబా నాగార్జున రెడ్డి అలియాస్ సాయి(13) శ్రీచైతన్యలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం స్కూల్‌కు వచ్చిన సాయి.. హైవేపై జరుగుతున్న 5కె రన్ చూసేందుకు స్కూల్ భవనంపైకి ఎక్కి, ప్రమాదవశాత్తు జారి సరాసరి ఇనుప



శ్రీచైతన్య స్కూల్, (ఇన్‌సెట్) సాయి మృతదేహం

గేటు మీద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన సాయిని పీహెచ్‌సీకి తరలించగా, మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కొడుకు మృతితో తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. స్కూల్ అనుమతి రద్దుచేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ విద్యార్థి బంధువులు, వైసీపీ, ఎస్ఎఫ్ఐ నేతలు, కార్యకర్తలు మృతదేహంతో స్కూల్ ఎదుట ఆందోళనకు దిగారు. రాస్తారోకో చేశారు. రూ.20 లక్షల పరిహారం చెల్లించేందుకు స్కూల్ యాజమాన్యం అంగీకరించటంతో ఆందోళన విరమించారు. కాగా, ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమైన ఈ స్కూల్‌కు 7వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉండగా, 8వ తరగతి కూడా నిర్వహిస్తుండడం గమనార్హం.

వాస్తవాలు దాస్తున్నారా?!

విద్యార్థి మృతి ఘటనపై వాస్తవాలు దాస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఉపాధ్యాయులు మందలించటంతో మనస్థాపం చెంది భవనంపై నుంచి దూకాడన్న ప్రచారం కూడా జరుగుతోంది. కానీ, భవనంపై నుంచి కిందకు చూస్తుండగా పడిపోయాడన్న వీఆర్వో ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కలెక్టర్ లక్ష్మీకాంతం మేజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశించారు. స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డీఈవోను ఆదేశించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు.

కదంతొక్కిన కార్మికలోకం!

- బెజవాడలో 10 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె

విజయవాడ (గవర్నర్‌పేట), జనవరి 8: బెజవాడ నగరంలో కార్మికులు కదంతొక్కారు. జాతీయస్థాయిలో 10 కేంద్ర కార్మికసంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, ఉద్యోగ, కార్మిక సంఘాల పిలుపుమేరకు రెండురోజుల పాటు జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా మొదటిరోజు మంగళవారం కార్మికులు, ఉద్యోగులు భారీర్యాలీలు నిర్వహించారు. బ్యాంక్, ఇన్సూరెన్స్, పోస్టల్, రైల్వే, మున్సిపల్, వైద్య ఆరోగ్య రంగాల ఉద్యోగులు రోడ్డెక్కడంతో చాలాచోట్ల వివిధ విభాగాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలతో పాటు జనసేన, వైసీపీ మద్దతు ప్రకటించాయి. ఉదయం వన్‌టౌన్ రథం సెంటర్ నుంచి కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. లెనిన్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాల వల్ల ఆర్థికవ్యవస్థ దారుణంగా క్షీణించిందన్నారు. ప్రకాశం, విశాఖ జిల్లాలోనూ సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ఒంగోలులో ఏఐటీయుసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రకాశం భవన్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. విశాఖలో ప్రభుత్వ రంగ సంస్థలైన స్టీల్‌ప్లాంట్, హెచ్‌పీసీఎల్, బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, తపాలా, పలు బ్యాంకుల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోల్లో ఎన్ఎంయూ నిరసనలు

1049 సర్వీసులు రద్దు.. ఆర్టీసీకి కోటి నష్టం

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ఆర్టీసీలో వేతన సవరణ వెంటనే చేపట్టకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఎన్ఎంయూ హెచ్చరించింది. ఏప్రిల్ 2017కే వేతన సవరణ చేయాల్సి ఉండగా, తీవ్ర జాప్యం చేస్తున్నారంటూ మంగళవారం రాష్ట్రంలోని అన్ని బస్ డిపోల వద్ద కార్మికులు ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ రాష్ట్ర నాయకులు ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్, 60 ఏళ్లకు పదవీ విరమణ, కారుణ్య నియామకాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా.. ఈ నిరసనల వలన ఆర్టీసీలో 1049 సర్వీసులు రద్దయ్యాయి. దీంతో రూ. కోటి నష్టం వాటిల్లింది.

తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి..

రవాణా సౌకర్యాలే కీలకం

- పాత, కొత్త పనులు త్వరగా పూర్తిచేయాలి: ఉపరాష్ట్రపతి
- రేణిగుంట నుంచి వెంకటాచలానికి రైలులో ప్రయాణించిన వెంకయ్య
- బోగీలోనే అధికారులతో సమీక్ష

తిరుపతి/నెల్లూరు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తన అత్తగారి దశదిన కార్యక్రమాల కోసం మంగళవారం ఢిల్లీ నుంచి నెల్లూరు వచ్చారు. ఢిల్లీ నుంచి విమానంలో రేణిగుంట చేరుకుని అక్కడ్నుంచి నెల్లూరు జిల్లా వెంకటాచలం వరకూ ప్రత్యేక రైలులో ప్రయాణించారు. ఆ సమయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రాజెక్టుల గురించి రైల్వే ఉన్నతాధికారులతో సమీక్షించారు. రెండు రాష్ట్రాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు కీలకమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత పనులతో పాటు కొత్త ప్రాజెక్టులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా తిరుపతి నగరానికి అంతర్జాతీయంగా ఉన్న ప్రఖ్యాతిని దృష్టిలో ఉంచుకుని రూ.400కోట్లతో ప్రతిపాదించిన మోడల్ స్టేషన్ ఏర్పాటు పనులు త్వరగా కార్యరూపం దాల్చాలని ఆకాంక్షించారు. దక్షిణ దిశలో తిరుచానూరు ఉన్నందున ఆ వైపు కూడా రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని ఉపరాష్ట్రపతి సూచించారు. కడప జిల్లా ఓబులవారిపల్లె నుంచి నెల్లూరు జిల్లా కృష్ణపట్నం రేవు వరకు రైల్వేలైను పనులు జరుగు



రైలులో అధికారులతో సమీక్షిస్తున్న ఉపరాష్ట్రపతి

తున్న తీరుపై ఆరా తీశారు. ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ఓబులవారిపల్లె నుంచి ఇనుప ఖనిజాన్ని కృష్ణపట్నం పోర్టుకు తరలించేందుకు ఈ మార్గం నిర్మిస్తున్నందున ఈ మార్గంలో గూడ్స్ రైళ్లు మాత్రమే నడపాలనే ఆలోచన గతంలో రైల్వేకి ఉండేదని.. ప్యాసింజర్ రైళ్లు కూడా నడపాలని తాను రైల్వే బోర్డుకు సూచించానని చెప్పారు. ఇప్పుడు ప్రయాణికులు ఓబులవారిపల్లె నుంచి రేణిగుంట మీదుగా కృష్ణపట్నం వెళ్తున్నారని, రైళ్లు నడిపితే దానివల్ల 72 కి.మీ. దూరం తగ్గుతుందన్నారు. వచ్చే నెలలోపు ప్లాట్‌ఫారాలు కూడా నిర్మిస్తారని తెలిపారు. దీనికోసం గతంలో రైల్వే మంత్రి పీయూష్ గోయల్‌ను ప్రత్యేకంగా పిలిపించి చర్చించానని, ఆ భేటీలో రైల్వే బోర్డు ఛైర్మన్ లోహానీ, ఆర్వీఎల్ఎన్ ముఖ్యాధికారి ప్రదీప్ కూడా పాల్గొన్నారని చెప్పారు. రెండేళ్లుగా తాను చేసిన కృషి కార్యరూపం దాలుస్తోందని వ్యాఖ్యానించారు. ఫిబ్రవరిలోగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

నడికుడి-శ్రీకాళహస్తిపై ఆరా..

నడికుడి-శ్రీకాళహస్తి లైనుకు సంబంధించి పనుల వేగం, ఎప్పుడు పూర్తవుతుందో ఉపరాష్ట్రపతి తెలుసుకున్నారు. గూడూరు-విజయవాడ నడుమ మూడో లైను పనులు, విద్యుదీకరణ పనులు జరుగుతున్నాయని, వాటిని మరింత త్వరగా పూర్తి చేయించాలని కోరారు. రైల్వే ఇటీవల ప్రవేశపెట్టిన సువిధ డైనమిక్ ఫెయిర్ ట్రైన్లలో టికెట్ల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయనే ఫిర్యాదులొస్తున్నాయి, మధ్యతరగతి ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చార్జీలు తగ్గించాలని సూచించాను. సంక్రాంతిలోపే రైల్వే బోర్డు సముచిత నిర్ణయం తీసుకోనుంది' అని ఉపరాష్ట్రపతి తెలిపారు. కాగా రేణిగుంట నుంచి సాయంత్రం 4.15కి ప్రత్యేక రైలులో బయల్దేరి వెంకటాచలం చేరుకున్నారు. అక్కడ ఓబులవారిపల్లె-కృష్ణపట్నం లైనుపై నిర్మించిన రోడ్ బ్రిడ్జిని, ఆర్వీఎన్ఎల్ (రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్)ను పరిశీలించారు. ఆయన అత్త అల్లూరు కౌసల్యమ్మ ఉత్తరక్రియలు శ్రీరామపురంలో బుధవారం జరగనున్నాయి. ఉపరాష్ట్రపతి హోదాలో వెంకయ్య రైలులో ప్రయాణించడం ఇదే తొలిసారి. ఇలా రైలులో ప్రయాణించిన ఉపరాష్ట్రపతుల్లో ఈయన మూడోవారు.

పార్ట్‌టైమ్ వీఆర్‌వోల వేతనం పెంపు

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పార్ట్‌టైమ్ గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్‌వో)కు ప్రభుత్వం సంక్రాంతి బొనాంజా ప్రకటించింది. వారి గౌరవ వేతనాన్ని నెలకు రూ.10వేల నుంచి రూ.15వేలకు పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రెవెన్యూశాఖ మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు (జీవో నం.10) జారీ చేసింది. పెంచిన వేతనం వెంటనే అమల్లోకి వస్తుందని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్ ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. భారీగా వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తమకు ముందే సంక్రాంతి వచ్చిందని వీఆర్‌వోలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేతన పెరుగుదల కోసం వారు సుదీర్ఘకాలంగా నిరీక్షిస్తున్నారు. వారికి సర్వీసు రూల్స్, క్రమబద్ధీకరణే ఇక మిగిలాయి! వీటిని కూడా దశలవారీగా చేపట్టాలని రెవెన్యూశాఖ భావిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం రెవెన్యూశాఖలో రెగ్యులర్ వీఆర్‌వో, వీఆర్ఏలతోపాటు పార్ట్‌టైమ్ సిబ్బంది కూడా పనిచేస్తున్నారు. 2012, 2014 సంవత్సరాలలో ఏపీపీఎస్సీ ద్వారా భారీగా నియామకాలు చేపట్టారు. ఇందులో 4600 మంది వీఆర్ఏలే ఉన్నారు. నియామకాల నుంచి ఇప్పటి దాకా వారికి వేతన సవరణ జరగలేదు. దీనిపై వారు ప్రభుత్వానికి అనేక విన్నపాలు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ద్వారా నియమితులైన తమకు వేతనాలు పెంచడంతోపాటు సర్వీసు రూల్స్‌ను వర్తింపచేసి క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు. ఇదే విషయమై రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా, ఆ తర్వాత వీఆర్‌వోల సంఘం తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వేతనం పెంచింది. ఇదిలావుండగా, వీరి సర్వీసు రూల్స్, ఇతర అంశాలపై రెవెన్యూశాఖ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారని తెలిసింది.

70 ఏళ్లు నిండితే 10% అదనపు పెన్షన్: బొప్పరాజు

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం సంక్రాంతి కానుక ఇవ్వనుంది. 70 ఏళ్లు నిండిన వారికి 10 శాతం అదనపు పెన్షన్ ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించినట్లు ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, తమ విజ్ఞప్తికి అంగీకరించి రిటైర్డ్ ఉద్యోగులకు ఈ మేలు చేస్తున్నందుకు ఏపీ జేఏసీ అమరావతి తరఫున సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీఎం నిర్ణయంతో దాదాపు 70 వేల మంది పింఛనుదారులకు లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వంపై ఏటా రూ.200 కోట్ల భారం పడనుంది.

త్వరలో పోలీసు నియామకాలు: డీజీపీ

అనంతపురం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పోలీసు సేవలను మరింతగా విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని డీజీపీ ఆర్పీ ఠాకూర్ చెప్పారు. హోంమంత్రి చినరాజప్పతో కలసి మంగళవారం ఆయన అనంతపురం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంలో మీడియాతో మాట్లాడుతూ... పోలీసు సేవలు విస్తృతం చేయడంలో భాగంగానే మోడల్ పోలీస్‌స్టేషన్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. పోలీసుశాఖలో త్వరలో పూర్తిస్థాయిలో ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతమూ లేకుండా పోలీసుశాఖను మరింత పటిష్ఠం చేస్తామన్నారు. టెక్నాలజీని వినియోగించుకుని నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించే ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు.

ఉద్యోగులకు సెలవుల పండగ

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ సంక్రాంతి కలకాలం గుర్తుండిపోనుంది! ఏకంగా 9 రోజులపాటు ప్రభుత్వం సెలవులు ఇవ్వనుంది. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొని నిరంతరం కష్టించిన ప్రభుత్వ యంత్రాంగానికి కొంత విశ్రాంతి ఇచ్చి, ఉత్సాహం నింపేలా సీఎం చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతికి ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులివ్వాలని తొలుత నిర్ణయించారు. అయితే మొత్తం ప్రభుత్వ యంత్రాంగానికి పండగ సంతోషాన్నిచ్చేలా రెండురోజుల పాటు అదనపు సెలవులు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. 17, 18 తేదీలను స్పెషల్ క్యాజువల్ లీవులుగా ప్రకటించనున్నారు. అనంతరం 19, 20 తేదీలు కూడా ఉద్యోగులకు సెలవులే ఉన్నాయి. అంటే 17, 18 తేదీల్లో అదనపు సెలవులు ఇవ్వడంతో సంక్రాంతి సెలవులు ఏకంగా 12 నుంచి 20వ తేదీ వరకూ ఉన్నట్లు అవుతోంది.

జగన్‌పై దాడి కేసు విజయవాడకు బదిలీ

విశాఖపట్నం లీగల్, జనవరి 8: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడికి సంబంధించిన కేసు విజయవాడకు బదిలీ అయింది. నిందితుడు శ్రీనివాసరావు తరఫు న్యాయవాది సలీమ్ ఈ విషయం తెలియజేశారు. ఈ కేసును విజయవాడకు బదిలీ చేయాలంటూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ).. విజయవాడలోని మెట్రోపాలిటన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దానిని పరిశీలించిన న్యాయమూర్తి.. కేసు పూర్తి వివరాలను విశాఖపట్నం ఏడో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు కోర్టు నుంచి విజయవాడకు బదిలీ చేయాలని మంగళవారం ఆదేశాలు జారీచేశారు. ఆ మేరకు కేసు ఫైలును విజయవాడకు పంపించనున్నారు.

ఫిబ్రవరి 20న మండలి ఓటర్ల జాబితా

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితాను ఫిబ్రవరి 20వ తేదీన విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆర్పీ సిసోడియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గానికి, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు పట్టభద్ర నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా జాబితా ఈ నెల 10వ తేదీన విడుదల చేయనున్నారు. దీనిపై అభ్యంతరాలు, ఫిర్యాదులను ఈ నెల 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకూ తెలపవచ్చు. వాటిని పరిశీలించి ఫిబ్రవరి 17వ తేదీన సప్లిమెంటరీ ఓటర్ల జాబితాలను తయారు చేసి, తుది జాబితాను 20 తేదీన ప్రచురిస్తారు.



విజయవాడలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరైన విద్యార్థినులు

ఓపెన్ కేటగిరీలో చాన్స్!

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులకు..
- అనుకూలంగా ఏపీపీఎస్సీకి ప్రభుత్వం లేఖ
- కటాఫ్ తగ్గించి సెలక్ట్ చేశాక.. మళ్లీ కోటానా?
- కొలువుల భర్తీలో కొత్త ట్విస్ట్

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్లకు సంబంధించిన ఉద్యోగాల భర్తీ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఓపెన్ కేటగిరీ(ఓసీ) పోస్టుల్లోకి ఎవరిని తీసుకోవాలన్న విషయంలో నోటిఫికేషన్లలో పేర్కొన్న పేరా-15లో నిబంధన వివాదాస్పదంగా మారింది. పోస్టుల భర్తీలో ప్రిలిమ్స్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరినీ అనుమతించిన తర్వాత.. మెయిన్స్‌కు అర్హత కల్పించే విషయంలో గతానికి భిన్నంగా ఏపీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థుల నుంచి మెయిన్స్‌కు అభ్యర్థులను తీసుకునేటప్పుడు గతంలో ఒక్కో పోస్టుకు కేటగిరీలతో సంబంధం లేకుండా 50 మంది అభ్యర్థులను మెరిట్ ప్రాతిపదికగా ఎంపిక చేసేవాళ్లు. ఈ 50 మందిలో అన్ని వర్గాల వారూ ఉండేవారు. దీనివల్ల పలు రిజర్వ్‌డ్ కేటగిరీల్లో అభ్యర్థులు లేక పోస్టులు ఖాళీగా నిలిచిపోయేవి. ఈ నేపథ్యంలో ప్రిలిమినరీ నుంచే కేటగిరీల వారీగా అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. యూపీఎస్సీ తరహాలో ఇకపై తొలుత ఓపెన్ కేటగిరీలో ఒక్కో పోస్టుకు 1:12 లేదా 15 మధ్య అభ్యర్థులు మెయిన్స్ రాసేందుకు ఎంపికయ్యేలా కటాఫ్ మార్కును నిర్ణయిస్తారు. అదే సమయంలో ఏదైనా రిజర్వ్‌డ్ కేటగిరీలో తగినంత మంది అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపిక కానిపక్షంలో.. ఈ వర్గం వరకు కటాఫ్ తగ్గించి.. మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు. ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ వర్గాలకు కేటాయించిన పోస్టులు దాదాపు భర్తీ అయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయం.

ఇదీ డిమాండ్

ఇలా ప్రిలిమినరీలో కటాఫ్ తగ్గించి ఎంపిక చేసిన అభ్యర్థులను రిజర్వ్‌డ్ కేటగిరీలోని పోస్టులకే పరిగణనలోనికి తీసుకుంటామని ఏపీపీఎస్సీ చెబుతోంది. ఓపెన్ కేటగిరీలో అవకాశం ఇవ్వలేమని స్పష్టం చేసింది. అయితే, కటాఫ్ మార్కుల తగ్గింపు వల్ల మెయిన్స్‌కు అర్హత పొందినవారు.. మెయిన్స్‌లో మెరిట్ సాధిస్తే ఓపెన్ కేటగిరీ పోస్టుల్లో అవకాశం కల్పించాలని ఎస్సీ, ఎస్టీ గజిటెడ్ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ నిర్ణయంవల్ల తమకు అన్యాయం జరుగుతోందని ఈ సంఘం తాజాగా సీఎం దృష్టికి తీసుకెళ్లింది. వారి విజ్ఞప్తికి ప్రభుత్వం సానూకూలంగా స్పందించింది.

సర్కారు లేఖ

ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులకు నిర్దేశిత రిజర్వ్‌డ్ పోస్టులతో పాటు ఓపెన్ కేటగిరీ పోస్టుల భర్తీలోనూ అవకాశం కల్పించాలని పేర్కొంటూ ఏపీపీఎస్సీకి ప్రభుత్వం లేఖ రాసింది. వయోపరిమితి సడలింపు, కటాఫ్ మార్కుల తగ్గింపు వల్ల పయోజనం పొందిన రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు ఓపెన్ కేటగిరీ పోస్టుల్లో అవకాశం ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మంగళవారం ఏపీపీఎస్సీకి లేఖ రాశారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ గజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, రాజ్యాంగ బద్ధ సంస్థ అయిన ఏపీపీఎస్సీకి ప్రభుత్వం లేఖ రాయడం వల్ల ప్రయోజనం ఉండదనే విమర్శలు వస్తున్నాయి.

సహజ న్యాయసూత్రాల మేరకే: ఏపీపీఎస్సీ

ప్రభుత్వం రాసిన లేఖపై ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయభాస్కర్ స్పందించారు. ఏదైనా రిజర్వ్‌డ్ కేటగిరీలో తగినంత మంది అభ్యర్థులు లేని కారణంగా కటాఫ్ మార్కులు తగ్గించడం ద్వారా పోస్టులు క్యారీ ఫార్వర్డ్ కాకుండా భర్తీ చేయాలన్నది తమ నిర్ణయమని చెప్పారు. అలా ఒకసారి ప్రయోజనం పొందిన అభ్యర్థులను మెరిట్ సాధించారన్న కారణంగా ఓపెన్ కేటగిరీలోకి తీసుకోవడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమన్నారు. కమిషన్ తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం ఉంటే కోర్టుకు వెళ్లి ఆదేశాలు తీసుకురావచ్చని తెలిపారు.

విద్యార్థులూ.. వలస వద్దు!

- ఇంజనీరింగ్ ఫీజులు తగ్గిస్తాం..
- ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్య సంఘం వెల్లడి

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): విద్య, ఉపాధి పరంగా దేశంలోనే నవ్యాంధ్రప్రదేశ్ ఉన్నతస్థానంలో ఉందని.. విద్యార్థులు ఇకపై ఇంజనీరింగ్ విద్య కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఏపీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(అపెక్మా) స్పష్టం చేసింది. ప్రభుత్వం కల్పిస్తున్న ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఉపయోగించుకోవాలని, తక్కువ ఫీజుతో ఇంజనీరింగ్‌ను అందించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించామని తెలిపింది. మంగళవారం 'అపెక్మా' అధ్యక్షులు డాక్టర్ శాంతి రాముడు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్. విజయభాస్కర చౌదరి, ట్రెజరర్ ఎంవీ కోటేశ్వరరావు, సెక్రెటరీ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో మీడియాతో మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 25న నెల్లూరు, 27న కర్నూలు, 28న కడప జిల్లాల్లో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మొత్తం 279 ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు కూడా తమ సంఘంలో ఉన్నాయన్నారు. సాంకేతిక విద్యలో నాణ్యతా ప్రమాణాలు తెచ్చేందుకు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ద్వారా చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ అర్హతలు ఉండేలా సిద్ధం చేస్తామన్నారు. ఏటా ఎంసెట్‌లో 1.38లక్షల మంది విద్యార్థులు క్వాలిఫై అవుతున్నా, 30000-35000మంది డీమ్డ్, ప్రైవేట్ వర్సిటీల వైపు వెళ్తున్నారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యపై అవగాహన లేకపోవడం వల్లే వెళ్తున్నారని, వాస్తవానికి ఏపీలోనే మెరుగైన ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని వివరించారు.

పరిశ్రమకు 'ప్రకాశం'

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఆసియా పల్ప్ అండ్ పేపర్ మిల్స్ (ఏపీపీ) రామాయపట్నం సమీపంలో ఆంధ్రా పేపర్ ఎక్సలెన్స్ (ఏపీఈ) పేరుతో భారీ కాగితపు పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఇక్కడ రెండు దశల్లో రూ.24వేల కోట్ల పెట్టుబడి పెడుతోంది. దేశంలో ఇప్పటిదాకా వచ్చిన అత్యధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) కావడం ఇదే విశేషం. ప్రస్తుతం దేశంలో అతిపెద్దదైన ఐటీసీ పేపర్ మిల్స్‌కు పదిరెట్ల పెద్ద కాగిత గుజ్జు, కాగిత తయారీ పరిశ్రమగా ఏపీఈ అవతరించనుంది. ఇందులో ప్రత్యక్షంగానే 15వేల మందికి ఉపాధి లభిస్తుంది. ప్రకాశం, కర్నూలు, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన 60వేల మంది సుబాబుల్, యూకలిప్టస్ రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

రామాయపట్నం పోర్టుకూ శ్రీకారం

అనేక మలుపులు తిరిగిన 'రామాయపట్నం' పోర్టుకు ఎట్టకేలకు బుధవారం శంకుస్థాపన జరగనుంది. సుమారు 3092 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 30 బెర్త్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తొలిదశలో రూ.4240 కోట్లతో ఐదు బెర్త్‌లను నిర్మించనున్నారు. డీపీఆర్ తయారు చేసి, టెండర్లు పిలిచి 2020 జనవరిలో పనులు ప్రారంభించనున్నారు. 2023 జనవరి నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పోర్టు ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 25వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మరికొన్ని కంపెనీల చూపు

రామాయపట్నం వద్ద పోర్టు ఏర్పాటు, సమీపంలోనే భారీ కాగితపు పరిశ్రమ కూడా రానున్న నేపథ్యంలో మరికొన్ని కంపెనీలు కూడా ప్రాంతం వైపు దృష్టి సారించాయి. దేశంలో పేరు ప్రఖ్యాతులున్న జిందాల్ కంపెనీ స్టీల్ ఫ్యాక్టరీని ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. సుమారు రూ.20వేల కోట్ల పెట్టుబడి, పది వేల మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సదరు కంపెనీ ముందుకు వచ్చింది. వ్యవసాయ యంత్ర పరికరాలు, ఎరువుల తయారీ, రియల్ ఎస్టేట్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో పేరున్న అకార్డ్ కంపెనీ కూడా ఇక్కడ తమ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి చూపుతోంది.

అతి భారీ కాగితపు పరిశ్రమ...

- ప్రపంచంలోనే అతిపెద్ద కాగితపు తయారీ కంపెనీ... ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ మిల్స్! రామాయపట్నం సమీపంలో రూ.24వేల కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది.
- ఏపీపీ మిల్స్ వార్షిక టర్నోవర్ రూ.లక్ష కోట్లు.
- ప్రకాశం జిల్లాలో స్థాపించే ప్లాంటులో 50 లక్షల టన్నుల కాగితపు గుజ్జును తయారు చేస్తారు.

ఇదీ రామాయపట్నం రేవు...

- ఏపీ మారిటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రామాయపట్నం పోర్టును నిర్మిస్తారు.
- దేశంలోనే అతిపెద్ద బ్రేక్ వాటర్ 3.5 కి.మీ.ల పొడవునా తూత్తుకుడి పోర్ట్‌కు ఉంది. రామాయపట్నం పోర్ట్ దానికంటే ఎక్కువగా... 4.9కి.మీ బ్రేక్ వాటర్ కలిగి ఉంటుంది.
- జనవరి 2020లో టెండర్లు పిలిచి .. 2023 నాటికి పూర్తి. పోర్టు నిర్మాణంకోసం 3500 ఎకరాల భూమిని సేకరిస్తారు.

చెక్కు అప్లికేషన్ల పునర్విచారణ

- ఏలేరు భూ స్కాంలో ఉమ్మడి హైకోర్టు ఆదేశం.. తీర్పు తాజాగా వెబ్‌లో అప్‌లోడ్
- బాధ్యులైన వారికి సమన్లు జారీ.. జాప్యం లేకుండా నివేదికకు సీఐడీకి నిర్దేశం

హైదరాబాద్/విశాఖపట్నం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఏలేరు భూముల కుంభకోణంలో 'చెక్కు అప్లికేషన్ల' పునర్ విచారణకు హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. పిసినికాడ, ఎలమంచిలి, వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఏలేరు భూసేకరణలో అక్రమాలకు సంబంధించిన చెక్కు అప్లికేషన్ల (ఓపీలు) పునర్ విచారణను విశాఖ జిల్లా చోడవరం, అనకాపల్లిలోని సీనియర్ సివిల్ జడ్జిలకు అప్పగించింది. బాధ్యులైన వారందరికీ సమన్లు జారీ చేయాలంది. సీఐడీ తదుపరి విచారణను కూడా కొనసాగించాలని స్పష్టం చేసింది. నిబంధనల మేరకు దర్యాప్తు చేసి తుది నివేదికను ఎటువంటి జాప్యం చేయకుండా సంబంధిత మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేయాలని తేల్చిచెప్పింది. ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీబీఎన్ రాధాకృష్ణన్, జస్టిస్ ఎస్వీ భట్, జస్టిస్ ఎం.సీతారామమూర్తితో కూడిన ధర్మాసనం.. హైకోర్టు విభజనకు 3 రోజుల ముందు డిసెంబరు 28న ఈ తీర్పు చెప్పింది. ఆ తీర్పునకు సంబంధించిన పూర్తి వివరాలు మంగళవారం వెబ్‌లో పెట్టడంతో అందరికీ తెలిసింది.

ఇదీ వివాదం..!

విశాఖపట్నానికి గోదావరి నీళ్లు తీసుకెళ్లడానికి వీలుగా ఏలేరు కాలువ నిర్మాణానికి జిల్లాలోని పిసినికాడ, అనకాపల్లి ప్రాంతాల్లో భారీగా భూసేకరణ చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం కూడా విడుదల చేసింది. అనకాపల్లిలో పీలా పోతినాయుడు అనే న్యాయవాది భూములు ఇచ్చిన రైతులను కలిసి, ప్రభుత్వం నుంచి పరిహారం పెద్దమొత్తంలో ఇప్పిస్తానని, దానిపై తనకు కొంత కమీషన్ ఇవ్వాలని, వారితో సంతకాలు చేయించుకున్నారు. అప్పట్లో చోడవరం సబ్ జడ్జిగా స్వామి పనిచేయగా ఆయన్ను తనతో కలుపుకొన్నారు. ఆయా భూముల్లో కొబ్బరిచెట్లు చాలా తక్కువ సంఖ్యలో ఉండగా వాటి సంఖ్య పెంచేసి పరిహారం డిమాండ్ చేశారు. సబ్ జడ్జి స్వామి తీర్పులు ఇచ్చేశారు. మొత్తం రూ.100 కోట్లు పరిహారంగా కొట్టేయాలని ప్రణాళిక వేశారు. అయితే పరిహారం విడుదలలో జాప్యం చేయడంతో కలెక్టరేట్ ఆస్తులను జప్తు చేస్తూ స్వామి మరో తీర్పు ఇచ్చారు. దాంతో ప్రభుత్వం ఆగమేఘాలపై పరిహారాన్ని కోర్టులో జమ చేసింది. అందులో రూ.5కోట్లు రైతుల ఖాతాల్లోకి వెళ్లాయి. వాటిని న్యాయవాది నాయుడు తీసుకున్నట్లు ఆరోపణలొచ్చాయి. రైతుల పేరుతో ఆయన సొమ్ములు కాజేశారని గుర్తించిన కొందరు పత్రికలకు సమాచారం ఇవ్వడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. హైకోర్టు కల్పించుకొని రైతుల పేరిట బ్యాంకుల్లో జమ చేసిన పరిహారం ఎవరికీ ఇవ్వొద్దని సీజ్ చేసింది. ఈ కేసులో న్యాయవాది పోతినాయుడిని, అనకాపల్లి ప్రభుత్వ న్యాయవాది బొండాడ రామారావులను అరెస్ట్ చేశారు. సబ్ జడ్జి స్వామిని సస్పెండ్ చేశారు.

ఐదు కోట్ల 'నల్ల' బంగారం

▸▸ ఇద్దరు అరెస్టు... 16.6 కిలోల గోల్డ్ స్వాధీనం



విజయవాడ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): కుప్పలు పోసిన ఈ నల్లపూసల దండలు, ఇతర ఆభరణాలు అన్నీ బంగారమే. ఏవో బంగారపు దుకాణంలో ప్రదర్శనకు ఉంచినవి మాత్రం కాదు. అక్రమాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న నగలివి. జయేష్ జైన్, శిల్పేష్ జైన్ ముంబయి వాసులు. విదేశాల నుంచి దొంగదారిన బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నారు. మహిళలు ధరించే ఆభరణాలను అక్కడ తయారు చేసి విజయవాడ, విశాఖపట్నం, గుంటూరులోని వివిధ జువెలరీ షాపులకు ఎలాంటి ధ్రువీకరణపత్రాలు లేకుండా సరఫరా చేస్తున్నారు. విజయవాడ బీసెంట్ రోడ్డులోని మనీష్ జైన్, పంకజ్ జైన్ అనే ఇద్దరు వ్యాపారులకు బంగారాన్ని సోమవారం రాత్రి విక్రయిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు నలుగురినీ అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 16.617 కిలోల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.5,05,98,765 ఉంటుందని అంచనా.

జేపీ నివేదిక కేంద్రానికి చెంపపెట్టు

▸▸ అన్యాయం బట్టబయలు: కుటుంబరావు

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): విభజన చట్టంలోని హామీల అమలుకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలోని అంశాలన్నీ వాస్తవాలేనని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విడుదల చేసిన నివేదికతో రుజువైందని, ఈ పరిణామం కేంద్రానికి చెంపపెట్టు అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు అన్నారు. రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అన్యాయం బట్టబయలైందని మంగళవారం సచివాలయంలో చెప్పారు. శ్వేతపత్రాలతో ప్రజల దగ్గరకు తీసుకెళ్తుంటే, వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని అన్నారు.

▸▸ ఆక్వాలో బ్లాక్‌చైన్ టెక్నాలజీ!

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం నుంచి ఆక్వా ఎగుమతులను పెంచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీతో పైలట్ ప్రాజెక్టుకు మత్స్యశాఖ అధికారులు రూపకల్పన చేస్తున్నారు. టాటా ట్రస్టు, ఎంపెడా ప్రతినిధులతో మంగళవారం వారు ప్రాథమిక చర్చలు జరిపారు. ఇందులో భాగంగా ఆక్వా ఉత్పత్తుల నాణ్యతతో పాటు, బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ఆక్వా ఉత్పత్తి వివరాలను పారదర్శకంగా తెలియజేయాలని నిర్ణయించారు. సంక్రాంతి తర్వాత సీఎం పైలట్ ప్రాజెక్టును ప్రారంభిస్తారు.

▸▸ వెటర్నరీ ఏడీలకు ఉద్యోగోన్నతి

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): పశుసంవర్ధక శాఖ(వెటర్నరీ)లో 23 మంది అసిస్టెంట్ డైరెక్టర్లకు డిప్యూటీ డైరెక్టర్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిర్ణీత సర్వీసు పూర్తి చేసుకున్న 23 మంది ఏడీలకు ఈ అవకాశం కల్పించింది.

ఆర్అండ్‌బీకి106 కోట్లతో కన్సల్టెంట్ల సేవలు

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్తగా చేపట్టబోయే రెండు ప్రాజెక్టుల పరిధిలోని రోడ్, బ్రిడ్జి పనులకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లు తయారు చేయడానికి రోడ్లు-భవనాల శాఖ కన్సల్టెంట్లను ఎంపిక చేయనుంది. ఇప్పటికే 16కుపైగా కన్సల్టెన్సీలను వివిధ పనుల డీపీఆర్‌ల కోసం ఎంపిక చేసిన సంస్థ... దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు బుధవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశంలో కన్సల్టెన్సీలను ఎంపిక చేస్తే అందుకయ్యే కనీస వ్యయం రూ.106 కోట్లకుపైగా ఉంటుంది.

▸▸ ఆ పుస్తకంపై చర్చకు సిద్ధమా?: ప్రత్తిపాటి

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): 'రూ.6 లక్షల కోట్ల అవినీతి అని రాశారు. అసలు రాష్ట్ర బడ్జెట్ ఎంత? నీటిపారుదల శాఖలో రూ.లక్ష కోట్ల అవినీతి అని రాశారు. ఆ శాఖ ఖర్చు చేసింది మాత్రం రూ.62 వేల కోట్లని పేర్కొన్నారు. ఈ రెండింటికీ పొంతన ఉందా? మంత్రి నారాయణ 3,129 ఎకరాలు కొన్నారని ఆరోపణలు చేశారు. రాజధాని పరిధిలో రెండు వేల ఎకరాలు మాత్రమే అమ్మకాలు, కొనుగోళ్లు జరిగాయి. ఈవిధంగా ఆ పుస్తకంలో పేర్కొన్నవన్నీ నిరాధారమైన ఆరోపణలే. పచ్చి అబద్ధాలే. దమ్ముంటే జగన్ బహిరంగ చర్చకు రావాలి.' అని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సవాల్ విసిరారు. మంగళవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ప్రధాని స్థాయిలో ఉండి మోదీ కక్షతో అన్యాయం చేస్తున్నారు. కార్యకర్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ సీఎంను, లోకేశ్‌ను విమర్శిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికై ప్రధాని మోదీని ప్రశ్నించే ప్రతిపక్షాలే రాష్ట్రంలో లేవు. మోదీ పేరును ఉచ్చరించే దమ్మున్న నాయకుడు ప్రతిపక్షాల్లో లేడు.' అని వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కొవ్వూరులో విమర్శించారు.

ఆంధ్ర డిస్కమ్‌లకు 5,127 కోట్ల బకాయి

▸▸ తెలంగాణ డిస్కమ్‌లు చెల్లించాలి: కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కమ్)లకు తెలంగాణ డిస్కమ్‌లు రూ. 5,127 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందని కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్కే సింగ్ వెల్లడించారు. ఇందులో రూ. 604.7 కోట్ల వడ్డీని చేర్చలేదని తెలిపారు. రాజ్యసభలో టీఆర్ఎస్ ఎంపీ డి.శ్రీనివాస్ అడిగిన ఓ ప్రశ్నకు మంగళవారం కేంద్ర మంత్రి ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ం

ఒకేతాటిపైకి ఆది, రామసుబ్బారెడ్డి!

▸▸ సీనియర్ల సమక్షంలో మంతనాలు.. చంద్రబాబుతో భేటీ

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో మంత్రి ఆదినారాయణరెడ్డి, ప్రభుత్వ విప్ రామసుబ్బారెడ్డి మధ్య సీట్ల సర్దుబాటు వ్యవహారం ఒక కొలిక్కి వస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని వారిద్దరూ అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఆదినారాయణరెడ్డి ప్రస్తుతం జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వైసీపీ నుంచి గెలిచిన ఆయన.. టీడీపీలో చేరి మంత్రి అయ్యారు. పోయిన ఎన్నికల్లో ఆయనపై పోటీచేసి ఓడిపోయిన టీడీపీ సీనియర్ నేత పి.రామసుబ్బారెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్సీగా, మండలిలో విప్‌గా ఉన్నారు. కడప జిల్లాలో రాజకీయ వ్యూహంలో భాగంగా ఈ ఇద్దరిలో ఒకరిని ఎమ్మెల్యేగా.. మరొకరిని కడప ఎంపీగా నిలపాలని టీడీపీ నాయకత్వం భావిస్తోంది. దీనిపై గత మూడు నాలుగు రోజులుగా వారిద్దరు, వారి కుటుంబ సభ్యులు, అనుచర గణం అభిప్రాయాలను తెలుసుకుంటోంది. ఇద్దరికీ ఎమ్మెల్యే సీటు పైనే ఆసక్తి ఉంది. తాను సిటింగ్ ఎమ్మెల్యేను కాబట్టి రామసుబ్బారెడ్డి ఎంపీగా పోటీ చేస్తే బాగుంటుందని ఆది కోరుతున్నారు. జిల్లావ్యాప్తంగా మంచి పరిచయాలు ఉన్న మంత్రి ఎంపీ స్థానానికి మంచి అభ్యర్థి అవుతారని, తననే ఎమ్మెల్యేగా నిలపాలని రామసుబ్బారెడ్డి కోరుతున్నారు. పార్టీ సీనియర్ నేతల సమక్షంలో వారిద్దరూ ఇక్కడ ముఖాముఖీ మాట్లాడుకున్నారు. లాభనష్టాలు బేరీజు వేసుకున్నారు. తర్వాత ఇద్దరూ కలిసి మంగళవారం సీఎంను కలిశారు. 'మా ఇద్దరిలో ఎవరు ఎక్కడ నిలబడితే బాగుంటుందో మీరే ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఏ నిర్ణయం తీసుకున్నా మాకు ఓకే. దానికి కట్టుబడి ఉంటాం' అని వారిద్దరూ ఆయనతో చెప్పినట్లు సమాచారం.

తీన్‌మార్ సందడికి బ్రేక్

▸▸ యువ న్యాయవాదులకు తమిళనాడు బార్ కౌన్సిల్ షాక్

చెన్నై, జనవరి 8(ఆంధ్రజ్యోతి): తమిళనాడులో కొత్తగా న్యాయవాది వృత్తిలోకి ప్రవేశించే వారు తమ పేర్లు నమోదు చేయించుకునే సమయంలో చాలా అట్టహాసం చేస్తారు. బార్ కౌన్సిల్ పరిసరాలను శుభాకాంక్షలు తెలిపే బ్యానర్లతో నింపేస్తారు. డప్పులు వాయిస్తూ, బాణాసంచా కాలుస్తూ తీన్‌మార్ స్టెప్పులతో అదరగొడతారు. అయితే ఇకపై ఇలాంటి హడావుడి కుదరదు. వాటిని నిషేధిస్తున్నట్లు తమిళనాడు బార్ కౌన్సిల్ ప్రకటించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిస్తే సదరు న్యాయవాది పేరు నమోదును 6 నెలలపాటు వాయిదా వేస్తామని హెచ్చరించింది.



అమరావతిలో తమ కోసం నిర్మిస్తున్న ఫ్లాట్లను పరిశీలిస్తున్న ఉద్యోగులు

అమరావతిలో ఫ్లాట్ అదిరింది!

▸▸ సందర్శించి సంబరపడ్డ ఉద్యోగులు

తుళ్లూరు, జనవరి 8: రాజధాని అమరావతిలో నిర్మితమవుతున్న ఎన్జీవోస్, గ్రూపు డీ ఇళ్లను మంగళవారం వెలగపూడి సచివాలయం ఉద్యోగులు సందర్శించారు. తాము ఉండబోయే ఫ్లాట్లను చూసి మురిసిపోయారు. అద్భుతంగా నిర్మిస్తున్నారని కితాబిచ్చారు. సంవత్సరంలోపు ఇళ్ల ఫ్లాట్‌లు పూర్తిగా అందుబాటులోకి వస్తాయని నిర్మాణ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు సులోచన ఆధ్వర్యంలో ఐదు బస్సుల్లో 250 మంది ఉద్యోగులు ఫ్లాట్లను సందర్శించారు. అనంతరం హైకోర్టు, ఎమ్మెల్యే, ఏఐఎస్‌ల కోసం నిర్మిస్తున్న ఫ్లాట్లను కూడా వారు సందర్శించారు.



సిద్ధమైన ఫ్లాటులోపలి భాగాన్ని పరిశీలిస్తున్న ఉద్యోగులు

అవును.. ముంచేసింది!

▸▸ 22-ఏ చిక్కులు రెవెన్యూ పుణ్యమే

▸▸ కావాలనే తప్పుగా భూమి నమోదు

▸▸ ఆర్ఎస్ఆర్‌లోవే నిషేధ జాబితాలో

▸▸ ఆర్‌వోఆర్‌లోవీ చేర్చడంతో సమస్య

▸▸ నిగ్గు తేల్చిన శాఖ ఉన్నతాధికారులు

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): వెంకట రమణరావు (65) అనే రైతుది గుంటూరు రూరల్ మండలం. 18 ఎకరాల ఆసామి ఆయన. తన భూమి పక్కనే మరో 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అది చెరువు పోరంబోకు. వెబ్‌ల్యాండ్‌లో డిజిటల్ రెవెన్యూ రికార్డులు అందుబాటులోకి వచ్చాక, ఆయన రెవెన్యూ అధికారులు, ముఖ్యంగా వీఆర్వో, తహసిల్దార్ ఆఫీసుల చుట్టూ తిరగడం మానేశారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన అధికారులు... వెంకటరమణరావు భూమిపై పెద్ద ఫిట్టింగ్ పెట్టారు. దాని పేరే 22-ఏ! సర్వే నంబర్ 22లోనే మొత్తం భూమిని పరిరక్షించే పేరిట రిజిస్ట్రేషన్ చట్టం-1908 మేరకు నిషేధ భూముల జాబితా 22-ఏలో చేర్చారు. ఆర్ఎస్ఆర్(రీసర్వే, సెటిల్‌మెంట రికార్డు) ప్రకారం 22వ సర్వేనెంబర్‌లోని ఆయన మొత్తం భూమిని ఆ జాబితాకు ఎక్కించారు. కానీ వెంకట రమణరావుది పట్టా భూమి. అయితేనేమి? సర్వే సబ్ డివిజన్‌లను పట్టించుకోకుండా ఆ భూమిని నిషేధ జాబితాలోకి తీసుకొచ్చారు. ఈ విషయం తెలిసిన వెంకటరమణరావు గత రెండున్నరేళ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కాళ్లు అరిగేలా....కష్టార్జితం కరిగిపోయేలా తిరుగుతున్నా పట్టా భూమిని 22-ఏ నుంచి తొలగించడం లేదు. ఇది రెవెన్యూ ఫిట్టింగ్‌నే అని స్వయంగా ఆ శాఖ ఉన్నతాధికారులు తేల్చారు. విమర్శలకు గురవుతున్న రెవెన్యూ అధికారుల తీరు, ముఖ్యమంత్రి చెబుతున్నా పట్టని వైనంపై నిగ్గు తేల్చడానికి ఆ శాఖ ఉన్నతాధికారులు తాజాగా భేటీ అయ్యారు. రెవెన్యూశాఖ ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరిట పట్టా భూములను కూడా 22-ఏలో చేర్చేసిందని, దాన్ని బయటకు తీయడానికి మొండికేస్తోందని అంతిమంగా నిగ్గు తేల్చారు. ముఖ్యమంత్రి సందేహపడినట్టే.. రెవెన్యూ అందరినీ ముంచేసిందని ఈ సమావేశంలో తేల్చారు.

ప్రభుత్వ భూములు, ఆయా ప్రభుత్వ శాఖలు, కంపెనీలు, సంస్థలకు అసైన్డ్‌చేసినవి, దేవదాయశాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా, కబ్జాలనుంచి కాపాడుకునేందుకు, వాటిపై లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు జరగకుండా నిరోధించేందుకు రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 22-ఏలోని నిషేధ భూముల జాబితాలో చేర్చాలని 2016లో ఆదేశాలు ఇచ్చారు. ఇంత వరకు బాగానే ఉంది. అయితే ఏ భూమి ఎవరిదనేది రెవెన్యూశాఖకే బాగా తెలియాలి. ఆర్ఎస్ఆర్‌లో ప్రైవేటుతోపాటు, ప్రభుత్వ, అసైన్డ్, దేవదాయ భూముల వివరాలు ఉంటాయి. అదే ఆర్‌వోఆర్‌లో కేవలం పట్టా భూముల వివరాలే ఉంటాయి. సమస్య ఎక్కడ మొదలయిందంటే.. ప్రభుత్వ, అసైన్డ్ భూముల వివరాలను ఎప్పటికప్పుడు ఆర్ఎస్ఆర్‌లో సరైన రీతిలో రెవెన్యూ అధికారులు అప్‌డేట్ చేయలేదు. సర్వే సబ్ డివిజన్లను చేపట్టలేదు. నిషేధ జాబితాలోకి ఎక్కించే ముందు ఆర్‌వోఆర్‌ను పట్టించుకోకుండా కేవలం ఆర్ఎస్ఆర్‌లోని సర్వే నంబర్ల ఆధారంగానే భూములను 22-ఏలోకి ఎక్కించారని ఉన్నతస్థాయి పరిశీలనలో తాజాగా తేలింది. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాంబశివరావు కూడా ఇదే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. కర్నూలు జిల్లాలో 85 వేల భూములను నిషేధ జాబితాలో చేర్చారన్నారు.

కమిటీల పేరిట మరింత జటిలం..

నిషేధ భూముల జాబితాను 2016లోనే ఉత్తర్వుల రూపంలో ప్రకటించారు. జాబితాలపై రెవెన్యూశాఖ ముందస్తుగా గ్రామసభలు నిర్వహించలేదు. గ్రామ రెవెన్యూ కార్యాలయాల్లో ప్రదర్శించకపోగా, చాటింపు కూడా వేయించలేదు. రిజిస్ట్రేషన్‌కు వెళ్లిన ప్రైవేటు వారికి తమ భూములు నిషేధ జాబితాలో ఉన్నాయన్న సంగతి రిజిస్ట్రేషన్ అధికారులు చెప్పేదాకా తెలియదు. దీంతో రైతులు, భూమి యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ కేసులను పరిశీలించిన న్యాయస్థానం, పట్టా భూములను 22-ఏలో ఎలా చేరుస్తారంటూ రెవెన్యూశాఖను ప్రశ్నించింది. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించింది. పరిష్కారం పేరిట జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసింది. రాజధానితో ముడిపడిన కేసులను తప్ప ఒక్క ప్రైవేటు కేసునూ ఇవి పరిష్కరించలేదు.

ఇలా చేయొచ్చు.. కానీ,

రెవెన్యూశాఖ చేసిన తప్పిదాలను, అధికారులు చేసిన ఉద్దేశపూర్వక తప్పులను గుర్తించిన ఉన్నతాధికారులు, 22-ఏకు ఓ పరిష్కారాన్ని కనిపెట్టారు. ఆర్‌వోఆర్ ప్రకారం పట్టా భూములన్నింటిని 22-ఏ నుంచి తొలగించాలని ప్రతిపాదించారు. ఇందులో మరో సమస్య ఉంది. ఆర్‌వోఆర్‌ని గీటురాయిగా తీసుకొంటే, సర్వే నంబర్, సబ్ డివిజన్లవారీగా భూముల వివరాలను పరిశీలించాలి. అదే జరిగితే రెవెన్యూ తప్పులు బయటపడి అధికారులు దోషులుగా నిలబడాల్సి వస్తుంది. దానికోసం అది పెట్టిన 22-ఏ ఫిట్టింగ్‌తో రైతులు నిండా మునిగిపోయారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. భూమి రికార్డులను డిజిటలైజ్ చేసి వెబ్‌ల్యాండ్(మీ భూమి)లో పెట్టే సమయంలో కొందరు రెవెన్యూ అధికారులు కొందరి భూముల విస్తీర్ణం, సర్వే నంబర్లను అడ్డగోలుగా మార్చేసి... వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన రైతులు తమ వద్ద ఉన్న పత్రాలను చూపి, తప్పులను సరి చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో వెబ్‌ల్యాండ్‌లోనే రైతులు ఫిర్యాదులు చేసేలా ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. దీంతో 3,20,825 ఫిర్యాదులు వెబ్‌ల్యాండ్‌లో నమోదయ్యాయి. వీటిలో 2,31,018 ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు ఆమోదించారు. కానీ వాటిని ఈ రోజు వరకూ సరిచేయలేదు. కొన్ని కీలకమైన కేసుల్లో 70,665 ఫిర్యాదులను చిన్న సాంకేతిక కారణాలతో రెవెన్యూశాఖ నిర్దాక్షిణ్యంగా తిరస్కరించింది. దీనిపై సదరు ఫిర్యాదుదారులు మరోసారి వెబ్‌ల్యాండ్‌లో ఫిర్యాదులు చేయడం మొదలుపెట్టారు. ఇప్పటిదాకా కొత్తగా 1.20 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇందులో 98 శాతం రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయాలని వచ్చినవే ఉండటం గమనార్హం.

'తల్లి సురక్ష' ద్వారా.. నాణ్యమైన ప్రసవాలు

▸▸ 55 లక్షల కుటుంబాలకు మేలు

▸▸ ఏపీలోనే తొలిసారి.. దేశంలో మరెక్కడా లేదు

▸▸ ఆరోగ్యశాఖ ప్రత్యేక సీఎస్ పూనం

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేద గర్భిణులందరికీ ఉచితంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య పేర్కొన్నారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'తో ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ఈ సేవలు ప్రారంభించామన్నారు. దీనివల్ల రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. మాతృ, శిశు మరణాలు తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'తల్లి సురక్ష' పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీంతో రాష్ట్రంలో మాతృ, శిశు మరణాల సంఖ్య భారీగా తగ్గడంతోపాటు గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని వివరించారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ 50 పడకలు ఉంటనే నెట్‌వర్క్ ఆస్పత్రిగా అనుమతి ఇస్తోందని, దాన్ని 10 పడకలకు కుదించే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. ప్రసూతి సేవల కోసం రాష్ట్రంలో 10 పడకల ఆస్పత్రులను కూడా నెట్‌వర్క్ పరిధిలోకి తీసుకువస్తామన్నారు. అయితే, తాము సూచించిన నియమ నిబంధనల ప్రకారం ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉంటేనే ప్రసూతి సేవలకు అనుమతి ఇస్తామన్నారు. ముఖ్యంగా వైద్య, నర్సింగ్ సిబ్బంది, ప్రసూతికి అవసరమైన అత్యవసర వైద్య పరికరాలు ఉంటేనే ట్రస్ట్ నుంచి అనుమతులు లభిస్తాయన్నారు. రాష్ట్రంలో 10 పడకల నర్సింగ్ హోమ్‌లు గ్రామీణ స్థాయికి కూడా విస్తరించాయన్నారు.

ఇక బిల్లుల గోల ఉండదు..

ఉద్యోగుల హెల్త్ స్కీమ్(ఈహెచ్ఎస్)కు ఇకపై ఎలాంటి సమస్యలు ఉండవని పూనం చెప్పారు. ఈహెచ్ఎస్ కోసం ప్రత్యేకంగా ఎస్క్రో అకౌంట్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇకపై ఉద్యోగులు హెల్త్ కార్డుకు చెల్లించే మొత్తాన్ని ఆ అకౌంట్‌లో భద్రపరుస్తామన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఈహెచ్ఎస్ బిల్లులు పెండింగ్ పడినప్పుడు ఈ అకౌంట్ నుంచి చెల్లిస్తామని చెప్పారు. ఇకపై బిల్లుల గోల ఉండదని వివరించారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల నుంచి క్లైయిమ్స్ ట్రస్ట్‌కు రాగానే 50 శాతం ముందే చెల్లిస్తామని చెప్పారు. ఆశా ఆస్పత్రుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు.

బ్యాంకులకు బై బై!

▸▸ ప్రభుత్వ నిధులన్నీ ట్రెజరీలోనే

▸▸ త్వరలో జీవో జారీ: ఆర్థిక కార్యదర్శి

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): సమర్థ నగదు నిర్వహణతో రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించాలని ఆర్థిక శాఖ భావిస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వ నిధులన్నీ ట్రెజరీల్లోనే ఉంచి.. ఖర్చులకు అనుగుణంగా విడుదల చేయాలని నిర్ణయించింది. దీని ప్రకారం.. కార్పొరేషన్లు, ప్రాజెక్టులు, ప్రభుత్వ శాఖలు ఇక నుంచి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వ నిధులు జమ చేయకూడదు. ఎఫ్‌డీలు కూడా డిపాజిట్ చేయకూడదు. బ్యాంకులు ఎంత వడ్డీ చెల్లిస్తున్నాయో... ఆ మొత్తం వడ్డీ చెల్లించేందుకు ఆర్థిక శాఖ సుముఖంగా ఉంది. ఈ విధానంలో నిధుల విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండవని, బ్యాంకు ఖాతాల తరహాలోనే నిర్వహిస్తామని ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం.రవిచంద్ర తెలిపారు. ఈ మేరకు త్వరలో జీవో విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లోనే వేల కోట్ల రూపాయలుండగా.. బయట నుంచి 9 శాతం వడ్డీకి అప్పు తెచ్చుకోవడం ఎందుకని ఆర్థిక శాఖ భావిస్తోంది. ట్రెజరీని కూడా బ్యాంకుగా భావించి ప్రభుత్వ నిధులన్నీ అందులో ఉంచితే.. రాష్ట్రంలో నగదు నిర్వహణ సమర్థంగా ఉంటుందని ఆయన వివరించారు. ఇటీవలే ఇలాంటివి 2910 ఖాతాలున్నాయని గుర్తించారు. ఈ ఖాతాలను ట్రెజరీ ఖాతాలుగా మార్చాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కసరత్తు ప్రారంభించింది. ఇలా చేయడం వల్ల ఖజానాపై వేల కోట్ల రూపాయల వడ్డీ భారం తప్పుతుందని రవిచంద్ర తెలిపారు. ప్రభుత్వానికి నిధుల వెసులుబాటూ పెరుగుతుందన్నారు.

8 వేల కోట్లపైనే..

బ్యాంకుల్లో ఉన్న 2,100 ప్రభుత్వ ఖాతాల్లో రూ.8,000 కోట్లకుపైగా ఉన్నాయి. ఇందులో ఎఫ్‌డీలు రూ.4,000 కోట్లకు పైగా ఉన్నాయి. ఇంకా బ్యాంకు ఖాతాలు, వాటిలో ఉన్న నిధుల వివరాలు సమర్పించని సంస్థల జాబితాలో కొన్ని పెద్ద యూనివర్సిటీలున్నాయని... వీటిలో రూ.2,000 కోట్ల వరకు నిధులుండే అవకాశం ఉందని రవిచంద్ర తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మార్కెట్ ద్వారా రుణం సమీకరించాల్సి వచ్చినప్పుడు గత్యంతరం లేక అధిక వడ్డీ రేట్లకు అప్పు చేయాల్సి వస్తోందని, ప్రభుత్వ నిధులు ట్రెజరీలో అందుబాటులో ఉంటే ఇలాంటి నష్టాలు తప్పుతాయని చెప్పారు. ఎఫ్‌డీలు, ఇతర డిపాజిట్లపై బ్యాంకులు ఇచ్చే స్థాయిలోనే తామూ వడ్డీలు చెల్లిస్తామన్నారు. సాధారణంగా ఎఫ్‌డీలు, బ్యాంకు డిపాజిట్లపై బ్యాంకులు 3 నుంచి 6 శాతం వడ్డీ రేట్లు చెల్లిస్తున్నాయి. అవే బ్యాంకులు రుణాలపై 8 నుంచి 10 శాతం వడ్డీలు బాదుతున్నాయి. ప్రభుత్వ నిధులపై బ్యాంకులు 6 శాతం లోపు వడ్డీలు చెల్లిస్తూ.. అవే నిధులను ప్రభుత్వానికి 10 శాతం వడ్డీకి అప్పుగా ఇస్తున్నాయి. నికరంగా చూస్తే ఈ విధానంలో ప్రభుత్వమే నష్టపోతోందని.. నిధులు ట్రెజరీ నిధులుంటే ఈ నష్టాన్ని నివారించవచ్చు ప్రతి కార్పొరేషన్‌కు ఆఫ్‌బడ్జెట్ బారోయింగ్ ద్వారా రుణాలు ఇప్పించేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సొంత ఆదాయం, మార్కెట్ రుణాలు, కేంద్ర పన్నుల్లో రాష్ట్రం వాటా, జీఎస్టీ నిధులను పూర్తిస్థాయిలో ప్రజల సంక్షేమానికి, వేతనాలు, పెన్షన్లకు వినియోగిస్తామని చెప్పారు.



ఐకానిక్ వంతెన నమూనా

12న ఐకానిక్ బ్రిడ్జ్‌కు శంకుస్థాపన!?

▸▸ అమరావతిని, సంగమ ప్రదేశాన్ని కలపనున్న 6 వరుసల వంతెన

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతిని పవిత్ర సంగమ ప్రదేశానికి అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ బ్రిడ్జ్‌కు సీఎం చంద్రబాబు ఈ నెల 12న శంకుస్థాపన చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పవిత్ర సంగమం దగ్గర శంకుస్థాపన ఫలకాన్ని ఆ రోజు ఉదయం 10 గంటలకు సీఎం ఆవిష్కరించనున్నారు. అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఆధ్వర్యంలో నిర్మితమయ్యే ఈ వంతెన అమరావతిలోని ఉద్ధండరాయునిపాలెం నుంచి సంగమ ప్రదేశం వరకూ 3.2 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ వంతెన నిర్మాణ వ్యయం సుమారు రూ.1387 కోట్లు.

కేబుల్‌పై అరకిలోమీటరు!

రాజధాని శోభను మరింత ఇనుమడింపజేయగల ఈ ఐకానిక్ బ్రిడ్జ్‌కు అనేక విశిష్ఠతలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధమై, ఈ ప్రాంతంలోనే పురుడుపోసుకున్న కూచిపూడి నృత్యంలోని అభివాదముద్రను తలపించేలా డిజైన్ రూపొందించడం విశేషం. దీంతోపాటు రాష్ట్రంలోనే తొలిసారిగా కేబుల్ ఆధారంగా నదిపై నిర్మితమవుతున్న వంతెనగా సైతం ఇది నిలవనుంది. నది మధ్యభాగంలో సుమారు 480 మీటర్ల పొడవునా ఈ వంతెన కేబుల్‌పై ఆధారపడి ఉంటుంది.

అంచనాలు పెంచేశారు!

▸▸ నాలుగు ప్రాజెక్టులకు అదనంగా 1051 కోట్లు

▸▸ అయినా పనులు నత్తనడకే!: కాగ్ ఆక్షేపణ

న్యూఢిల్లీ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టుల్లో అంచనా వ్యయాలు భారీగా పెంచేశారని కాగ్ తెలిపింది. డీపీఆర్‌లో లోపాలు, పునరావాసంలో జాప్యం, ఖర్చుల్లో అవకతవకల వల్ల ప్రాజెక్టుల పనులు ఆలస్యమవుతున్నాయని స్పష్టం చేసింది. కేంద్ర జలవనరుల శాఖ అమలు చేస్తున్న యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రామ్ (ఏఐబీపీ)లో భాగంగా 2008-2017 మధ్య చేపట్టిన ప్రాజెక్టుల వివరాలపై కాగ్ ఆడిట్ చేసింది. ఈ ఆడిట్ నివేదికను మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ పార్లమెంటుకు సమర్పించింది. ఈ నివేదికలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఏపీలో నాలుగు ప్రాజెక్టులకు అంచనా వ్యయాలను భారీగా పెంచారని కాగ్ గుర్తించింది. తాడిపూడి ఎత్తిపోతల పథకం వ్యయాన్ని 376.96 కోట్ల నుంచి 568 కోట్లకు (51 శాతం), తారకరామతీర్థ సాగర్ వ్యయాన్ని 220.11 కోట్ల నుంచి 471.31 కోట్లకు (114 శాతం), గుండ్లకమ్మ రిజర్వాయర్ వ్యయాన్ని 165.22 కోట్ల నుంచి 753.83 కోట్లకు (356 శాతం) పెంచారని తెలిపింది. ప్రకాశం జిల్లాలో భావనాసి చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చడానికి 27 కోట్లతో ప్రణాళిక రూపొందించగా...తర్వాత దాన్ని రూ.47.72 కోట్లకు సవరించారని పేర్కొంది. 2017 మార్చి నాటికీ ఈపనులు జరుగుతూనే ఉన్నాయని తెలిపింది.

డీపీఆర్‌లో లోపాలు

తారకరామ ప్రాజెక్టుకు సర్వే తర్వాత డైవర్షన్ కెనాల్‌ను డీపీఆర్‌లో చేర్చారు. 2015లో కాల్వ తవ్వకాలు జరుపుతుంటే పురాతన స్మారకం ఒకటి బయటపడింది. దీంతో మళ్లీ కాల్వ డిజైన్లు మార్చారు. గుండ్లకమ్మ ద్వారా తొలుత 32,399 హెక్టార్లకు సాగు నీరివ్వాలనుకున్నారు. కానీ అందులో 3604 హెక్టార్ల భూమిని గుర్తించలేదు. ఈ భూమికి బదులుగా కృష్ణా డెల్టాలోని మరో ప్రాజెక్టుకు నీరివ్వాలని నిర్ణయించారు. ఈ ప్రతిపాదన డీపీఆర్‌లో లేని కారణంగా 7.63 కోట్లు అదనంగా ఖర్చయ్యాయి. కాగా, భవనాసి ప్రాజెక్టుకు 188.47 హెక్టార్ల భూసేకరణ కోసం 2010లో రూ.9 కోట్లను భూపరిపాలన శాఖకు డిపాజిట్ చేశారు. అయినా 2017 వరకు భూపరిపాలన శాఖ 77 హెక్టార్లను మాత్రమే సేకరించింది. భూవిలువ పెరగడం, రైతుల అభ్యంతరం వల్ల భూసేకరణ ఆలస్యమైంది. గుండ్లకమ్మకు 4,644 హెక్టార్లు సేకరించాల్సి ఉండగా... ఇంకా 19.53 హెక్టార్లు సేకరించాల్సి ఉందని కాగ్ తెలిపింది.

మైసూర్ వ్యాపారుల మాయ!

▸▸ త్రిపురాంతకం కేంద్రంగా కల్తీ పొటాష్

▸▸ ఐపీఎల్ కంపెనీ పేరిట నకిలీ సంచులు

▸▸ దందాపై మంత్రి సోమిరెడ్డి ఆగ్రహం

గుంటూరు, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎల్ కంపెనీ పేరుతో కల్తీ పొటాష్ అమ్మకం యథేచ్ఛగా సాగింది. మైసూర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు చేరిన నకిలీ బస్తాలను త్రిపురాంతకం కేంద్రంగా విక్రయాలు సాగించినట్టు అధికారులు వెల్లడించారు. మైసూరుకు చెందిన నకిలీ వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని పాత నిల్వల పేరుతో 50 కేజీల కల్తీ పొటాష్ బస్తాలను అమ్మారని తెలిపారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం కేంద్రంగా అక్టోబరు నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఈ కల్తీ పొటాష్ ఎరువుల అమ్మకాలు సాగాయని అధికారులు వివరించారు. త్రిపురాంతకంలో ఇద్దరు వ్యాపారులు ఈ సరుకును తయారు చేయించినట్లు తెలిసింది. ఉప్పును సాల్ట్‌గా మార్చి దానికి అత్యంత విషపూరితమైన రసాయనిక రంగులను కలిపారు.

ఎందుకు చర్యలు తీసుకోలేదు: సోమిరెడ్డి

ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పొటాష్ అక్రమ నిల్వలు, బిల్లుల్లేకుండా అమ్మకాలు వెలుగులోకి వస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాజమండ్రి నుంచి ఆ శాఖ స్పెషల్ కమిషనర్ మురళీధర్‌రెడ్డితో మంత్రి మాట్లాడారు. కాగా, కల్తీ వ్యాపారులు ప్రముఖ ఎరువుల కంపెనీ ఐపీఎల్ పేరుతో తమ సరుకును మార్కెట్‌లో విడుదల చేశారు. వ్యాపారులు ఐపీఎల్ పొటాష్ పేరుతో ఖాళీ బస్తాలను తయారు చేయించి వాటిలో కల్తీ ఎరువులు నింపారు. దాడుల నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు ఈ అంశాన్ని ఐపీఎల్ కంపెనీ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆ ఎరువులతోపాటు, ఆ సంచులు కూడా తమవి కాదని వారు స్పష్టం చేశారు.

చుక్కల సమస్య పరిష్కరించాలి

▸▸ లేదంటే రాష్ట్రమంతా ఉద్యమిస్తా :శివాజీ



పంజాగుట్ట/హైదరాబాద్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో లాగానే రాష్ట్రంలో కూడా భూ సర్వే చేపట్టాలని, చుక్కల భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని సినీ నటుడు శివాజీ డిమాండ్ చేశారు. ఇప్పటికే భూసమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసినట్టు చెప్పిన ఆయన, ఈనెల చివరిలోపు చర్యలు తీసుకోకపోతే పోరాటం చేస్తానని మంగళవారం హైదరాబాద్‌లో పేర్కొన్నారు. చుక్కల భూముల విషయంలో అధికారులు మీనామేషాలు లెక్కపెడుతుండడంతో రైతులతోపాటు పట్టణ ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం చేసిన చట్టం, జీవోలు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన అధికారులను ఉద్దేశించి ప్రశ్నించారు. సివిల్ న్యాయస్థానాల్లో భూములకు సంబంధించి 66 శాతం కేసులు ఉన్నాయని, 13 శాతం హత్యలు భూ వివాదాల కారణంగానే జరుగుతున్నాయని శివాజీ ఆందోళన వ్యక్తం చేశారు.

బిందును ఘెరావ్ చేసిన అయ్యప్ప భక్తులు

▸▸ కోయంబత్తూర్‌లో కలకలం..రాష్టం వదిలినా వీడని ఆందోళనలు

చెన్నై, జనవరి 8(ఆంధ్రజ్యోతి): శబరిమలలో అయ్యప్ప దర్శనం చేసుకున్న ఉపాధ్యాయురాలు బిందును అయ్యప్ప భక్తులు ఘెరావ్ చేశారు. సోమవారం తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఈ ఘటన జరిగింది. కేరళలోని కోలికోడ్‌కు చెందిన బిందు(42), కన్నూర్‌కు చెందిన కనకదుర్గ ఈనెల 2న శబరిమలలో అయ్యప్పస్వామిని దర్శించుకున్న విషయం తెలిసిందే. శబరిమల పవిత్రతకు భంగం కలిగించారంటూ స్థానిక భక్తులు చేపట్టిన నిరసనలతో కేరళలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అలాగే, వారు స్వామిని దర్శించుకున్న వీడియోలు సోషల్ మీడియాలో అలజడి రేపాయి. దీంతో బిందు తమిళనాడులోని కోయంబత్తూర్ జిల్లా పాల్గాట్ సమీపంలో అగలి ప్రాంతానికి మకాం మార్చారు. ఆనైకట్టిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో కుమార్తెను చేర్పించేందుకు సోమవారం ఆమె వచ్చినట్టు తెలుసుకున్న స్థానిక అయ్యప్ప భక్తులు, ప్రజలు పెద్దసంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పాఠశాల భద్రతా సిబ్బంది సహకారంతో బిందు కుమార్తెతో సహా స్కూల్ వెనుకవైపు నుంచి వెళ్లిపోయారు.

అరుగుదలకు 5

ఈ రోజుల్లో చాలామంది ఫిట్‌నెస్ లేమితో బాధపడుతున్నారు. అంతేనా... సరిపడినంత నిద్ర ఉండడం లేదని ఆందోళన చెందుతున్నారు. మరికొందరైతే మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఫాస్ట్ ఫుడ్స్, ప్రొసెస్డ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్‌కు అలవాటుపడ్డం వల్ల జీర్ణక్రియ బాగా దెబ్బతింటోంది. వ్యాయామాలు చేయడానికి ఎవరికీ సమయం ఉండడం లేదు. వీటన్నింటి వల్ల రకరకాల అనారోగ్యాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చాలా మందిలో జీర్ణసంబంధ సమస్యలు ఎక్కువయ్యాయి. ఇవి దీర్ఘకాలంలో తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. అందుకే జీర్ణక్రియపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇందుకు సహకరించే ముఖ్యమైన ఐదు ఔషధ మూలికలు ఉన్నాయి. అవి మన వంటింట్లోనే ఉన్నాయి. అవేమిటంటే...



అల్లం

మన వంటకాల్లో అల్లం తప్పనిసరి. ఇది రెసిపీలకు అదనపు రుచిని ఇవ్వడమే కాదు జీర్ణశక్తిపై కూడా బాగా పనిచేస్తుంది. గ్యాస్ట్రిక్ యాసిడ్స్, జీర్ణం చేసే ఎంజైములను పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపులో గ్యాస్ సమస్య తగ్గుతుంది.



నల్లమిరియాలు

నల్ల మిరియాలు మంచి మసాలా దినుసు. దీని పొడిని కొన్ని రెసిపీలపై అలంకరణగా కూడా వాడతారు. ఈ మిరియాల్లో పైపరైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది ఆహారంలోని పోషకవిలువలను గ్రహిస్తుంది. కడుపులోని ఆహారం బాగా అరిగేలా చేస్తుంది. కడుపులో గ్యాసు లేకుండా నివారించడంతో పాటు కలుషిత పదార్థాలు లేకుండా శుభ్రం చేస్తుంది.



త్రిఫల

మూడు ఔషధ ఫల మూలికల మిశ్రమం ఇది. దీన్ని ఉసిరి, కరక్కాయ, తనిక్కాయలతో చేస్తారు. దీనినే త్రిఫల అంటారు. దీని వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందుతాం. ఇది జీర్ణ వ్యవస్థలో గ్యాసు చేరకుండా నిరోధిస్తుంది. జీర్ణకోశ కండరాల కదలికలను సులభతరం చేస్తుంది. ఆహారం బాగా జీర్ణమయ్యేట్టు సహాయపడుతుంది. అజీర్ణాన్ని తగ్గిస్తుంది.



సోంపు

సోంపును చాలామంది మౌత్ ఫ్రెష్‌నర్‌గా వాడుతుంటారు. నిజానికి సోంపు గింజల్లో జీర్ణవ్యవస్థకు ఉపయోగపడే ఔషధగుణాలు ఎన్నో ఉన్నాయి. చిన్నప్రేవుల కండరాల కదలికలకి సోంపు బాగా సహకరిస్తుంది. జీర్ణవ్యవస్థలో చేరిన గ్యాసును బయటకు పోయేట్టుచేస్తుంది.



శంఖ భస్మ

ఇది ఆయుర్వేద మందు. శంఖం నుంచి ఈ మందును ఆయుర్వేద నిపుణులు తయారుచేస్తారు. శంఖ భస్మ వల్ల ఆకలి బాగా వేయడంతో పాటు జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. గ్యాస్ట్రైటీస్ లాంటి జీర్ణసంబంధిత సమస్యల నుంచి సాంత్వననిస్తుంది. అయితే దీనిని జీర్ణ సంబంధిత సమస్యల నివారణకు ఆయుర్వేద నిపుణుల పర్యవేక్షణలో వాడితే మంచిది.

విజేత

పల్లె నుంచి ఢిల్లీ దాకా...





అంగన్‌వాడీ కేంద్రంలో సుశీల



మల్లెగారి విజయలక్ష్మి

వాళ్లిద్దరూ అంగన్‌వాడీ టీచర్లు... కేవలం జీతం కోసం ఉద్యోగం చేయకుండా, గ్రామస్థులకు మెరుగైన జీవితాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించారు. పిల్లలకు చదువులు చెబుతూనే, మహిళలకు ఆరోగ్యపాఠాలు బోధిస్తూ, గ్రామ సమస్యలకు పరిష్కారానికి కృషి చేశారు. ఏకంగా జాతీయ పురస్కారాలను అందుకున్నారు. దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన 97 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం కేంద్ర ప్రభుత్వం జాతీయ అవార్డులను అందించింది. తెలంగాణ నుంచి ఈ పురస్కారాలను అందుకున్న అంగన్‌వాడీ టీచర్లు అమరనేని సుశీల (ఖమ్మం జిల్లా ఎన్కూరు), మల్లెగారి విజయలక్ష్మి (వికారాబాద్ జిల్లా సిద్దులూరు) ఈ సందర్భంగా 'నవ్య'తో ముచ్చటించారు. ఆ విశేషాలు వారి మాటల్లోనే...

ఆత్మీయంగా ఉంటూ అర్థం చేసుకుంటా...

- అమరనేని సుశీల

మా సొంతూరు ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు గ్రామం. ఎనిమిది మంది సంతానంలో నేను చివరిదాన్ని. నలుగురు మగపిల్లలు, నలుగురు ఆడపిల్లల్లో చదువుకున్న వాళ్లం ముగ్గురం. ఇద్దరు అన్నయ్యల్లో ఒకరు ఇంజనీరింగ్, మరొకరు డిగ్రీ చదవగా నేను మాత్రం పదోతరగతి వరకు చదువుకున్నా. ఆడపిల్లలు, చదువు అంటేనే భారంగా ఉన్న ఆ రోజుల్లో చిన్న కూతురన్న గారాబంతో నన్ను ఆ మాత్రం చదివించారు. ఆరో తరగతి వరకు ప్రొద్దుటూరులోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా. ఏడో తరగతికి మా ఊరి పక్కన ఉన్న తూటికుంట్లలో రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకున్నా. ఆ తర్వాత పాతర్లపాడులో చుట్టాల ఇంటి దగ్గర ఉండి అక్క కూతురితో కలిసి ఏడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తొమ్మిది వరకు చదువుకున్నాం.

అనుకోకుండా అంగన్‌వాడీ టీచర్‌గా...

పదో తరగతి మధ్యలోనే (1978లో) ఎన్కూరు మండలంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన అమరనేని కృష్ణయ్యకిచ్చి పెళ్లి చేశారు. ఆ తర్వాత డిస్టెన్స్‌లో పదోతరగతి పూర్తిచేశాను. పెళ్లి అనంతరం మాకున్న ఐదెకరాల భూమిలో వ్యవసాయం చేసేవాళ్లం. నా భర్తకు తోడుగా పొలం పనులకు వెళ్లేదాన్ని. పెళ్లయిన ఏడాదికి పాప, మూడేళ్లకి మరో పాప పుట్టారు. నాతో చదువుకున్న వారంతా ఏదో ఒక ఉద్యోగం చేసేవారు. నాక్కూడా నా చదువుకు తగ్గట్టుగా ఏదో ఒక ఉద్యోగం చేయాలనిపించింది. అందుకే అంగన్‌వాడీ టీచర్‌గా చేరా. 1992లో ఇల్లెందు ప్రాజెక్టు పరిధిలోని తిమ్మారావుపేట అంగన్‌వాడీ సెంటర్‌లో ఉద్యోగంలో చేరా. మా ఊరి నుంచి సెంటర్ ఆరు కిలోమీటర్ల దూరం ఉండేది. అప్పట్లో నా జీతం కేవలం 250 రూపాయలు మాత్రమే. ఒక్కోసారి కేంద్రానికి వెళ్లడానికి ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కితే రూపాయి ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తుందని ఆర్డినరీ బస్సు వచ్చే వరకు వేచి ఉండి అందులోనే వెళ్లేదాన్ని. అలా 1998 వరకు రోజూ తిమ్మారావుపేట వెళ్లి వచ్చేదాన్ని. ఆ తర్వాత ఎన్కూరు అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చా.



జాతీయ అవార్డు అందుకుంటూ సుశీల

నిక్‌నేమ్‌తో పిలుస్తారు...

అంగన్‌వాడీ సెంటర్లో పిల్లలు చాలా ఆప్యాయంగా ఉంటారు. వాళ్లను నా బిడ్డల్లాగే చూసుకునేదాన్ని. పిల్లలంతా నన్ను 'సుశీ' అని నిక్‌నేమ్‌తో పిలుస్తారు. రెండురోజులు రాకపోతే ఇంటి దగ్గర కంప్లయింట్ చేస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులతో కూడా నాకు మంచి అటాచ్‌మెంట్ ఉంది. గ్రామంలో కూడా అందరితో కలిసిపోయి పిల్లలకు కావాల్సినవి సమకూర్చుకునేదాన్ని. నాకు ఇంతవరకు ఎలాంటి పురస్కారాలు రాలేదు. మొట్టమొదట వచ్చిన పురస్కారమే జాతీయ పురస్కారం కావడంతో చాలా సంతోషంగా ఉంది.

ఆప్యాయంగా పలకరిస్తా...

గ్రామంలోని ప్రజల వద్దకు వెళ్లినప్పుడు వారితో ఆప్యాయంగా మాట్లాడి, వారి ఇబ్బందులు తెలుసుకునేదాన్ని. వారికి ఉన్న ఇబ్బందులు తెలుసుకునేదాన్ని. నేను సక్సెస్ అవ్వడానికి అది ఒక కారణంగా భావిస్తున్నా. ప్రస్తుతం మా పెద్దమ్మాయి జ్యోతి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, చిన్నమ్మాయి మమత ఐబీఎంలో ఉద్యోగాలు చేస్తున్నారు. నేననుకున్న విధంగానే వారిని బాగా చదివించి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయగలిగాననే తృప్తి ఉంది. కష్టపడి పనిచేస్తే తప్పకుండా ఫలితం ఉంటుందని బలంగా నమ్ముతా.

• **తాళ్లూరి రమేష్,** ఖమ్మం

22 ఏళ్ల సేవకు గుర్తింపు...

- మల్లెగారి విజయలక్ష్మి

మాది చేవెళ్ల మండలం ఘనాపూర్ గ్రామం. ఐదుగురు అక్కాచెల్లెళ్లం. అందరిలో పెద్దదాన్ని నేనే కావడంతో నేను తొమ్మిదవ తరగతి (13వ ఏటనే) చదువుతున్నప్పుడే వికారాబాద్ మండలం సిద్దులూరు గ్రామానికి చెందిన మల్లెగారి మాణిక్‌రెడ్డితో నా పెళ్లి జరిపించారు. అయితే అత్తమామలు, భర్త సహకారంతో పెళ్లయిన తర్వాత పదో తరగతి చదివి పాసయ్యా. డిగ్రీ వరకు చదివా. ఆ తర్వాత సిద్దులూరు పాయగా పరిధిలోని కొటాలగూడ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా ఉద్యోగం వచ్చింది. సుమారు ఏడాదిన్నర పనిచేసిన తర్వాత సిద్దులూరుకు బదిలీ అయ్యాను. అయితే 2006లో నా జీవితం అనూహ్య మలుపు తిరిగింది. నా భర్త గుండెపోటుతో మరణించారు. ముగ్గురు పిల్లలతో కుటుంబ భారమంతా మోయాల్సి వచ్చింది. అయినా అధైర్యపడకుండా ముందుకు సాగాను.

గత 22 ఏళ్లుగా సిద్దులూరు అంగన్‌వాడీ కార్యకర్తగా సేవలందిస్తున్నా. గ్రామంలో చిన్న పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యాబోధనతో పాటు బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించా. గ్రామంలో ఎవరైనా ప్రసవానికి వెళితే వారి వెంట ఆసుపత్రికి వెళ్లి కావాల్సిన సహాయం అందించేదాన్ని. ఆరోగ్యం విషయంలో వారికి అనేక సూచనలు, సలహాలు ఇస్తుంటా. ఇప్పటిదాకా 102 మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించా. అంతేకాదు ఆరు బాల్య వివాహాలను అడ్డుకున్నా. డ్రాపౌట్ పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం, వలస కూలీల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించడం చేస్తున్నా. పేద విద్యార్థులు కళాశాలల్లో చదువుకోవడానికి ఆర్థిక సాయం కూడా చేశా.

తండ్రి చూపిన మార్గంలో...

మా నాన్న (సంగారెడ్డి)కి నన్ను చదివించాలనే కోరిక బాగా ఉండేది. కానీ ఐదుగురం ఆడపిల్లలం కావడంతో నా పెళ్లి చిన్న వయసులోనే చేయాల్సి వచ్చింది. అయితే చదువుకుంటేనే ఏదైనా సాధించవచ్చని ఆయన చాలాసార్లు చెప్పేవారు. అందుకే ఎలాంటి క్లిష్టపరిస్థితులు ఎదురైనా నేను చదువుకు మాత్రం దూరం కాలేదు. అంగన్‌వాడీ ఉద్యోగం చిన్నదని నేనెప్పుడూ భావించలేదు. వచ్చిన ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకుని గ్రామసేవకు నడుం బిగించాను. నాకు చేతనైన స్థాయిలో పదిమందికి సేవ చేస్తున్నా. మా గ్రామ పరిధిలో బోర్లు వేసి అలాగే వదిలేసేవారు. వాటిల్లో పడి చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోయేవారు. అందుకే నేను వాటిపై దృష్టిపెట్టి 42 బోర్లు మూతలు వేసి మూయించాను. విజయలక్ష్మికి ఏ కార్యక్రమం అప్పగించినా సక్రమంగా పూర్తి చేస్తుందనే నమ్మకం నా పై అధికారులకు కలిగించా. గర్భిణులు, బాలింతలను వికారాబాద్ దాకా తీసుకెళ్లి వారిని ఆసుపత్రుల్లో చేర్పించడం చేస్తుంటా. నా సేవలను గుర్తించి జాతీయ అవార్డుకు నన్ను ఎంపిక చేశారు. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందనే భావిస్తున్నా. నాకు ముగ్గురు సంతానం. నా పెద్ద కొడుకు ప్రస్తుతం మెట్రోలో ఉద్యోగం చేస్తున్నాడు. రెండో కొడుకు డిగ్రీ సెకండియర్, కూతురు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. వారిని ఉన్నత విద్యావంతులను చేయాలనుకుంటున్నా. గత 22 ఏళ్లుగా నా సేవలకు గుర్తింపుగా ఏడు అవార్డులు వచ్చాయి. ఈ జాతీయ అవార్డు నాకు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. జిల్లా కలెక్టర్‌గారితో పాటు, జిల్లా అధికారులు, గ్రామస్థులు నన్ను ప్రశంసించడం మర్చిపోలేని అనుభూతి.



మంత్రి మేనకాగాంధీ నుంచి జాతీయ అవార్డు అందుకుంటూ విజయలక్ష్మి

• **జి.మహేష్,** వికారాబాద్

పేరెంటచ్

పిల్లలు ఇంట్లో ఒంటరిగా ఉంటే..!

ఒక్కోసారి పిల్లల్ని ఇంట్లోనే వదిలేసి, పెద్దవాళ్లు మాత్రమే బయటికి వెళ్లిపోతుంటారు. ముఖ్యంగా అయినవాళ్లు, ఆత్మీయులు కష్టంలో ఉన్నట్టు తెలిసినప్పుడు ఉన్నఫలాన అలా వెళుతుంటారు. పిల్లల్ని తీసుకువెళితే ఇబ్బంది పడతారని ఇంట్లోనే వదిలేస్తారు. ప్రయాణాల్లో బస్సు లేదా రైలు బాగా రద్దీగా ఉంటుందన్న కారణంగా కూడా పిల్లల్ని ఇంటి వద్దే ఉంచి వెళ్లిపోవచ్చు. అయితే, 15 ఏళ్లు దాటిన పిల్లలైతే కొంత ఫరవాలేదు గానీ, అంతకన్నా చిన్న పిల్లలైతే చెప్పేవాళ్లు లేక తెలిసీ తెలియక కొన్ని ఇబ్బందుల్లో పడతారు. వాళ్ల చేష్టలతో పెద్దవాళ్లనూ ఇబ్బందుల పాలు చేస్తారు.



అందుకే బయటికి వెళుతున్న పెద్దవాళ్లు, పిల్లలకు ఎన్నో జాగ్రత్తలు చెప్పి మరీ వెళతారు. కొంతమంది పిల్లలు వాటిని తు.చ తప్పకుండా ఫాలో అవుతారు. మరికొందరు పిల్లలేమో పెద్దవాళ్లు గడపదాటిన మరుక్షణమే వారు చెప్పినవన్నీ గాలికి వదిలేసి తమకు తోచినట్టల్లా చేస్తుంటారు. నిజం చెప్పాలంటే పిల్లలు తమకు ఊహ తెలిసింది మొదలు నిరంతరం పెద్దవాళ్ల నియంత్రణలోనే కదా ఉంటారు! అందుకే పెద్దవాళ్లు అలా బయటకు వెళ్లగానే పంజరం నుంచి బయటపడిన పక్షులవుతారు. కొమ్మమీది కోతిలా మారిపోతారు. తమ స్నేహితులను ఇంటికి రప్పించుచుని గంతులేస్తారు.
అయితే ఇలాంటి సమయాల్లో కొన్ని అనుకోని ప్రమాదాలు జరిగే ప్రమాదాలు లేకపోలేదు. గ్యాస్ స్టౌ ఆన్ చేయడమో, బైక్ లేదా కార్ల పైకి ఎక్కి దుంకడమో, బీరువా లేదా సజ్జపైకి ఎక్కడమో చేయవచ్చు. ఆ ప్రయత్నాల్లో ఒక్కోసారి కొన్ని ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. గాయాల పాలు కావడమే కాదు, ఒక్కోసారి ప్రాణాపాయానికి కూడా దారి తీయవచ్చు. అలాంటివేవో జరిగిపోయాక ఎంత బాధపడితే మాత్రం ఏం ప్రయోజనం? అందుకే అలాంటి సమయాల్లో బాగా తెలిసిన ఎవరో ఒకరిని పిల్లలకు తోడుగా ఉంచగలిగితే మేలు.

ఒకవేళ అది సాధ్యం కాకపోయినా, పొరుగువాళ్లనైనా పిల్లలను కాస్త గమనిస్తూ ఉండమని చెప్పాలి. వెళ్లిన చోటునుంచి మధ్య మధ్యలో పిల్లలకు ఫోన్ కూడా చేస్తుండాలి. ఇవి పిల్లల ఆగడాలను, వాళ్లకు జరిగే ప్రమాదాలను చాలా వరకు అరికడతాయి. కొన్నిసార్లు పిల్లలకు హఠాత్తుగా తలనొప్పి, కడుపునొప్పి లేదా జ్వరం వంటివి రావచ్చు.లేదా ఉన్నట్లుండి ఉరుములూ మెరుపులతో భారీ వర్షమే రావచ్చు. అలాంటి సమయాల్లో ఇంట్లో ఒంటరిగా ఉన్న పిల్లలు గాబరా పడతారు. అందుకే వాళ్లతో టచ్‌లో ఉంటే మంచిది. సమస్య తీవ్రతను బట్టి పక్కింటివాళ్లకో లేదా దగ్గరలో ఉన్న ఆత్మీయులకో చెప్పి అవసరమైన చికిత్సలేవో ఇప్పించవచ్చు. ఏమైనా పిల్లలను ఇంట్లో వదిలేసి వెళ్లాల్సివస్తే తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి!

బ్యూటీ

మెరిసే కురుల కోసం..

చలికాలంలో తల భాగంలో తేమ తగ్గిపోవడంతో శిరోజాలు పొడిబారడం, వెంట్రుకలు చిక్కులు పడడం వంటి సమస్యలు ఎదురవుతాయి. చలికాలంలోనూ మెరిసే కురులతో మురిసిపోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. ఏ రకమైన జుట్టు ఉన్న వారికైనా ఈ చిట్కాలు చక్కగా పని చేస్తాయి.

కొబ్బరి నూనె, నిమ్మరసం: టేబుల్‌స్పూను వేడి కొబ్బరినూనెలో కొద్దిగా నిమ్మరసం వేయాలి. ఈ మిశ్రమంలో ముంచిన కాటన్ బాల్‌తో మసాజ్ చేసుకోవాలి. 30 నిమిషాల తర్వాత నీళ్లతో కడిగేయాలి.

నో హాట్‌బాత్: తల భాగం తేమగా ఉండాలంటే వేడి నీటి స్నానం చేయకూడదు. వేడినీళ్లతో స్నానం చేయడం వల్ల తల భాగంలోని సహజ నూనెలు తొలగిపోయి, వెంట్రుకలు పొడిబారతాయి.

ఆయిల్: ఆలివ్ నూనె జుట్టుకు తేమను అందించి, కుదుళ్లకు పోషణనిస్తుంది. వెంట్రుకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆలివ్ నూనెను కొద్దిగా వేడి చేసి, మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. తల భాగానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. వెంట్రుకలు రాలిపోవడం తగ్గిపోతుంది.

కండిషనింగ్: చలికాలంలో వారంలో ఒక సారైనా డీప్ కండిషనింగ్ చేసుకోవాలి. కేశాలకు నూనె రాసుకున్న తర్వాత కండిషనింగ్ చేసుకోవాలి. దీంతో వెంట్రుకలకు తేమతో పాటు పోషణ కూడా అందుతుంది. శిరోజాలు సుకుమారంగా మారతాయి.



జుట్టును ఆరబెట్టడం: వెంట్రుకలను సహజంగానే ఆరబెట్టుకోవాలి. జుట్టు తడిగా ఉన్నప్పుడు ముడి వేసుకోవడం వల్ల జుట్టు కొసలు చిట్లిపోవడం, చుండ్రు సమస్యలు తలెత్తుతాయి. టవల్‌తో కేశాలను గట్టిగా రుద్దకూడదు.

ఫిట్‌నెస్

కొవ్వును కరిగిద్దామిలా..

తొడ భాగంలో కొవ్వు పేరుకుపోతే ఇబ్బందిగా ఉంటుంది. తేలికపాటి వ్యాయామాలతోనే తొడ కండరాలను షేప్‌లోకి తేవచ్చు. ఈ ఎక్సర్‌సైజ్‌లతో తొడ భాగంలోని కొవ్వును కరిగించవచ్చు.

రన్నింగ్: పరిగెత్తడం వల్ల తొడభాగంలోని కొవ్వు కరిగిపోతుంది. తొడ కండరాలు షేప్‌లోకి వస్తాయి కూడా. తొడ కండరాలు, పాదాలకు వరకు రన్నింగ్ మంచి ఎక్సర్‌సైజ్.



ఏరోబిక్స్: ఎక్కువ క్యాలరీలను కరిగించేందుకు ఏరోబిక్స్‌ను మించిన వ్యాయామం మరొకటి లేదు. శరీరం నుంచి లవణాలు, విషపదార్థాలు బయటకు పంపేందుకు ఈ వ్యాయామాలు ఉపయోగపడతాయి. తొడ భాగంలోని కొవ్వుతో పాటు రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

లెగ్ రెయిజ్: నేలమీద పడుకొని, రెండు కాళ్లను నెమ్మదిగా పైకి ఎత్తడం వల్ల కాలి కండరాలకు వ్యాయామం లభిస్తుంది. శరీరం నుంచి విషపదార్థాలు తొలగిపోతాయి. వెన్నునొప్పి వంటి సమస్యలు కూడా తగ్గిపోతాయి.



ఇక్కడ 'కట్'... అక్కడ 'యాక్షన్'

స్వయంకృషి

బీటెక్ అయిపోగానే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడిపోవాలనుకుంటారు చాలామంది కుర్రాళ్లు. కానీ... ఈ 27 ఏళ్ల హైదరాబాదీ రోహిత్ గోవర్ధనం అందుకు భిన్నం. కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసి... క్రియేటివ్ రంగంలో కాలుపెట్టాడు. 'క్యాలిఫోర్నియా విశ్వవిద్యాలయం'లో ఫిల్మ్ మేకింగ్ కోర్సు సీటు సంపాదించి... ఆలోచనాత్మక లఘు చిత్రాలతో ప్రముఖుల ప్రశంసలు పొందాడు. అటు తరువాత మరెన్నో విజయాలు అందుకున్న రోహిత్ రియల్ లైఫ్ టు రీల్ లైఫ్ జర్నీ ఇది...

నేను చదివింది ఇంజనీరింగే! కానీ... చిన్నప్పటి నుంచీ నా కల మాత్రం ఫిల్మ్ మేకింగ్! హైదరాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ చేశాను. చదువుతున్నప్పుడే 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' సంస్థ సహకారంతో 'ఓట్' అనే లఘుచిత్రాన్ని తీశాను. కథ, కథనం, దర్శకత్వం... అన్నీ నేనే! దేశ అభివృద్ధిలో పౌరుల ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించే సందేశాత్మక చిత్రమది. అన్ని వర్గాల నుంచీ నాకు ప్రశంసలు అందాయి. 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు దాదాపు అన్ని టీవీల్లో ప్రసారమైంది. పత్రికల్లో మంచి రివ్యూలు వచ్చాయి. మొదటి ప్రయత్నమే విజయవంతమవ్వడం చెప్పలేనంత ఉత్సాహాన్నిచ్చింది. ముందు నుంచీ నా కుటుంబం నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించింది. నాన్న డాక్టర్ ఆచార్య ఫణీంద్ర ఎన్ఎఫ్‌సీలో సైంటిఫిక్ ఆఫీసర్. కవిత్వం రాస్తుంటారు.



శ్రీను వైట్లతో...

మనసుకు హత్తుకుంది...

ముఖ్యంగా 'మదర్' చిత్రానికి విమర్శకుల ప్రశంసలు సైతం వచ్చాయి. బిజీ లైఫ్‌లో పడి కన్న తల్లిని నిర్లక్ష్యం చేసే యువకుడిలో కలిగిన పరివర్తనే దీని కథ. అత్యున్నత సాంకేతిక విలువలే కాదు, మంచి ఎమోషన్స్‌తో తీసిన ఈ చిత్రం చూసి మా వర్సిటీ ప్రొఫెసర్ ఒకాయన కంట తడి పెట్టుకున్నారు. ఆయన హృదయాన్ని అంతలా కదిలించేలా చిత్రించడం నాకు మరిచిపోలేని అనుభూతి. అలాగే ఆహారాన్ని వృథా చేసే యువత ఆకలి బాధేంటో తెలుసుకుని, పశ్చాత్తాపం చెందే కథ 'హంగర్'. దీనికీ పెద్ద ఎత్తున ప్రశంసలు వచ్చాయి. ఇవే కాదు... కొన్ని సస్పెన్స్ థ్రిల్లర్స్ కూడా నిర్మించాను. అమెరికాలో నిర్వహించే 'ఇండిపెండెంట్ హారర్ మూవీ అవార్డ్స్ ఫెస్టివల్, పలూజా ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఈ చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది.

అంతేకాదు... సాంస్కృతిక సంస్థ 'యువభారతి'కి అధ్యక్షుడిగా ఉన్నారు. అమ్మ సావిత్రి బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో తెలుగు హెడ్‌గా పనిచేస్తున్నారు.

అరుదైన అవకాశం...

2014లో బీటెక్ అయిన తరువాత హైదరాబాద్ డెల్‌లో ఓ ఏడాది పనిచేశాను. అయితే అదే సమయంలో అమెరికా లాస్ ఏంజెల్స్‌లోని క్యాలిఫోర్నియా యూనివర్సిటీలో ఫిల్మ్ మేకింగ్ కోర్సుకు దరఖాస్తు చేస్తే, సీటు వచ్చింది. నా ఆనందానికి హద్దులు లేవు. నా కల నిజం చేసుకోవడానికి అదే తొలి అడుగు అయింది. 2015లో అమెరికా వెళ్లి అక్కడ కోర్సు పూర్తి చేసిన తరువాత అక్కడి నటులు, విదేశీ కళాకారులతో సందేశాత్మక చిత్రాలు తీశాను. వాటిల్లో 'మదర్, హంగర్, యూనివర్సిటీ బ్రదర్‌హుడ్, లెటర్ ఫ్రమ్ హెవెన్, బ్లో మీ, డెఎంటిటీ, చీటోస్' వంటి సందేశాత్మక చిత్రాలు తీశాను. వాటికి కథ, కథనం, దర్శకత్వం నేనే. వాటన్నిటినీ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసేవాడిని. ప్రముఖ నటులు, ఇతర సెలబ్రిటీల నుంచి అభినందనలు ఎన్నో వచ్చాయి.

యాడ్ ఫిల్మ్‌లతో బిజీ...

ప్రస్తుతం అమెరికన్ కంపెనీలకు యాడ్ ఫిల్మ్‌లు తీస్తున్నా. పేరెన్నికగన్న కుమ్మినో ఇన్సూరెన్స్ కంపెనీ, ఏంజిల్, పినాకిల్ మైనింగ్, రిలేటర్, హోంఓవర్, ఇన్వెస్టర్ వంటి వ్యాపార సంస్థలకు రూపొందించిన యాడ్ ఫిల్మ్స్ కమర్షియల్‌గా మంచి విజయం సాధించాయి. కొన్ని సంస్థలకు యానిమేషన్ కమర్షియల్స్ కూడా చేసిపెట్టాను. వీటన్నిటితో పాటు అమెరికాలో నిర్మించే భారత సినిమాలకు ప్రొడక్షన్ అసోసియేట్‌గా పనిచేస్తున్నా. ఇటీవల వచ్చిన తెలుగు చిత్రం 'అమర్ అక్బర్ ఆంటోని'కి దర్శకుడు శ్రీను వైట్లకు అసోసియేట్‌గా ఉన్నాను. మహేష్‌బాబు నటిస్తున్న ఓ చిత్రానికి పనిచేస్తున్నా. భవిష్యత్తులో వెబ్ సిరీస్‌లు నిర్మించే యోచన ఉంది. అలాగే హాలీవుడ్ చిత్ర నిర్మాణాల్లో కూడా అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నా. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నా.

● పి.బాలకృష్ణ

అధ్యయనం



అలా కూర్చుంటే కుదరదు!

ఈ డిజిటల్ యుగంలో దాదాపు ప్రతి ఉద్యోగానికీ కంప్యూటర్‌పై పనిచేయడం అనివార్యమైంది... ముఖ్యంగా నవతరానికి! అయితే గంటల కొద్దీ కంప్యూటర్ ముందు కూర్చోవడంవల్ల అలసట, తలనొప్పి, కండరాల మీద ఒత్తిడి పడుతుందంటున్నారు శాన్‌ఫ్రాన్‌సిస్కో స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు. 'బయో ఫీడ్‌బ్యాక్ జర్నల్'లో వచ్చిన ఈ అధ్యయన సారాంశమేమంటే... నిటారుగా కూర్చోవడం వల్ల వెన్నెముక కండరాలు మెడ, తల బరువును సపోర్టు చేస్తాయి. ఈ పొజిషన్‌లో ఉన్నప్పుడు మెడ కండరాలు 5 కిలోల బరువును భరిస్తాయన్నమాట. అలాకాకుండా తలను 45 డిగ్రీలో ముందుకు వంచి కూర్చుంటే మెడ భాగంపై అదనపు బరువు పడుతుందని చెబుతున్నారు ప్రొఫెసర్ ఎరిక్ పెపర్. సరిగ్గా కూర్చోకపోవడం వల్ల మెడ, తల భాగం మీద 20 కిలోల అదనపు బరువు పడుతుందట. దాంతో మెడ కండరాలు పట్టేసి, వెన్నెముకలో నొప్పి వస్తుంది. అధ్యయనంలో భాగంగా 87 మంది విద్యార్థుల మీద పరిశోధన చేశారు. కంప్యూటర్ ముందు విద్యార్థులను మెడ, తల భాగం నిటారుగా ఉండేలా కూర్చోమన్నారు. అందర్నీ మెడలు తిప్పి, తలను ముందుకు కదిలించమన్నారు. 92 శాతం మంది తమ మెడను సులువుగా తిప్పారు. రెండో పరీక్షలో 125 మంది విద్యార్థులు 30 సెకన్ల సమయం తీసుకున్నారు. వీరిలో 98శాతం మంది తల, మెడ, కళ్లు నొప్పి పుట్టాయని చెప్పారు. వారిలో 12 మంది విద్యార్థులను ఎలక్ట్రోమయోగ్రఫీ పరికరం ద్వారా పరిశీలిస్తే... తలను ముందుకు కదిలించినప్పుడు మెడ వెనక భాగంలో ఉండే ట్రపేజియస్ కండరం మీద ఒత్తిడి పడినట్లు గుర్తించారు పరిశోధకులు. కాబట్టి కంప్యూటర్‌పై ఎక్కువ సేపు పనిచేసేవారు తల, మెడ ఒకే పొజిషన్‌లో ఉంచి పని చేసుకోవాలి. స్క్రీన్ మీద అక్షరాల సైజును పెద్దగా చేసుకోవడం, కంప్యూటర్ రీడింగ్ అద్దాలు ధరించడం, కంప్యూటర్‌ను కళ్లకు సమాంతరంగా ఉండేలా చూసుకోవాలి.

మరీ ఇంత తిరకాసా?

బెటర్ లైఫ్

అంత చిన్న వయసులో ఆమెలో అంత పరిణితి ఏమిటో నాకు అంతు చిక్కదు. నిజానికి అదే ఆమెను పిచ్చిగా ప్రేమించేలా చేసింది. కాకపోతే, ఆ పరిణితే నా ప్రాణాలు తీస్తోందిప్పుడు. "నిండు మనసుతో నిన్ను ప్రేమిస్తున్నాను' అని నేనంటే... 'అదో పచ్చి అబద్ధం. నా పట్ల నీకున్న దాంట్లో 50 శాతమే ప్రేమ, మిగతా 50 శాతం స్వార్థమే. ఆ మాటకొస్తే ఆ 50 శాతం ప్రేమకు కూడా స్వార్థమే పునాది' అనేస్తుంది. అంతటితో ఆగకుండా 'స్వార్థం అంటే మరేదో అనుకునేవు సుమా! అది వ్యామోహమే' అని కరాఖండిగా చెప్పేస్తుంది. "నాది నిష్కల్మషమైన ప్రేమ'ని నెత్తి నోరు కొట్టుకున్నా తను వెటకారంగా నవ్వుతుందే తప్ప, నిజమని ఒప్పుకోదు. ఆమె ఆలోచనలు ఇంత తిరకాసుగా ఎందుకు ఉన్నాయో నాకు అర్థం కాదు. మాటలు ఎలా ఉన్నా, తను పెళ్లికి ఒప్పుకోదన్న భయమైతే నాకేమీ లేదు. కాకపోతే, పెళ్లయ్యాక కూడా ఇలాగే "ఎడ్డెం అంటే తెడ్డెం" అంటూ మాట్లాడితే అప్పుడు ఏం చేయను?

- పి.అరవింద్, ఆదిలాబాద్



మొదటిసారి విన్నప్పుడు కొన్ని మాటలు, పరమ విడ్డూరంగానూ, సత్యదూరంగానూ అనిపించవచ్చు. అయితే మనసును కాస్త కుదుటపరుచుకుని చూస్తే, ఆ మాటల్లోని నిజాలూ, లోతులూ తెలుస్తాయి. కఠోర సత్యాలను జీర్ణించుకునే ప్రయత్నం చేస్తున్న కొద్దీ ఎవరికైనా వాటిలోని కమ్మదనం తెలుస్తుంది. నిజానికి, ఆమె అన్న మాటలేవీ సత్యదూరంగా లేవు. కాకపోతే, ఆమె అంటున్నట్లు ఏది ఎంత శాతం అనేది నిక్కచ్చిగా చెప్పలేము. ఎంత గొప్ప ప్రేమ అయినా అందులో ఎంతో కొంత స్వార్థం ఉంటుంది. ప్రత్యేకించి యువతీయువకుల ప్రేమలో ప్రణయ భావాలు ఏదో ఒక స్థాయిలో వ్యామోహాల భాగస్వామ్యం కూడా ఉంటుంది. ఏమైనా భ్రమల్లో కాకుండా, వాస్తవికతలో జీవించే తత్వం ఆమెలో పుష్కలంగా ఉంది. మీరు అనుకుంటున్నట్లు నిజంగానే ఆమె మీ జీవితంలోకి ప్రవేశిస్తే, సంతోషించాలే గానీ, భయపడటం ఎందుకు? ఆమెలోని పరిణతిని చూసే ప్రేమించిన మీరు, ఆమె మాటల్ని విని జడుసుకోవడం ఏమిటి? కాకపోతే, మీరు ఏది మాట్లాడినా దానికి మీ జీవిత సహచరి జై కొట్టాలని అనుకుంటే మాత్రం కుదరదు! దంపతుల మధ్య పరస్పర విరుద్ధమైన భావాలు ఎప్పుడూ ఉంటాయి. వాటి మధ్య ఒక సమన్వయం సాధించే వివేకమే ఉంటే అవేమీ అడ్డంకి కావు. వాస్తవం ఏమిటంటే, ఆమె భ్రమలకు దూరంగా ఉంటూ, మీలో ఉన్న భ్రమల్ని కూడా తొలగించే ప్రయత్నం చేస్తోంది. అది ఎంతో వివేకవంతమైన వ్యవహారం. ఆమె మాటల్లోని వాస్తవితను అర్థం చేసుకోగలిగితే మీరు ఆగమయ్యేది ఏమీ ఉండదు.

- డాక్టర్ ప్రవీణ్‌కుమార్ చింతపంటి
కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, ట్రాంక్విల్ మైండ్స్ క్లినిక్, మాదాపూర్, హైదరాబాద్

> మీ మానసిక సమస్య ఏదైనా సరే **బెటర్ లైఫ్**కు రాసి పంపండి. పరిష్కార మార్గాలు అందిస్తాం.
> **మా మెయిల్ ఐడీ:** navya@andhrajyothy.com

ట్రెండింగ్ హిట్

మియా హవా

హైదరాబాద్‌కు చెందిన రుహాన్ అర్షద్ చదువుతోంది డిగ్రీ. ఇప్పుడు నెట్టింట్లో రుహాన్ అర్షద్ అంటే ఎవరో తెలియకపోవచ్చేమో గానీ 'మియా భాయ్' అంటే కచ్చితంగా గుర్తుపడతారు. మూడు ర్యాప్ పాటలు పాడిన అనుభవం ఉంది అతడికి. తర్వాతి ర్యాప్ కోసం హైదరాబాద్ నగర సంస్కృతిని ఎంచుకున్నాడు. తన హస్కీ వాయిస్‌తో ఈ ర్యాప్‌కు మరింత జోష్ తీసుకొచ్చాడు. అందుకు తగ్గట్టుగా కిక్ ఇచ్చే మ్యూజిక్‌ను అందించాడు రుహాన్ స్నేహితుడు అది భక్తవర్. 'మియా భాయ్...' అంటూ సాగే ఈ ర్యాప్ ఇప్పుడు నెట్‌లో దుమ్మురేపుతోంది. గత ఏడాది నవంబర్ 22న యూట్యూబ్‌లో విడుదలైన ఈ వీడియో, ఇప్పటివరకూ 2 కోట్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకోవడం విశేషం.



మెకానిక్ కార్నర్

హంగులు జోడిస్తున్నారా?

ముచ్చటపడి కొనుక్కున్న కారుకు అదనపు సౌకర్యం కోసం మరిన్ని హంగులద్దాలనుకుంటారు ఎవరైనా! భారత్‌లో ఈ ట్రెండ్ ఎక్కువ. అయితే ప్రమాదాలు కూడా అదే స్థాయిలో జరుగుతున్నాయి. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం ఇందుకు ప్రధాన కారణమైతే... యాక్సెసరీస్ కూడా ఒక కారణమని తేలింది. కనుక మార్కెట్‌లో లభించేవాటిలో అవసరం లేనివి, ప్రమాదకరమైనవి చాలానే ఉన్నాయంటున్నారు 'సాయి మోటర్స్' మెకానిక్ చిరంజీవి. అలాంటి ప్రమాదకర యాక్సెసరీసే ఇవి...

స్టీరింగ్ కవర్స్: చాలామంది గ్రిప్ కోసం కారు స్టీరింగ్‌కు కవర్ వేస్తుంటారు. కంపెనీలు పూర్తి నియంత్రణలో కారును ఉంచేలా స్టీరింగ్‌ను తీర్చిదిద్దుతాయి. ఈ అదనపు తొడుగుల వల్ల డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయే అవకాశాలున్నాయి. ప్రత్యామ్నాయం.. టైట్ ఫిట్టింగ్ డ్రైవింగ్ వీల్ కవర్స్. కొంతమంది స్టీరింగ్ స్పిన్నర్లను వాడుతున్నారు. దాన్నే 'సూసైడ్ నాబ్' అని కూడా పిలుస్తారు. ఈ స్పిన్నర్లను వాడనే వాడకూడదు. వీటివల్ల సౌకర్యం ఎలాగున్నా ప్రమాదాలు జరుగడానికే ఆస్కారాలు ఎక్కువ.

అదనపు లైట్లు: ఈ మధ్య అదనంగా లైట్లను అమర్చడం ఫ్యాషన్ అయింది. దీనివల్ల కారులో ప్రయాణించే వారికే కాదు... రోడ్డుపై వెళ్లే వారికీ ప్రమాదం. ముఖ్యంగా ఇప్పుడు ఫాగ్ ల్యాంప్స్, ఎల్ఈడీ ల్యాంప్స్ లాంటివి వస్తున్నాయి. ఇవి ఇంకా ప్రమాదకరం.

స్పోర్టీ లుక్: స్పోర్టీ లుక్ కోసమంటూ కొంతమంది తమ కార్లకు స్టిక్కరింగ్ చేయిస్తున్నారు. హెడ్, టెయిల్ ల్యాంప్స్ సహా బ్లాక్ స్టిక్కరింగ్‌తో కప్పేస్తున్నారు. దీనివల్ల వచ్చే అందం కంటే ప్రమాదాలే ఎక్కువ... ముఖ్యంగా రాత్రిపూట. ఇలా లైట్లను కవర్ చేయడంవల్ల



వాటి ఇంటెన్సిటీ తగ్గి, వాహనం ఎదుటి వారికి కనిపించదు.

రియర్ మిర్రర్: చాలామంది బ్యాక్ విండో దగ్గర సాఫ్ట్ టాయ్స్ అమర్చుతారు. కారు అందానికి అవి వన్నెలద్దవచ్చేమో కానీ... రియర్ వ్యూ మిర్రర్ ద్వారా మీరు చూడలేరు. నిజానికి రద్దీ ట్రాఫిక్‌లలో వెనుక నుంచి వస్తున్న వాహనాలను గమనించాల్సిన ఆవసరం ఉంటుంది. కనుక సాఫ్ట్‌టాయ్స్, తలగడలు, లగేజీ వంటివి బ్యాక్ మిర్రర్‌కు అడ్డంగా పెట్టకుండా చూసుకోండి.

కొత్త వైరింగ్: కొంతమంది మరింత బాస్‌తోఆడియో సిస్టమ్, ఇతర హంగుల కోసం వైరింగ్ మార్పిస్తుంటారు. చాలా సందర్భాల్లో ఈ వైరింగ్ కంపెనీ నుంచి వచ్చినంత పక్కాగా ఉండదు. దీంతో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. అంతేకాదు.. హీటింగ్ సమస్యలు కూడా తలెత్తవచ్చు.

వీడియో ప్లేయర్: మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ, వీడియోలు చూస్తూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరం. రూఫ్ మౌంటెడ్ వీడియో ప్లేయర్లు ఇటీవల ఎక్కువైపోయాయి... ముఖ్యంగా ట్రావెల్స్ కార్లలో! వీటివల్ల వెనుక వచ్చే వాహనాలు డ్రైవర్‌కు కనిపించే అవకాశమే ఉండదు. కనుక వీడియో ప్లేయర్లు కార్లలో వాడకపోవడం ఎంతో ఉత్తమం.

సెలీనా ఈజ్ బ్యాక్

అమెరికన్ పాప్‌స్టార్, హాలీవుడ్ నటి సెలీనా గోమెజ్ పాటల గురించి పరిచయం అక్కర్లేదు. నటించిన సినిమాల గురించి చర్చ అవసరం లేదు. కానీ ఆమె జీవితం గురించి తెలుసుకోవాలి. వ్యక్తిగతంగా ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు. అనారోగ్యం కారణంగా మరణం అంచుల వరకూ వెళ్లొచ్చారు.అన్ని అడ్డంకులను దాటుకుంటూ మానసికంగా, శారీరకంగా తనను తాను దృఢపరుచుకుంటూ ముందుకు సాగుతున్నారామె.

మూడేళ్ల క్రితం వరకూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఎప్పుడూ ఉత్సాహంగా ఉండే అమెరికన్ పాప్ స్టార్, హాలీవుడ్ నటి సెలీనా గోమెజ్ హఠాత్తుగా సైలెంట్ అయిపోయారు. అభిమానులు కంగారుపడటంతో అసలు విషయం చెప్పారామె. లూపస్ వ్యాధికి గురయ్యానీ, కిడ్నీ మార్పిడి అవసరమవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఆమె చనిపోవచ్చని కూడా డాక్టర్లు అన్నారట. చివరికి 2017లో ఆమె కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్నారు. ఇంతకీ కిడ్నీ దానం చేసింది ఎవరో కాదు... సెలీనా ప్రాణస్నేహితురాలు ఫ్రాన్సియా రైజా. ఇంచుమించు ఆరు నెలల పాటు అజ్ఞాతంలో ఉండిపోయారు సెలీనా. ఒక పక్క జస్టిన్ బీబర్‌తో ప్రేమాయణం కూడా ఆమె మానసిక స్థితిని మరింత దెబ్బతీసింది. అతనితో ప్రేమ వ్యవహారం బెడిసి కొట్టింది. ఇక కిడ్నీ మార్పిడి దుష్ఫలితాలు ఆమెను వెంటాడటం మొదలుపెట్టాయి.



సోషల్ మీడియాకు బానిస

ఉదయం నిద్రలేవగానే కొంత మంది కళ్లు సోషల్ మీడియాను అల్లుకుంటాయి. సామాన్యులే ఇలా ఉంటున్నారు. ఇక ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల పరిస్థితి గురించి చెప్పనవసరం లేదు. పైగా సెలీనాకు ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా మంది అభిమానులు ఉన్నారు. ఆమె అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తూ ఉంటారు. ఇదే ఆమెకు శాపంగా మారింది. లూపస్‌కు గురై, శస్త్రచికిత్స నుంచి కోలుకున్నాక మానసికంగా ఎంతో కుంగిపోయారు. సోషల్‌మీడియాను వదిలి ఉండలేకపోయారు. క్రమంగా డిప్రెషన్‌కు గురయ్యారు. ప్రతి నలుగురు మహిళల్లో ఒకరు మానసిక సమస్యలతో సతమతమవుతున్నారనీ దీనికి ప్రధాన కారణం సోషల్ మీడియా ఎడిక్షన్ అని అధ్యయనాలు చెబుతున్నాయి. అలా సెలీనా డిప్రెషన్‌లోకి వెళ్లిపోయారు.

లవ్... బ్రేకప్... మ్యారేజ్!

జస్టిన్ బీబర్‌తో ప్రేమాయణం కూడా బెడిసికొట్టడంతో ఆమె తట్టుకోలేకపోయారు. మొదటి నుంచీ కలిసి తిరగడం... బ్రేకప్ చెప్పుకోవడం... తిరిగి ఒకటైపోవడం... ఇవన్నీ ఈ జంట మధ్య షరామాములు వ్యవహారాల్లా నడిచాయి. సోషల్‌మీడియాలో వీరి ఫోటోలు హాట్‌టాపిక్‌గా మారాయి. 2017 డిసెంబర్ నెలలో జస్టిన్-సెలీనాలు తమ ప్రేమకు గుడ్‌బై చెప్పేసుకున్నారు. 2018 నవంబర్ నెలలో హ్యాలీని వివాహం చేసుకున్నట్లు బీబర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ప్రకటించాడు

ఖరీదైన ఫిట్‌నెస్‌తో

గత ఏడాది అక్టోబర్ నెలలో రెండుసార్లు రీహ్యాబిలిటేషన్ సెంటర్‌లో చేరారంటే ఆమె స్థితి ఎంత దిగజారిపోయిందో ఊహించుకోవచ్చు. ఈ మధ్యనే హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయి పూర్తి విశ్రాంతిలో ఉన్నారు. తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల సాయంతో కోలుకుంటున్నారు. 2018 ఆమెకు ఓ చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అయినా సరే ఆమె ఫిట్‌నెస్ కోసం నిరంతరం కష్టపడుతున్నారు. తన మానసిక సమస్యలతో నిత్యం యుద్ధం చేస్తున్నారు. దీని కోసం కొన్నాళ్ల క్రితం 'హాట్ పిలాటిస్' అనే ఫిట్‌నెస్ స్టూడియో యజమాని షానోన్ వద్ద చేరారు. ఆమె ఓ ట్రైనర్ కూడా. గంటకు ఏకంగా 300 డాలర్లు (రూ. 21 వేలు) చార్జ్ చేస్తారు.



సోషల్ మీడియాకు బైబై!

ఏ సోషల్‌మీడియా వేదికగా అయితే అభిమానులకు మరింత చేరువయ్యారో, అదే ఆమె పాలిట శాపంగా మారిందనే చెబుతారామె. 'పొద్దున లేచిన దగ్గర నుంచి రాత్రి నిద్రపోయేంత వరకూ నేను ఇన్‌స్టాగ్రామ్‌లోనే అప్‌డేట్లు పోస్ట్ చేయడం నా పై మరింత ఒత్తిడి పెంచింది. అందుకే ఇన్‌స్టాగ్రామ్‌కు దూరంగా ఉంటున్నా" అని సెలీనా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఇదో ట్రెండ్

హాట్ పిలాటిస్... సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకూ అందర్నీ ఆకర్షిస్తోన్న ఫిట్‌నెస్ ఫార్ములా ఇది. 95 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న ఓ గదిలో ఈ వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. వీటి వల్ల ఉపయోగాలు ఉంటున్నాయంటున్నారు ఫిట్‌నెస్ ఎక్స్‌పెర్ట్స్. అంత వేడిలో చెమటోడుస్తుంటే కొవ్వు ఈజీగా కరగడమే కాదు కండరాలు, కీళ్లు మరింత బలాన్ని పుంజుకుంటాయట. గుండె జబ్బులు కూడా రావు. అందుకే సెలీనా కూడా తన మానసిక, శారీరక సమస్యల నుంచి దూరం కావడానికి ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధమయ్యారు. ఈ విషయం తెలిసి అభిమానులు కూడా 'సెలీనా ఈజ్ బ్యాక్' అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వినూత్నం



తాటి చెట్టు... ఆకుల నుంచి కాండం వరకు ప్రతిదీ అమూల్యమే! ఎందరికో జీవాధారమైన ఈ చెట్టుపై ఇప్పుడు మరిన్ని పరిశోధనలు జరుగుతున్నాయి. దాని నుంచి రకరకాల ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి. రోజువారీ వంటకాలైన ఇడ్లీ, దోశ, గారెలు, బూరెలు వంటివి వండుకోవడానికి పిండి తయారు చేస్తున్నారు శాస్త్రజ్ఞులు. ఇంకా ఎన్నో..! తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరంలో ఈ ఆహార పదార్థాల ఉత్పత్తి మొదలైంది. సాటిలేని ఈ 'తాటి' పిండి వంటల విశేషాలు శాస్త్రవేత్త డాక్టర్ పీసీ వెంగయ్య మాటల్లోనే...

సరికొత్త టెక్నాలజీ...



"తాటి ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి వీలుగా కొత్త టెక్నాలజీని రూపొందించాం. తాటి కల్లులానే నీరా కూడా తీస్తారు. కానీ తాటి ముువ్వలో గాటు పెట్టగా కారే రసం పేరు నీరా. దానికి గాలి తగలడం వల్ల అది కల్లుగా మారుతుంది. మేము సాంకేతిక పరిజ్ఞానం జోడించి నీరాకు గాలి తగలకుండా ఏర్పాట్లు చేస్తున్నాము. ఇక్కడ శాస్త్రీయమైన అధ్యయనం చేయడం వల్ల 20 రకాల ఆహార పదార్థాలు ఉత్పత్తి చేసే అవకాశం ఏర్పడింది. నీరాను బాట్లింగ్ చేయడంతో పాటు పాల ప్యాకెట్‌లా రూపొందించి ఫ్రిజ్‌లో వారం పాటు దాచుకోవచ్చు. ఒక లీటరు నీరా నుంచి కేజీ బెల్లం తీయవచ్చు. ప్రతి చెట్టు నుంచి 2 నుంచి 8 లీటర్ల నీరా తీయవచ్చు. తాటి ఉత్పత్తులను తయారుచేయానికి రంపచోడవరంలో ఆధునిక మిషనరీ ఏర్పాటు చేశాము. ఇప్పటికే రెండుసార్లు విజయవంతంగా ట్రయల్ రన్ చేశాం. ప్రభుత్వ అనుమతితో మంగళవారం ఇక్కడ ఉత్పత్తులు ప్రారంభించాం."

- డాక్టర్ పీసీ వెంగయ్య, ఉద్యాన శాస్త్రవేత్త

~~సా~~ తా టిలేని రుచులు

పట్టణాల్లో పుట్టి పెరిగిన వారికి తాటి చెట్టు ప్రత్యేకతేంటో తెలియకపోవచ్చు. కానీ పల్లె ప్రజలకు దీని గురించి కొత్తగా చెప్పాల్సిందేమీ లేదు. పైకప్పులుగా తాటాకులు, దూలాలుగా తాటి దుంగలు, తాటి ముంజలు, పండ్లు, తాండ్ర, కల్లు... ఒకటేమిటి ఎన్నో ప్రయోజనాలు తాటి చెట్టుతో! వీటితో పాటు తాటి చెట్టు నుంచి 20 రకాల ఆహార పదార్థాలు ఉత్పత్తి చేయవచ్చని పరిశోధనలో తేలింది. ఇందుకు గానూ 1993లో రంపచోడవరంలోని ఉద్యానవన పరిశోధనా కేంద్రంలో 'అఖిల భారత తాటి సమన్వయ పరిశోధనా పథకం' పేరిట ఇక్కడ కార్యక్రమం మొదలుపెట్టాం. 17 ఎకరాల్లో 272 ప్రాంతాల నుంచి తెచ్చిన తాటి చెట్లను పెంచుతున్నాం. వీటి నుంచి కనీసం 20 ఉత్పత్తులు చేయవచ్చనేది అంచనా.



తేగల నుంచి పలు ఆహార పదార్థాలు...

ఇప్పుడున్న పద్ధతుల్లోనే కాకుండా తాటి ఉత్పత్తులను విస్తృత ప్రజానీకం ఉపయోగించుకునేలా పరిశోధనలు జరుగుతున్నాయి. మైదా వంటి రకాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే తాటి ఉత్పత్తులు అందుబాటులోకి తెచ్చాం. నీరా, తేగల నుంచి ఇవి రూపొందుతున్నాయి. నీరా అంటే కల్లుగా మారని తాటి పాలు. ఈ పాలకు గాలి తగిలితే కల్లుగా మారిపోతుంది. ఈ నీరాను బాట్లింగ్ చేసి విక్రయిస్తాం. నీరాను మరింత ప్రాసెస్ చేసి హెల్దీ డ్రింక్ (సిరప్)గా రూపొందిస్తున్నాం. వీటిలో మిగిలిన పదార్థాల్లో పలుకులను పంచదారగాను, మరికొన్నింటిని తాటి బెల్లంగాను, కలకండగాను తయారుచేస్తున్నారు. తేగల నుంచి రవ్వ, పిండి తయారు చేసి దాంతో ఇడ్లీ, దోసెలు, బూరెలు, గారెలు వంటి వంటకాలు తయారు చేసుకునేలా సిద్ధం చేస్తున్నాం. ఇవన్నీ డయాబెటీస్ రోగులు తినడానికి వీలుగా ఉంటాయి. ఇక తాటిపండు నుంచి పిజ్జా, బేకరీ ఐటెమ్స్, తాటి డ్రింక్, తాటి తాండ్ర కూడా తయారుచేయనున్నాం. తాటి ముంజలను నిలువచేసే టెక్నాలజీని కూడా అభివృద్ధి చేశాం. ఇప్పటికే పేదల కల్పవృక్షంగా పిలుస్తున్న తాటి చెట్లు దేశంలో సుమారు 102 మిలియన్లు ఉన్నట్టు అంచనా. ఆంధ్రప్రదేశ్‌లో 30 మిలియన్ చెట్లు ఉన్నాయి. బర్మాలో 50 శాతం పంచదార అవసరాలు తాటి చెట్లవల్లే తీరుతున్నాయి. కంబోడియాలో తాటి చెట్ల నుంచి ఏటా 50 వేల టన్నుల పంచదార ఉత్పత్తి అవుతోంది. ఇండోనేషియాలో తాటి గుజ్జును కాగిత పరిశ్రమలో ఉపయోగిస్తున్నారు.



నిత్యం ఉపయోగించేలా...

ప్రస్తుతం తాటి చెట్టు నుంచి తాటి బెల్లం, చక్కెర, చాక్లెట్లు, శీతల పానీయాలు, క్యాండీ, తేగల నుంచి లడ్డు, పాయసం, ఇడ్లీ, ఉప్మా, పకోడీ, పిండి, స్నాక్స్, తాండ్ర, జామ్ జెల్లీ తయారు చేస్తున్నాం. అయితే తాటి చెట్టుకు ఒక మైనస్ ఉంది. 15 ఏళ్లు పెరిగిన తర్వాతే కాపుకొస్తుంది. అందువల్ల కొత్త రకం తాటిచెట్ల పరిశోధన చేయాలంటే కనీసం మూడు తరాలు పడుతుంది.

● ఎన్ఎన్ఎన్ సత్యనారాయణ, రాజమహేంద్రవరం

మెండుగా ఔషధ గుణాలు...

తాటి ఆహార పదార్థాల్లో ఔషధ గుణాలు మెండుగా ఉన్నాయి. లేత తాటి ముంజలు సులభంగా జీర్ణమవుతాయి. వడదెబ్బ నుంచి రక్షిస్తాయి. వీటికి చలువ చేసే గుణం ఉంది. మూత్ర విసర్జన సాఫీగా జరుగుతుంది. గర్భిణుల్లో పాల ఉత్పత్తిని పెంపొందిస్తుంది. ఐరన్ ఎక్కువగా ఉండడం వలన రక్తహీనత నయమవుతుంది. తాటి బెల్లం బలాన్నిస్తుంది. తేగలు రక్తాన్ని శుభ్రపరుస్తాయి. నీరా జీర్ణశక్తిని, ఆకలిని పెంచుతుంది. ఉబ్బసం, రక్తహీనత తగ్గతాయి. క్షయను కూడా నివారిస్తుంది.

తిరుప్పావై

ఒడ్డుకు చేర్చేవి అవే!

ఇరవై అయిదో పాశురం

ఒరుత్తి మగనాయ్
పిఱన్దు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్
ఒళిత్తు వళర,,
తరక్కిలా నాగిత్తాన్
తీఙ్గునినైన్ద
కరుత్తై ప్పిళ్ళైకఞ్జన్
వయిత్రిల్
నెరుప్పెన్న నిన్ర
నెడుమాలే! యున్నై
అరుత్తిత్తు వన్దోమ్,
పఱై తరుతియాగిల్
తిరుత్రక్క శెల్వముమ్
శేవగముమ్
యామాcడి
వరుత్తముమ్ తీర్ న్దు
మగిళిన్దు ఏలో
రెమ్బావాయ్!



శ్రీకృష్ణుడి అవతార రహస్యాన్నీ, అవతార వైభవాలను ఆండాళ్ ఇక్కడ ప్రస్తుతిస్తోంది ఆండాళ్. 'అజాయమానో బహుధా విజాయతే' అన్నట్టు ఆద్యంతరహితుడైన పరంధాముడు ఎన్నెన్నో రూపాలలోకి ఒదిగాడు.

ఉత్తర మధురలో దేవకీగర్భాన జన్మించి, తండ్రి వసుదేవుని తలపై గోకులం చేరి, యశోద ఇంట ఆమె కుమారుడిగా పెరిగావు! భగవానుణ్ణి పుత్రునిగా పొందాలని దేవకీదేవి తపస్సు చేసి, నిన్ను కన్నది. నీ బాల్యం, ఆటపాటలూ, అద్భుతలీలలూ చూసే అదృష్టం ఆమెకు దక్కలేదని దేవకీ దేవి కన్నీరుమున్నీరుగా దుఃఖించింది. 'నాకు పుత్రసౌభాగ్యం లేదు. ఆ శుభలక్షణం, అదృష్టం అంతా పూజ్యురాలైన యశోదదే!' అని వగచింది!" అంటోంది ఆండాళ్.

వచ్చింది వాటి కోసం కాదయ్యా!

ఆది, అనాది లేనివాడూ, జన్మపరంపరల నుంచి ముముక్షువులకు ముక్తిని ఇచ్చేవాడూ... స్వయంగా భూమిమీద జన్మించడం అతడి లీలావిలాసం కాక మరేమిటి! వేదాలు భగవానుడి తల్లిగా దేవకీదేవిని ప్రస్తుతిస్తాయి. జన్మనిచ్చినది ఒకరైతే (దేవకీదేవి), మరొక తల్లి (యశోదామాత) కృష్ణుణ్ణి పెంచింది. కృష్ణావతారంలో ఆమె పాత్ర ఆరాధనీయం. దారితప్పుతున్న జీవులను ఉద్ధరించటానికి తన పరత్వాన్ని కనుమరుగు చేసి, మానవరూపంలో సాక్షాత్కరించిన పరమాత్ముడు... ఉత్తమ జీవనవిధానాన్ని ఆచరించే మార్గాన్ని దర్శింపజేశాడు. 'మూలమంత్రం' తల్లి అనీ, 'గురువు తండ్రి' (మంత్రో మాతా, గురుర్ పితా) అనీ ఆచార్యోక్తి. పంచేంద్రియాల పట్టులో చిక్కి, సంసార సాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవిని ఆచార్యుడూ, మంత్రమూ ఒడ్డుకు చేరుస్తాయి.

ఉత్తమాధికారులైన గోపికలు (ప్రపన్నులు) ప్రపత్తి మార్గాన్ని బాగా ఎరిగి ఉన్నవారు కావడంతో, భగవానుడి సాన్నిధ్యంలో శరణాగతులై, బ్రహ్మానందానుభవాన్ని ప్రసాదించమని కోరుతున్నారు. " స్వామీ! నీ వద్దకు పరిశుద్ధులమై, నిర్మలమైన అంతఃకరణతో వచ్చాం. పురుషార్థాలలో అత్యున్నతమైన దానిని అర్థిస్తున్నాం. నిన్నూ, నీ దేవేరినీ ప్రస్తుతించి, మీకు సేవకులమై మా జన్మాంతర దుఃఖాలను రూపుమాపుకొని, బ్రహ్మానందాన్ని కైవసం చేసుకుంటాం. నీ చరణకమల సేవే పరమభాగ్యం!" అని చెబుతున్నారు.

'పర' (ఢక్క/భేరీ) లాంటి వ్రతోపకారణాల కోసం ఇక్కడకు రాలేదయ్యా! నిన్నే పొందాలని వచ్చాం. మాకు కావలసిన 'పర' ఏమిటో తెలుసా? భగవత్- భాగవత- ఆచార్య కైంకర్యమే మేము కోరుకొనే 'పర'! దేవేరీ సమేతంగా విరాజిల్లే నీ లీలా వైభవాన్ని సామగానంతో కొనియాడుతాం. మా ఘోరపాపాలను దగ్ధం చేసుకొని, బ్రహ్మానందానికి అర్హులమౌతాం!" అని గోపికలు అంటున్నారు.

ఆండాళ్ తిరువడిగళే శరణం!

● శ్రీదేవీ మురళీధర్

చిత్రం: కేశవ్ https://www.facebook.com/keshav61/

డైలీ సుడోకు - 420

		1		7		3	9	
9					2			
	2		4	3		5		
			8	2				
7		8				4		6
				4	6			
		5		1	4		7	
			5					4
	9	3		8		6		

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 419 సమాధానం


9	3	4	8	2	6	1	5	7
2	7	5	9	4	1	3	6	8
1	6	8	5	3	7	9	4	2
3	4	6	2	1	9	7	8	5
7	9	2	6	5	8	4	3	1
8	5	1	3	7	4	6	2	9
6	1	7	4	8	5	2	9	3
4	8	3	1	9	2	5	7	6
5	2	9	7	6	3	8	1	4

ముత్యాల ముగ్గు

ముగ్గులు పంపాల్సిన చిరునామా:
నవ్య, ముత్యాల ముగ్గు,
ఆంధ్రజ్యోతి కార్యాలయం, రోడ్ నెంబర్ 70,
హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.
ఈ-మెయిల్:
navya@andhrajyothy.com



తురగా మధుచంద్రిక
అమలాపురం



19 చుక్కలు,
1 వచ్చేవరకు
సరిచుక్క





ఒ.సుగుణ
కాసాపురం
అనంతపూర్ జిల్లా









నవ్య | చిత్రజ్యోతి
ఆంధ్రజ్యోతి
బుధవారం, 9 జనవరి 2019

తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నా..

– బాలకృష్ణ



కల్యాణ్‌రామ్, బాలకృష్ణ, విద్యాబాలన్, సుమంత్

'బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా తల్లి రుణం, ఎన్టీఆర్ బయోపిక్ తీయడం ద్వారా తండ్రి రుణం తీర్చుకునే అరుదైన అవకాశం దక్కిం'దని సినీహీరో బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ కథానాయకుడు చిత్ర విడుదల సందర్భాన్ని పురస్కరించిన మంగళవారం తిరుపతిలోని పీజీఆర్ థియేటర్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని 'ఎన్టీఆర్ కథానాయకుడు' చిత్ర బృందంతో కలసి బాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ బయోపిక్ చేయడం ఆయన కుమారుడిగా తన అదృష్టమన్నారు. ఎన్టీఆర్ ఆలోచనలు, ఆశయాలు సినిమాలో చక్కగా ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్, బసవతారకంల అన్యోన్యత, భార్య భర్తల అనుబంధం ఈ చిత్రంలో ప్రధానంగా కనిపిస్తుందన్నారు. తొలుత విజయదశమికి సినిమా విడుదల చేయాలనుకున్నామని, అయితే అనుకోకుండా ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జనవరి9న విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ తరాలకు ఎన్టీఆర్ బయోపిక్ ఒక పాఠ్యాంశం కావాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ విగ్రహాలను తెలుగు రాష్ట్రాలలోని దాదాపు వందకు పైగా థియేటర్లలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజయవాడలో ఆధునిక వసతులతో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం చేయనున్నట్టు చెప్పారు. హీరో కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ తాతయ్యలోని క్రమశిక్షణ, సినీ జీవితంలోని ప్రధాన ఘట్టాలు 'ఎన్టీఆర్ కథానాయకుడు'లో ఉంటాయన్నారు. మరో హీరో సుమంత్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బయోపిక్‌లో తాతయ్య (ఏఎన్నార్)గా నటించడం తనకు మరిచిపోలేని అనుభూతి అన్నారు. హీరోయిన్ విద్యాబాలన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బయోపిక్ సూపర్ హిట్ అవుతుందన్నారు. బాలయ్య నటన అద్భుతంగా ఉంటుందన్నారు. ఈసమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణ, తుడా ఛైర్మన్ నరసింహ యాదవ్, బాలయ్య అభిమాన సంఘం నాయకులు పాల్గొని చిత్రబృందాన్ని ఘనంగా సత్కరించారు.

– ఆంధ్రజ్యోతి, తిరుపతి

"నాన్నగారి (చిరంజీవి) కోసం నేను ఏం చేసినా... ఎంత చేసినా... తక్కువనే ఉద్దేశంతో కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ స్థాపించా. దీనిని నాన్న కోసమే.. ఆయన సినిమాలకు మాత్రమే పరిమితం చేద్దామనుకుంటున్నా. నిర్మాతగా ఇతర హీరోలతో, నాతో నేను సినిమాలు చేయను. ఒకవేళ నిర్మాతలు ఎవరైనా భాగస్వామ్యంలో చేద్దామంటే ఆలోచిస్తాను గానీ.. నాకు నేనుగా ఏ నిర్మాతనూ బలవంతం చేయను. నేను నటుడిగానే ఉండాలనుకుంటున్నా" అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా బోయపాటి దర్శకత్వంలో డి.వి.వి. దానయ్య నిర్మించిన 'వినయ విధేయ రామ' శుక్రవారం విడుదలవుతోంది. రామ్‌చరణ్ చెప్పిన సంగతులు...



ప్రతి ఇంట్లో ఇటువంటి మంచి కుమారుడు, మరిది ఉంటే బావుంటుందనేలా 'వినయ విధేయ రామ'లో నా పాత్ర ఉంటుంది. రాముడిలా వినయంగా ఉంటాడు. విధ్వంసం చేస్తాడు. ప్రతి వ్యక్తిలో ఈ రెండు కోణాలు ఉంటాయని నా నమ్మకం! సినిమాలో యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్ బ్యాలెన్స్‌గా ఉంటాయి. సంక్రాంతి పండక్కి కుటుంబమంతా కలిసి చూడదగ్గ చిత్రమిది!

'గ్యాంగ్‌లీడర్' కాదు!

నలుగురు అన్నదమ్ముల నేపథ్యంలో నడిచే చిత్రమిది. నేను తమ్ముడి పాత్రలో నటించడంతో 'గ్యాంగ్‌లీడర్'తో పోలుస్తున్నారు గానీ... రెండిటికీ సంబంధం లేదు. రెండూ వేర్వేరు కథలు. సన్నివేశాలు, స్ర్కీన్‌ప్లే, సందర్భాలు వేరు. నాకు 'గ్యాంగ్‌లీడర్' చేయాలనుంది కానీ... అది ఇది కాదు..

అది బోయపాటి ఐడియా !

బోయపాటి నాకు కథ చెప్పినప్పుడే రామ్‌బో లుక్ గురించి చెప్పారు. టాటూలతో ఓ లుక్ డిజైన్ చేయించి చూపించారు. ఈ ఒక్క విషయంలో ఆయన పట్టుబట్టారు. కొంత సమయం తీసుకుని బాడీ బిల్డప్ చేశా. వేసవిలో అజర్ బైజాన్‌లో ఆ లుక్‌తో షూటింగ్ చేయాలనుకున్నా... కొన్ని కారణాల వల్ల శీతాకాలంలో చేయడంతో కొంచెం కష్టమైంది.

ఆయన నటించకూడదు... నేను రాజకీయాలు చేయకూడదు!

'రంగస్థలం' తర్వాత కరెక్టా? కాదా?

'రంగస్థలం' తర్వాత ఈ కథ, సినిమా చేయడం సరైనా నిర్ణయమేనా? కాదా? అనేది పక్కన పెడితే... ఓ నటుడిగా అన్ని సినిమాలూ చేయాలి. నాన్నగారు 80లలోకి అన్ని రకాల సినిమాలు చేశారు. నాకూ చేయాలనుంది. 'రంగస్థలం' తర్వాత వస్తున్న సినిమా కావడంతో అంచనాలున్నాయి. ఎంతో కొంత ఆ సినిమాతో పోలిక తెస్తారు. దాంతో ఒత్తిడి ఉంటుంది. ఎక్కువగా ఒత్తిడికి లోనయితే... దర్శకులందరితో చేయలేం. ప్రతిదీ 'రంగస్థలం' కావాలని ఆలోచిస్తే కష్టమే.

సైరా... దసరా!

'సైరా నరసింహారెడ్డి'కి రీషూట్లు జరుగుతున్నాయనేది అవాస్తవం. (నవ్వుతూ...) మా దగ్గర అంత డబ్బు లేదు. అదొక పెద్ద సినిమా. షెడ్యూల్స్ కొంచెం ఆలస్యంగా జరుగుతున్నాయి. ఓవరాల్‌గా చూస్తే... హ్యాపీగా, బడ్జెట్‌లో జరుగుతోంది. మరో రెండు నెలల్లో చిత్రీకరణ పూర్తవుతుంది. 2019 సెకండాఫ్‌లో, బహుశా... దసరాకు విడుదల కావొచ్చు! తెలుగు ఇండస్ట్రీలో ఏ నిర్మాత నాన్నకు నేను ఇచ్చేంత పారితోషకం ఇవ్వలేరు!

వసూళ్ళ పోటీ ఎందుకు?

గతేడాది వేసవిలో 'రంగస్థలం', 'భరత్ అనే నేను', 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' విడుదలయ్యాయి. సినిమాల వసూళ్ళు ప్రకటించడం వల్ల చిన్న చిన్న డిస్ట్రబెన్సులు వచ్చాయి. 'అవి అవసరమా?' అనిపించింది. అందరూ మంచి సినిమాలు చేశాం. నిర్మాతలకు డబ్బులు వచ్చాయి. సంతోషంగా ఉన్నాం! అభిమానుల ఒత్తిడి వలనో... మరో ఒత్తిడి వలనో... నిర్మాతలు వసూళ్ళు ప్రకటిస్తున్నారు. దాంతో అభిమానులు కొట్టుకుంటున్నారు. మా మధ్య వసూళ్ళ పోటీ ఎందుకు? పోటీ ఉంటే చేసే క్యారెక్టర్స్‌లో ఉండాలి! ఇంకా మంచి సినిమాలు చేయాలనే పోటీ ఉండాలి. మా అభిమానుల తరపున... మా నుంచి ఒత్తిడి ఉండదని, నా సినిమాలకు వసూళ్ళు ప్రకటించవద్దని నిర్మాతలకు చెప్పాను. రేపు ప్రకటిస్తే... అది నిర్మాతల ఇష్టం. నేనేం చేయలేను!

ఆర్ఆర్ఆర్... మౌనమే

'ఆర్ఆర్ఆర్' గురించి రాజమౌళి చెప్పగానే 'ఇటువంటి ఆలోచన వస్తుందా?' అని ఆశ్చర్యంతో మౌనంగా ఉన్నా. తారక్ వెంటనే రియాక్ట్ అయ్యాడు. సినిమాలో మా ఇద్దరి కన్నా రాజమౌళిదే ఎక్కువ పని. మా క్యారెక్టర్స్ బ్యాలెన్స్ చేస్తూ... మా ఇద్దరి ఫ్యాన్స్‌ని సంతోషంగా ఉంచడంతో పాటు ఆయన్నుంచి సాధారణ ప్రేక్షకులు ఆశించే అంశాలను చూపిస్తూ... వాళ్ళను సంతృప్తిపరచడం కష్టమైన పనే. ఫస్ట్ షెడ్యూల్ బాగా జరిగింది. సంక్రాంతి తర్వాత సెకండ్ షెడ్యూల్ ఉంటుంది.

హిందీ మీద ఆశ లేదు!

'బాహుబలి'కి, 'రంగస్థలం'కి తెలుగులో వచ్చిన వసూళ్ళు, లాభాలు చాలా బావున్నాయి. నేను ఇక్కడ హ్యాపీగా ఉన్నాను. ఇంకా ఆశించడం లేదు. హిందీకి వెళ్ళాలనుకోవడం లేదు. హిందీ ఇండస్ట్రీ వాళ్ళే మన దగ్గరకు రావాలనుకుంటున్నారు. సౌతిండియాను దృష్టిలో పెట్టుకునే 'సైరా' చేస్తున్నా. రాజకీయాల్లోకి వెళ్ళను. 'వినయ విధేయ రామ' ప్రీ రిలీజ్‌లో కేటీఆర్ రాజకీయాల్లోకి రావాలన్నారు. కానీ, నటుడిగా నేను హ్యాపీగా ఉన్నా. (నవ్వుతూ) కేటీఆర్ నటించకూడదు... నేను రాజకీయాలు చేయకూడదు!!

ఆయనలాంటి లీడర్ ఉండటం అదృష్టం

–హృతిక్ రోషన్



బాలీవుడ్ నిర్మాత, హృతిక్ రోషన్ తండ్రి రాకేశ్ రోషన్ కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారట. ఈ విషయాన్ని హృతిక్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేశారు. "నాన్న చాలా దృఢమైన వ్యక్తి. కొన్ని వారాలుగా ఆయన గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అయినప్పటికీ ఆయన సంతోషంగా జీవిస్తున్నారు. త్వరలో ఆపరేషన్ పెట్టుకుని కూడా జిమ్‌కి రావడం మానడం లేదు. 'మీతో ఫొటో దిగాలనుంది నాన్నని అడిగా. ఆయన చిన్న నవ్వు నవ్వారు. కుటుంబానికి ఆయనలాంటి లీడర్ ఉండటం మా అదృష్టం" అని హృతిక్ సోషల్ మీడియలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్ది సేపటికే దాదాపు ఆరు లక్షల లైకులొచ్చాయి. అభిమానులంతా రాకేశ్‌రోషన్ త్వరగా కోలుకోవాలని మెసేజ్‌లు చేస్తున్నారు. 'క్రిష్-4' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారాయన. ఇంతలో క్యాన్సర్ అని తెలిసింది. ప్రస్తుతం ఆ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అమ్మాయి స్వార్థం



సృష్టి డాంగే, శంతన్ భాగ్యరాజ్

భాగ్యరాజ్ తనయుడు శంతన్ భాగ్యరాజ్, సృష్టి డాంగే జంటగా నటించిన చిత్రం 'లవ్‌గేమ్'. తమిళ చిత్రం 'ముప్పరి మనమ్'కు అనువాదమిది. ఆది దర్శక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని భువన్‌కుమార్ అల్లం తెలుగులో విడుదల చేస్తున్నారు. ఇటీవల సెన్సార్ పనులు పూర్తయ్యాయి. పాటల్ని నేరుగా మార్కెట్లో విడుదల చేశారు. ప్రేమికులరోజు సందర్భంగా ఫిబ్రవరి 14న సినిమాను విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ "ఒక అమ్మాయి తన స్వార్థం కోసం ఇద్దరు అబ్బాయిలతో ఎలా గేమ్ ఆడిందనేది కథ. ప్రజెంట్ ట్రెండ్‌కి కనెక్ట్ అయ్యే కాన్సెప్ట్‌తో రూపొందిన చిత్రమిది. జీవీ ప్రకాశ్ సంగీతం, వెన్నెలకంటి మాటలు ఆకట్టుకుంటాయి" అని చెప్పారు.

హీరోగా నిర్మాత తనయుడు



వర్ష, శివ

'పెళ్ళిచూపులు', 'మెంటల్ మదిలో' చిత్రాలను నిర్మించిన రాజ్ కందుకూరి తన కుమారుడు శివ కందుకూరిని హీరోగా పరిచయం చేస్తున్నారు. ధర్మపథ క్రియేషన్స్ బేనరుపై రూపుదిద్దుకొనే ఈ చిత్రంతో శేష సింధురావ్ దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. దర్శకులు సుకుమార్, క్రిష్ దగ్గర పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. తమిళంలో ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన '96' చిత్రంలో నటించిన వర్ష కథానాయికగా నటించనున్నారు. ఈ చిత్రం షూటింగ్ సోమవారం ఉదయం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. 'మహానటి' చిత్రానికి స్ర్కీన్‌ప్లే, సంభాషణలు అందించిన పద్మావతీ విశ్వేశ్వర్ ఈ సినిమాకు దర్శకురాలితో కలసి కథ, స్ర్కీన్‌ప్లే, మాటలు అందించారు. గోపీసుందర్ సంగీత దర్శకుడు. దగ్గుబాటి సురేశ్‌బాబు, మధుర శ్రీధర్ సమర్పణలో రూపుదిద్దుకొంటున్న ఈ చిత్రానికి వేద వర్మ ఛాయాగ్రాహకుడు.



రెడ్‌మీ నోట్ 5 ప్రో ధర తగ్గింది!

న్యూఢిల్లీ: భారత మార్కెట్లో రెడ్‌మీ నోట్ 5 ప్రో ధరను తగ్గిస్తున్నట్లు చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీ షామీ ప్రకటించింది. 4జీబీ రామ్‌తో కూడిన రెడ్‌మీ నోట్ 5 ప్రో రేటును రూ.13,999 నుంచి రూ.12,999కు తగ్గించింది. 6జీబీ రామ్‌తో కూడిన వేరియంట్ ధర రూ.13,999కు తగ్గింది. గత ఏడాది ఫిబ్రవరిలో సంస్థ ఈ మోడల్‌ను భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. సోమవారం నాడు సంస్థ ఎంఐ ఏ2 ధరను సైతం గణనీయంగా తగ్గించింది.



కొత్తా బైకులండీ..!

అమెరికాలోని లాస్‌వెగాస్‌లో ప్రారంభమైన 'కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షో (సీఈఎస్) 2019' సందర్శకులను అలరిస్తోంది. ప్రపంచంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలు తమ కొత్త ఉత్పత్తులతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్నాయి. వీటితో పాటు కొన్ని వాహన కంపెనీలు కూడా తమ ఎలక్ట్రిక్ వేరియంట్లను ప్రదర్శించాయి. అందులో హ్యార్లే డేవిడ్‌సన్‌కు చెందిన తొలి ఎలక్ట్రిక్ బైక్ 'లైవ్ వైర్', హ్యుండయ్‌కి చెందిన వాకింగ్ కార్ 'ఎలివేట్' ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. హ్యార్లే డేవిడ్‌సన్ ఈ బైక్‌ను ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ పానాసోనిక్‌తో కలిసి రూపొందించింది. ఇక హ్యుండయ్‌కి చెందిన ఈ కాన్సెప్ట్ మొబిలిటీ వాహనం ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు క్షతగాత్రులను ఆదుకునే అంబులెన్స్‌గా పనికొస్తుందని సంస్థ అంటోంది.



ఐటీ ఎగుమతుల్లో 10% వృద్ధి

2018-19పై ఈఎస్‌సీ అంచనా.. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 4, 5 తేదీల్లో ఇండియాసాఫ్ట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అమెరికాలో పరిస్థితులు ఇంకా మెరుగుపడలేదు. ఐటీ పరిశ్రమకు సవాళ్లు కొనసాగుతునే ఉన్నాయని ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ ప్రమోషన్ కౌన్సిల్ (ఈఎస్‌సీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) డి.కె.సరీన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఆధారిత సేవల (ఐటీఈఎస్) ఎగుమతులు 8-10 శాతం వృద్ధి చెందగలవని అంచనా వేశారు. ఎలక్ట్రానిక్ ఎనర్జీ మీటర్లు, యూపీఎస్ సిస్టమ్స్, సోలార్ పవర్ ఎలక్ట్రానిక్స్ వంటివి కొత్తగా ఎగుమతుల్లో చోటు చేసుకున్నందున ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ ఎగుమతులు కూడా దాదాపు 7-8 శాతం పెరిగేందుకు అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. గత రెండు, మూడేళ్లుగా హార్డ్‌వేర్ ఎగుమతులు క్షీణిస్తున్నాయి. కొద్ది కాలంగా హార్డ్‌వేర్ ఎగుమతుల్లో క్షీణత, కొత్త విభాగాల్లో ఎగుమతుల కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద బీ టు బీ సాఫ్ట్‌వేర్ బిజినెస్ ఈవెంట్- 'ఇండియా సాఫ్ట్ 2019'ను హైదరాబాద్‌లో నిర్వహించనున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే నెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రధానంగా చిన్న, మధ్య స్థాయి ఐటీ కంపెనీలు తమ ఉత్పత్తులు, సేవలను ఇండియా సాఫ్ట్‌లో ప్రదర్శిస్తాయి. దాదాపు 250 దేశీయ కంపెనీలు, 20 విదేశీ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి. 60 దేశాల నుంచి దాదాపు 400 మంది కొనుగోలుదారులు వచ్చే వీలుంది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా ప్రాంతాల్లోని దేశాల నుంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలకు మంచి అవకాశాలు లభించనున్నాయని ఈ సందర్భంగా సరీన్ చెప్పారు. హైసియా, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఈఎస్‌సీ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించే ఐటీ కంపెనీలకు అయ్యే వ్యయంలో 50 శాతాన్ని తెలంగాణ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 100 శాతం తిరిగి చెల్లించనున్నారు. కార్యక్రమంలో ఇండియా సాఫ్ట్ చైర్మన్ నలిన్ కోహ్లీ, ఎస్‌టీపీఐ, హైదరాబాద్ డైరెక్టర్ సి.వి.డి. రాంప్రసాద్, హైసియా సీఓఓ ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ), హైదరాబాద్ వద్ద 600 కంపెనీలు నమోదు కాగా.. అందులో 90 శాతం చిన్న, మధ్య స్థాయి ఐటీ కంపెనీలేనని రాంప్రసాద్ చెప్పారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా)లో 300 కంపెనీలున్నాయని శ్రీనివాసరావు వివరించారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఈఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సరీన్ (ఎడమ నుంచి రెండో వ్యక్తి). పక్కన ఇండియా సాఫ్ట్ చైర్మన్ కోహ్లీ, ఎస్‌టీపీఐ డైరెక్టర్ రాంప్రసాద్, హైసియా సీఓఓ శ్రీనివాసరావు తదితరులు

ఐఎంఎఫ్ తొలి మహిళా ప్రధాన ఆర్థికవేత్తగా
గీతా గోపినాథ్ బాధ్యతల స్వీకరణ



వాషింగ్టన్: ఇండో-అమెరికన్ ఆర్థికవేత్త గీతా గోపినాథ్.. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) ప్రధాన ఆర్థికవేత్తగా బాధ్యతలు చేపట్టారు. ఐఎంఎఫ్‌లో చీఫ్ ఎకనామిస్ట్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా 47 ఏళ్ల గీతా గోపినాథ్ రికార్డు సృష్టించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని ది జాన్ జ్వాన్‌స్ట్రా ఇంటర్నేషనల్ స్టడీస్, ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గీతా గోపినాథ్‌ను ప్రధాన ఆర్థికవేత్తగా నియమిస్తున్నట్లు గత ఏడాది అక్టోబరు 1న ఐఎంఎఫ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్‌గా ఉన్న మేరీ ఓబ్‌స్టెఫెల్డ్.. డిసెంబరు 31న పదవీ విరమణ చేయటంతో ఆ స్థానంలో గీతా బాధ్యతలు చేపట్టారు. అద్భుతమైన అకడమిక్ నైపుణ్యాలు, అంతర్జాతీయంగా అపారమైన అనుభవం, నాయకత్వ లక్షణాలు కలిగిన గీతా గోపినాథ్.. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థికవేత్తల్లో ఒకరని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టీనా లగార్డే అన్నారు. ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్‌గా బాధ్యతలు చేపట్టిన గీతా.. మహిళలకు ఒక రోల్‌మోడల్‌గా ఉండనున్నారని ఆమె పేర్కొన్నారు. ఐఎంఎఫ్ 11వ ప్రధాన ఆర్థికవేత్తగా బాధ్యతలు చేపట్టిన గీతా గోపినాథ్.. కర్ణాటకలోని మైసూరులో జన్మించారు. చీఫ్ ఎకనామిస్ట్‌గా గీతా నియామకం.. హార్వర్డ్‌కు లభించిన అత్యుత్తమ గౌరవం అని హార్వర్డ్ తన గెజిట్‌లో పేర్కొంది.

ఇన్ఫీలో ఆగని వలసలు

కంపెనీకి మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై

బెంగళూరు: దేశంలో రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్‌కు మరో టాప్ ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై చెప్పారు. ఇన్ఫోసిస్‌లో ఎనర్జీ, యుటిలిటీస్, రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ యూనిట్ గ్లోబల్ హెడ్ సుదీప్ సింగ్ తన రాజీనామా సమర్పించారు. దాదాపు 20 ఏళ్లపాటు ఆయన సంస్థకు సేవలందిస్తూ వచ్చారు. సింగ్ రాజీనామాపై స్పందించేందుకు కంపెనీ నిరాకరించింది. ప్రమోటర్లు, మేనేజ్‌మెంట్ మధ్య భేదాభిప్రాయాల కారణంగా గత ఏడాది ఏర్పడిన వివాదం సమసిపోయినప్పటికీ ఇన్ఫోసిస్ నుంచి చాలా ఏళ్లుగా వేధిస్తున్న ఉన్నతాధికారుల వలసలు మాత్రం ఆగట్లేదు. గత ఏడాది అక్టోబరులో గ్లోబల్ కన్సల్టింగ్ హెడ్ కెన్ టూంబ్స్ రాజీనామా సమర్పించగా.. ఆగస్టులో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) ఎండీ రంగనాథ్ ఇన్ఫీ నుంచి వైదొలిగారు.

డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహానికి
నీలేకని సారథ్యంలో కమిటీ



ముంబై : దేశంలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించటంతో పాటు రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ఆధార్ రూపకర్త నందన్ నీలేకని నేతృత్వంలో ఒక అత్యున్నత స్థాయి కమిటీని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఏర్పాటు చేసింది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించటం, డిజిటైజేషన్ ద్వారా ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిని మరింత విస్తృతం చేయటం వంటి వాటి కోసం ఐదుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆర్‌బీఐ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ కమిటీ తొలిసారిగా సమావేశమైన నాటి నుంచి 90 రోజుల కాలవ్యవధిలో నివేదికను సమర్పిస్తుందని తెలిపింది. దేశంలో చెల్లింపుల డిజిటైజేషన్ వ్యవస్థను సమీక్షించటంతో పాటు డిజిటల్ చెల్లింపుల్లో ఉన్న అంతరాలను గుర్తించటం సహా వాటికి పరిష్కార మార్గాలు కనుగొనటం, సలహాలు, సూచనలు ఇవ్వటంపై ఈ కమిటీ పనిచేయనుందని పేర్కొంది. అలాగే డిజిటల్ చెల్లింపులకు సంబంధించి అనుసరించాల్సిన మధ్యంతర వ్యూహాన్ని కూడా సూచించాలని కమిటీని కోరింది.

కాగా నందన్ నీలేకనితో పాటు మాజీ ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ హెచ్ఆర్ ఖాన్, విజయ బ్యాంక్ మాజీ ఎండీ, సీఈఓ కిశోర్ సాన్సీ, మాజీ ఐటీ, ఉక్కు శాఖ కార్యదర్శి అరుణా శర్మ, ఐఐఎం అహ్మదాబాద్, సీఐఐఈ, చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ సంజయ్ జైన్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

కాకినాడ రేవు పరిధిలోనే
రామాయపట్నం పోర్టు

ఎండీ కోయ ప్రవీణ్

విజయవాడ (ఆంధ్రజ్యోతి): రామాయపట్నం పోర్టు శంకుస్థాపనతో పరిసర ప్రాంతాల అభివృద్ధితో పాటు ప్రజలకు భారీ సంఖ్యలో ఉపాధి దొరకనుందని ఏపీ ఓడరేవుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కోయ ప్రవీణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ మారిటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎమ్ఐడీసీ) ద్వారా ఈ మైనర్ పోర్టు నిర్మాణానికి సంకల్పించిందన్నారు. రూ.5 వేల కోట్లతో నిర్మిస్తున్న ఈ పోర్టుతో అనుబంధ పరిశ్రమలు అనేకం రానున్నాయని చెప్పారు. రామాయపట్నం పోర్టు పదేళ్ల పాటు కాకినాడ ఓడరేవు పరిధిలో ఉంటుందని ఆయన అన్నారు. కాకినాడ పరిధిలోని నాలుగు ఓడరేవులతో ఏటా వచ్చే రూ.150 కోట్ల ఆదాయాన్ని రామాయపట్నం ఓడరేవుకు మళ్లించి భారీ ఓడరేవుకు పెట్టుబడులను సమీకరిస్తున్నారని అన్నారు. మత్స్యకారులకు ప్రయోజనం కలిగించేందుకు 4.9 బ్రేక్ వాటర్ సదుపాయంతో ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటుచేస్తున్నట్టు ఆయన చెప్పారు. 2020లో టెండర్లు పిలిచి ఏడాదిలో పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. పోర్టు కోసం 3,500 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. 1.3 కోట్ల టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ పోర్టులో 5 క్యాపిటల్ బెర్తులు, 3 కమర్షియల్ బెర్తులు ఉంటాయని ఆయన చెప్పారు.

కాకినాడ సెజ్‌కు మినహాయింపులు

అమరావతి (ఆంధ్రజ్యోతి) : కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి(ఎస్ఈజడ్)కి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ప్రకటించింది. లేఅవుట్ అప్రూవల్ మరియు డెవలప్‌మెంట్ ఛార్జీల నుంచి మినహాయింపునిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ సమీపంలో 10,400 ఎకరాల్లో నౌకాశ్రయ ఆధారిత పరిశ్రమల కోసం కేఎస్ఈజడ్ సంస్థ ఈ ఎస్ఈజడ్ ఏర్పాటు చేస్తోంది. కేఎస్ఈజడ్ సంస్థ అభ్యర్థనను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం కేఎస్ఈజడ్... ల్యాండ్ డెవలప్‌మెంట్ పర్మిట్ ఫీజులు, బెటర్‌మెంట్ ఛార్జీలు, ఎక్స్‌టర్నల్ బెటర్‌మెంట్ ఛార్జీలు, కన్వర్షన్ ఛార్జీలను, విశాఖపట్నం- కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీకే- పీసీపీఐఆర్ ఎస్డీయే)కు చెల్లించాల్సిన అవసరం ఉండదు.

బీటీ కాటన్ పేటెంట్‌పై
మోన్‌శాంటోకు ఊరట

ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ : బీటీ పత్తి విత్తనాలకు సంబంధించిన పేటెంట్‌పై మోన్‌శాంటోకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. బోల్‌గార్డ్ టెక్నాలజీతో కూడిన బీటీ పత్తి విత్తనాల పేటెంట్ చెల్లుబాటు కాదంటూ ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు కొట్టివేసింది. బీటీ పత్తి విత్తనాలకు సంబంధించి మోన్‌శాంటో ట్రేడ్‌మార్క్ ఉల్లంఘనలకు పాల్పడిందని నూజివీడు సీడ్స్ లిమిటెడ్.. హైకోర్టును ఆశ్రయించింది. కేసును విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్.. మోన్‌శాంటో పేటెంట్ హక్కులు చెల్లుబాటు కావంటూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మోన్‌శాంటో సుప్రీం కోర్టులో కేసు దాఖలు చేసింది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్, నవీన్ సిన్హా నేతృత్వంలోని బెంచ్... ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయటమే కాకుండా మోన్‌శాంటో పేటెంట్ హక్కులను పునరుద్ధరించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఈ కేసు ప్రాధాన్యత దృష్ట్యా సింగిల్ జడ్జి వద్దకు వెళ్లాలని సూచించింది. కాగా సింగిల్ జడ్జి వద్ద ఇరు పార్టీలు పరస్పరం సహకరించుకుని కేసును ఉపసంహరించుకుంటాయని భావిస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు బోల్‌గార్డ్ బోల్‌గార్డ్ 2 ట్రేడ్‌మార్క్‌ను ఎవరు వినియోగించకుండా శాశ్వత ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని మోన్‌శాంటో కోరింది.

ఏపీలో హిందుస్థాన్ మెగ్నీషియం యూనిట్

ఎంఓయూపై సంతకాలు

అమరావతి (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఆటోమొబైల్ విడి భాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హిందూస్థాన్ మెగ్నీషియం గ్రూపు నిర్ణయించింది. ఇందుకోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి మండలి సీఈఓ జాస్తి కృష్ణ కిశోర్, హిందుస్థాన్ మెగ్నీషియం ఎండీ బాల ఆనంద్ జైడీ ఒక అవగాహనా ఒప్పందం(ఎంఓయూ)పై సంతకాలు చేశారు. అల్యూమినియంతో తయారు చేసే ఈ తేలికపాటి ఆటోమొబైల్ విడి భాగాలతో వాహనాల ఇందన సామర్థ్యం పెరగడంతో పాటు, కాలుష్యమూ తగ్గుతుందని బాల ఆదిత్య చెప్పారు. ఈ యూనిట్ చిత్తూరు లేదా నెల్లూరు జిల్లాల్లో ఏర్పాటయ్యే అవకాశం ఉందని సమాచారం.

కోర్టులో రజత్ గుప్తాకు చుక్కెదురు

న్యూఢిల్లీ : ఇన్‌సైడర్ ట్రేడింగ్ కేసులో మన దేశానికి చెందిన రజత్ గుప్తాకు అమెరికా అప్పీల్ కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో తనకు నగదు ముట్టినట్టు నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున, తనని నేరస్తుడిగా ప్రకటిస్తూ గతంలో మన్‌హట్టన్ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని గుప్తా దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను సెకండ్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ తోసిపుచ్చింది. ఈ కేసులో రజత్ గుప్తా రెండేళ్ల జైలు శిక్ష కూడా అనుభవించారు. గోల్డ్‌మాన్ శాష్‌తో సహా పలు లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో గుప్తా సభ్యుడిగా ఉండేవారు.

మొబైల్స్‌పై సెలెక్ట్ ప్రత్యేక ప్రొటెక్షన్ ప్లాన్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మల్టీ బ్రాండ్ మొబైల్ రిటైలింగ్‌లోని సెలెక్ట్ తమ వద్ద మొబైల్ హ్యాండ్‌సెట్లు కొనుగోలు చేసే వారికి సొంత బాధ్యతపై ప్రొటెక్షన్ ప్లాన్ అందిస్తోంది. సాధారణంగా మొబైల్ తయారీ కంపెనీలు కొనుగోలుదార్లకు ఏడాది వారెంటీ ఇస్తాయని, అది దాటిన తర్వాత ఆ మొబైల్‌కు ఇటు రిటైలర్ నుంచి గాని, అటు కంపెనీ నుంచి గాని ఎలాంటి హామీ ఉండదని సెలెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ వై గురు అన్నారు. కంపెనీ ఇచ్చే ఏడాది వారెంటీ ముగిసిన తర్వాత కూడా కస్టమర్లకు మొబైల్ హ్యాండ్‌సెట్‌పై వారెంటీ ఇవ్వడం కోసం తాము సీ సేఫ్ కార్డులు జారీ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ ప్లాన్ తీసుకున్న వారికి మొబైల్ కొనుగోలు సమయంలోనే ఈ కార్డులు తాము ఇస్తామని, మొబైల్ హ్యాండ్‌సెట్‌లో ఒక యాప్ కూడా లోడ్ చేసి కార్డు మీద ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తామని ఆయన తెలిపారు.

వంట నూనెలకు పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్ సిటీ (ఆంధ్రజ్యోతి): దేశీయంగా వంటనూనెలకు భారీగా డిమాండ్ పెరుగుతూ వస్తోందని భారత సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్ సమాఖ్య (ఎస్ఈఏ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీవీ మెహతా అన్నారు. మంగళవారం నాడిక్కడ ఇండియన్ కన్స్యూమర్ ఫెడరేషన్ (ఐసీఎఫ్) నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో వంట నూనెలకు డిమాండ్ ఏటా 4.5 శాతం వృద్ధి నమోదవుతూ వస్తోందన్నారు. ప్రస్తుతం దేశీయంగా వంటనూనెల వినియోగం ఏటా 2.2 కోట్ల టన్నులుగా ఉండగా ఉత్పత్తి మాత్రం ఏటా 75-85 లక్షల టన్నుల మధ్యన ఉంటోందన్నారు.

కార్యాలయ స్థలానికి భలే గిరాకీ

దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో లీజింగ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): దేశవ్యాప్తంగా నివాస గృహాల కంటే కార్యాలయాల వసతి లీజుకు గిరాకీ పెరుగుతోంది. గత ఏడాది (2018) దేశ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 4.69 కోట్ల చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) ఆఫీసు స్థలాన్ని వివిధ సంస్థలు లీజుకు తీసుకున్నాయి. దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో రియల్టీ మార్కెట్ తీరుతెన్నులను గమనించే నైట్ ఫ్రాంక్ ఇండియా సంస్థ తన తాజా 'ఇండియా రియల్ ఎస్టేట్' నివేదికలో ఈ విషయం పేర్కొంది.

పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ, రెరాతో 2017లో పడకేసిన రియల్టీ రంగం, 2018లో కొద్దిగా కోలుకుంది. ఈ సంవత్సరం మొత్తం మీద దేశవ్యాప్తంగా నివాస గృహాల అమ్మకాలు ఆరు శాతం పెరిగి 2,42,328 యూనిట్లకు చేరాయని నైట్ ఫ్రాంక్ ఇండియా హైదరాబాద్ బ్రాంచ్ డైరెక్టర్ సామ్సన్ ఆర్థర్ విలేకరులతో చెప్పారు. హైదరాబాద్‌లో వాణిజ్య కార్యాలయాల వసతితో పాటు నివాస గృహాలకు మంచి డిమాండ్ కొనసాగుతోందని సామ్సన్ ఆర్థర్ చెప్పారు. గత ఏడాది (2018) రెండో అర్ధ భాగంలో హైదరాబాద్, దాని చుట్టు పక్కల కార్యాలయాల వసతి లీజింగ్ రికార్డు స్థాయిలో 43 లక్షల చదరపు అడుగు (ఎస్ఎఫ్‌టీ)లకు చేరింది. ఇదేకాలంలో నివాస గృహాల వసతి సరఫరా 54 శాతం, అమ్మకాలు తొమ్మిది శాతం పెరిగాయి.

గత ఏడాది రెండో అర్ధ భాగాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే హైదరాబాద్ నివాస గృహాల మార్కెట్లో 15 శాతం వృద్ధి రేటు నమోదైంది. ఈ కాలంలో మొత్తం 7,278 నివాస గృహాలు అమ్ముడయ్యాయి. 2018 సంవత్సరం రెండో అర్ధ భాగంలో 1700 యూనిట్ల కొత్త ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. అంతకు ముందు సంవత్సరం రెండో అర్ధ భాగంతో పోలిస్తే ఇది 81 శాతం ఎక్కువని నైట్ ఫ్రాంక్ ఇండియా హైదరాబాద్ బ్రాంచ్ డైరెక్టర్ సామ్సన్ ఆర్థర్ తెలిపారు.



నివేదిక విడుదల చేస్తున్న నైట్ ఫ్రాంక్ హైదరాబాద్ బ్రాంచ్ డైరెక్టర్ సామ్సన్ ఆర్థర్

నివేదికలోని ప్రధానాంశాలు

- 2018 మొత్తం మీద 54 శాతం పెరిగిన కొత్త యూనిట్ల ప్రారంభం
- హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలోనే 84 శాతం కొత్త యూనిట్లు
- కొత్త ప్రాజెక్టుల్లో 43 శాతం గృహాల ధర రూ.50 లక్షల్లోపు
- ఎక్కువ ప్రాజెక్టుల ధర మాత్రం రూ.50-75 లక్షలు
- 2018 మొత్తం మీద 70 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజింగ్
- ఐటీ, ఐటీ ఆధారిత సేవలు, ఉత్పత్తి రంగ కంపెనీలతో పెరిగిన లీజింగ్ గిరాకీ

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
130.77 ↑	30.35 ↑	30 ↑	135 ↓	↓	↑
35980.93	10802.15	31,910	38,770	70.21	58.21

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

ఆరు నెలలు ఆటుపోట్లే

ప్రస్తుతానికి పెట్టుబడులు వద్దు!

మదుపరులకు బోఫా సూచన

ముంబై: లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకు భారత స్టాక్ మార్కెట్లో ఆటుపోట్లు తప్పవని అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్ లించ్ (బోఫా) అంచనా వేసింది. ప్రధాన సూచీలు రెండంకెల శాతానికి దిద్దుబాటు (కరెక్షన్) లోనయ్యే అవకాశం ఉందని ఆ సంస్థ రీసెర్చ్ అనలిస్ట్ సంజయ్ ముకీమ్ విలేకరులతో చెప్పారు. ఎన్నికల తర్వాత కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడితే మాత్రం జూన్ తర్వాత మార్కెట్ మళ్లీ పుంజుకుంటుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మదుపరులు ఎన్నికలయ్యే వరకు పెట్టుబడులకు దూరంగా ఉండడమే మంచిదన్నారు. ఐటీవంటి కొంత దిద్దుబాటుకు లోనైనా ఇంకా అనేక కంపెనీల షేర్లు అధిక ధరల దగ్గర ట్రేడవుతున్నట్లు ముకీమ్ చెప్పారు. దీనికితోడు కొన్ని అంతర్జాతీయ ప్రతికూల అంశాలు కూడా భారత మార్కెట్లను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. ముడి చమురు ధర తగ్గుదలను మార్కెట్ ఇప్పటికే పరిగణనలోకి తీసుకున్నందున సూచీలు పెద్దగా పెరిగే అవకాశం లేదని స్పష్టం చేశారు.

నిఫ్టీ టార్గెట్ 11300

ఈ సంవత్సరాంతానికి నిఫ్టీ 11300 పాయింట్లకు చేరే అవకాశం ఉందని ముకీమ్ చెప్పారు. మంగళవారం నాటి ముగింపుతో పోల్చితే ఇది 4.6 శాతం ఎక్కువ. అయితే డిసెంబరు చివరి నాటికి సెన్సెక్స్ ఏ స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని మాత్రం ఆయన చెప్పలేదు. బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడుతుండటంతో కొంతవరకు ఆ రంగ షేర్లలో మదుపు చేయవచ్చని సూచించారు. భారీగా దిద్దుబాటుకు లోనైన కొన్ని మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లు ఆకర్షణీయంగానే ఉన్నాయని ముకీమ్ చెప్పారు.

వ్యవసాయ రుణాల మాఫీ

వ్యవసాయ రుణాల మాఫీ అధికార పక్షానికి అనుకున్న స్థాయిలో రాజకీయంగా మేలు చేస్తుందా? లేదా? అనే విషయంపై సంజయ్ ముకీమ్ అనుమానం వ్యక్తం చేశారు. దేశంలో భూమి ఉన్న రైతుల కంటే భూములు లేని నిరుపేదలే ఎక్కువగా ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రైతుల ఆదాయం పెంచే పథకాలు ప్రకటించినా.. అనుకున్న రాజకీయ ఫలితాలు రాకపోవచ్చన్నారు. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడుల క్రమం మళ్లీ ప్రారంభమైందన్న వార్తలను ముకీమ్ తోసిపుచ్చారు.



శంషాబాద్ విమానాశ్రయంలో టర్కీ కంపెనీ గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు

పదేళ్ల కాలానికి కాంట్రాక్టు.. 50-60 లక్షల డాలర్ల పెట్టుబడి

ముంబై: జీఎంఆర్ నిర్వహణలో ఉన్న హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ గ్రౌండ్ హ్యాండ్లింగ్ కార్యకలాపాల కాంట్రాక్టును టర్కీకి చెందిన సెలెబీ ఏవియేషన్ హోల్డింగ్ దక్కించుకుంది. బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా కట్టబెట్టిన ఈ కాంట్రాక్టు కాలపరిమితి పదేళ్లు. ఈ కాంట్రాక్టులో భాగంగా హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలందించేందుకు సెలెబీ 50-60 లక్షల డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనుంది. ఈ మధ్య కాలంలో భారత్‌లో సెలెబీ దక్కించుకున్న మూడో కాంట్రాక్టు ఇది. బెంగళూరుతో పాటు ఈ మధ్యనే ప్రారంభమైన కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయాల గ్రౌండ్ హ్యాండ్లింగ్ లైసెన్సును ప్రభుత్వం నుంచి ఈ సంస్థ చేజిక్కించుకుంది. ఢిల్లీ, ముంబై, కోచి, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుల్లోనూ సెలెబీ గ్రౌండ్ హ్యాండ్లింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. భారీగా వృద్ధి చెందుతోన్న భారత విమానయాన రంగం తమకు కీలక మార్కెట్ అని సెలెబీ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ మురళీ రామచంద్రన్ అన్నారు. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ఏటా ప్రయాణించే 2 కోట్ల మంది ప్రయాణికులకు అధునిక, సాంకేతిక ఆధారిత సేవలందించే విషయంలో సెలెబీ కట్టుబడి ఉందన్నారు. గ్రౌండ్ హ్యాండ్లింగ్‌తో పాటు ఈ సంస్థ కార్గో, లగేజీ నిర్వహణతో పాటు విమానాల క్లీనింగ్, సర్వీసింగ్, విమానంలోకి ఆహారం, పానీయాల లోడింగ్, అన్‌లోడింగ్ సర్వీసులు అందించనుంది.



ఇన్ఫీ ప్రత్యేక డివిడెండ్!

» 11న జరిగే బోర్డు సమావేశంలో తుది నిర్ణయం

న్యూఢిల్లీ: సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ మరోసారి షేర్ల బైబ్యాక్ (తిరిగి కొనుగోలు)తో పాటు షేర్‌హోల్డర్లకు ప్రత్యేక డివిడెండ్ ప్రకటించే అవకాశం ఉంది. ఈ రెండింటితో పాటు ఇతర ప్రతిపాదనలపై ఈనెల 11న జరిగే బోర్డు సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సంస్థ సమాచారం అందించింది. మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆమోదించేందుకు గురువారం నాడు ఈ కంపెనీ బోర్డు సమావేశం కానుంది. సంస్థ నగదు నిల్వల నుంచి రూ.13,000 కోట్ల వరకు నిధులను షేర్ హోల్డర్లకు పంచనున్నట్లు గత ఏడాది ఇన్ఫోసిస్ ప్రకటించింది. తదనుగుణంగా జూన్‌లో ఒక్కో షేరుపై రూ.10 ప్రత్యేక డివిడెండ్ ప్రకటించింది. తద్వారా షేర్‌హోల్డర్లకు రూ.2,600 కోట్లు పంచింది. మిగతా రూ.10,400 కోట్లను ఏయే మార్గాల్లో చెల్లించాలనే విషయంపై తాజా బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకోనుంది.

ఎన్ఎండీసీ బైబ్యాక్‌కు కేంద్రం ఓకే

న్యూఢిల్లీ: ఎన్ఎండీసీ చెందిన రూ.1,000 కోట్ల షేర్ బైబ్యాక్ ప్రతిపాదనకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. బైబ్యాక్ షెడ్యూలును కంపెనీ బోర్డు నిర్ణయించనుంది. ఎన్ఎండీసీలో ప్రభుత్వానికి 72.43 శాతం వాటా ఉంది. కేంద్రం ఇప్పటికే 9 ప్రభుత్వ రంగ సంస్థల షేర్ల బైబ్యాక్‌కు రంగం సిద్ధం చేసింది. తద్వారా ప్రభుత్వ ఖజానాకు మొత్తం రూ.9,000 కోట్ల ఆదాయం సమకూరనుంది.

ఆదుకున్న చివరి క్షణం కొనుగోళ్లు

130 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్



ముంబై : అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరల పెరుగుదల కారణంగా రూపాయి బలహీనపడిన నేపథ్యంలో మార్కెట్ ఉదయం నుంచి నెగిటివ్ జోన్‌లోనే ట్రేడయినా చివరి క్షణం కొనుగోళ్లతో వరుసగా మూడో రోజు కూడా లాభాలతో ముగిసింది. ప్రధానంగా బ్యాంకింగ్ షేర్లు సూచీలకు మద్దతు ఇచ్చాయి. గత రెండు సెషన్లలో మార్కెట్ మంచి లాభాలు ఆర్జించిన నేపథ్యంలో ఉదయం నుంచే లాభాల స్వీకారం జోరుగా సాగింది. గత రెండు రోజుల జోరులో లాభపడిన షేర్లను మెరుగైన ధరల్లో విక్రయించుకునేందుకు ఇన్వెస్టర్లు పరుగులు తీశారు. కాని చివరిలో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలతో వారు కొనుగోళ్లు నిర్వహించారు. దీనికి తోడు విదేశీ నిధులు కూడా మార్కెట్లోకి రావడంతో సెన్సెక్స్ 130 పాయింట్ల లాభంతో 35980.93, నిఫ్టీ 30.35 పాయింట్ల లాభంతో 10802.15 వద్ద ముగిశాయి. ఒక దశలో రెండు సూచీలు కీలకమైన 36000, 10800 పాయింట్ల స్థాయిని దాటాయి. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం బ్యాంకింగ్ రంగం పనితీరు పట్ల సంతృప్తి ప్రకటిస్తూ మొండిబకాయిలు తగ్గుముఖం పట్టినట్లు చెప్పడం ఆ రంగంలోని షేర్ల కొనుగోలుకు ఇన్వెస్టర్లను పురిగొల్పిందని షేర్‌ఖాన్ అడ్వైజరీ విభాగం అధిపతి హేమంగ్ జానీ అన్నారు. క్యు3 ఫలితాల సీజన్‌కు ముందు ఏర్పడిన అప్రమత్తత కారణంగా మార్కెట్ కదలికలు స్థూలంగా పరిమిత పరిధిలోనే ఉన్నాయని, బ్యాంకులే అండగా నిలిచి మార్కెట్ ముందుకు నడిచేందుకు దోహదపడ్డాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. రంగాల వారీగా బ్యాంకెక్స్ లాభాల్లో అగ్రస్థానంలో ఉండగా హెల్త్‌కేర్, పీఎస్‌యు, మెటల్, ఆటో, ఇన్‌ఫ్రా ఇండెక్స్‌లు కూడా లాభపడ్డాయి. అయితే యంత్రపరికరాలు, పవర్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీలు నష్టాలతో ముగిశాయి.

- ➡ సెన్సెక్స్ షేర్లలో సన్ ఫార్మా 3.98 శాతం లాభంతో అగ్రస్థానంలో ఉండగా ఐసీఐసీఐ బ్యాంక్ 3.46 శాతం లాభంతో రెండో స్థానంలో నిలిచింది. టాటా మోటార్స్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఆటో, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు కూడా లాభాలతో ముగిశాయి.

నష్టపోయిన బంధన్ బ్యాంక్, గృహ ఫైనాన్స్

బంధన్ బ్యాంకు, గృహ ఫైనాన్స్ విలీనం వార్తలతో ఆ రెండు షేర్లు భారీగా నష్టపోయాయి. గృహ ఫైనాన్స్ షేరు 16.6 శాతం, బంధన్ బ్యాంకు షేరు 4.80 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలో గృహ ఫైనాన్స్ షేరు 16.39 శాతం నష్టపోయి రూ.256 వద్ద ముగియగా బంధన్ బ్యాంకు షేరు 4.80 శాతం నష్టంతో రూ.477.05 వద్ద ముగిసింది.

- ➡ సెన్సెక్స్‌లో నష్టపోయిన షేర్లలో కోటక్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ, హిందుస్తాన్ యునిలీవర్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా ఉన్నాయి.

జైడస్ క్యాడిలా

మానసిక అస్థిరత చికిత్సలో ఉపయోగించే అరిపిప్రాజోల్ టాబ్లెట్లను తయారుచేసే అమెరికా మార్కెట్లో పంపిణీ చేసేందుకు తమకు అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ అనుమతి లభించిందని జైడస్ క్యాడిలా ప్రకటించింది. వాటిని 2, 5, 10, 15, 20, 30 ఎంజి డోసేజీల్లో తయారుచేసి అమెరికాలో తాము మార్కెట్ చేయాల్సి వస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది. అహ్మదాబాద్ సమీపంలోని మొరియా ప్లాంట్‌లో వాటిని ఉత్పత్తి చేస్తామని వెల్లడించింది.

లుపిన్

కండరాలకు సంబంధించిన అత్యంత అరుదైన నాన్ డిస్ట్రోఫిక్ మయోటోనిక్ రుగ్మతకు చికిత్సలో వినియోగించే న మస్కులా ఔషధానికి యూరోపియన్ కమిషన్ అనుమతి లభించినట్లు లుపిన్ ప్రకటించింది. నార్వే, ఐస్‌లాండ్, లిక్‌టెన్‌స్టీన్ సహా మొత్తం 28 దేశాలకు ఈ అనుమతి వర్తిస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది. జర్మనీ, బ్రిటన్‌కు వెలుపల యూరప్‌లో భాగం కాని దేశాల్లో కూడా ఈ ఔషధం వాణిజ్యపరంగా పంపిణీ చేయడానికి భాగస్వామ్యాల కోసం చర్చలు జరుగుతున్నట్లు పేర్కొంది.

టాటా ఎలెక్సీ

డిసెంబరు 31వ తేదీతో ముగిసిన మూడో త్రైమాసికంలో 5.2 శాతం వృద్ధితో రూ.66 కోట్ల నికరలాభం ఆర్జించినట్లు టాటాఎలెక్సీ ప్రకటించింది. ఇదే కాలంలో కంపెనీ టర్నోవర్ 17.8 శాతం వృద్ధితో రూ.407 కోట్లకు చేరింది. సెప్టెంబరు త్రైమాసికంతో పోల్చితే మాత్రం లాభం 19.7% తగ్గింది.

ఐబీఎం

కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ విభాగాల్లో గత ఏడాది తమకు 9100 పేటెంట్లు లభించినట్లు టెక్నాలజీ దిగ్గజం ఐబీఎం ప్రకటించింది. తమ కంపెనీ అమెరికా పేటెంట్లు పొందడంలో అగ్రస్థానంలో నిలవడం ఇది వరుసగా 26వ సంవత్సరమని పేర్కొంది.

10800 కన్నా పైన ముగింపు

టెక్ వ్యూ

నిఫ్టీ నెగిటివ్ ట్రెండ్‌లోనే ప్రారంభమైనా 10700 వద్ద రికవరీ సాధించి సుదీర్ఘ కన్సాలిడేషన్ సాధించింది. చివరికి మానసిక అవధి 10800 కన్నా పైన డే గరిష్ఠ స్థాయిలో క్లోజయింది. మరింత రికవరీ ఉండవచ్చునన్నేందుకు ఇది సంకేతం. 20, 50 డిఎంఎ కన్నా పైన నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం కూడా ట్రెండ్‌లో సానుకూలత సంకేతం. గత కొద్ది వారాలుగా సైడ్‌వేస్‌లోనే ఉన్న మార్కెట్ కొత్త ట్రెండ్‌లో ప్రవేశించాలంటే 11000 వద్ద బ్రేకౌట్ తప్పనిసరి.

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 10850 **మద్దతు : 10700**

- ➡ మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమించాలంటే ఇంట్రాడే నిరోధం 10850 కన్నా పైన నిలదొక్కుకోవాలి. తదుపరి టార్గెట్ 11000. ఇది స్వల్పకాలిక నిరోధం.
- ➡ 10850 వద్ద విఫలమైతే మరింత కన్సాలిడేషన్‌కు ఆస్కారం ఉంటుంది. ప్రధాన మద్దతు స్థాయి 10750 కన్నా దిగజారితే బలహీనత ప్రదర్శిస్తుంది. ప్రధాన మద్దతు స్థాయిలు 10700, 10650.
- ➡ బ్యాంక్ నిఫ్టీ 27500 కన్నా పైన నిలకడగా క్లోజ్ కావడం ట్రెండ్‌లో సానుకూలత సంకేతం.

■ వి.సుందర్ రాజా

ముగింపు సెషన్ మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి : పుష్య శుక్ల తదియ
నక్షత్రం: ధనిష్ఠ

పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు, మీన, కర్కాటక రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10802.15 (+30.35)

ట్రెండ్ మార్పు వేళలు :

ధోరణి: నిఫ్టీ ఫ్యూచర్స్ నిస్తేజంగా ప్రారంభమై 2.25 వరకు అదే ధోరణిలో ఉంటూ ఆ తర్వాత చివరి వరకు తిరిగి మెరుగ్గా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9.45 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 2.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 2.30 తర్వాత ఎటిపి కన్నా పైకి వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.


నిరోధం : 10840, 10875

మద్దతు స్థాయిలు : 10760, 10725

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.


■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in



బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	32,800	32,550	32,870	32,450	31,830
క్రితం ముగింపు	32,700	32,650	---	32,450	31,900
22 క్యారెట్లు	30,370	30,020	30,240	30,070	30,370
క్రితం ముగింపు	30,280	30,020	---	30,030	30,440
వెండి (కిలో)	39,700	40,000	39,900	39,800	42,100
క్రితం ముగింపు	40,000	40,200	---	40,000	42,600

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 5.15 **నెక్ (100 గుడ్లు)**



హైదరాబాద్	453	చిత్తూరు	453
వరంగల్	455	చెన్నై	460
విజయవాడ	453	నమక్కల్	445
గోదావరి	453	బెంగళూరు	455
విశాఖపట్నం	458	ముంబై	508

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**



హైదరాబాద్	87	విజయవాడ	90
కరీంనగర్	87	గుంటూరు	91
వరంగల్	87	ఒంగోలు	92
మహబూబ్‌నగర్	87	చిత్తూరు	91
కర్నూలు	87	నెల్లూరు	91
విశాఖపట్నం	80	అనంతపురం	84
గోదావరి	86		

బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM .62(.62)1
ADITYA SPIN. 7.07(7.44)180
AGRO TECH FO 605.85(603.8)616
AISHWARYA TE 2.82(2.8)2768
ALPHAGEO (I) 473.6(467.05)1899
ALU FLUORIDE 122.65(123.05)1586
AMAR RAJA BA 738.55(735.65)15591
ANDHRA BANK 30.25(29.75)33533
ANDHRA CEMEN 5.9(5.8)105379
ANDHRA PETRO 72.15(68.8)265537
ANJANI PORTL 131.9(131.3)2
ASTRA MICRO 80.35(80.9)6784
AUROB.PHARMA 746.35(723.6)444349
AVANTEL LTD 231.4(230.3)1635
AVANTI FEEDS 382.85(382.85)15213
B.N.RATHI SE 27.25(25.75)285
BALAJI AMINE 450.45(448.5)1224
BAMBINO AGRO 193(192.45)96
BARTRONICSIN 7.48(7.5)2
BCG 2.69(2.69)135707
BHAGIRA.CHEM 425.05(429)3895
BHAGYA INL 33.7(34)322
BHARATFIN 1001.55(993.3)12606
BNR UDYOG 15.05(14.76)5
CAMBRIDGE 47.7(50.85)16017
CAT TECHN. .72(.72)6
CCHHL 7.49(7.49)4449
CCL PRODUCTS 271.85(267.85)350
CELESTIAL 8.58(8.52)1396
COROM INTER 453.35(462.9)2288
CUBEX TUBING 15.01(15)1782
CYBERMATE 2.19(2.25)16154
CYIENT 605.55(608.25)5095
DANLAW TECH. 102.05(103.35)1129
DHAN ROTO SP 29.45(29.45)20
DIAMONPOWER 1.45(1.52)9323
DIVI'S LAB. 1458.7(1483.7)33398
DIVYA.GRANIT 85(85.05)810
DQ ENT 8.15(7.9)10131
DR.REDDY'S 2570.35(2556.55)30645
EMPEE SUGARS 1.37(1.31)2810
EVEREST ORG. 115(113.65)11482
FACOR ALLOYS 1.97(2)39777
FOURTH GEN. 1.99(1.9)480
GATI LTD. 84.15(84.65)31408
GAYATRI BIO 2.94(3.08)1
GAYATRI PROJ 177.05(177.8)344
GENNEX LAB 3.66(3.7)17362
GMR INFRASTR 16.05(15.85)677453
GODAVARI DRU 23.35(23.1)255
GOLDSTONE EN 16.45(16.15)537
GRANULES (I) 89.25(88.65)14424
GVK POWERINF 7.76(7.77)247703
HBL P SYS 27.95(27.4)6196
HERITGFOOD 527.15(527.9)686
HIND.FLUROCA 16.4(16.3)1081
INCAP LTD. 39.05(40)315
IPAPPM 453.8(448.35)8276
IVRCL LTD 1.01(1.01)28402
KAKATIYA CEM 197.45(197.15)541
KALLAM 18.45(18.35)17961
KAVERI SEED 537.9(546.55)75986
KCP LTD 90.45(90.9)5849
KNR CONST 215.6(217.5)2012
KREBS BIOCHM 111.95(111.45)296
LOKESH MACH 45.25(45.5)2293
LOTUS CHOC 24.5(24.15)2450
MADHUCON PRJ 6.92(6.64)3583
MOLD-TEK TEC 44.05(44.05)545
MOSCHIP SEMI 23.35(23.5)46811
MSR INDIA 12.4(12.63)1758
N C L IND. 136(135.05)6895
NACLIND 28(28)14757
NATCO PHARM 693.65(692.45)6685
NCC 88.85(88.1)543562
NEHA INTER. 4.31(4.43)18920
NETTLINX LTD 51.8(51.65)45353
NEULAND LAB. 482.4(488.25)590
NIHAR INFO 14.25(15)15
NILE LTD. 375(376.45)830
NTL 1.1(1.05)100
OIL COUNTRY 15.85(16.2)1869
OLECTRA 238.45(242.7)10922
PADMALAYA TE 2.4(2.48)122
PALRED 41.9(43.55)9203
PANYAM CEMEN 13.62(13.55)648
PENNAR STEEL 37.55(37)25116
PITTIENG 65.65(66.85)11254
POKARNA LTD 157.55(158.8)404
PRAJAY ENGS. 8.8(8.85)10549
PREMIER EXPL 240.95(242.2)628
PRSMJOHNSN 86.9(87.6)26706
RAIN 119.6(121.35)137969
RAJ PACKAGIN 27.05(28)1072
REG.CERAMIC 3.72(3.55)1150
RESTILE CER. 4(3.8)3584
SAGAR CEM. 665(668.55)62
SAMKRG PIST. 189.7(189.25)2552
SANGHI IND. 60.4(60.95)1865
SATVAH.ISPAT 9.98(9.65)100
SAVEN TECHNO 27.35(26.35)27487
SIBAR AUTO 34.9(33.75)114
SMPL .38(.39)15631
SMS PHARMACE 72.75(71.7)13450
SREE RAYALA 154.05(151.5)772
STEEL EXCH 14.65(14.8)1614
SURANATP 4.7(4.75)3050
SURYACHAKRA .36(.37)5578
SURYAMBA SP 73(68.25)2103
SURYLAK.COTT 42.05(43)5452
SUVEN LIFE S 229.5(230.65)23343
TAJ GVK HOTL 172.8(174.6)4027
TANLA 30.85(30.65)7413
TCI INDUS. 717(715)8
TRANSCORP IN 22.4(22.35)7555
TRANSGENE BI 3.7(3.55)110171
TRANSPORT CO 282.75(284.6)1469
USHER AGRO 2.25(2.27)13367
VICEROY HOTE 4.67(4.87)30052
VIJAY TEXTIL 44.2(42.2)1514
VIMTA LABS 291.45(303.65)1551
VIRINCHI 82.25(81.75)7297
VISAKA IND. 429.05(431.75)755
VISTA PHARMA 28.35(28.9)35545
VIVIMED LABS 34.55(35.9)54849
VST INDUS. 3152.05(3231.4)36
WATERBASE 158.35(161.6)29658
XLENERGY 1.04(1.02)1380
ZEN TECH 74.9(73.8)8795
ZENOTECH 35.7(35.6)2068

ఎన్ఎస్ఈ-500
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా (NSE)

AARTIDRUGS 583.2(580.1)5663
AARTIIND 1494.1(1471.8)66565
ABAN 73.5(73.65)301242
ABB 1299.4(1301.8)39949
ABFRL 208.35(207.15)1544321
ABGSHIP 1.95(1.95)24203
ACC 1480.4(1477.95)312812
ADANIENT 153.45(151.25)2791866
ADANIPORTS 378.75(381.65)2154121
ADANIPOWER 51.55(50.35)14694658
ADANITRANS 205.95(199.8)186210
AEGISCHEM 209.9(209.1)79678
AHLUCONT 326.4(336.55)22492
AIAENG 1635.75(1658.65)4748
AJANTPHARM 1172.8(1177.4)263965
AKZOINDIA 1757.75(1796.7)1810
ALBK 47.55(46.15)4471891
ALLCARGO 107.25(106.1)76090
ALOKTEXT 3.95(3.85)1521096
AMARAJABAT 738.7(735.55)343750
AMBUJACEM 218.7(218)1678459
ANANTRAJ 35.75(35.85)390689
ANDHRABANK 30.25(29.85)869834
APARINDS 634.5(637.65)8091
APLLTD 591.75(581.9)42020
APOLLOHOSP 1249.5(1282.1)893261
APOLLOTYRE 228.8(230.15)1285634
ARVIND 96.4(96.1)1158375
ASHIANA 122(119.85)41700
ASHOKA 135.25(127.05)351325
ASHOKLEY 93.05(93.45)30663741
ASIANPAINT 1401.25(1396)1232440
ASTRAL 1147.8(1139.65)13805
ASTRAZEN 1459.35(1468.45)1961
ATUL 3446.25(3449)2099
AUROPHARMA 746.55(724.75)4416254
AXISBANK 650.9(637.45)11879875
BAJAJ-AUTO 2694.85(2658.55)486654
BAJAJCORP 384.25(384.55)53316
BAJAJELEC 489.7(494.05)227160
BAJAJFINSV 6443.05(6407.15)111249
BAJAJHIND 9.35(9)5516572
BAJAJHLDNG 2955.45(2953.8)6335
BALKRISIND 867.55(883)426497
BALLARPUR 5.55(5.4)268841
BALMLAWRIE 197.9(200.65)30218
BALRAMCHIN 111.15(108)5809179
BANKBARODA 123.85(122.7)11438177
BANKINDIA 108.8(106.4)9794700
BASF 1519.55(1535.45)10543
BATAINDIA 1131.45(1125.1)486912
BBTC 1302.05(1312.75)39647
BEML 917(910.75)3262485
BERGEPAINT 323.85(318.1)1363730
BFUTILITIE 235.25(232.75)849438
BGRENERGY 60.65(61)26225
BHARATFIN 1000.6(991.7)313427
BHARATFORG 471.85(479.7)2436361
BHARTIARTL 329.25(324.95)6484522
BHEL 71.35(72.25)7453809
BIOCON 629.15(620.65)1470954
BIRLACORPN 572.65(575.8)33326
BLISSGVS 168.15(166.2)684446
BLUEDART 3298.75(3320.3)1131
BLUESTARCO 613.15(615.25)12108
BOMDYEING 111.1(110.9)788620
BOSCHLTD 19300.6(19510.4)6385
BPCL 351.95(355.55)2171045
BRFL 9.1(9.1)110515
BRIGADE 212.95(211.6)145363
CADILAHC 349.25(348.9)998829
CANBK 287.9(278.25)5572988
CARERATING 985.2(984.5)21377
CASTEXTECH 1.2(1.15)269165
CASTROLIND 151.6(150.55)867775
CCL 269.85(265.25)41317
CEATLTD 1272.65(1284.8)586240
CENTRALBK 35.75(35.3)393817
CENTURYPLY 173.55(172.75)1265249
CENTURYTEX 905.45(905.15)339243
CERA 2660.15(2608.25)9562
CESC 654.25(653.7)217280
CHAMBLFERT 156.6(157.1)329476
CHENNPETRO 280.95(284)243905
CHOLAFIN 1199.65(1197.65)184769
CIPLA 513.65(514.05)1765015
CLNINDIA 407.6(409)3808
COALINDIA 233.3(234.5)4206563
COLPAL 1310.75(1303)297256
COROMANDEL 453.2(464.3)59074
CORPBANK 29.25(28.7)345593
COX&KINGS 171.8(167.25)175158
CRISIL 1628(1639.8)6163
CUB 194.15(190.1)1709640
CUMMINSIND 846.85(842.15)725421
CYIENT 607(609)50381
DABUR 416.4(420.45)1412597
DBCORP 169.45(168.1)18697
DBREALTY 31.65(33.3)212235
DCBBANK 177.45(174.15)1722264
DCMSHRIRAM 354.8(352.05)60338
DEEPAKFERT 144.05(144.35)76512
DELTACORP 263.55(260.3)1170172
DEN 70(70.15)166333
DENABANK 14(13.7)3892791
DHANUKA 410.7(418)15442
DHFL 231.1(228.8)6103301
DISHTV 40.5(41.6)11336247
DIVISLAB 1458.85(1486)345960
DLF 181.5(179.8)4704040
DREDGECORP 453.9(460.75)876433
DRREDDY 2570.5(2558.65)689498
DYNAMATECH 1500.95(1470.15)157
ECLERX 1064.9(1069.95)700
EDELWEISS 181.05(182.9)1083536
EICHERMOT 20044.65(19830.4)366429
EIDPARRY 217.9(214.7)198151
EIHOTEL 188(187.25)63390
ELECTCAST 20.85(21.2)100089
ELGIEQUIP 246.2(249.6)6007
EMAMILTD 422.75(418.7)167556
ENGINERSIN 124.9(125.7)769969
EROSMEDIA 85.15(84.8)168067
ESCORTS 731.15(729.25)977880
ESSDEE 21.55(20.55)23132
ESSELPACK 107.6(107)26012
EVEREADY 181.05(182.55)36494
EXIDEIND 261.45(262.35)1233409
FCONSUMER 44.25(44.25)667846
FDC 173.3(172.55)17608
FEDERALBNK 95.25(94.6)5586703
FINCABLES 448.6(450.8)13430
FINPIPE 531.1(530.15)10559
FLFL 391.05(395.95)4535
FORTIS 139.4(139.9)330240
FSL 47.1(46.85)1200956
GAIL 354.6(357.1)2397084
GATI 84.15(84.6)162474
GDL 118.55(121.35)202685
GEPIL 811.3(820.25)3246
GESHIP 315.25(309.3)52671
GET&D 296.4(306.15)11960
GILLETTE 6499.8(6485.65)9159
GLAXO 1447.85(1457.9)11747
GLENMARK 654.5(653.65)585844
GLOBOFFS 13.65(13.85)4307
GMDCLTD 88.1(86.95)31382
GMRINFRA 16.05(15.85)8130120
GODFRYPHLP 905.7(899.3)85529
GODREJCP 779.45(800.55)981603
GODREJIND 539.55(536)245685
GODREJPROP 732.05(712.25)624749
GPPL 95.75(95.3)106460
GRANULES 89.45(88.9)458173
GREAVESCOT 119.75(118.55)170625
GREENPLY 140.6(137.4)103802
GRINDWELL 553(559.5)4083
GRUH 255.25(306.35)19725428
GSFC 112.6(112.75)501548
GSKCONS 7452.15(7487.7)5219
GSPL 170.4(175.05)401447
GUJFLUORO 945.95(921.9)343790
GUJGASLTD 657.35(657)7637
GULFOILLUB 830.6(838.5)8562
GVKPIL 7.75(7.75)691672
HATHWAY 30.75(30.7)200356
HAVELLS 669.7(693.55)1686230
HCC 12.85(13.45)6226847
HCL-INSYS 25.1(25.05)429450
HCLTECH 945.15(941.55)1515788
HDFC 1958.95(1972.9)2061919
HDFCBANK 2103(2120.65)2085865
HDIL 28.75(27.25)14202597
HEIDELBERG 150.85(150.05)96703
HEROMOTOCO 2970.3(2957.95)354130
HEXAWARE 328.9(331.5)444104
HFCL 23.9(21.3)18004659
HIMATSEIDE 213.4(215.3)49670
HINDALCO 206.5(208.55)13402916
HINDCOPPER 49.95(50.4)277462
HINDPETRO 247.95(249.8)1994005
HINDUNILVR 1770.85(1784.95)1262707
HINDZINC 274.3(274.55)227088
HMT 19.65(20)1951
HMVL 129.95(128.8)8249
HONAUT 21849.15(21660.95)484
HOTELEELA 15.25(15.3)162065
HSIL 235.1(234.25)45946
HTMEDIA 39.1(39.3)61240
IBREALEST 88.15(89.4)2199439
IBULHSGFIN 812.55(793.9)6561538
ICICIBANK 380.15(367.7)21501136
ICRA 3181.3(3189.15)186
IDBI 61.9(61.3)2387232
IDEA 36.95(36.65)9699415
IDFC 43.95(44.45)2608629
IFBIND 830.25(842.35)6951
IFCI 14.9(14.75)2734437
IGARASHI 547.6(550.95)4608
IIFL 481.85(494.3)48656
IL&FSTRANS 12.1(12.15)441750
INDHOTEL 141.85(144.95)2001730
INDIACEM 90.9(91.5)13200061
INDIANB 257.85(246.95)2203536
INDOCO 215.95(217.1)2746
INDUSINDBK 1577.75(1559.15)1479592
INEOSSTYRO 689.85(697.95)1273
INFRATEL 297.95(293.75)4648636
INFY 670.05(671.7)8621545
INGERRAND 592.8(587.4)8206
INOXLEISUR 252.9(256.6)163856
INOXWIND 75.65(75.7)26896
INTELLECT 223.3(220.05)277877
IOB 14.8(14.6)318643
IOC 134(133.45)6870682
IPAPPM 454.7(450.6)60580
IPCALAB 775(784.1)201896
IRB 160.25(158)774166
ITC 284.25(281.65)7480522
J&KBANK 37.25(37.55)678594
JAGRAN 115.35(115.35)26597
JAICORPLTD 113.4(112.8)663940
JBCHEPHARM 303.7(299.35)18942
JBFIND 21.9(21.7)29725
JCHAC 1746.7(1735.75)894
JETAIRWAYS 245.35(246.2)6063465
JINDALPOLY 237.85(239.55)10607
JINDALSTEL 157.75(152.2)11124085
JISLJALEQS 66.6(67.1)4466540
JKCEMENT 702.95(713.7)15685
JKIL 129.8(127.85)70693
JKLAKSHMI 313.1(314.1)221597
JKTYRE 103.3(104)216865
JMFINANCIL 90(90.2)234858
JPASSOCIAT 7.6(7.6)10612203
JPINFRATEC 3.85(3.9)438292
JPPOWER 2.05(2.05)1620050
JSWENERGY 70.3(70.1)191845
JSWHL 2721.05(2778.4)1603
JUBILANT 715.35(710.45)163826
JUBLFOOD 1240.25(1217.05)1432995
JUSTDIAL 497.15(489)1209643
JYOTHYLAB 203.7(205.5)43836
KALPATPOWR 383.2(377.85)29817
KANSAINER 462.45(466.7)46339
KEC 289.15(292.55)203270
KESORAMIND 83.45(83.25)100296
KIRLOSENG 200.75(201.3)12592
KITEX 109.1(109.3)24548
KOLTEPATIL 272(270.95)169061
KOTAKBANK 1228.9(1246.6)1661528
KPIT 206.85(207.95)895128
KRBL 293.6(291.25)80171
KSCL 537.75(546.3)960036
KSK 1.5(1.55)578806
KTKBANK 115.75(113.6)1208410
KWALITY 8(8.2)2228535
L&TFH 148.3(145.7)3082948
LAKSHVILAS 80(83.1)778951
LAOPALA 221.15(212.6)28326
LAXMIMACH 5712.9(5710.7)780
LICHSGFIN 480.9(479.35)1454000
LT 1382.2(1383.8)1437271
LUPIN 841.7(820.45)1404676
M&M 723.4(729.55)4764487
M&MFIN 461.8(466.75)1035595
MAGMA 107.65(109.65)15048
MAHINDCIE 243.95(243.45)39506
MAHLIFE 392.85(393.55)92928
MANAPPURAM 96.45(94.45)2316525
MANPASAND 86.2(85.25)195727
MARICO 381.85(386.8)2451013
MARKSANS 27.75(27.65)895644
MARUTI 7439.5(7362.05)516841
MAYURUNIQ 393.8(395.25)15394
MCLEODRUSS 112.1(112.55)89800
MERCK 3161.35(3175.55)17336
MHRIL 204.7(202.1)122199
MINDACORP 150.5(147.2)60838
MINDTREE 821.2(835.35)943753
MMTC 29.35(29.65)437535
MOIL 167.95(168.05)64786
MONSANTO 2643.9(2571.85)82427
MOTHERSUMI 158.25(157.1)2886186
MOTILALOFS 697.25(673.6)147333
MPHASIS 924.8(925.3)187824
MRF 66439.9(66978.55)2284
MRPL 72.05(71.9)637622
MTNL 15.45(15.95)2069775
MUTHOOTFIN 517(513.4)2800412
NATCOPHARM 696.2(699.05)353502
NATIONALUM 62.8(63.95)2629795
NAUKRI 1619.4(1622)507004
NAVKARCORP 51.2(53.05)191069
NCC 88.75(87.95)6113424
NETWORK18 39.8(39.8)106251
NHPC 26(25.95)4473109
NIITTECH 1125.2(1141.4)303465
NITINFIRE 1.8(1.8)42850
NLCINDIA 68.1(68.3)118685
NMDC 94.95(94.95)4769899
NTPC 146.95(148.6)5547244
OBEROIRLTY 451.85(457.55)317297
OFSS 3581.6(3596.2)22956
OIL 176.45(174.6)1095398
OMAXE 212.85(214.05)308124
ONGC 147.45(147.85)6163846
ORIENTBANK 100.85(97.55)4464393
ORIENTCEM 80.7(82.8)509174
ORISSAMINE 921.95(930.55)5250
PAGEIND 23021.6(21907.55)119344
PARSVNATH 8.2(8.05)303345
PCJEWELLER 82.75(80.75)14014501
PEL 2308.55(2279.55)495313
PERSISTENT 570.15(570.2)116342
PETRONET 220.05(217.05)2348310
PFC 108.9(106.65)6117245
PFIZER 2745.2(2743.75)16198
PFS 18.45(17.8)2131898
PGHH 9978.45(9804.2)8842
PHOENIXLTD 576.45(586.5)129776
PIDILITIND 1102.9(1102.6)211092
PIIND 854.65(864.4)60595
PNB 81.7(80.55)17598981
POWERGRID 197.35(198.45)2244865
PRAJIND 129.05(122.15)6469380
PRESTIGE 226(229.15)272417
PRSMJOHNSN 86.9(87.4)204729
PTC 91.45(92.35)807034
PUNJLLOYD 4.1(4.05)947335
PURVA 82.25(79.8)328274
PVR 1604.65(1583.15)280240
RADICO 401.1(395.45)307744
RAIN 119.4(121.05)1004258
RAJESHEXPO 571.25(576.3)179381
RALLIS 170.25(170.2)391223
RAMCOCEM 631.8(628.6)568638
RAMCOSYS 267.95(270.9)11034
RATNAMANI 903.75(909.25)1492
RAYMOND 814.9(813.9)332222
RCF 62.9(63.1)366672
RCOM 14(13.9)70769680
RECLTD 121.6(119.9)3866697
REDINGTON 86.35(86.1)449225
RELAXO 753.65(753.7)11554
RELCAPITAL 221.55(217.05)3593862
RELIANCE 1104.65(1104.75)5625153
RELINFRA 301.9(299.45)2452301
RENUKA 11.45(10.8)1708237
REPCOHOME 429.9(418.8)1624827
RIIL 341.6(341.75)310396
RKFORGE 518.15(521.9)20353
RNAVAL 13.8(13.9)721999
ROLTA 8.3(7.95)966570
RPOWER 30.4(29.1)12856320
RTNPOWER 3.5(3.5)719619
RUCHISOYA 8.15(8.5)915492
SADBHAV 224.95(220.1)459363
SADBHIN 98.2(97.75)43624
SAIL 54.35(53.4)8420840
SANOFI 6191.25(6105.6)2367
SBIN 305.3(296.3)22949961
SCHAEFFLER 5656.45(5686.8)562
SCHNEIDER 99.35(100.05)28074
SCI 45.75(45.8)298379
SHARDACROP 300.45(302.7)215984
SHILPAMED 384(383.75)5728
SHK 171.4(171.65)18271
SHOPERSTOP 504.55(519.8)63804
SHREECEM 16753.85(16921.7)10883
SHRIRAMCIT 1582.65(1574.25)1790
SIEMENS 1052.3(1062.05)234628
SIMPLEXINF 191.35(191.95)19811
SINTEX 11.75(11.75)799477
SITINET 10.7(10.65)6799
SJVN 25.55(25.5)534193
SKFINDIA 1921.5(1915.1)48824
SMLISUZU 646(650.65)4264
SNOWMAN 34.85(34.6)59548
SOBHA 454.4(452.25)75961
SOMANYCERA 361.15(367.7)45107
SONATSOFTW 308.35(295.75)262166
SOUTHBANK 15.25(15.25)9027447
SPARC 186.8(182.6)798172
SREINFRA 35.5(33.1)5822305
SRF 2025.3(1997.85)533317
SRTRANSFIN 1192.75(1176.3)760825
STAR 465.85(454.35)1004187
STCINDIA 135.55(136.7)141254
SUNDARMFIN 1500.35(1507.65)24594
SUNDRMFAST 522.7(525.5)24507
SUNPHARMA 448.05(430.8)12368631
SUNTV 599.85(595.35)854643
SUPREMEIND 1039.1(1060)48428
SUVEN 229.25(230.6)156310
SUZLON 5.35(5.35)13516880
SWANENERGY 98.35(98.9)192394
SYMPHONY 1134.35(1142.5)3760
SYNDIBANK 41.6(39.75)4628941
SYNGENE 553.2(550.85)115994
TAKE 145.65(144.75)110995
TATACHEM 699.8(699.9)232894
TATACOFFEE 97.35(97)170363
TATACOMM 527.6(528.85)539040
TATAELXSI 972.25(978.45)4365760
TATAGLOBAL 215.15(214.95)590293
TATAMOTORS 179.95(175.35)20128985
TATAMTRDVR 96(93.9)3041123
TATAPOWER 74.95(74.7)1684121
TATASPONGE 810.1(813.4)59552
TATASTEEL 491.35(485.5)6269706
TATASTLBSL 36.9(37.45)366630
TBZ 66.45(67.05)102426
TCS 1893.55(1897.9)1691756
TECHM 689.85(687.5)1300906
TEXRAIL 57.35(57.45)127992
THERMAX 1152(1145.1)36074
THOMASCOOK 235(234.9)81060
TIDEWATER 5374.3(5394.4)366
TIMKEN 598.5(587)16433
TITAN 946.15(944.05)2039160
TNPL 243.5(242.8)26622
TORNTPHARM 1817.4(1823.75)201731
TORNTPOWER 262.75(264.05)681268
TREEHOUSE 4.6(4.5)16009
TRIDENT 67.9(67.25)561111
TRITURBINE 108.7(110.9)29667
TTKPRESTIG 7425.35(7543.7)1689
TTML 3.9(3.95)787874
TV18BRDCST 37.75(37.85)1471709
TVSMOTOR 535.15(534.75)1321223
TVSSRICHAK 2462.45(2472.65)392
TVTODAY 365.2(371.65)25981
UBL 1410.85(1389.8)853257
UCOBANK 21.5(21.25)1780408
UFLEX 270.5(272.25)55112
ULTRACEMCO 3916.3(3926.75)271012
UNICHEMLAB 197.4(193.2)82917
UNIONBANK 94.55(90.6)12121456
UNITECH 2.05(2.05)2062923
UPL 752.2(763.75)981440
VAIBHAVGBL 712.05(718.2)9654
VAKRANGEE 37.2(36.1)11681243
VEDL 195.65(193.45)14295380
VIDEOIND 3.15(3.15)69688
VIJAYABANK 49.1(48.45)1816061
VINATIORGA 1611(1625.7)5042
VIPIND 509.15(515.25)95665
VOLTAS 539.6(541.75)718834
VRLLOG 279.05(280.2)18317
VSTIND 3147.5(3227.45)494
VTL 1074.3(1096.2)8306
WABAG 275.4(267.6)311763
WABCOINDIA 6395.9(6474.55)2053
WELCORP 135.25(137.85)1087189
WELSPUNIND 61.25(61.3)321598
WHIRLPOOL 1421(1428.6)73197
WIPRO 325.55(324.25)2084659
WOCKPHARMA 513.7(506.7)1056420
WONDERLA 262.5(265)25219
ZEEL 451.65(462.95)4224183
ZEELEARN 35.7(35.55)31678
ZYDUSWELL 1325.8(1334.75)4737



పార్లమెంటు ఆవరణలో ఆందోళన చేస్తున్న చలసాని, తదితరులు

ముగిసిన 'హోదా సాధన సమితి' పోరాటం

▸ పలు పార్టీల నేతలకు వినతి

న్యూఢిల్లీ, జనవరి 8: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సాధన సమితి ఢిల్లీలో చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు విభజన చట్టంలో పేర్కొన్న అన్ని హామీలు అమలు చేయాలన్న డిమాండ్‌తో చలసాని శ్రీనివాస్ నేతృత్వంలోని ఈ సమితి ఢిల్లీ వేదికగా గళమెత్తింది. ఈ క్రమంలో మంగళవారం టీడీపీ, వైసీపీ ఎంపీలను కలవడంతోపాటు పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా చలసాని మీడియాతో మాట్లాడుతూ... ఏపీకి ఇచ్చిన హామీల అమలు కోసం చర్యలు తీసుకోవాలని అడ్వాణీ, గడ్కరీ, రాజ్‌నాథ్, సుష్మాస్వరాజ్‌లను తాము కలిసినప్పుడు... ఏపీకి అన్యాయం జరిగిందన్న భావన వారిలో నెలకొన్నట్లు గమనించామన్నారు. మోదీ, అమిత్‌షాలకు ఏపీ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్న విషయం తెలుసుగానీ... జైట్లీకి కూడా ఇంత కోపం, కొంత అవగాహన రాహిత్యం ఉందన్న విషయం తాజా తెలిసిందని అన్నారు. కాగా... ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామన్న కాంగ్రెస్‌కు ధన్యవాదాలు తెలిపామని, రాయితీలు, ఇతర విభజన హామీలపైనా స్పష్టత ఇవ్వాలని కోరామన్నారు. ఏదేమైనా రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు రాబట్టే వరకూ తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు సదాశివారెడ్డి, విశ్వనాథ్, జార్జ్ విక్టర్, పోతుకూచి శర్మ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాబుకు సీఎంగా ఉండే అర్హత లేదు : కన్నా

గుంటూరు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): కనీసం ఒక గంటసేపు కూడా సీఎంగా ఉండే అర్హత చంద్రబాబుకు లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పోలవరం నిర్మాణంలో నాణ్యతను గాలికొదిలి... ప్రచారం కోసం చంద్రబాబు పాకులాడుతున్నారని ఆరోపించారు. నిర్వాసితులకు పరిహారం అందించటంలో చంద్రబాబు విఫలమయ్యారని, పైగా కాంట్రాక్టర్ రికార్డును తన రికార్డుగా బాకా కొట్టుకుంటున్నారని కన్నా అన్నారు. 40 ఏళ్ల సీనియారిటీ అని ప్రచారం చేసుకుంటున్న ఆయన ఆ స్థాయి పరిపాలన అందించకుండా కేవలం దోచుకోవటం, దాచుకోవటంలోనే సీనియారిటీ చూపిస్తున్నారని ఆరోపించారు. మోదీ ప్రధాని అయ్యాక ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని, అగ్రవర్ణాల్లోని పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలన్న నిర్ణయంతో పేదలకు భరోసా వచ్చిందన్నారు.

వైసీపీకి ఆదిశేషగిరిరావు రాజీనామా

▸ త్వరలో టీడీపీలో చేరిక?

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): సూపర్‌స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు వైసీపీకి రాజీనామా చేశారు. మంగళవారం తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు పంపారు. అందులో విమర్శలేవీ చేయలేదు. వ్యక్తిగత కారణాలతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, దానిని ఆమోదించి తనకున్న బాధ్యతల నుంచి విముక్తుడిని చేయాలని జగన్‌ను కోరారు. తాను కోరిన స్థానం కాకుండా విజయవాడ ఎంపీ సీటు నుంచి పోటీ చేయాలని వైసీపీ నాయకత్వం కోరడం ఆయనకు మనస్తాపం కలిగించింది. దీనితో ఆ పార్టీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఆయన త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కృష్ణ కుటుంబానికి దగ్గరగా ఉండే టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఇక్కడ శేషగిరిరావును కలిసి మాట్లాడారు. సంక్రాంతి తర్వాత కృష్ణ అభిమాన సంఘాలతో భారీ సమావేశం నిర్వహించి అందులో శేషగిరిరావు తన నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది.

ఎమ్మెల్యేలను కాపాడుకోలేని జగన్

▸ రాష్ట్రాన్ని ఎలా కాపాడతారు?... టీడీపీ ఓటమి ఖాయం

▸ ప్రజా శాంతికి 79 ఎమ్మెల్యే సీట్లు : కేఏ పాల్



శ్రీకాకుళం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): సొంత పార్టీ ఎమ్మెల్యేలనే కాపాడుకోలేని వ్యక్తి ఇక రాష్ట్రాన్ని ఎలా కాపాడగలరని వైఎస్ జగన్‌ను ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ప్రశ్నించారు. శ్రీకాకుళంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'సేవ్ సెక్యులర్ ఇండియా' పేరుతో దేశంలోని 18 ప్రముఖ రాజకీయ పార్టీలతో కలసి దేశాన్ని కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకువెళ్తున్నట్టు చెప్పారు. 'తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం అవుతుందని చెప్పాను. అలానే జరిగింది. ఇప్పుడు కూడా చెప్తున్నా.. ఏపీలో టీడీపీ భూస్థాపితం కానుంది.' అని జోస్యం చెప్పారు. 'నల్లధనాన్ని తెస్తామని అందరి బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షల చొప్పున వేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. 15 రూపాయలు కూడా ఇవ్వలేదు. అనిల్ అంబానీ, అదానీలకే ఇస్తున్నారు. ఏపీలో 79 నియోజకవర్గాల్లో ప్రజాశాంతి పార్టీ అభ్యర్థులు గెలుస్తారని సర్వేలో వెల్లడైంది. రాష్ట్రంలో రైతులు, డ్వాక్రా రుణాలు మాఫీ కాలేదు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేవు. ఇవన్నీ పరిష్కరిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు మోదీ ఇవ్వడంలేదని చెబుతున్నారు. ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వచ్చిన రోజునే రైతు రుణాలను 50శాతం, డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తాం. ఏడాది కాలంలో మిగిలిన రుణాలనూ మాఫీ చేస్తాం. వాల్‌మార్ట్‌ను తీసుకుని కోటి మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగులకు రూ.3వేలు చొప్పున భృతి ఇస్తాం' అని కేఏ పాల్ స్పష్టం చేశారు.

గుంటూరు నుంచి పోటీ చేయాలనుంది!: అలీ



మంత్రి గంటాతో సమావేశమైన అలీ

విశాఖపట్నం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): సినీ నటుడు అలీ మంగళవారం విశాఖపట్నంలో మంత్రి గంటా శ్రీనివాసరావును కలిశారు. గతంలో గంటా ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అలీ ఆయన తరపున విస్తృతంగా ప్రచారం చేశారు. ఇప్పుడు అలీ కూడా రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో గంటాతో భేటీ అయ్యారు. గత ఇరవయ్యేళ్లుగా తాను తెలుగుదేశం పార్టీలోనే ఉన్నానని ఈ సందర్భంగా గంటాకు వివరించారు. పవన్‌కల్యాణ్ పార్టీ పెట్టినా తనను ఆహ్వానించలేదని, వైసీపీలో చేరుతున్నట్టు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని మంత్రికి చెప్పారు. తనకు గుంటూరు నుంచి పోటీ చేయాలని ఉందని, అదేవిధంగా మైనారిటీ కోటాలో మంత్రి పదవిని కూడా ఆశిస్తున్నట్లు మనసులో మాట వెల్లడించారు. ఇటీవల సీఎం చంద్రబాబును కూడా కలిసి మాట్లాడగా భరోసా ఇచ్చారని, మీ తరపున కూడా తగిన సహకారం అందించాలని మంత్రిని అలీ కోరారు.



ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసి జ్ఞాపిక అందజేస్తున్న చంద్రబాబు, శరద్ పవార్, ఫరూక్ అబ్దుల్లా, కేజ్రీవాల్‌లతో సమావేశమైన చంద్రబాబు

జగనే అవినీతి చక్రవర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఏకమై రాష్ట్రంపై దాడి చేస్తున్నారు. మన రాష్ట్రాన్ని బలహీనం చేయాలని చూస్తున్నారు. వారి నాటకాలు చెల్లవని మనం చెప్పాల్సిన అవసరం ఉంది. వారికి పాలనానుభవం లేదు. మోదీకి అధికారమిస్తే దేశాన్ని భ్రష్టు పట్టించారు. విభజన తర్వాత తెలంగాణ మిగులు రాష్ట్రమైనప్పటికీ కేసీఆర్ ఏమీ చేయలేకపోయారు. తెలంగాణ, కర్ణాటక కంటే మన గ్రామాలు బాగున్నాయి" అని చంద్రబాబు తెలిపారు. మంగళవారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపంలో నిర్మించిన కర్నూలు విమానాశ్రయాన్ని ఆయన జాతికి అంకితం చేశారు. అక్కడే ఫార్మా సిటీకి శంకుస్థాపన చేశారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును ప్రారంభించారు. కోసిగిలో జరిగిన 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అక్కడే జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రజల కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నామని... మళ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. "మీకోసం ఇంకా చాలా చేయాలి. పనులు జరిగాక వేరే పార్టీకి ఓట్లు వేస్తే మనం కూర్చున్న కొమ్మను నరుక్కున్నట్లే. జరిగిన అభివృద్ధి, లాభం గురించి ఒక్కసారి ఆలోచించాలి" అని చంద్రబాబు సూచించారు!

రాష్ట్ర బడ్జెట్టే రూ.6 లక్షల కోట్లు లేదు

రాష్ట్రంలో ఆరు లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ వైసీపీ వేసిన పుస్తకంపై చంద్రబాబు మండిపడ్డారు. "ఆరు లక్షల కోట్లు మన బడ్జెటే లేదు. ఇక అంత అవినీతి ఎక్కడ జరుగుతుంది?" అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని జయ ప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎండగట్టిందని... రూ.75 వేల కోట్లు మనకు ఇవ్వాలని తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. ఈ బృందానికి అభినందనలు తెలిపారు. "కేంద్రం చేసిన అన్యాయంపై వారు గట్టిగా నిలదీశారు. మరి... జగన్ ఎక్కడున్నారు? కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు? ఆయనకున్న సమస్యలు రెండే... ఒకటి కోడి కత్తి, రెండోది సీబీఐ కత్తి" అని ఎద్దేవా చేశారు. ఎవరో అభిమాని వచ్చి సానుభూతి కోసం 'స్టెరిలైజ్' చేసిన కోడికత్తితో భుజం మీద గుచ్చితే తమకేం సంబంధమని ప్రశ్నించారు. "ఇక... జగన్ మెడపై సీబీఐ కత్తి ఉంది. ప్రధాని మోదీ ఈ కత్తిపెట్టి బెదిరిస్తున్నారు. మోదీ చెప్పినట్లు ఆడితే సీబీఐ ఏమీ చేయదని, లేకుంటే జైలుకు వెళ్లక తప్పదనిభయపడి జగన్ మాపై విమర్శలు చేస్తున్నారు" అని మండిపడ్డారు.

మాకు బురద అంటిస్తారా... జగన్ రూ.45 వేలకోట్లు దోచుకున్నారని, అక్రమాస్తులు కూడ గట్టారని సీబీఐ చార్జిషీట్లు వేసిందని చంద్రబాబు తెలిపారు. ఈ కేసుల్లో జగన్‌కు కోర్టు శిక్ష వేసే అవకాశం కూడా ఉందన్నారు. "ఆయన అవినీతి వల్ల ఐఏఎస్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, ఆయన చుట్టూ ఉన్న వాళ్లు కూడా జైలుకెళ్లారు. అవినీతి బురదలో కూరుకుపోయి ఆ బురదను మాకు అంటించాలని చూస్తున్నారు. ఏ ప్రాజెక్టు వచ్చినా అడ్డం పడుతున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రైతులు భూములు ఇస్తే ఇక్కడ అవినీతి జరిగిందంటారు. పోలవరం పనులు పాతరేట్లకే చేయిస్తే అందులోనూ అవినీతి జరిగిందంటారు. అవినీతి చక్రవర్తులకు రాష్ట్రమంతా అవినీతి కనిపిస్తుంది! ఆకాశంపై ఉమ్మేస్తే వారిపైనే పడుతుంది. నాకు ఒక్క రూపాయీ అవినీతి చేసే అవసరం లేదు. నేను ఎప్పుడో 28 ఏళ్ల క్రితమే మా కుటుంబ జీవనోపాధి కోసం ఓ చిన్న వ్యాపారం పెట్టించా. ఏ చిన్నతప్పూ చేయకుండా పార్టీని నడుపుతున్నాం. నాకు ఎలాంటి వ్యసనాలూ లేవు. అవినీతి రహిత సమాజం స్థాపించడం నా లక్ష్యం! అవినీతి అతి తక్కువగా ఉన్న మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒకటి" అని చంద్రబాబు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు గతంలోకంటే సమర్థంగా పని చేస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు. పనిచేసే ఉద్యోగులను ప్రోత్సాహించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా ఉపయోగించుకొని పల్లెపల్లెకు సీసీ రోడ్లు వేశామన్నారు. కేంద్ర సహకరించకపోయినా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. "2014లో 22 మిలియన్ యూనిట్ల విద్యుత్తు లోటు ఉండేది. రెండు నెలల్లోనే కరెంటు కష్టాలు తీర్చాం. త్వరలోనే వ్యవసాయానికి 9 గంటల కరెంటు ఇస్తాం. ఎస్సీ, ఎస్టీలకు వంద యూనిట్లు ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

జలధార, మాఊరి బాట..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలధార 2019-20, మాఊరి బాట పథకాలకు సీఎం చంద్రబాబు కోసిగి నుంచి శ్రీకారం చుట్టారు. 13 జిల్లాల్లో 48,692 గ్రామాల్లో 89,79,237 నివాసాలకు ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడమే 'జలధార' లక్ష్యం. దీనిని రూ.22,095 కోట్లతో చేపట్టారు. తొలి విడతలో 21,129 గ్రామాల్లో 35,15,066 ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇస్తారు. ఇక... 'మా ఊరి బాట'లో భాగంగా రెండేళ్లలో రూ.4,234 కోట్లతో 3,275 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు.

కర్నూలుకు గగన యానం

ఓర్వకల్లు సమీపంలో రూ.90.5 కోట్లతో నిర్మించిన కర్నూలు విమానాశ్రయాన్ని సీఎం చంద్రబాబు జాతికి అంకితం చేశారు. ఓర్వకల్లు హబ్ కేంద్రంగా నిర్మిస్తున్న ఫార్మా క్లస్టర్‌కు, ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. ప్రపంచంలో మూడు అతిపెద్ద సోలార్ పార్కుల్లో ఒకటైన... వెయ్యి మెగావాట్ల గని మెగా అల్ట్రా సోలార్ పార్కును ప్రారంభించారు. "ఓర్వకల్లును పారిశ్రామిక కేంద్రంగా, కొలిమిగుండ్లను సిమెంటు ఉత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ఓర్వకల్లుకు 200 ప్రముఖ కంపెనీలు వస్తాయి. సోలార్ పార్కు వల్ల కరెంట్ కొరత తీరుతుంది. కాలుష్యం ఉండదు" అని తెలిపారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుంచి అమరావతి, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌కు విమాన సర్వీసులు కొనసాగిస్తామన్నారు.

'ఫ్రంట్'గా ముందుకు!

▸ ప్రధాని అభ్యర్థి తర్వాత.. బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేయాలి

▸ ఏపీలో పొత్తుపై చంద్రబాబుదే నిర్ణయం

▸ రాహుల్‌తో టీడీపీ అధినేత భేటీ

న్యూఢిల్లీ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో బలమైన ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఎవరు ప్రధాని అనేది ముఖ్యం కాదని.. బీజేపీకి వ్యతిరేకంగా ప్రజల ముందుకు వెళ్లేందుకు నిర్దిష్ట లక్ష్యాలతో కూడిన ఐక్య సంఘటన ఏర్పరచాలని వారు భావిస్తున్నారు. ఈ ఫ్రంట్ తరపున ప్రజల ముందు ఒక అజెండా ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. మంగళవారం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు.. రాహుల్‌తో గంటపాటు చర్చించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... ఎన్నికల్లో ఏపీలో టీడీపీ-కాంగ్రెస్ పొత్తు ముఖ్యంకాదని, జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడమే ప్రధానమని భావించారు. కాంగ్రెస్ వేరు గా పోటీచేయాలా, టీడీపీతో పొత్తు పెట్టుకోవాలా అన్న విషయంపై నిర్ణయించాల్సింది చంద్రబాబేనని.. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ ఆయనకే వదిలివేశారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

ప్రతిష్టంభన తొలగేలా...

ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీయే ప్రధానమంత్రి అని డీఎంకే నేత స్టాలిన్, నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన తర్వాత మహా కూటమిపై వివిధ పక్షాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడింది. కూటమిలో కీలకమైన మాయావతి, మమతా బెనర్జీ వేర్వేరుగా ర్యాలీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం కూడా అస్పష్టతకు దారితీసింది. ఇక.. యూపీలో ఎస్పీ, బీఎస్పీ పొత్తుపై అవగాహన ఏర్పర్చుకుని కాంగ్రెస్ ను దూరంగా ఉంచాయి. వీటన్నింటి నేపథ్యంలో మహా కూటమి ఏర్పాటు సందిగ్ధంలో పడినట్లయింది. ఈ పరిణామాలపై రాహుల్, చంద్రబాబు క్షుణ్ణంగా చర్చించారు. గతంలో యునైటెడ్ ఫ్రంట్ హయాంలో ప్రతిపక్షాలను ఏకం చేసిన అనుభవం ఉన్నందువల్ల రాహుల్ ఈ విషయంలో చం ద్రబాబు సలహా కోరినట్లు తెలిసింది. రాహుల్‌తో సమావేశం తర్వాత చంద్రబాబు సీపీఎం నేత సీతారాం ఏచూరి, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఎన్సీపీ నేత శరద్ పవార్‌లతో సమావేశమయ్యారు.

పొత్తు పొడవాలని

చంద్రబాబు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ నేతల్లో పొత్తులపై చర్చ మొదలైంది. కేంద్ర మాజీ మంత్రులు పనబాక లక్ష్మి, కిల్లి కృపారాణి మంగళవారం రాహుల్, సోనియాలతో చర్చలు జరిపారు. టీడీపీతో పొత్తు మంచిదేనని, లేకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదని చెప్పినట్లు తెలిసింది. టి.సుబ్బరామిరెడ్డి, కిషోర్ చంద్రదేవ్, పళ్లం రాజు, కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, చింతామోహన్ తదితరులు కూడా పొత్తుపై సానుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు.



పార్లమెంటు వెలుపల ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న టీడీపీ ఎంపీలు, చాణక్య వేషధారణలో శివప్రసాద్ నిరసన

ఆంధ్రుల గొంతు వినిపించనివ్వండి

ఈడబ్ల్యూఎస్ బిల్లుపై మాట్లాడే చాన్సివ్వండి

మాపై సస్పెన్షన్ ఎత్తేయండి.. స్పీకర్‌కు రామ్మోహన్ వినతి

స్పందించని మహాజన్.. కొనసాగిన టీడీపీ నిరసనలు

న్యూఢిల్లీ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఆర్థిక బలహీన వర్గాలకు 10% రిజర్వేషన్ కల్పించే కీలకమైన ఈడబ్ల్యూఎస్ బిల్లు లోక్‌సభలో చర్చకు వచ్చిన నేపథ్యంలో తమపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడు స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు విజ్ఞప్తి చేశారు. బిల్లుపై జరిగే చర్చలో పాల్గొనే అవకాశాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. మంగళవారం పార్లమెంటులో ఆమెను కలిసి వినతి పత్రం అందించారు. కానీ ఆమె సానుకూలంగా స్పందించలేదు. ఈ బిల్లుపై తమకు అనేక సందేహాలున్నాయని, వాటికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని రామ్మోహన్ తెలిపారు. బిల్లుపై సెక్షన్లవారీగా చర్చ జరిపి ఓటింగ్ చేపట్టాలని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అన్నాడీఎంకే, టీడీపీ ఎంపీలను సస్పెండ్ చేయడంతో తాము ప్రాతినిధ్యం వహించే ప్రజల గొంతును వినిపించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్ర ప్రజల తరఫున ఈ అంశంపై చర్చించడానికి వీలుగా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని వినతిపత్రంలో కోరారు. కాగా.. విభజన హామీలు, ప్రత్యేక హోదా కోసం టీడీపీ ఎంపీలు నిరసనలను కొనసాగించారు. పార్లమెంటు ఆవరణలోని గాంధీజీ విగ్రహం దగ్గర, పార్లమెంటు భవనం ప్రధాన ద్వారం ముందు ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎంపీ శివప్రసాద్ చాణక్యుడి వేషధారణలో వచ్చి నిరసన తెలిపారు. నిరసనల్లో ఎంపీలు అశోక్ గజపతిరాజు, తోట నరసింహం, కొనకళ్ల నారాయణ, మాగంటి బాబు, టీజీ వెంకటేశ్, అవంతి శ్రీనివాస్, రవీంద్రబాబు, జేసీ దివాకర్‌రెడ్డి, నిమ్మల కిష్టప్ప, శ్రీరాం మాల్యాద్రి, తోట సీతారామలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్ని రిజర్వేషన్లు తెచ్చినా.. జనం బీజేపీని నమ్మరు

సీబీఐపై తీర్పు చెంపపెట్టు.. రాష్ట్ర మంత్రుల ధ్వజం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

ఎన్ని రిజర్వేషన్లు తెచ్చినా రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీని నమ్మరని, రాజకీయ లబ్ధి కోసమే ప్రధాని మోదీ నాటకాలాడుతున్నారని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు యనమల రామకృష్ణుడు, కేఎస్ జవహర్, టీడీపీ అధికార ప్రతినిధి సాధినేని యామినీశర్మ ధ్వజమెత్తారు. 'రాఫెల్ కుంభకోణం, రుణ మాఫీ అంశాలపై నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారు. ఐదు రాష్ట్రాల్లో ఓటమి తర్వాత ఈడబ్ల్యూఎస్ గుర్తుకొచ్చాయి. పేదలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని మేం కూడా స్వాగతిస్తున్నాం. బీసీలకు ఇబ్బంది లేకుండా కాపులకు రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రం శాస్త్రీయంగా అధ్యయనం చేయించి కేంద్రానికి సిఫారసు చేసింది. వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించాలని కూడా సిఫారసు చేసి పంపాం. వీటిపైనా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి' అన్నారు. సీబీఐ డైరెక్టర్‌ను తిరిగి నియమిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేంద్రానికి చెంప పెట్టని యనమల వ్యాఖ్యానించారు. ఆర్థిక బలహీన వర్గాలకు పది శాతం రిజర్వేషన్ స్వాగతించే విషయం అయినప్పటికీ.. ఎన్నికల తరుణంలో చేపట్టడాన్ని తప్పుబడుతున్నామని చినరాజప్ప అన్నారు. అనంతపురం జిల్లాలో మోడల్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. 30 ఏళ్లలో ఎన్న డూ లేని విధంగా కాపుల అభివృద్ధి కోసం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కాపులకు ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ ముద్రగడ పద్మనాభం తిక్కపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈడబ్ల్యూఎస్‌లకు రిజర్వేషన్లు ఇవ్వడం మంచిదే అయినా.. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పం పించిన కాపు రిజర్వేషన్‌పై ఇప్పటి వరకు సమీక్ష జరపలేదని మంత్రి కేఎస్ జవహర్ ఆక్షేపించారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం, ప్రజలను మభ్యపెట్టి తన పబ్బం గడుపుకోవడానికి మోదీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తెచ్చారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామినీ శర్మ విజయవాడలో అన్నారు.

అందరూ కొత్తవారైతే కష్టం!

▸ జనసేనకు రెండు శక్తులూ కావాలి.. విలువలున్న వారికి ప్రాధాన్యం

▸ టీడీపీ, వైసీపీలకు సిద్ధాంతాల్లేవు.. కులాల కాన్సెప్ట్‌తో నడపలేం

▸ కర్నూలు జిల్లా నేతలతో పవన్ ▸ జనసేనానితో లెఫ్ట్ పొత్తు చర్చలు



అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): కొత్త పార్టీలో అందరూ కొత్త వారైతే నిలదొక్కుకోవడం కష్టమని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అనుభవం, సిద్ధాంతం ఉన్న నాయకులు కావాలన్నారు. అందుకే కొత్తవారికి 60%, భావజాలం ఉన్నవారికి 20%, విలువలతో కూడిన నాయకులకు మిగతా 20% సీట్లు కేటాయించబోతున్నట్లు వెల్లడించారు. మంగళవారం విజయవాడలో ఆయన కర్నూలు జిల్లా జనసేన నాయకులతో చర్చించారు. 'రాజకీయాల్లో రెండు రకాల శక్తులుంటాయి.. ఒకటి పాలసీ మేకింగ్, రెండోది మాస్ ఫాలోయింగ్.. రెండు రకాల బలాలున్నవారూ జనసేనకు కావాలి. కొత్తవారిలో కసిఉంటుంది. కానీ వ్యూ హం ఉండదు. 2009లో ప్రజారాజ్యంలోకి ఎక్కువ మంది సీనియర్ నేతలే వచ్చారు.. వ్యవస్థను మార్చేయాలన్న లక్ష్యంతో వచ్చిన వారిని కూడా ఓ క్రమపద్ధతిలో అనుసంధానం చేసి వారిలో ఉన్న కసిని వెలికి తీయాలి.. రాజకీయాల్లో కొత్తనాయకత్వం రావలసిన సమయం ఆసన్నమైంది. అయితే కొత్తవారు ఎంతవరకూ నిలబడతారన్నదే అసలు సమస్య. ఒక దెబ్బ కొడితే అంతకుమించి బలమైన పోరాటం చేసే శక్తి ఉన్నవారు కావాలి. అలాంటి వారిని గుర్తించడానికి, తయారుచేయడానికి కాస్త సమయం పడుతుంది. రాజకీయాల్లో ఓ స్థాయికి రావాలంటే కనీసం దశాబ్దం ఓపిక ఉండాలి. టీడీపీ, వైసీపీలకు ఎలాంటి సిద్ధాంతాలు లేవు. జనసేనకు బలమైన సిద్ధాంతాలున్నాయి. స్థానిక పరిస్థితులు అర్థం చేసుకోకుండా కులాల కాన్సెప్ట్‌తో రాజకీయాలు నడపలేం. నా బలం, బలహీనత రెండూ నాకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. అందుకే నేను ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకుని బలంగా నిలబడగలను' అని పేర్కొన్నారు.

2001లోనే గమనించా..

ప్రజలు మార్పు కోరుకోవడాన్ని 2001లోనే గమనించానని పవన్ చెప్పారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థపై మనవైపు ఆశగా వస్తున్న జనాన్ని శక్తిగా మలచుకోవాలన్నారు. 2014లో జనసేన ప్రారంభించాక ఇంతమంది అభిమానం చూరగొనడానికి రాజకీయాలపై ఉన్న వ్యతిరేకతే కారణమన్నా రు. అందరికీ సమానమైన రీతిలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. యువతకు రాజకీయంగా ఎదగాలని ఉన్నా పొలిటికల్ శక్తులు ఎదగనివ్వబోవని, కర్నూలు లాంటి జిల్లాల ప్రజలు.. కుటుంబాల మధ్య నలిగి పోతున్నారని చెప్పారు. అన్నిటినీ దృష్టిలో పెట్టుకుని సుదీర్ఘ ప్రయాణానికి సిద్ధమయ్యానని, 175 స్థానాల్లో ఎలాంటి వారిని పోటీకి నిలపాలన్న దానిపై స్పష్టత కూడా ఉందని తెలిపారు. ఆస్తి పరంగా కాకుండా ఆశయాల్లో గొప్పవారిని నిలబెడతానన్నారు. అందుకే కమిటీల ఏర్పాటుకు కొంత సమయం పడుతోందని వివరించారు. ఈ ఏడాది ఎన్నికలు జనసేనకు మొదటి పోరాటం మాత్రమేనని, ఇదే ఆఖరి పోరాటం కాదని స్పష్టం చేశారు. నిజమైన పోరాటం చేయాల్సి వచ్చినప్పుడు అందరికన్నా తానే ముందుంటానని భరోసా ఇచ్చారు.విద్యార్థి దశ నుంచే ప్రభుత్వాలు బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్ అంటూ కులవ్యవస్థని పెంచి పోషిస్తున్నాయని పవన్ అభ్యంతరం తెలిపారు. తమ పార్టీ ఎట్టిపరిస్థితుల్లోనూ అలా చేయబోదని స్పష్టం చేశారు. విజయవాడలో విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. విద్యార్థుల్లో రాజకీయ చైతన్యం రావాలని, అవకాశం ఉన్నప్పుడల్లా వివిధ సమస్యలపై లోతైన చర్చ జరపాలని సూచించారు. చదువుతోపాటు రాజకీయాలపై ఆసక్తి చూపడం మార్పునకు సంకేతమన్నారు.

జనసేన-లెఫ్ట్ కసరత్తు

జనసేన, వామపక్షాల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు ప్రారంభమయ్యాయి. జనసేనతో తొలి నుంచి మైత్రిని కొనసాగిస్తున్న సీపీఐ, సీపీఎం.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులపై త్వరగా లెక్క తేల్చుకోవాలని నిర్ణయించాయి. ఈ పార్టీల రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, మధు మంగళవారం జనసేన రాష్ట్ర కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌తో సమావేశమయ్యారు. అనంతరం మనోహర్‌తో కలసి మధు, రామకృష్ణ పవన్‌తో సమావేశమయ్యారు. ఉత్తరాంధ్ర జి ల్లాల్లో తగినంత గౌరవాన్ని ఇవ్వాలన్నారు. ఇప్పటి నుంచే అభ్యర్థులను ఖరారు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. వారి అభిప్రాయాలను ఆలకించిన పవన్.. సంక్రాంతి తర్వాత మరోసారి భేటీ అవుదామన్నారు. తమకు వామపక్షాలంటే గౌరవం ఉందన్నారు.

హోదా అడిగితే సస్పెండ్ చేస్తారా..?

▸ రిపబ్లిక్ వేడుక శకటంలోనూ ఏపీకి కేంద్రం అన్యాయం

▸ టీడీపీకి 25 ఎంపీలను ఇస్తే ప్రధానిని బాబే నిర్ణయిస్తారు

▸ రాష్ట్రంలో అభివృద్ధి జగన్‌కు కనిపించదా? : లోకేశ్

కర్నూలు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): 'ప్రత్యేక హోదా కోసం పార్లమెంట్‌లో మన ఎంపీలు పోరాడితే సస్పెండ్ చేశారు. ఇదెక్కడి న్యాయం..? మోదీ గారూ... కళ్లు తెరవండి. మీరు గుజరాత్‌కు మాత్రమే ప్రధాని కాదు. మొత్తం భారతదేశానికి ప్రధాని అని గుర్తించండి' అని ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కర్నూలు జిల్లా కోసిగిలో జరిగిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలో సీఎం చంద్రబాబుతో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంటులోకి రాకుండా ఎంపీలను సస్పెండ్ చేశారని, పరిశ్రమల కోసం దావోస్ వెళదామంటే అనుమతులు నిరాకరిస్తున్నారని విమర్శించారు. చివరికి.. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ శకటం కూడా పెట్టుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. అందుకే... వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 25మంది ఎంపీలనూ టీడీపీ తరఫున గెలిపించి ఇవ్వాలని, అప్పుడు ప్రధానమంత్రి ఎవరో చంద్రబాబే నిర్ణయిస్తారని లోకేశ్ అన్నారు. అప్పుడు ప్రత్యేక హోదా వస్తుందని, విభజన చట్టంలోని హామీలు కూడా అమలవుతాయని అన్నారు. ఎంపీలతో రాజీనామాలు చేయించిన జగన్ డ్రామా అట్టర్ ఫ్లాప్ అయిందని, దీంతో కోడికత్తితో రెండో డ్రామాను తెరపైకి తెచ్చారని విమర్శించారు. అది కూడా ఫెయిల్ అయిందన్నారు.



'రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ వచ్చి ప్రశంసించారు. ఈ అభివృద్ధి ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత జగన్ కళ్లకు కనిపించదా..?' అని ప్రశ్నించారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఏ ఒక్కరూ తాగునీటితో ఇబ్బంది పడకూడదని సీఎం తనకు చెప్పారని లోకేశ్ వివరించారు. సీఎం లక్ష్యాలకు అనుగుణంగా రూ.22వేల కోట్లతో జలధారకు శ్రీకారం చుట్టామన్నారు. కర్నూలు జిల్లా కోసిగిలో ఈ పథకానికి భూమి పూజ చేయడం మరవలేని అనుభూతి అని లోకేశ్ వ్యాఖ్యానించారు.



చివరిదాకా రహస్యం!

- కేబినెట్లోకి వచ్చేవరకు మంత్రులకే తెలియదు
- యూపీఏ కాలం నాటి నివేదికే ప్రాతిపదిక
- అగ్రవర్ణాల ఆగ్రహమే పార్టీ ఓటమికి కారణం
- నోటా ఓట్లతో పరిస్థితిని గ్రహించిన బీజేపీ
- ఎన్నికల్లో బ్రహ్మాస్త్రంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు

న్యూఢిల్లీ, జనవరి 8: ఆర్థిక బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లనే సంచలన నిర్ణయంతో లోక్‌సభ ఎన్నికల ముందు విపక్షంలో కలకలం సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీ బిల్లుకు కేబినెట్ ఆమోదం పొందేవరకు విషయాన్ని అత్యంత రహస్యంగా ఉంచారు. కేంద్ర మంత్రివర్గ సమావేశానికి సంబంధించి మూడు రోజుల క్రితమే కేబినెట్ నోట్ రూపొందించినా అందులో రిజర్వేషన్ల ప్రస్తావన లేదు. మిలిటరీ స్థాయి రహస్యాన్ని పాటించారు. లీకులు జరగకుండా చూడటానికి కేబినెట్ సమావేశంలో మాత్రమే ఈ విషయం చెప్పారు. మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో పరాజయం తర్వాత కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టడానికి బ్రహ్మాస్త్రం కోసం ఎదురు చూస్తున్న బీజేపీకి యూపీఏ హయాంలో వేసిన ఒక కమిషన్ నివేదిక కలిసి వచ్చింది. ఈబీసీలకు పది శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని మేజర్ జనరల్ ఎస్సార్ సిన్హో కమిషన్ 2010లో సిఫార్సు చేసింది. పలు ఇతర చర్యలను సూచించింది. దాన్నే మోదీ సర్కారు వెలికి తీసింది. కేబినెట్ నిర్ణయానికి యూపీఏ నివేదికనే ప్రాతిపదికగా తీసుకుంది. నిజానికి 2013లోనే యూపీఏ ప్రభుత్వం ఈ నివేదిక ఆధారంగా ఈబీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని భావించింది. సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితి దాటాలంటే రాజ్యాంగ సవరణ అవసరమని న్యాయ సలహా రావడంతో వెనక్కి తగ్గింది. బీజేపీ సర్కారు మాత్రం రాజ్యసభలో తగినంత బలం లేకున్నా రాజ్యాంగ సవరణకు వెనకడుగు వేయలేదు. అన్ని పక్షాలూ సహకరిస్తాయని మోదీ గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇప్పటివరకు వచ్చిన రాజకీయ స్పందనలు కూడా అదే విధంగా ఉన్నాయి. గత ఏడాది జూలైలోనే మోదీ సర్కారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ఆలోచన చేసింది. అయితే, అప్పటికే అది వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించే కార్యక్రమంలో ఉంది. ఈ నిర్ణయం తనకు ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో రాజకీయంగా భారీ మేలు చేకూర్చుతుందన్న ధీమాతో ఉన్న బీజేపీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తాత్కాలికంగా పక్కనబెట్టింది. ఆ తర్వాత ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయింది. ఇందుకు కారణం అగ్రవర్ణాల్లో నెలకొన్న ఆగ్రహమేనని అంతర్గత విశ్లేషణల్లో తేలింది. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో అగ్రవర్ణాల ఆగ్రహం కారణంగానే పార్టీ ఓడిపోయింది. రాష్ట్రంలో నోటాకు 1.5 శాతం ఓట్లు పడ్డాయి. బీజేపీ-కాంగ్రెస్‌ల మధ్య ఓట్ల శాతంలో తేడా కేవలం 0.1 శాతమే. నోటాకు వేసిన 1.5 శాతం మందిలో ఎక్కువ మంది బీజేపీ సానుభూతిపరులైన అగ్రవర్ణాల వారేనని కాషాయ దళం అంచనా వేసింది. రాజస్థాన్‌లోనూ నోటాకు 1.3 శాతం ఓట్లు పడ్డాయి. వీరంతా బీజేపీకి నిరసన తెలిపేందుకు నోటాకు వేసిన అగ్ర వర్ణాల వారేనని సంఘ్ పరివార్ అంచనాకు వచ్చింది. మాజీ ఉద్యోగ నేతలు బీజేపీకి వ్యతిరేకంగా అగ్రవర్ణాలు నడిపిన ఉద్యమానికి నేతృత్వం వహించారు.

30 ఏళ్ల పురిటినొప్పులు!

ఈబీసీ రిజర్వేషన్లకు వీపీసింగ్ హామీ.. తొలిసారి 10 శాతం కోటా ఇచ్చిన పీవీ
కొట్టేస్తూ 50% నిబంధన తెచ్చిన సుప్రీం.. రెండు కమిషన్లు వేసిన వాజ్‌పేయి
మన్మోహన్ హయాంలో మరో కమిషన్ .. పది శాతం రిజర్వేషన్‌కు అంతా మద్దతు



ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు 30 ఏళ్ల క్రితమే ప్రయత్నాలు జరిగాయి. మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా 1990లో ఓబీసీ రిజర్వేషన్లు ప్రకటించిన నాటి ప్రధాని వీపీ సింగ్ తర్వాత ఎగసిన రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమానికి బెంబేలెత్తి పోయారు. ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తానని హామీ ఇచ్చారు.



1991లో పీవీ నర్సింహారావు ప్రధాని అయ్యారు. ఆయన ఉద్యమాలకు వెరవకుండా ఓబీసీ రిజర్వేషన్లను అమలు చేశారు. అదే సమయంలో అగ్రవర్ణాలను శాంతింపజేసేందుకు పది శాతం ఈబీసీ రిజర్వేషన్లను ప్రకటించారు. రిజర్వేషన్ల పరిధిలోకి రాని వర్గాలకు ఈ రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం ఆఫీస్ మెమొరాండం జారీ చేశారు. దాన్ని సుప్రీంకోర్టు కొట్టేసింది. రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని ఇందిరా సాహనీ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.



ఆ తర్వాత 2003లో వాజ్‌పేయి హయాంలో కదలిక వచ్చింది. ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంపై వాజ్‌పేయి సర్కారు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. అద్వాణీ, జశ్వంత్‌సింగ్, అరుణ్ జైట్లీ, సత్యనారాయణ జతియా, నితీశ్ కుమార్ సభ్యులుగా ఉన్న ఈ బృందం విస్తృత సంప్రదింపులు జరిపింది. 2004లో ఎన్నికలకు కేవలం 3 నెలల ముందు జనవరిలో వాజ్‌పేయి సర్కారు మరోసారి ఈబీసీ రిజర్వేషన్ల మీద దృష్టి సారించింది. బాల్మికి ప్రసాద్‌సింగ్ నేతృత్వంలో నలుగురు సభ్యుల కమిషన్ వేసింది. అది నివేదిక ఇవ్వకముందే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.



మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రి అయ్యాక 2006లో ఇదే అంశంపై మరో కమిషన్ వేశారు. రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి ఈబీసీలను గుర్తించడంపై మార్గదర్శకాలు రూపొందించడం ఈ కమిషన్‌కు అప్పగించిన బాధ్యత. మేజర్ జనరల్ ఎస్ఆర్ సిన్హో నేతృత్వంలోని కమిషన్ నాలుగేళ్ల ఆలస్యంగా 2010లో నివేదిక ఇచ్చింది. జనరల్ కేటగిరీలోని పేదలకు రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకోసం రాజ్యాంగ సవరణ చేయాలని సూచించింది. ఆదాయం పన్ను చెల్లించని వారంతా జనరల్ కేటగిరీ పేదల కిందకు వస్తారని సూత్రీకరించింది. దేశంలో ఆరు కోట్ల మంది ఈబీసీలు ఉంటారని, వారిని ఓబీసీల తరహాలో చూడాలని సూచించింది. 2013లో ఎన్నికల ముందు ఈబీసీ రిజర్వేషన్ల ప్రతిపాదన కాంగ్రెస్ పెద్దల ముందుకు వచ్చింది. పార్లమెంటు ఉభయ సభలతో పాటు అన్ని రాష్ట్రాల ఆమోదం కావాలన్న అభిప్రాయం వచ్చేసరికి వెనక్కి తగ్గింది.

- న్యూఢిల్లీ

ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ రిజర్వేషన్లు

10 శాతం ఈడబ్ల్యూఎస్‌లకు ఇవ్వాలి.. 124వ సవరణ బిల్లులో కేంద్రం ప్రతిపాదన

- అమలుకు అదనంగా 10 లక్షల సీట్లు!
- విధివిధానాలు ఖరారు చేస్తున్న హెచ్చార్డీ

న్యూఢిల్లీ, జనవరి 8: ఆర్థికంగా బలహీన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్‌లకు) 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన 124వ రాజ్యాంగ సవరణ బిల్లులో కేంద్రం ఓ కీలక ప్రతిపాదన చేసింది. ప్రైవేటు విద్యాసంస్థల్లో సైతం ఈడబ్ల్యూఎస్‌లకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఇన్నాళ్లూ ఈ రిజర్వేషన్ అంశం ప్రైవేటును తాకలేదు. కేవలం విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు సంస్థలు కూడా ఒకటో క్లాసులో 25 శాతం సీట్లను ఆర్థికంగా వెనకబడ్డ వర్గాలకు ఇవ్వాలన్న నిబంధన ఉంది. దానిపై అనేక కోర్టు కేసులు సాగుతున్నాయి కూడా! ప్రస్తుతం దేశంలో ఉన్న 51,000 పైచిలుకు విద్యాసంస్థల్లో 70 శాతం ప్రైవేటు రంగంలోనే ఉన్నాయి. ఆలిండియా సర్వే ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్‌ఈ) 2017-18 నివేదిక ప్రకారం దేశంలో 903 విశ్వవిద్యాలయాలు, 39,000 కాలేజీలు, 10వేల స్వతంత్ర విద్యాసంస్థలు ఉన్నాయి. వీటిలో 70 శాతం ప్రైవేటు యాజమాన్యాలవే. మూడున్నర కోట్ల మంది అభ్యసిస్తున్న ఈ విద్యాసంస్థల్లో ఇక మీదట పదిశాతం ఆర్థికంగా వెనకబడ్డ వర్గాలకు కేటాయించాలి. ఈ నిబంధనను ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యతిరేకించే అవకాశం ఉందంటున్నారు. ఎందుకంటే ఇంతవరకూ ఈ ప్రైవేటు సంస్థలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు కూడా అమలు చేయలేదు. విద్యాహక్కు చట్టాన్ని సైతం బేఖాతరు చేసిన ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నత విద్య విషయంలో రిజర్వేషన్ ఎందుకు అమలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ విద్యాసంస్థలు కొత్త నిబంధనను అమలు చేసేట్లు చూసే బాధ్యతను మానవ వనరుల అభివృద్ధి శాఖ (హెచ్చార్డీ)కు అప్పగించారు. ప్రస్తుతం ఈ సంస్థ విధివిధానాల ఖరారులో నిమగ్నమయ్యింది. కోటా అమలు చేయాలంటే అన్ని విద్యాసంస్థల్లో సీట్ల సంఖ్య పెంచాలి. దాదాపు 10 లక్షల సీట్లు పెంచాల్సి ఉంటుంది. యూజీసీ గుర్తింపు ఉన్న అన్నివిశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, ఐఐఎంలు, ఇతర ఉన్నతస్థాయి సాంకేతిక సంస్థలు.. ప్రభుత్వ రంగంలో ఉన్నవి గానీ, ప్రైవేటువి గానీ ఈడబ్ల్యూఎస్‌లకు పది శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే. ఆ మేరకు ఆయా సంస్థలకు ఉన్న అభ్యంతరాలను పరిగణించి తగు పరిష్కారం చూపాలి" అని హెచ్చార్డీ వర్గాలు తెలిపాయి. కాగా.. ప్రైవేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాల్సిందిగా ప్రభుత్వం పట్టుపట్టజాలదని సుప్రీంకోర్టు 2005లోనే తేల్చిచెప్పింది. "ప్రభుత్వ సాయం మీద ప్రైవేటు విద్యాసంస్థలు ఆధారపడి లేనపుడు ప్రభుత్వం రూపొందించిన రిజర్వేషన్లను మాత్రం ఎలా అమలు చేయగలవు? ప్రతిభ కాకుండా ప్రభుత్వం కోరినట్లు రిజర్వేషన్లు ఇవ్వాలంటే సాధ్యం కాదు. అసలు రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వం ప్రైవేటు మీద రుద్దలేదు" అని 2005 ఆగస్టు 13న జస్టిస్ ఆర్‌సీ లహోటీ స్పష్టం చేశారు. ప్రైవేటు వృత్తి విద్యా కళాశాలల్లో రిజర్వేషన్ల నిమిత్తం కేంద్రం తెచ్చిన చట్టాన్ని సవాలు చేస్తూ ప్రైవేటు యాజమాన్యాలు దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ తీర్పును ఇచ్చారు. అంతేకాక ఇది అన్‌ఎయిడెడ్, నాన్-మైనారిటీ సంస్థలకు వర్తిస్తుందని చాలా స్పష్టంగా వివరించారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ సభ్యుడు కేవీ థామస్ లోక్‌సభ చర్చలో కేంద్రాన్ని నిలదీశారు. ప్రైవేటు సంస్థలను ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని ఎలా ఒప్పిస్తారని అడిగారు. తమకు కూడా రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఇతర వర్గాలు ప్రశ్నిస్తే వాటికి ఏం బదులిస్తారో చెప్పాలని నిలదీశారు.





లోక్‌సభలో ఈడబ్ల్యూఎస్ బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ సభ్యులు

కొత్త కోటా

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో కనిపించింది. ఒకటి రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కినా.. సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. అందుకే, బిల్లుకు అనుకూలంగా 323 ఓట్లు పడితే.. వ్యతిరేకంగా కేవలం ముగ్గురు మాత్రమే ఓటేశారు. తద్వారా, రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 15, 16లకు మరోసారి సవరణలు చేశారు. బిల్లు చట్టబద్ధత కోసం ఆ రెండు ఆర్టికల్స్‌లోనూ ఆరో క్లాజును చేర్చారు. జనరల్ కేటగిరీలో ఆర్థికంగా వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. కాగా, కేంద్ర కేబినెట్ సోమవారం ఆమోదించిన ఈడబ్ల్యూఎస్ బిల్లును కేంద్ర మంత్రి తావర్‌చంద్ గెహ్లాట్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లులోని అంశాలను ఆయన వివరించారు. మోదీ ప్రవచించే 'అందరి కోసం, అందరి వికాసం' దిశగా ముందడుగు అని అభివర్ణించారు. అనంతరం, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడారు. వివిధ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఇవి కుల రిజర్వేషన్లు కాదని, సుప్రీం కోర్టు నిర్దేశించిన 50 శాతం కోటా పరిమితిలోకి రావని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తరఫున తొలుత కేవీ థామస్ మాట్లాడారు. బిల్లుకు మద్దతు ఇస్తూనే బీజేపీ చిత్తశుద్ధిపై సందేహాలు వ్యక్తం చేశారు. అయితే, ఈడబ్ల్యూఎస్ బిల్లును అన్నాడీఎంకే వ్యతిరేకించింది. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరింది. బిల్లును వ్యతిరేకిస్తూ వాకౌట్ చేసింది. సభలో అన్నాడీఎంకే, మజ్లిస్ మినహా మిగిలిన పార్టీలన్నీ ఈడబ్ల్యూఎస్ బిల్లుకు మద్దతు ఇస్తూనే.. ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చిన తీరును తప్పుబట్టాయి. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హడావుడిగా బిల్లును తెచ్చాయని, ఇది ఎన్నికల గిమ్మిక్కు అని, న్యాయ వివాదంలో చిక్కుకుంటుందని అభిప్రాయపడ్డాయి. అయినా, గతానికి భిన్నంగా, నిరసనలు, ఆందోళనలకు తావు లేకుండా ఐదు గంటలపాటు అర్థవంతమైన చర్చ జరిగింది. పలువురు ప్రతిపక్ష సభ్యుల సందేహాలకు కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి తావర్ చంద్ గెహ్లాట్ జవాబు ఇచ్చారు. సుప్రీం కోర్టు కూడా ఈ బిల్లును ఆమోదిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ విధానం, ఉద్దేశం మంచివని, దేశ ప్రయోజనాలే లక్ష్యంగా తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయమని, అన్ని పార్టీలూ దీని ఆమోదానికి సహకరించాలని కోరారు. చివరిగా, బిల్లుకు ఓటింగ్ నిర్వహించారు. లోక్‌సభలో మొత్తం 545 మంది సభ్యులు ఉండగా.. 326 మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు మాత్రమే వ్యతిరేకంగా ఓటు వేశారు. దాంతో, ఈడబ్ల్యూఎస్ బిల్లును లోక్‌సభ ఆమోదించినట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. శీతాకాల సమావేశాలు ముగిశాయని, లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. బిల్లును ఆమోదించినపుడు ప్రధాన మంత్రి మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇద్దరూ సభలోనే ఉన్నారు. కానీ, ఇద్దరూ బిల్లుపై మాట్లాడకపోవడం విశేషం. లోక్‌సభ ఆమోదంతో బిల్లు రాజ్యసభకు చేరనుంది. బుధవారమే దీనిని రాజ్యసభలో ప్రవేశపెట్టి చర్చిస్తారు. దాదాపు అన్ని పార్టీలూ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో, రాజ్యసభలో ఆమోదం కూడా లాంఛనమే!



ఈడబ్ల్యూఎస్ కోటా రాజ్యాంగవిరుద్ధం

- న్యాయ నిపుణుల అభిప్రాయం
- ఆర్థిక వెనకబాటును ఎలా నిర్వచిస్తారు?
- కశ్మీర్లో, ఈశాన్యంలో వెనకబాటు విభిన్నం

న్యూఢిల్లీ, జనవరి 8: ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని కొందరు న్యాయనిపుణులు అభిప్రాయపడ్డారు. ఇది నిరుద్యోగ సమస్యను ఎలా పరిష్కరిస్తుందో ప్రభుత్వం చెప్పాలని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ ప్రశ్నించారు. 'ఇందిరా సహనీ కేసులో సుప్రీం కోర్టు మొత్తం పరిమితిని 50 శాతంగా నిర్దేశించింది. అయితే ఇది తప్పనిసరి కాదు. దీనికి పైన రిజర్వేషన్లు కల్పించే అవకాశాలు రాజ్యాంగమే కల్పించింది. కానీ ఇపుడు సుప్రీంకోర్టు ముందున్న ప్రశ్నల్లా అసలు ఈ రిజర్వేషన్ సహేతుకమేనా? ఈ పదిశాతానికి అనుమతి ఇవ్వడం రాజ్యాంగపరంగా చెల్లుతుందా" అనేది అని ఆయన పేర్కొన్నారు. "రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్థిక వెనకబాటుతనం ప్రాతిపదిక కాదు. ఇందిరా సహనీ కేసులో మొత్తం 9 మంది జడ్జీలకు గాను ఆరుగురు ప్రమోషన్లలో ఎస్టీఎస్టీలకు రిజర్వేషన్లకు అనుమతి ఇచ్చారు. మిగతా ముగ్గురూ మాత్రం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లకు ఆర్థిక కారణాలు ప్రాతిపదిక అవ్వాలి తప్ప ఇతరత్రా అంశాలు కావని అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. 50 శాతం పరిమితిని సుప్రీంకోర్టే విధించింది. దాన్ని దాటి అదనంగా దీన్ని కల్పించడం కుదరదు" అని మరో సీనియర్ లాయర్ రాజీవ్ ధవన్ పేర్కొన్నారు. సంపన్న శ్రేణి (క్రీమీ లేయర్) అన్నది తొలగిస్తేనే ఆర్థిక వెనకబడ్డ వర్గాలకు రిజర్వేషన్లు సాధ్యమని మరో సీనియర్ న్యాయవాది అజిత్ సిన్హా అభిప్రాయపడ్డారు. "ఆర్థికంగా వెనకబడ్డారన్న కారణం మీద అగ్రవర్ణాలైన మరాఠాలకు ఇప్పటికే దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వం 16 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఇపుడు ఆ రిజర్వేషన్లు ఎత్తేస్తారా. లేక కేంద్రం చేసిన చట్టాన్ని విస్మరించి తమ చట్టాన్ని కొనసాగిస్తారా? ఏదనేది కోర్టులో తేలుతుంది" అని సీనియర్ న్యాయవాది, మహారాష్ట్ర ప్రభుత్వ మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీహరి ఎనే ప్రశ్నించారు. "ఆర్థిక వెనుకబాటుతనం అనేది ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటుంది. కశ్మీర్లో ఉన్నది ఈశాన్యంలో ఉండదు. ఈశాన్యంలో ఉన్నది దక్షిణాదిన ఉండదు. కేంద్ర ఉద్యోగాల విషయంలో ఈ ఆర్థికవెనుకబాటుకు ఏ ప్రాతిపదిక అనుసరిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు.

ఆదేశిక సూత్రాల మేరకే...!

- ఈడబ్ల్యూఎస్‌ల రిజర్వేషన్లపై కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 8: సమాజంలో ఆర్థికంగా బలహీనవర్గాల (ఈడబ్ల్యూఎస్) వారు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సంపన్న వర్గాలతో పోటీపడలేకపోతున్నారని, ఫలితంగా ఉన్నతవిద్య వారికి అందకుండా పోతోందని, ప్రభుత్వ ఉద్యోగాలూ రావట్లేదని కేంద్రం అభిప్రాయపడింది. బిల్లు ప్రకారం రాజ్యాంగంలోని 15 వ అధికరణంలో ఇప్పటికే ఉన్న 5 నిబంధనలకు తోడు మరో నిబంధన చేర్చారు. ఈ ఆరో నిబంధనేంటంటే.. "(ఎ) ఈ అధికరణంలోని 4, 5 క్లాజుల్లో ప్రస్తావించిన వర్గాలు కాకుండా ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాల అభ్యున్నతికి ఏ ప్రత్యేక చర్య అయినా ప్రభుత్వం తీసుకోవచ్చు (బి) ఆర్థిక బలహీన వర్గాలకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో (ఎయిడెడ్ గానీ అన్‌ఎయిడెడ్ గానీ) ప్రవేశం విషయంలో మొత్తం సీట్లలో పదిశాతం రిజర్వేషన్ కల్పించాలి. ప్రస్తుత రిజర్వేషన్లకు ఇది అదనం. మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రవేశానికి సంబంధించి ఆర్టికల్ 30(1)లో పేర్కొన్న వాటికి ఇది వర్తించదు" అని స్పష్టం చేశారు. దానికింద ఓ వివరణ ఇస్తూ 'ఆర్థిక బలహీన వర్గాలనే వాటికింద ఏమేం వస్తాయి అనేది కుటుంబ ఆదాయం, ఇతరత్రా అంశాల ప్రాతిపదికన ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్ణయిస్తుందని" కూడా బిల్లులో పేర్కొన్నారు. అదే విధంగా ఆర్టికల్ 16 కింద కూడా అదనంగా ఓ నిబంధన (క్లాజ్-6) చేర్చారు. దీని ప్రకారం- 'వివిధ నియామకాల్లో ఆర్థికంగా బలహీనవర్గాల వారికి మొత్తం పోస్టుల్లో పదో శాతం కేటాయించాలి. ఇవి ప్రస్తుత రిజర్వేషన్లకు అదనం. ఇదే అధికరణం కింద- నాలుగో నిబంధనల్లో పేర్కొన్న వర్గాలు కాకుండా అదనంగా ఈ ఈబీసీ వర్గాలకు కేటాయించాలి' ప్రస్తుతం ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారు స్తోమత లేని కారణంగా సంపన్న వర్గాలతో పోటీపడలేకపోతున్నారు. వారు ఉన్నత విద్యకు వెళ్లలేకపోతున్నారు. అదే విధంగా ప్రభుత్వోద్యోగాలు కూడా వారికి రావడం లేదు. "సామాజిక, విద్యాపరమైన వెనకబాటు వర్గాలకు చెందిన వారు" అనే కారణం మీద ఆర్టికల్ 15 లోని 4, 5 నిబంధనల్లో పేర్కొన్న వర్గాలు, ఆర్టికల్ 16 లోని 4వ నిబంధనలో పేర్కొన్న వర్గాల వారికి మాత్రమే రిజర్వేషన్లు అందుతున్నాయి. ఈబీసీలకు ఈ రకమైన వెనకబాటుతనం లేకపోవడం వల్ల వారికి అవకాశాలు దక్కడం లేదు. దాన్ని నివారించడానికే ఈ రిజర్వేషన్లు" అని కేంద్రం తన బిల్లులో పేర్కొంది. అంతేకాదు.. "రాజ్యాంగంలోని 46వ అధికరణంలో విశదీకరించిన ఆదేశిక సూత్రాలననుసరించి సమాజంలోని విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడాలి. వారికి సామాజికంగా అన్యాయం జరక్కుండా, వారు దోపిడీకి గురి కాకుండా చూడాలి. ఇది ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు, ఇతర నిమ్న వర్గాలను ఉద్దేశించి పేర్కొన్నారు. 2005లో రాజ్యాంగానికి 93వ సవరణ చేస్తూ ఆర్టికల్ 15 లో 4, 5 నిబంధనలను, ఆర్టికల్ 16లోని 4వ నిబంధనను చేర్చారు. ఎస్సీ, ఎస్టీలు, నిమ్నవర్గాల వారు విద్యాపరంగా, సామాజికంగా అభ్యున్నతి సాధించేలా చేశారు. కానీ ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాల వారిని ఆనాడు పట్టించుకోలేదు. అంచేత ఆర్టికల్ 46వ అధికరణంలో పేర్కొన్న ఆదేశిక సూత్రాల స్ఫూర్తిని కాపాడేందుకు ఇది అవసరం" అని ప్రభుత్వం బిల్లులో వివరించింది.



ఆర్టికల్ 15 (4, 5), ఆర్టికల్ 16 (4) ఏంటి?

ఆర్టికల్ 15(4) ప్రకారం... సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల లేదా ఎస్సీలు, ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వం ఏ చర్య అయినా తీసుకోవచ్చు. అంటే ఆయా వర్గాల అభివృద్ధి నిమిత్తం ఏ చర్యకైనా ఈ అధికరణ వీలు కల్పిస్తుంది. ఆర్టికల్ 29 (2)కు కూడా ఇదే వర్తిస్తుంది. ఆర్టికల్ 15 (5) ప్రకారం... సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడ్డ వర్గాలు, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వం వారికి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రవేశానికి గాను ఎలాంటి చర్య అయినా తీసుకోవచ్చు.

ఆర్టికల్ 16 ప్రకారం ఉద్యోగావకాశాల్లో సమానత్వం పాటించాలి.

16 (4) ప్రకారం.. పభుత్వ విభాగాల్లో నిమ్న వర్గాలకు నియామకాల్లో సరైన ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం భావించినపుడు నియామకాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించవచ్చు. దానికి ఈ అధికరణ అడ్డుకాదు.

పన్నుల వరాలు!

(మొదటి పేజీ తరువాయి)

ఓటుబ్యాంకైన అర్బన్ మధ్యతరగతికి పెద్ద ఎత్తున ఊరట కల్పించాలని ప్రభుత్వం తలపోస్తోంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఏ వర్గాన్నీ విడిచిపెట్టకుండా అందరికీ మెచ్చేలా ప్రజాకర్షక బడ్జెట్‌ను (ఓటాన్ అకౌంట్) ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం మధ్యతరగతి వినియోగదారులకే కాకుండా వ్యాపార వర్గాలను కూడా సంతృప్తి పరిచేలా కస్టమ్స్ సుంకాల తగ్గింపను కూడా జైట్లీ ప్రకటించవచ్చని అంటున్నారు. సాధారణంగా గతంలో ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన అన్ని బడ్జెట్లలోనూ వరాలు సర్వసాధారణంగా ఉండేవి. ముఖ్యంగా పరోక్ష పన్నులపై అప్పటి ఆర్థికమంత్రులు దృష్టి పెట్టేవారు. కానీ జీఎస్టీ రాకతో పరోక్ష పన్నుల వ్యవస్థకు చెల్లుచీటీ పడింది. జీఎస్టీ కూడా చాలా వరకూ భారంగా మారడంతో ప్రభుత్వం క్రమేణా శ్లాబులు తగ్గించుకుంటూ వచ్చింది. అనేక వస్తువులు, సేవలపై కాంగ్రెస్ హయాంలో 30 శాతానికి పైగా పన్ను ఉండేదని, తాము 18 శాతానికి తగ్గించామని ఆయన ఈ మధ్యే చెప్పారు. దీన్ని మరింతగా అంటే 15 శాతానికి తగ్గిస్తామని కూడా ప్రధాని స్వయంగా ప్రకటించారు. అంటే జీఎస్టీ రూపేణా ఊరటను కూడా కేంద్రం ప్రకటించబోతోందన్నది సుస్పష్టం. గృహ రుణాలపై వడ్డీ రేట్లు ప్రస్తుతం 8.5 శాతానికి పైనే ఉన్నాయి. వీటిని తగ్గించడం, రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమివ్వడం తమ ప్రాథామ్యాల్లో ఉన్నాయని ఆర్థికశాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

అందరూ అర్హులే?



న్యూఢిల్లీ, జనవరి 8: ఆర్థిక బలహీన వర్గాల రిజర్వేషన్ వర్తించే వారు ఎంత మంది ఉంటారన్న చర్చ ఇప్పుడు దేశ వ్యాప్తంగా జరుగుతోంది. తాజా బిల్లు ప్రకారం ఎనిమిది లక్షల రూపాయల్లోపు ఆదాయం, ఐదెకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న వారు ఈ రిజర్వేషన్‌కు అర్హులు. ఈ అర్హతా ప్రమాణాల ప్రకారం దాదాపు ప్రజలంతా ఈ రిజర్వేషన్ వచ్చే అవకాశమున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

ఐదు ఎకరాల లోపు భూమి

2018లో విడుదల చేసిన 2015-16 వ్యవసాయ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే మొత్తం రైతులలో 86 శాతం మందికి ఐదెకరాల్లోపు భూములే ఉన్నాయి. వీరంతా ఈ రిజర్వేషన్‌కు అర్హత పొందుతారు. దేశంలో 14.57 కోట్ల మంది రైతులు ఉంటే, అందులో ఐదెకరాల్లోపు భూమి ఉన్నవారు 12.56 కోట్ల మంది. ఇది మొత్తం రైతులలో 86.5 శాతానికి సమానం.

రూ.8 లక్షలలోపు ఆదాయం

ఆదాయ పరిమితిని పరిగణనలోకి తీసుకుంటే, దేశ ప్రజల్లో 99 శాతం మందికి ఎనిమిది లక్షల్లోపే ఆదాయం ఉంది. రూ.8 లక్షలలోపు ఆదాయం ఉండాలంటే నెలవారీ ఆదాయం సుమారు రూ.66,666 వేల లోపు ఉండాలి. జాతీయ నమూనా సర్వే సంస్థ (ఎన్ఎస్ఎస్‌వో) 2011-12 నివేదిక ప్రకారం 95 శాతం కుటుంబాల ఆదాయం నెలకు రూ.23,375 రూపాయలే ఉంది. 99 శాతం కుటుంబాల ఆదాయం 48.833 శాతం మాత్రమే ఉంది. ఈ లెక్కన 66 వేల ఆదాయం మార్కు దాటిన వాళ్లు అర శాతం కూడా ఉండరు. ఇంట్లో ఐదుగురు కష్టపడే కుటుంబాల ఏడాది ఆదాయం కూడా ఎనిమిది లక్షలు దాటడం లేదు. నాబార్డ్ సర్వే 2016-17 ప్రకారం గ్రామీణ ప్రాంతంలోని అన్ని కుటుంబాలు ఈ రిజర్వేషన్ల పరిధిలోకి వస్తాయి.

ఈడబ్ల్యూఎస్ కోటా ఓకే!

- మరి... మా ప్రతిపాదనల మాటేమిటి?
- కాపు, వాల్మీకి, రజకుల బిల్లులూ ఆమోదించాలి
- కేంద్రానికి చంద్రబాబు డిమాండ్

"ఆర్థిక బలహీనవర్గాల(ఈడబ్ల్యూఎస్)కు పది శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని మేం సమర్పిస్తున్నాం! అదే సమయంలో వాల్మీకులను ఎస్టీలుగా, రజకులను ఎస్సీలుగా ప్రకటించాలని... కాపులను బీసీలుగా పరిగణించి రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రం పంపిన బిల్లులను కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, రాఫెల్ నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే మోదీ సర్కారు ఈడబ్ల్యూఎస్ కోటాను ఆకస్మికంగా తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. "ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ సిఫారసుల మేరకు... వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లును కేంద్రానికి పంపించాం. కాపు రిజర్వేషన్, రజకులను ఎస్సీలుగా ప్రకటించడంపైనా ప్రతిపాదనలు పంపించాం. కానీ... వాటిని కేంద్రం ఆమోదించడం లేదు. వీటి కోసం మీ అందరి తరపున గట్టిగా పోరాడతా" అని బాబు ప్రకటించారు.

రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు

- 10శాతం రిజర్వేషన్లపై ప్రకాశ్ అంబేడ్కర్

అనంతపురం, జనవరి 8(ఆంధ్రజ్యోతి) : ఆర్థిక బలహీనవర్గా (ఈడబ్లూఎస్)లకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న మోదీ నిర్ణయం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన మనవడు, సామాజికవేత్త ప్రకాశ్ అంబేడ్కర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం అనంతపురంలో జరిగిన బహుజన బలిజ ఫ్రంట్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కానీ నాలుగున్నరేళ్ల పాలనలో రిజర్వేషన్‌లకు సంబంధించి కమిటీ గానీ, మంత్రి మండలి నిర్ణయం గానీ లేకపోవడాన్ని తప్పుబడుతున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతోనే ప్రధాని మోదీ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఆర్థిక బలహీన వర్గాలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని దేశవ్యాప్తంగా ఉన్న కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే మోదీ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.

కాపు రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు: ముద్రగడ

అనంతపురం, జనవరి 8(ఆంధ్రజ్యోతి) : కాపులకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు చిత్తశుద్ధి లేదని కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ధ్వజమెత్తారు. మంగళవారం అనంతపురం వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. కాపు రిజర్వేషన్ల అమలుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని, కేంద్రం తుది నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహారాష్ట్రలో ఇప్పుడు 60 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అక్కడ లేని రిజర్వేషన్ల సమస్య ఇక్కడ ఎందుకొచ్చిందో చెప్పాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

సమానత్వ సాధనకే

'ఈడబ్ల్యూఎస్' కోటా

50 శాతం పరిమితిని ఈ బిల్లు ఉల్లంఘించదు.. హృదయపూర్వకంగా మద్దతు పలకండి: జైట్లీ



న్యూఢిల్లీ, జనవరి 8: ఆర్థిక బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు 10 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును మోదీ ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర కేబినెట్ సోమవారం ఆమోదించిన ద కాన్‌స్టిట్యూషన్ (124వ సవరణ) బిల్ 2019ను సమాజ్‌వాదీ పార్టీ నిరసనల మధ్య కేంద్ర మంత్రి తావర్‌చంద్ గెహ్లాట్ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం, బిల్లుపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడారు. ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్ లక్ష్యం సమానత్వాన్ని సాధించడమేనని అన్నారు. 'సమానులను అసమానంగా చూడలేనట్లే, అసమానులనూ సమానంగా పరిగణించలేం' అని ఆయన వ్యాఖ్యానించారు. "సుప్రీం కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితిని ఈడబ్ల్యూఎస్ బిల్లు ఉల్లంఘించదు. కులం ఆధారిత రిజర్వేషన్లకే ఆ పరిమితి. కానీ, ఈ బిల్లు జనరల్ కేటగిరీలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించినది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16ల్లో అసలు ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్ ప్రస్తావన లేదు. ఇటువంటి రిజర్వేషన్ల కల్పనకు గతంలో కేంద్రం, వివిధ రాష్ట్రాలు ప్రయత్నించి విఫలమయ్యాయి. ఎందుకంటే, ఉమ్మడి శాసన నిబంధనలు, నోటిఫికేషన్ల ద్వారా అవి చేశాయి. నిజానికి, ఇందుకు అధికారం ఎక్కడ ఉంది!? అది రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16ల్లో ఉంది. కానీ, అప్పట్లో రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీలు, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వారికి మాత్రమే పరిమితం. ఇందిరా సహానీ తీర్పులో సామాజిక, విద్యాపరంగా వెనకబాటుతనం కులం ఆధారంగా నిర్ధారిస్తారని పేర్కొన్నారు. సుప్రీం నిర్దేశించిన 50% పరిమితి ఆర్టికల్ 16(4)లో పేర్కొన్న కుల రిజర్వేషన్లకు మాత్రమే" అని జైట్లీ చెప్పారు. ఈ బిల్లును పార్లమెంటు ఆమోదిస్తే.. వెంటనే అమల్లోకి వస్తుందని, రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని మూడో భాగంలో సవరణలకు రాష్ట్రాల అంగీకారం అవసరం లేదని స్పష్టం చేశారు. అన్ని విద్యా సంస్థలకు ఈ కోటా వర్తిస్తుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఉద్యోగాల్లో ఇప్పుడు ఈడబ్ల్యూఎస్‌ను కూడా చేర్చవచ్చని తెలిపారు. "ఈడబ్ల్యూఎస్‌లకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ సహా చాలా పార్టీలూ మేనిఫెస్టోల్లో హామీ ఇచ్చాయి. వాటి చిత్తశుద్ధికి ఈ రోజు పరీక్షే" అని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆ అంశాన్ని చదివి వినిపించారు. ఈ కోటా ఎన్నికల గిమ్మిక్కు అని కాంగ్రెస్ విమర్శించిన నేపథ్యంలో.. ఆ పార్టీ మేనిఫెస్టోలోనే 'రిజర్వేషన్ గిమ్మిక్కు' ఉందని ఎద్దేవా చేశారు. పేదల అనుకూల బిల్లును కమ్యూనిస్టులు వ్యతిరేకించడం ప్రపంచంలో ఇదే తొలిసారి అని ఎద్దేవా చేశారు.

ఆర్థిక అశక్తులకు రిజర్వేషన్ ఫలాలు: గెహ్లాట్



మత విశ్వాసాలతో సంబంధం లేకుండా ఇప్పటి వరకూ రిజర్వేషన్ వ్యవస్థ బయట ఉన్న వారంతా ఇప్పుడు ఆర్థిక బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోటా పరిధిలోకి వస్తారని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి తావర్ చంద్ గెహ్లాట్ చెప్పారు. 'ఆర్థిక అశక్తత' కారణంగానే విద్య, ఉద్యోగాలకు ఈడబ్ల్యూఎస్‌లు దూరంగా ఉంటున్నారని, ఇటువంటి ఇబ్బందులు పడుతున్న వారికి తాజా బిల్లుతో లబ్ధి కలుగుతుందని చెప్పారు. మోదీ ప్రవచించిన 'అందరి కోసం, అందరి వికాసం' లక్ష్యానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. మతంతో సంబంధం లేకుండా పేదలంతా ఈ బిల్లుతో లబ్ధి పొందుతారని, ఇది చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు.

పరిమితిని 70% చేయాలి

- బిల్లుపై న్యాయ వివాదాలొస్తాయి
- పునరాలోచించండి: అన్నాడీఎంకే



ఆర్థిక బలహీన వర్గాలకు 10 శాతం కోటా ఇవ్వడానికి ముందే రిజర్వేషన్ల కోటా పరిమితిని 70 శాతానికి పెంచాలని, అన్ని కులాలను ఇందులో చేర్చాలని అన్నాడీఎంకే ఎంపీ తంబిదురై డిమాండ్ చేశారు. "ఆర్థిక బలహీన వర్గాలకు ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నప్పుడు ఇక రిజర్వేషన్ల అవసరం ఏమిటి!? కోటా కల్పిస్తున్నారంటే దానర్థం పథకాలన్నీ విఫలమయ్యాయని! సామాజిక న్యాయం చేయడానికే రిజర్వేషన్లు కావాలి. శూద్రులు ఎవరు!? దీని కారణంగానే మేం శతాబ్దాల తరబడి ఇబ్బందులు పడ్డాం. మా ద్రవిడ ఉద్యమం ప్రారంభమైందే రిజర్వేషన్ కోసం. అందుకే బిల్లుపై పునరాలోచించాలి" అని కోరారు. ఎన్నికల వరకూ ఈ బిల్లుతో లబ్ధి పొందవచ్చని, కానీ, ఇది న్యాయ వివాదాల్లో చిక్కుకుంటుందని అభిప్రాయపడ్డారు.

అన్‌ఎయిడెడ్‌లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు



"ఎయిడెడ్ అయినా అన్ ఎయిడెడ్ అయినా ఓపెన్ కేటగిరీ పరిధిలోకి వచ్చేవారంతా ఈడబ్ల్యూఎస్ కోటా పొందవచ్చని బిల్లులో పేర్కొన్నారు. కానీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు మాత్రం కేవలం ఎయిడెడ్‌లోనే రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. అన్ ఎయిడెడ్ సంస్థల్లో రిజర్వేషన్లు వారికి ఎందుకు అందకుండా చేయాలి?" అని కాంగ్రెస్ ఎంపీ కేవీ థామస్ సర్కారును నిలదీశారు. ఈడబ్ల్యూఎస్ బిల్లుపై చర్చలో కాంగ్రెస్ తరపున తొలుత ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సాయం పొందని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ సంస్థల్లో రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. బిల్లుకు తాము వ్యతిరేకం కాదని, అయితే ప్రభుత్వ తీరు సందేహాలు లేవనెత్తుతోందన్నారు. పీవీ నరసింహారావు హయాంలో 10 శాతం రిజర్వేషన్లను తాము తెచ్చామని, సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు.

ఐజేఎస్ ఏర్పాటు చేయాలి: పాసవాన్



ఇండియన్ జ్యుడీషియల్ సర్వీసెస్ ఏర్పాటు చేయాలని, ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాసవాన్ కోరారు. ఈడబ్ల్యూఎస్ బిల్లుపై ఆయన మాట్లాడుతూ, ఇండియన్ జ్యుడీషియల్ సర్వీసెస్ ఏర్పాటు చేస్తే పారదర్శకత ఉంటుందని, ఏ మతం, ఏ కులానికి చెందిన వారికైనా న్యాయ వ్యవస్థలో స్థానం దక్కుతుందని చెప్పారు. ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు ఉండాలని, ఈ అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూలులో చేర్చాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల ఎత్తుగడ

- కానీ 'రిజర్వేషన్ల'ను స్వాగతిస్తాం: మాయావతి
- బిల్లుకు మద్దతిస్తాం: దేవెగౌడ
- నాలుగున్నరేళ్ల తర్వాత గుర్తొచ్చిందా?: ఒమర్
- రిజర్వేషన్ల పేరిట బీజేపీ మరో నాటకం: చాకో



న్యూఢిల్లీ/లఖ్‌నవూ, జనవరి 8: ఆర్థిక బలహీన వర్గాలకు బీజేపీ సర్కారు ప్రకటించిన 10 శాతం రిజర్వేషన్.. సార్వత్రిక ఎన్నికల ఎత్తుగడేనని బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శించారు. కానీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. 'కేంద్ర నిర్ణయం మంచిదే.. కానీ దీని వెనుక ఉన్న ఉద్దేశం మాత్రం ఆక్షేపణీయం. ఇది పొలిటికల్ గిమ్మిక్కే. ఈ నిర్ణయాన్ని కేంద్రం ముందే తీసుకుని ఉంటే బాగుండేది.' అని అన్నారు. ముస్లింలు, ఇతర బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకుండా ఒక వర్గానికే లబ్ధి చేకూరేలా కేంద్రం నిర్ణయం తీసుకుందని, ఇది అన్యాయమన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇస్తామని ఎస్పీ, బీఎస్పీ ప్రకటించాయి. అయితే రిజర్వేషన్లపై సుప్రీం గీసిన లక్ష్మణ రేఖను ప్రభుత్వం దాటితే.. ఓబీసీలకు 54 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశాయి. ఎన్నికల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ప్రజలను, నిరుద్యోగులను మోసం చేయదుగదా? అని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అనుమానం వ్యక్తంచేశారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్రీయ జనతా దళ్ తెలిపింది. బిల్లుకు మరిన్ని సవరణలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ బిల్లుకు మద్దతిస్తామని జేడీ(ఎస్) అధినేత, మాజీ ప్రధాని దేవెగౌడ తెలిపారు. ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని నాలుగున్నరేళ్ల తర్వాత గుర్తొచ్చిందా? అని జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. బీజేపీ మరో నాటకానికి తెర తీసిందని కాంగ్రెస్ నేత పీసీ చాకో విమర్శించారు.

● 'కోటా'పై మిత్రపక్షాల్లో భిన్నాభిప్రాయాలు

- 100 రోజుల్లో అమలుచేయాలి: ఎస్‌బీఎస్పీ
- కులగణన లేకుండా అమలు ఎలా?: అప్నాదళ్

లఖ్‌నవూ, జనవరి 8: ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్లపై యూపీలోని బీజేపీ మిత్రపక్షాలు అప్నాదళ్(ఎస్), సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్‌బీఎస్పీ) భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. దీంతో లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీకి కొత్త తలనొప్పులు తీసుకొస్తున్నాయి. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లపై సోషల్ జస్టిస్ కమిటీ ఇచ్చిన నివేదికను 100 రోజుల్లోగా అమలు చేయాలని ఎస్‌బీఎస్పీ చీఫ్, కేంద్రమంత్రి ఓం ప్రకాశ్ రాజ్‌భర్ అల్టిమేటం జారీ చేశారు. లేని పక్షంలో సొంతంగానే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తామని హెచ్చరించారు. అయితే కులగణన చేపట్టకుండా కమిటీ ప్రతిపాదనలను ఎలా అమలుచేస్తారని అప్నాదళ్ ప్రశ్నించింది. కులగణన చేయకుండా రిజర్వేషన్లు అమలుచేస్తే వెనుకబడిన వర్గాల మధ్య చిచ్చు రేపినట్లు అవుతుందని కేంద్రమంత్రి అనుప్రియా పటేల్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులను.. వెనుకబడిన, చాలా వెనుకబడిన, అత్యంత వెనుకబడిన వర్గాలుగా విభజించి రిజర్వేషన్లు అమలు చేయాలని ఆ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది.

● వారి రిజర్వేషన్లతో మాకు అన్యాయం: ఎస్సీ, ఎస్టీలు

న్యూఢిల్లీ, జనవరి 8 : ఆర్థికంగా బలహీన వర్గాలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఎస్సీఎస్టీ కార్యకర్తలు, మేధావులు భగ్గుమన్నారు. కేంద్రం వైఖరిని తీవ్రంగా నిరసించారు. ఈ ప్రతిపాదన రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని ఆరోపించారు. ఇదొక చారిత్రాత్మక అవమానత అని, ఈ నిర్ణయంతో తమకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అనేవి పేదరికాన్ని నిర్మూలించే పథకం కాదని, ఏళ్లుగా విద్య, ఉద్యోగాల్లో అన్యాయానికి గురైన వర్గాల ప్రాతినిధ్యమే రిజర్వేషన్లు అని జేఎన్‌యూ ప్రొఫెసర్ వివేక్ కుమార్ అన్నారు.

చిన్నారులపై లైంగిక దాడులకు ఉరే

- పోర్నోగ్రఫీకి మూడేళ్ల జైలు, జరిమానా
- లోక్‌సభలో పోక్సో చట్ట సవరణ బిల్లు



న్యూఢిల్లీ, జనవరి 8: చిన్నారులపై ఘోర మైనరీతిలో లైంగిక దాడులకు పాల్పడే వారికి ఇక నుంచి ఉరిశిక్ష పడేలా ప్రభుత్వం ఒక బిల్లును తీసుకువచ్చింది. లైంగిక నేరాల నుంచి పిల్లల్ని రక్షించే (పోక్సో) చట్టానికి కీలక సవరణలు ప్రతిపాదించింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి వీరేంద్ర కుమార్ మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు ఒక బిల్లును ప్రవేశపెట్టారు. చిన్న పిల్లలతోకూడిన అశ్లీల చిత్రాలు కలిగిఉన్నా, ప్రదర్శించినా శిక్షార్హ నేరంగా పేర్కొంటూ సెక్షన్లు చేర్చారు.

బిల్లులోని ముఖ్యాంశాలివే....

- పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులు, అశ్లీల చిత్రాల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు
- చిన్నారులపై ఘోరమైనరీతిలో లైంగిక దాడికి పాల్పడిన వారికి ఉరిశిక్ష సహా కఠిన శిక్షలు.
- ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయంలో చిన్నారులపై లైంగిక నేరాలలో దోషులకు శిక్షలు.
- బాలికలకు హార్మోన్లు, ఇతర ఇంజెక్షన్లు ఇవ్వడం, వారిపై లైంగిక దాడులు శిక్షార్హ నేరాలే.
- చిన్న పిల్లలతో కూడిన అశ్లీల చిత్రాలను తొలగించకపోయినా, నాశనం చేయకపోయినా, సంబంధిత అధికారులకు తెలపకపోయినా కనీసం రూ.వెయ్యి జరిమానా. ఇదే తప్పు మళ్లీ చేస్తే రూ.5 వేల జరిమానా విధింపు. ఇలాంటి చిత్రాలను ప్రసారం, ప్రచారం చేసినా మూడేళ్ల జైలు లేదా జరిమానా, లేదా రెండూ విధించవచ్చు.

కార్మిక సంఘాలకు చట్టబద్ధ గుర్తింపు!

- 1929 చట్టానికి సవరణ చేస్తూ బిల్లు
- లోక్‌సభ నుంచి కాంగ్రెస్, సీపీఎం వాకౌట్
- కేంద్రం కార్మికుల గొంతు కోస్తోందని ధ్వజం



న్యూఢిల్లీ, జనవరి 8: కార్మిక సంఘాలకు చట్టబద్ధ గుర్తింపు కోసం కొత్త నిబంధనలతో కేంద్రం మంగళవారం లోక్‌సభలో సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లు అమానుషం, రాజ్యాంగవిరుద్ధమంటూ కాంగ్రెస్, సీపీఎం వాకౌట్ చేశాయి. విధాన రూపకల్పనలో కార్మిక సంఘాల ప్రాతినిధ్యానికి ఇప్పటి వరకు చట్టపరమైన విధానం లేదని కేంద్ర మంత్రి సంతోష్ కుమార్ తెలిపారు. ప్రస్తుత చట్టంలో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించినంత వరకే ఉందని తెలిపారు. తొలుత కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ ఈ బిల్లు ప్రభుత్వానికి అపరిమిత అధికారాలు కట్టబెడుతుందని తెలిపారు. దీన్ని కార్మికుల గొంతు కోసే బిల్లుగా సీపీఎం ఎంపీ అనిరుధన్ సంపత్ విమర్శించారు. ఈ బిల్లు అతిపెద్ద నమ్మక ద్రోహమని, కార్మికుల హక్కులను లాగేసుకోవడమేనని సీపీఎం మరో ఎంపీ ఎంపీ రాజేశ్ అన్నారు.

- "త్రైపాక్షిక సంఘాల్లో కార్మికులకు నిజమైన ప్రాతినిధ్యం దక్కుతుంది. ప్రభుత్వం ఏకపక్షంగా కార్మికుల ప్రతినిధులను నామినేట్ చేయలేదు" అన్నది కేంద్రం వాదన. కేంద్ర, రాష్ట్రస్థాయిలో కార్మిక సంఘాల గుర్తింపు వల్ల ఈ పనిని వివిధ శాఖలు వేర్వేరుగా చేయాల్సిన ప్రయాస తప్పుతుంది.
- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ 1926 నాటి కార్మిక సంఘాల చట్టానికి సవరణలు ప్రతిపాదించింది. అయితే కార్మిక సంఘాల గుర్తింపు ప్రక్రియ యాజమాన్యాలు, కార్మికులు స్వచ్ఛందంగా ఆమోదించిన 1958 నాటి 'కోడ్ ఆఫ్ డిసిప్లిన్' ప్రకారం జరుగుతోంది.

దేశంలో డీఎన్‌ఏ డేటా బ్యాంకులు

- ప్రత్యేక బోర్డు అనుమతితో లేబొరేటరీలు
- వ్యక్తుల గుర్తింపునకు డీఎన్‌ఏ టెక్నాలజీ
- వినియోగానికి వీలు కల్పిస్తూ కేంద్రం బిల్లు



న్యూఢిల్లీ, జనవరి 8: వ్యక్తుల గుర్తింపు నిరూపణలో ఇక డీఎన్‌ఏ టెక్నాలజీయే కీలకం.. అంతిమం కానుంది! రానున్న రోజుల్లో జాతీయ, ప్రాంతీయ డీఎన్‌ఏ బ్యాంకులు ఏర్పాటు కానున్నాయి. డీఎన్‌ఏ లేబొరేటరీలూ వెలవబోతున్నాయి. డీఎన్‌ఏ టెక్నాలజీ నియంత్రణ బిల్లు-2018 ఆమోదం పొందితే ఇవన్నీ సాధ్యమే! బాధితులు, నేరగాళ్లు, విచారణ ఖైదీలు, అనుమానితులు, తప్పిపోయినవారు తదితర వ్యక్తుల గుర్తింపు నిర్ధారణ కోసం డీఎన్‌యే పరిజ్ఞానం వినియోగించేందుకు వీలు కల్పించే బిల్లును సైన్స్, టెక్నాలజీ మంత్రి హర్ష వర్ధన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు వ్యక్తి గోప్యతకు భంగమని, స్టాండింగ్ కమిటీ నియమించాలని కాంగ్రెస్ సభ్యుడు శశి థరూర్ డిమాండ్ చేశారు.

బిల్లులో కీలకాంశాలివీ...

- కేంద్రం డీఎన్‌ఏ నియంత్రణ బోర్డు ఏర్పాటు చేస్తుంది. ఈ సంస్థే విధి విధానాలు రూపొందిస్తుంది.
- హోం, రక్షణ, విదేశీ వ్యవహారాలు, మహిళా శిశు సంక్షేమ శాఖలతో పాటు సీబీఐ, ఎన్‌ఐఏలకు ఈ బిల్లు ప్రయోజనకరం. నేర పరిశోధనతో పాటు సంక్లిష్ట కేసుల పరిష్కారానికి దోహదపడుతుంది.
- వ్యక్తి అంగీకారంతోనే డీఎన్‌ఏ నమూనా సేకరించాలి. ఏడేళ్ల జైలు/మరణ శిక్ష పడ్డవారి విషయంలో ఈ నిబంధన వర్తించదు. 60 దేశాల్లో నేర పరిశోధనలో డీఎన్‌ఏ టెక్నాలజీ వినియోగిస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌నూ పెంచాలి: రఘువీరా

హైదరాబాద్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): దేశంలో ఆర్థిక బలహీనవర్గాలకు పది శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్‌పార్టీ స్వాగతిస్తోందని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. అయితే 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం ఉన్న 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను 18.66 శాతానికి.. 7.5 శాతంగా ఉన్న ఎస్టీ రిజర్వేషన్‌ను 10.15 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఇందిరాభవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చడానికే రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. 2011లో బీసీ జనాభా గణన చేపట్టినా, వాటి లెక్కలు బహిర్గతమైతే రిజర్వేషన్‌ను పెంచాలన్న డిమాండ్ వస్తుందనే మరుగున పరిచారని ఆరోపించారు. పార్లమెంటు సమావేశాలు రెండు రోజుల్లో ముగియనున్న సమయంలో మోదీ ఈ నిర్ణయాన్ని ప్రకటించడం ఎన్నికల ఎర అని, అంతేకానీ అగ్రవర్ణాలపై ప్రేమతో కాదని అమరావతిలో విడుదల చేసిన ఓ ప్రకటనలో రఘువీరా విమర్శించారు. ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీబీఐ డైరెక్టర్ అలోక్‌వర్మ తొలగింపుపై ప్రధాని మోదీకి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని, ఆయన జాతికి క్షమాపణలు చెప్పాలని రఘువీరా డిమాండ్ చేశారు.

ఈడబ్ల్యూఎస్ కోటా అభినందనీయం: సోము

రాజమహేంద్రవరం, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): 'ఆర్థిక బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మోదీ నాయకత్వంలోని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం అభినందనీయం.. కాపులకు అద్భుత న్యాయం జరుగుతుంది' అని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఈ రిజర్వేషన్లతో కాపులకు అద్భుతమైన న్యాయం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆత్మాభిమానం లేదని, ఆత్మ కూడా లేదని.. పదవిపై అభిమానం మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. 'లక్ష్మీపార్వతి కారు డోరు తీసి బాబు అప్పట్లో కొన్ని ఎమ్మెల్యే సీట్లు ఇప్పించుకుని వారి అండతో ఎన్టీఆర్‌పై తిరుగుబాటు చేశారు. అప్పుడే ఆయన ఆత్మ పారిపోయింది. గతంలో సోనియాగాంధీని విమర్శించి, ఇవాళ మోదీని విమర్శిస్తున్నారు. ప్రతి రోజూ ప్రధానిని తిడుతున్న సీఎం మానసిక పరిస్థితి ఏమిటో తెలియట్లేదు' అని చెప్పారు.

వలసదారులకు భారత పౌరసత్వం

బంగ్లా, పాక్, అఫ్ఘాన్ నుంచి వచ్చిన ముస్లింలు మినహా మిగతా వారికి.. కనీసం ఆరేళ్లుగా నివాసం ఉండాలి



త్రిపురలోని ఖుముల్‌వింగ్‌లో పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన

స్తంభించిన 'ఈశాన్యం'!

గువాహటి, జనవరి 8: వివాదాస్పద పౌరసత్వ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈశాన్య రాష్ట్రాల్లో చేపట్టిన బంద్‌తో జనజీవనం స్తంభించింది. ఈ బంద్‌కు ఏజీపీ, కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్, కేఎంఎస్‌ఎస్ మద్దతు తెలిపాయి. బంద్ ప్రభావం అసోంలో తీవ్రంగా కనిపించింది. ఏఏఎస్‌యూ కార్యకర్తలు, ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. జాతీయ హైవేలను దిగ్బంధించారు. చాలా ప్రాంతాల్లో వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. రైలు పట్టాలపై బైఠాయించారు. డిబ్రూగఢ్‌లో సీఎం సర్బానంద సోనోవాల్ ఇంటి వద్ద ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. సీఎంను ఘెరావ్ చేశారు. దాదాపు 100 సంస్థలు బంద్‌కు మద్దతివ్వడంతో ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

- తాజా బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- సెలెక్ట్ కమిటీకి పంపాలన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ, జనవరి 8: బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌కు చెందిన ముస్లిమేతర వలసదారులకు భారత పౌరసత్వం ఇచ్చేందుకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభ ఆమోదించింది. మూడు పొరుగు దేశాల నుంచి వలస వచ్చి ఆరేళ్లుగా భారత్‌లో నివసిస్తున్న హిందువులు, జైనులు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలను ఎటువంటి పత్రాలు లేకున్నా భారత పౌరులుగా గుర్తించడానికి ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం 12 ఏళ్లుగా ఉన్న కాల పరిమితిని 6 ఏళ్లకు కుదించారు. ఈ బిల్లు రాజ్యాంగవిరుద్ధం కాదని, పొరుగు దేశాల్లో బాధలు పడుతున్న మైనారిటీలకు ఆశ్రయం కల్పిస్తుందని హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. ఈ బిల్లు అసోంకు మాత్రమే పరిమితం కాదని, ఆ భారాన్ని యావత్ దేశం పంచుకుంటుందని తెలిపారు.

- ఈ బిల్లు విషయంలో బీజేపీకి మిత్రపక్షాల నుంచే వ్యతిరేకత ఎదురైంది. అసోంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంలో భాగస్వామిగా ఏజీపీ వైదొలిగింది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన శివసేన, జేడీయూ కూడా ఈ బిల్లును వ్యతిరేకించాయి.
- మిజోరాం, మేఘాలయ ప్రభుత్వాలూ ఈ బిల్లును వ్యతిరేకించాయి. ఈశాన్య రాష్ట్రాలు మంగళవారం వరకు బంద్ పాటించాయి.
- ఈ బిల్లును 2016లోనే ప్రవేశపెట్టినా ఆ తర్వాత జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. తాజాగా మంగళవారం ప్రవేశపెట్టారు.
- రాష్ట్రాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నందున సెలెక్ట్ కమిటీకి పంపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

పౌరసత్వ బిల్లును వ్యతిరేకిస్తూ.. అసోం బీజేపీ నేత రాజీనామా

గువాహటి, జనవరి 8: కేంద్రం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ.. అసోం బీజేపీ అధికార ప్రతినిధి మెహిదీ అలం బోరా.. పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేశారు. అసోం భాషకు, సంస్కృతికి ఈ బిల్లు తీవ్ర విఘాతం కలిగిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అసోం ప్రజల లౌకిక వాదాన్ని ఇది దెబ్బతీసే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నానన్నారు. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రంజిత్ కుమార్ దాస్‌కు పంపారు. కాగా, పౌరసత్వ బిల్లును వ్యతిరేకిస్తూ పార్టీని వీడిన తొలి బీజేపీ నేత బోరానే కావడం గమనార్హం.



ఆందోళన చేస్తున్న సీపీఐ మహిళా సంఘం ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ కార్యకర్తలు

మహిళా బిల్లును వెంటనే ప్రవేశపెట్టండి

- సీపీఐ అనుబంధ ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 8: మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సీపీఐ అనుబంధ మహిళా సంఘం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం 24 రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టింది. ఢిల్లీలోని పార్లమెంటు భవనం ఎదుట ధర్నాకు దిగింది. దీంతో.. పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి అన్నిరాజా మాట్లాడుతూ.. 'ఈ అంశంపై ప్రధాని మోదీని కలిస్తే.. జనగణనను సాకుగా చూపుతున్నారు. జనగణన కాకుండా ఎన్ని బిల్లులను ప్రవేశపెట్టడం లేదు? మహిళా బిల్లుపై కేంద్రం ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది' అని విమర్శించారు.




విశిష్టాద్వైత మతాన్ని వ్యాప్తిలోకి తెచ్చిన యతి ఆయన.. వ్యక్తిగత శ్రేయస్సు కన్నా సమాజ శ్రేయస్సే ముఖ్యమని చాటిచెప్పిన ఆరాధ్యుడు.. రామానుజాచార్యుడు! ఆ మహానుభావుడి సహస్రాబ్ది వేడుకల్లో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. సువర్ణ శోభిత రూపంలో 150 కిలోల పసిడితో రూపొందించిన రామానుజులవారి ప్రతిమ సిద్ధమవుతోంది. ఈ విగ్రహాన్ని 216 అడుగుల ఎత్తైన రామానుజ విగ్రహం కింది భాగంలో ఉండే హాలులో ప్రతిష్టిస్తారు. ఈ విగ్రహాన్ని చైనా నిపుణులు హైదరాబాద్‌లోని త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో అత్యాధునిక పరిజ్ఞానంతో తయారు చేస్తున్నారు. విగ్రహ తయారీకి సంబంధించిన విషయాలను ప్రాజెక్టు ప్రధాన శిల్పి డీఎన్‌వీ ప్రసాద్ 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేకంగా వివరించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. రామానుజాచార్యులవారి పసిడి ప్రతిమ ఎత్తు 5 అడుగుల 3 అంగుళాలు. విగ్రహం కింద మూడు అడుగుల పీఠం ఉంటుంది. 1800 కిలోల రాగితో చేసిన రామానుజ విగ్రహానికి రెండు మిల్లీమీటర్ల సాంద్రత ఉన్న బంగారు తొడుగును అమరుస్తారు.

స్ఫూర్తి దాతకు బంగారు నివాళి







150 కిలోల పసిడి రామానుజ విగ్రహం.. చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలో తయారీ.. చరిత్రలో తొలిసారి.. హైదరాబాద్‌కు మరో ఆకర్షణ

'విగ్రహ నమూనాను చైనాలో రూపొందించాం. రామానుజ విగ్రహం నమూనానుప్లాస్టిక్‌తో త్రీడీ ప్రింటింగ్ చేయటం తొలి దశ. అలా చేసిన ప్లాస్టిక్ విగ్రహంపై మైనం పూత పూసి కళ్లు, ముక్కు, చెవులు మొదలైనవి జాగ్రత్తగా తీర్చిదిద్ది ఆశ్రమానికి తీసుకువచ్చాం. విగ్రహ నమూనాకు రాగి విగ్రహాన్ని తయారు చేసే పద్ధతినే అవలంభించాం' అని రామానుజ విగ్రహ ప్రాజెక్టు ప్రధాన శిల్పి ప్రసాద్ చెప్పారు. ఆ త్రీడీ నమూనాలతో చైనాకు చెందిన నిపుణులు 2 మిల్లీమీటర్ల సాంద్రతతో బంగారు తొడుగు తయారుచేస్తున్నారని, ఈ తొడుగును అత్యాధునిక సాంకేతికతతో రాగి విగ్రహానికి అమర్చి, పాలిష్ చేస్తారని వివరించారు. ఈ విగ్రహం కనీసం వెయ్యేళ్ల వరకు చెక్కు చెదరకుండా ఉంటుందని అంచనా వేస్తున్నామన్నారు. విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేసి రోజూ ఆరాధన చేయటానికి, శుద్ధ జలాలతో అభిషేకాలు చేయటానికి చిన్న జీయర్ స్వామి ప్రణాళిక రూపొందిస్తున్నారని, నిత్యం ఆరాధనలు అందుకున్నా ఏ మాత్రం జిలుగు తగ్గకుండా ఉండేలా దీనిని రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.

భక్తులు ఇచ్చిన బంగారంతోనే..

విగ్రహం మొత్తం పూర్తి కావడానికి దాదాపు 150 కిలోల బంగారం పడుతుందని అంచనా వేస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. స్వామికి భక్తులు ఇచ్చిన బంగారంతోనే విగ్రహాన్ని చేస్తున్నామని, ఇప్పటికి బంగారాన్ని శుద్ధిచేసే ప్రక్రియ పూర్తయ్యిందని చెప్పారు. వచ్చే నెల మొదటి వారానికి విగ్రహనిర్మాణం పూర్తవుతుందని భావిస్తున్నామని, హైదరాబాద్‌కు వచ్చే భక్తులందరికీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆయన వెల్లడించారు.


- స్పెషల్ డెస్క్

రామానుజులవారి పసిడి విగ్రహం చేతిలోని త్రిదండం 11 అంగుళాలు ఉంటుంది. కింది భాగంలో తొమ్మిది అంగుళాల బంగారు కమలం ఉంటుంది. ఈ మొత్తం విగ్రహాన్ని మూడు అడుగుల పీఠంపై అమర్చుతారు.

అద్దంలా మెరిసే ఈ బంగారు విగ్రహానికి లండన్‌కు చెందిన కెల్విన్ అనే అంతర్జాతీయ కంపెనీ లైటింగ్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ విగ్రహాన్ని ఎనిమిది వైపులా అందమైన శిల్పాకృతులున్న గర్భాలయంలో ప్రతిష్ఠిస్తారు.

గర్భాలయంలో ఒక విగ్రహాన్ని ఎక్కడ ప్రతిష్టించాలనే విషయాన్ని శిల్పశాస్త్రం కచ్చితంగా చెప్పింది. ఒక పద్ధతిలో గర్భాలయాన్ని పది భాగాలుగా విభజించి మొదటి (మధ్యభాగం)లో శివుడిని.. ఆ తర్వాత భాగంలో బ్రహ్మదేవుడిని.. ఆ తర్వాత విష్ణువును ప్రతిష్ఠిస్తారు. స్వయం వ్యక్తం కాని దేవాలయాల్లో (అంటే ఆలయాన్ని నిర్మించి దానిలో విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేయటం) గర్భాలయాన్ని ఏడు భాగాలుగా విభజిస్తారు. దీనిలో బ్రహ్మపదంలో శివుడిని మాత్రమే ప్రతిష్ఠిస్తారు. దైవికపదంలో విష్ణువును ప్రతిష్ఠిస్తారు. ఆ తర్వాత మానుష పదంలో ఆచార్యులను ప్రతిష్ఠిస్తారు. బంగారు రామానుజ విగ్రహాన్ని దైవిక, మానుష పదాల మధ్యలో ప్రతిష్ఠించాలని యోచిస్తున్నారు.





డైనోసార్లను కనుగొన్నది బ్రహ్మే!

▸▸ పంజాబ్ వర్సిటీ భూవిజ్ఞాన శాస్త్రవేత్త సంచలన వ్యాఖ్య

భూమ్మీద ఒకప్పుడు డైనోసార్లు తిరుగాడాయని తొలిసారి కనుగొన్నదెవరు? వాటి గురించి తొలినాళ్లలో పరిశోధనలు చేసిందెవరు? పాశ్చాత్యులని ప్రపంచం మొత్తానికీ తెలుసు. కానీ, పంజాబ్ వర్సిటీకి చెందిన భూవిజ్ఞాన శాస్త్రవేత్త అశు ఖోస్లా మాత్రం.. భూమ్మీద డైనోసార్లు మనుగడ సాగిస్తున్నాయని ప్రపంచంలో అందరికంటే ముందు కనిపెట్టింది బ్రహ్మ దేవుడేనని తెలిపారు. దానికి సంబంధించిన ప్రస్తావన వేదాల్లోనూ ఉందని ఆయన బల్లగుద్ది మరీ చెబుతున్నారు. 'సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడికి తెలియనిదేదీ లేదు. డైనోసార్ల ఉనికి గురించి ఆయనకు పూర్తిగా తెలుసు. వాటి గురించి బ్రహ్మ దేవుడు వేదాల్లో కూడా ప్రస్తావించాడు' అని ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రాజాసారస్ జాతి రాక్షసబల్లులు పుట్టింది భారత్‌లోనేనని పేర్కొన్నారు. అంతేకాదు.. డైనోసార్ అన్న పదం సంస్కృతం నుంచే పుట్టిందని.. డైనో అంటే భీకరం అని, సార్ అంటే బల్లి అని.. రాక్షస జాతికి చెందిందని అని వివరించారు.

విదేశీ పుంజులూ రె'ఢీ'!

సంక్రాంతి పండగ వేళ.. నాణ్యమైన పుంజులను బరిలోకి దింపేందుకు పందేళ్ల రాయుళ్లు పోటాపోటీగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పేరు చెప్పడానికి ఇష్టపడని.. గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఔత్సాహికుడైతే ఏకంగా ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్ నుంచి రూ.లక్ష చొప్పున వెచ్చించి రెండు పుంజులను తీసుకొచ్చారు. మటన్ కీమా, బాదంపప్పుతో ఆహారం ఇవ్వడానికే ఒక్కో పుంజుకు రోజుకు 500 ఖర్చవుతుందని చెప్పారు. వీటి చూపు చురుగ్గా ఉంటుందని, బరిలో మెరుపు వేగంతో కదిలి ప్రత్యర్థిపై దాడి చేస్తాయని ఆయన చెప్పారు. ఎగిరి ప్రత్యర్థి కోడిపై దాడి చేయడం వీటి ప్రత్యేకత అని వివరించారు.

థాయ్‌లాండ్ నుంచి తెప్పించిన కోడి



ఆస్ట్రేలియా నుంచి వచ్చిన కోడి

రుధిర చంద్రుడు

▸▸ 21న సంపూర్ణ చంద్రగ్రహణం

▸▸ భారత్‌లో మాత్రం కనిపించని సూపర్ బ్లడ్ వూల్ఫ్ మూన్



సూపర్ బ్లడ్ వూల్ఫ్ మూన్.. సంపూర్ణ రక్తచంద్రగ్రహణం.. జనవరి 21న కనువిందు చేయనుంది! మన భారతదేశంలో కనిపించదుగానీ.. భారత కాలమానం ప్రకారం ఆ రోజు ఉదయం 10.11 గంటలకు ప్రారంభమై 62 నిమిషాలపాటు గ్రహణం కొనసాగనుంది. తూర్పు ఆఫ్రికా, తూర్పు యూరప్ దేశాల్లో పాక్షికంగా.. అమెరికా, గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్, పశ్చిమ యూరప్, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో పూర్తిగా కనిపించనుంది.

సూపర్ బ్లడ్ వూల్ఫ్ మూన్ అంటే..

భూమి చుట్టూ పరిభ్రమించే కక్ష్యలో అతి దగ్గరి బిందువు వద్దకు వచ్చినప్పుడు చంద్రుడు మామూలు కన్నా పెద్దగా కనిపిస్తాడు. ఆ సమయంలో జాబిల్లిని 'సూపర్‌మూన్'గా వ్యవహరిస్తారు. ఇక బ్లడ్‌మూన్ అంటే.. గ్రహణం సమయంలో సూర్యకిరణాలు భూమి వంపుల మీదుగా చందమామపైకి ప్రసరిస్తాయి. దీనివల్ల ఎక్కువ తరంగదైర్ఘ్యం గల ఎర్రటి కిరణాలు మాత్రమే చంద్రుడిని చేరి ఎర్రగా కనిపిస్తాడు. కాబట్టి బ్లడ్‌మూన్. ఇక వూల్ఫ్ మూన్ అంటే.. అమెరికాలో ఈ సమయంలో పౌర్ణమి సమయానికి తోడేళ్ల సంచారం, వాటి అరుపులు ఎక్కువగా ఉండడం వల్ల స్థానికులు దీన్ని వూల్ఫ్ మూన్‌గా వ్యవహరిస్తారు. ఇలాంటి గ్రహణం మళ్లీ 2021 మే 26న వస్తుంది.

ట్రాన్స్‌జెండర్‌కు కాంగ్రెస్ ఉన్నతపదవి



కాంగ్రెస్‌పార్టీ చరిత్రలోనే తొలిసారి.. ఒక ట్రాన్స్‌జెండర్‌కు పార్టీలో ఉన్నత పదవి కట్టబెట్టింది. తమిళనాడుకు చెందిన ప్రముఖ ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్త అప్సరారెడ్డిని 'మహిళా కాంగ్రెస్' నేషనల్ జనరల్ సెక్రటరీగా నియమించింది. పూర్వాశ్రమంలో పరిశోధనాత్మక జర్నలిస్టు అయిన అప్సరారెడ్డి.. 2016 మేలో అన్నాడీఎంకే పార్టీలో చేరారు. జయలలిత మరణం తర్వాత శశికళ వర్గంవైపు మొగ్గుచూపారు. అన్నాడీఎంకేలో చేరకముందు ఆమె కొద్దికాలంపాటు బీజేపీలో ఉన్నారు. అయితే, ఆ పార్టీ కేవలం ప్రచారం కోసమే తన ఫొటోను వాడుకోవడం నచ్చక బీజేపీ నుంచి బయటికొచ్చినట్టు అప్సరారెడ్డి చెబుతారు. కాగా, దేశంలో ఏ పార్టీ అయినా ఒక ట్రాన్స్‌జెండర్‌ను.. మహిళా విభాగంలో ఈస్థాయి పదవిలో నియమించడం ఇదే తొలిసారి.

81వ ఏట పీహెచ్‌డీ

▸▸ మాజీ ఎంపీ నారాయణ్ సాహు హాస్టల్ చదువు



ఆయన మాజీ ఎంపీ.. రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తి.. రాజకీయాల్లోనే కొనసాగి ఉంటే ఇప్పుడు గొప్ప స్థాయిలో ఉండేవారు.. తోటి నాయకుల్లాగే దర్జాగా జీవించేవారు.. కానీ, ఆయనకు ఆ జీవితంపై విరక్తి పుట్టింది. రాజకీయాలు తనలోని విలువల్ని కాలరాస్తున్నాయని భావించి.. వాటిని ఛీకొట్టి విద్యార్థి జీవితాన్ని ఎంచుకున్నారు. 81వ ఏట పీహెచ్‌డీ చేస్తూ.. చదువుకు వయసు అడ్డు కాదని నిరూపిస్తున్నారు. ఆయనే.. ఒడిసాకు చెందిన మాజీ ఎంపీ నారాయణ్ సాహు. కాలేజీ హాస్టల్‌లో ఉంటూ.. అక్కడే తింటూ అతి సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. 1963లో రావెన్‌షా యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో డిగ్రీ పట్టా పొందిన నారాయణ్.. పల్లాహారా నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980లో దేవగఢ్ నుంచి ఎంపీగా గెలిచారు. అయితే, తనలో విలువలు తగ్గిపోతున్నాయని, విద్యార్థి జీవితంతోనే వాటిని తిరిగి సాధించుకోగలనని భావించిన ఆయన.. 2009లో ఉత్కల్ యూనివర్సిటీలో పీజీ అడ్మిషన్ తీసుకున్నారు. 2011లో పీజీ పూర్తి చేసి, 2012లో తత్వశాస్త్రంలో ఎంఫిల్ చేశారు. ఆ వర్సిటీలోనే పీహెచ్‌డీ అడ్మిషన్ సాధించారు. 'మొదట్లో రాజకీయాలు బాగా నచ్చేవి. తర్వాత వాటిలో తప్పులతో విసిగిపోయా. రాజకీయాల్లోంచి బయటికి రావాలని నిర్ణయించుకొన్నా. విద్యార్థిగా మారిపోయా. యూనివర్సిటీలో అడ్మిషన్ దక్కిన రోజు నా జీవితంలోనే అత్యంత సంతోషకరమైనది' అంటారాయన. ప్రస్తుతం కాలేజీ హాస్టల్‌లోని ఓ గదిలో ఆయనకు ఓ చిన్న బెడ్ ఉంది. పక్కన టేబుల్‌పై పుస్తకాలు, గోడపై కుటుంబ సభ్యుల ఫొటో మాత్రమే దర్శనమిస్తుంది. వర్సిటీ విద్యార్థులతో నారాయణ్‌కు మంచి బంధం ఉంది. వారి స్నేహితుడిగా, సంరక్షకుడిగా ఉంటున్నారు.



అగస్త్యకూడం వైపు అతివల అడుగు

▸▸ శబరిమల వివాదం రగులుతుండగానే తెరపైకి మరో అంశం

అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై శబరిమల రగులుతుండగానే మరో అంశం తెరపైకి వచ్చింది. కేరళలో స్త్రీలకు ప్రవేశం లేని మరో పుణ్యక్షేత్రం.. అగస్త్యకూడం. 1,868 మీటర్ల ఎత్తున్న ఈ కొండపై ఉన్న అగస్త్యుడి విగ్రహాన్ని అక్కడి కాణి తెగ ప్రజలు పూజిస్తారు. వేల ఏళ్లుగా ఇక్కడికి మహిళలకు ప్రవేశం నిషేధం. అయితే, ఆ అనధికారిక నిబంధనను గత ఏడాది నవంబరు 30న కేరళ హైకోర్టు ఎత్తివేయడంతో కొండపైకి ట్రెక్కింగ్ చేసేందుకు అతివలకు అవకాశం దక్కింది. ఏటా జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే ఈ కొండపై ట్రెక్కింగ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. కోర్టు తీర్పుతో కేరళ రాష్ట్ర అటవీ శాఖ మహిళలకు కూడా అనుమతి ఇవ్వడంతో త్వరలోనే ఈ కొండపై మహిళలు అడుగు పెట్టే అవకాశం ఉంది. అయితే, హైకోర్టు తీర్పుపై కాణి తెగ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేల ఏళ్ల నాటి తమ సంప్రదాయాలు, ఆచారాలు మంట కలిసిపోతాయని ఆవేదన చెందుతున్నారు. తమ తెగ మహిళలు కూడా అగస్త్యుడి విగ్రహం వద్దకు వెళ్లరని, తమ నిష్టకు భంగం కలుగుతుందని వాపోతున్నారు. లింగ భేదం లేకుండా తెగ ప్రజలందరం కలిసి సంప్రదాయాల్ని కాపాడాలని త్వరలోనే ధర్నా చేయనున్నట్లు వెల్లడించారు.

రైలు కాదు.. రోబో

▸▸ డ్రైవర్ రహిత రైల్వే వ్యవస్థ అభివృద్ధి.. ప్రపంచంలోనే అతిపెద్ద రోబోగా రికార్డు

రైలుకు ఒక ఇంజిన్.. పది, పన్నెండు బోగీలు.. దానికో డ్రైవర్. క్రాసింగ్‌ల వద్ద రైలును నెమ్మదిగా పోనివ్వాలి.. సందర్భాన్ని బట్టి వేగంలో మార్పులు చేయాలి. డ్రైవర్ ఏ చిన్న తప్పు చేసినా ఘోర ప్రమాదం జరుగుతుంది. అదే డ్రైవర్ లేకపోతే..? రోబోటిక్ వ్యవస్థతో రైలును అభివృద్ధి చేస్తే..? దానంతట అదే వేగంలో మార్పులు, క్రాసింగ్‌ల వద్ద సూచనలను పాటిస్తే..? ఈ కోణంలో ఆలోచించిన ఆస్ట్రేలియా మైనింగ్ కంపెనీ 'రియో టింటో'.. ఆటోహాల్ పేరుతో రోబో రైలును అభివృద్ధి చేసింది. స్వతంత్ర వ్యవస్థను కలిగిన ఆ రోబో రైలు తనంతట తానే లోడింగ్.. అన్‌లోడింగ్ చేసుకుంటుందట. కేవలం 40 గంటల్లోనే 800 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ ఇనుము ధాతువును ఒక చోటు నుంచి వేరొక చోటుకు చేర్చుతుందట. ప్రపంచంలోనే అతిపెద్ద రోబోగా రికార్డు సృష్టించిన ఈ రైల్వే వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రూ.6,600కోట్లు ఖర్చయ్యిందట. పశ్చిమ ఆస్ట్రేలియాలోని 16 ఇనుప ధాతువుల సైట్లను, రెండు పోర్టులతో ఈ రోబో రైలు అనుసంధానమై ఉందని, దీనివల్ల డ్రైవర్ల కొరతను, లెవర్ క్రాసింగ్‌ల వద్ద సమస్యలను అధిగమించామని రియో టింటో మేనేజింగ్ డైరెక్టర్ ఇవాన్ వెల్లా వెల్లడించారు.



ఆంధ్రజ్యోతి

స్పోర్ట్స్

విజయవాడ ● బుధవారం 9 జనవరి 2019

ఐసీసీ సభ్య దేశంగా యూఎస్‌ఏ

దుబాయ్: యూఎస్‌ఏ క్రికెట్ సంఘాన్ని 105వ సభ్య దేశంగా చేర్చుకున్నట్టు ఐసీసీ ప్రకటించింది. ఈ గుర్తింపుతో అమెరికాలో క్రికెట్ అభివృద్ధికి భారీగా నిధులు అందనున్నాయి. అంతేకాకుండా అక్కడ దేశవాళీ, అంతర్జాతీయ మ్యాచ్‌లను నిర్వహించేందుకు అనుమతి కూడా లభిస్తుంది. భవిష్యత్‌లో అమెరికా క్రికెట్ జట్టు కూడా అంతర్జాతీయ వేదికలపై రాణించాలని ఐసీసీ కోరుకుంది.

పీబీఎల్‌లో నేడు

హైదరాబాద్ x ఢిల్లీ (సా. 4 గం)

అవధ x నార్త్ ఈస్ట్రన్ (రా. 7 గం)

స్టార్ స్పోర్ట్స్-1 స్టార్ స్పోర్ట్స్ సెలెక్ట్-1లో

బుమ్రాకు విశ్రాంతి


సిరాజ్

జట్టులోకి మహ్మద్ సిరాజ్

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్

సిడ్నీ: ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో విశేషంగా రాణించిన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. జట్టులో కీలక పేసర్‌గా ఎదిగిన అతడిపై మరింత పని ఒత్తిడి పడకుండా ఆసీస్, న్యూజిలాండ్‌లతో జరిగే వన్డే సిరీస్‌ల నుంచి తప్పించింది. బుమ్రా స్థానంలో హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు చోటు కల్పించారు. 'ఈసారి భారత్‌లో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియా రానుంది. ఆ సిరీస్‌కు తాజాగా ఉంచేందుకే బుమ్రాకు విశ్రాంతి కల్పించాం. అతడి స్థానంలో సిరాజ్ ఆడతాడు. అలాగే కివీస్‌తో జరిగే మూడు టీ20ల సిరీస్ కోసం సిద్ధార్థ్ కౌల్ కూడా జట్టులో చేరతాడు' అని బోర్డు వెల్లడించింది. ఆసీస్‌తో నాలుగు టెస్టుల సిరీస్‌లో 157.1 ఓవర్ల పాటు బౌలింగ్ చేసిన బుమ్రా 21 వికెట్లు తీసి లియాన్‌తో కలిసి టాప్‌లో ఉన్నాడు. ఇక సిరాజ్ తన చివరి రంజీ మ్యాచ్‌లో పంజాబ్‌పై ఏడు వికెట్లు తీశాడు. ఈనెల 12 నుంచి ఆసీస్‌తో మూడు వన్డేల సిరీస్ ఆరంభం కానుండగా 23 నుంచి కివీస్‌తో ఐదు వన్డేల సిరీస్ జరుగుతుంది.


బుమ్రా

విరాట్ సేనకు బీసీసీఐ నజరానా

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించిన టీమిండియాకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. భారత జట్టు సభ్యులతో పాటు కోచ్‌లు, సహాయ సిబ్బందికి రివార్డులు ఇవ్వనున్నట్టు మంగళవారం పేర్కొంది. టెస్టు జట్టులో ఉన్న ప్రతి ఆటగాడికి రూ. 15 లక్షల చొప్పున రివార్డు ఇవ్వాలని నిర్ణయించింది. అంటే, ఒక్కో మ్యాచ్‌కు ఫీజు కింద వారికి చెల్లిస్తున్న రూ. 15 లక్షలతో పాటు అంతేమొత్తం బోనస్‌గా రానుంది. ఇక, రిజర్వ్ ఆటగాళ్లకు రూ. 7.5 లక్షల చొప్పున, కోచ్‌లకు ప్రోత్సాహకం కింద రూ. 25 లక్షల చొప్పున ఇవ్వనుంది. సహాయ సిబ్బందికి కూడా ఫీజుకు సమానంగా బోనస్ ఉంటుందని బోర్డు తెలిపింది.



పుజారా @ 3

● పంత్ 21 స్థానాలు ముందుకు
● ఐసీసీ ర్యాంకింగ్స్

దుబాయ్: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో పరుగుల వరద పారించిన చటేశ్వర్ పుజారా మూడో ర్యాంక్‌కు ఎగబాకాడు. మంగళవారం ఐసీసీ విడుదల చేసిన తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో బ్యాట్స్‌మెన్ జాబితాలో పుజారా ఒక స్థానం ఎగబాకి మూడో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ 21 స్థానాలు ఎగబాకి 17వ ర్యాంక్‌లో నిలిచాడు. ఈ క్రమంలో టెస్టుల్లో వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్‌గా ధోనీ కెరీర్ బెస్ట్ 19వ ర్యాంక్‌ను పంత్ అధిగమించగా.. 1973 జనవరిలో మాజీ కీపర్ ఫరూక్ ఇంజినీర్ సాధించిన ర్యాంక్‌ను సమం చేశాడు. కాగా, విరాట్ కోహ్లీ టాప్ ర్యాంక్‌లోనే కొనసాగుతున్నాడు. జడేజా 57వ, ఓపెనర్ మయాంక్ అగర్వాల్ ఐదు స్థానాలు మెరుగుపరచుకుని 62వ ర్యాంకుల్లో నిలిచారు. ఇక బౌలర్ల విభాగంలో జడేజా 5వ ర్యాంక్‌కు ఎగబాకగా.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఏడు ర్యాంక్‌లు మెరుగుపరచుకుని 45వ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. అశ్విన్ 9వ ర్యాంక్‌లో ఉన్నాడు. పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా 16వ ర్యాంక్‌లో కొనసాగగా.. షమి 22వ స్థానం దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా రెండో ర్యాంక్‌కు ఎగబాకాడు. టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ అగ్రస్థానంలోనే కొనసాగుతోంది.



విరుష్క.. విక్టరీ కేక్!

టీమిండియా చిరస్మరణీయ విజయం నేపథ్యంలో కోహ్లీ, అనుష్క కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.



ఆ అవకాశం దక్కివుంటే..

● ఎంతో ఆనందపడేవాణ్ణి ● ట్రోఫీ బహూకరణపై గవాస్కర్

ముంబై: ఆస్ట్రేలియాపై అత్యద్భుత విజయం సాధించిన భారత క్రికెట్ జట్టుకు ట్రోఫీని అందజేసే అవకాశం లభించివుంటే ఎంతో గర్వపడేవాడినని సునీల్ గవాస్కర్ అన్నాడు. 'కోహ్లీ సేన చరిత్రాత్మక విజయం సాధించిన ఆ సందర్భంలో నా కళ్లు చెమర్చాయి. భారత్‌కు ట్రోఫీని అందించే అరుదైన అవకాశం లభించివుంటే ఎంతో ఆనందపడేవాడిని' అని సన్నీ చెప్పాడు. 'కనీసం సిడ్నీ వెళ్లివుంటే నా స్నేహితుడు అలెన్ బోర్డర్‌ను కలిసివుండేవాడి'నని అన్నాడు. కాగా ట్రోఫీ బహూకరణ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వాకం వల్ల గవాస్కర్‌కు ఆహ్వానం అందలేదు. ఆహ్వానం పంపించామని క్రికెట్ ఆస్ట్రేలియా చెబుతుండగా, తనకు అందలేదని సన్నీ అన్నాడు. దీంతో ఈ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని బోర్డర్ ఒక్కడే బహూకరించాల్సివచ్చింది.



పుల్లెల గాయత్రికి టైటిల్

జైపూర్: ఆలిండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పుల్లెల గాయత్రి గోపీచంద్ అండర్-19 మహిళల సింగిల్స్ చాంపియన్‌గా నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్లో టాప్‌సీడ్ గాయత్రి 22-20, 21-10తో సామియా ఫరూఖిని ఓడించి టైటిల్ అందుకుంది.

కివీస్ క్లీన్‌స్వీప్

నెల్సన్: సొంతగడ్డపై శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్ క్లీన్‌స్వీప్ చేసింది. రాస్ టేలర్ (137), హెన్రీ నికోల్స్ (124 నాటౌట్) సెంచరీలతో విజృంభించడంతో.. ఆఖరి, మూడో వన్డేలో కివీస్ 115 పరుగులతో ఘన విజయం సాధించింది. దీంతో 3-0తో సిరీస్ కైవసం చేసుకుంది. తొలుత టేలర్, నికోల్స్ శతక ప్రదర్శనతో కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 364 పరుగులు చేసింది. కెప్టెన్ విలియమ్సన్ (55) అర్ధ సెంచరీ చేశాడు. మలింగకు 3 వికెట్లు దక్కాయి. భారీ లక్ష్య ఛేదనలో.. లంక 41.4 ఓవర్లలో 249 పరుగులకే ఆలౌటైంది. తిసార పెరీర (80) టాప్ స్కోరర్. ఫెర్గూసన్ 4, సోధీ 3 వికెట్లు తీశారు. టేలర్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

సచిన్, కోహ్లీని దాటిన టేలర్: రాస్ టేలర్ వరుసగా ఆరోసారి 50ప్లస్ స్కోరు సాధించి సచిన్, కోహ్లీలను దాటేశాడు. సచిన్ 1994లో, కోహ్లీ 2012లో ఐదు వరుస మ్యాచ్‌ల్లో ఈ ఘనత సాధించారు. వరుసగా 9 ఫిఫ్టీ ప్లస్ స్కోర్లతో ప్రపంచ రికార్డు జావేద్ మియాందాద్ పేరిట ఉంది. అలాగే గ్రీనిడ్జ్, మార్క్‌వా, మహ్మద్ యూసుఫ్, విలియమ్సన్, ఆండ్రూ జోన్స్ ఆరేసి సార్లు ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు చేశారు.

భారత్‌లోనే ఐపీఎల్



మార్చి 23న ప్రారంభం ● స్పష్టం చేసిన బీసీసీఐ

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-12వ సీజన్ ఎక్కడ జరుగుతుందనే ఉత్కంఠకు తెర పడింది. ఎప్పటిలాగే ఈ మెగా లీగ్‌ను భారత్‌లోనే నిర్వహిస్తామని బీసీసీఐ వెల్లడించింది. ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉండగా భద్రతాపరమైన సమస్యలు ఏర్పడతాయనే కారణంతో లీగ్‌ను విదేశాలకు తరలిస్తారని ఇప్పటిదాకా కథనాలు వినిపించాయి. అయితే ఇప్పుడే తాజా ప్రకటనతో ఐపీఎల్ ఇక్కడే అని స్పష్టమైంది. అయితే ఆరంభ తేదీని మార్చి 29 కాకుండా 23కి మార్చారు. లీగ్ వేదికలు, షెడ్యూల్‌పై చర్చించేందుకు మంగళవారం క్రికెట్ పాలక కమిటీ (సీఓఏ) చైర్మన్ వినోద్ రాయ్, సభ్యురాలు డయానా ఎడుల్జీ సమావేశమయ్యారు. అయితే పూర్తిస్థాయి షెడ్యూల్‌ను ప్రకటించేందుకు మరికొంత సమయం తీసుకోనున్నారు. ఫిబ్రవరి ఆరంభంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు 8 ఫ్రాంచైజీల సొంత మైదానాలకు తోడు నాలుగు నుంచి ఆరు స్టేడియాలను బ్యాకప్‌గా ఎంపిక చేశారు. జాతీయ ఎన్నికల కమిటీ లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించాక వీలును బట్టి ఈ స్టేడియాలను ఉపయోగించుకోనున్నారు. 'ప్రధాన స్టేడియాలతో పాటు అవసరమైతే మ్యాచ్‌లను తరలించేందుకు ప్రత్యామ్నాయ వేదికలను కూడా సిద్ధం చేశాం. ఎన్నికలున్నాయి కాబట్టి పోలింగ్, రీకౌంటింగ్, పీఎం ర్యాలీలు సహజంగానే జరుగుతాయి. ఈసందర్భంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాకప్‌గా ఉంచాం. అయితే కేంద్ర, రాష్ట్రాల అధికారులతో, భద్రతా ఏజెన్సీలతో మాట్లాడాకే వేదికలు, మ్యాచ్‌ల తేదీలతో కూడిన షెడ్యూల్‌ను విడుదల చేస్తాం' అని వినోద్ రాయ్ పేర్కొన్నారు.

గతంలో రెండుసార్లు తరలింపు

తొలిసారి (2008లో) ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన మరుసటి ఏడాదే ఈ లీగ్‌ను విదేశాల్లో జరపాల్సి వచ్చింది. 2009లో ఇలాగే సార్వత్రిక ఎన్నికలు రావడంతో మ్యాచ్‌లకు భద్రత కల్పించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో దక్షిణాఫ్రికాలో ఆడించారు. ఇదే కారణంతో 2014లో యూఏఈలో కొన్ని మ్యాచ్‌లను జరిపారు. అంతేకాకుండా ఈసారి లీగ్‌కు వన్డే ప్రపంచకప్ నుంచి కూడా పోటీ ఎదురవుతోంది. మామూలుగానైతే ఐపీఎల్ ఏప్రిల్ తొలి వారంలో ఆరంభమై మే చివరి వారంలో ముగుస్తుంది. కానీ ఇంగ్లండ్‌లో వరల్డ్‌కప్ మే 30 నుంచి జూలై 14 వరకు జరుగుతుంది. జస్టిస్ లోధా కమిటీ ప్రతిపాదనల ప్రకారం ఐపీఎల్‌కు ఏదైనా అంతర్జాతీయ టోర్నీకి మధ్య 15 రోజుల గ్యాప్ ఉండాలి. ఈ దెబ్బకు లీగ్ షెడ్యూల్‌ను మార్చాల్సి వచ్చింది. మార్చి 23న ఆరంభమై మే రెండో వారంలో ఐపీఎల్ ముగియనుంది.

ఫైనల్ ఎప్పుడు?

ఐపీఎల్ ఆరంభ తేదీని ప్రకటించినా ముగింపు ఎప్పుడనేది బోర్డు వెల్లడించలేదు. కానీ మే 12 నుంచి 15 మధ్యలో ఉండే చాన్సుంది. సంప్రదాయం ప్రకారం డిఫెండింగ్ చాంపియన్‌కు ఆరంభ, ముగింపు మ్యాచ్‌ల హక్కులు ఉంటాయి. కాబట్టి చెన్నైలో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలిశాక ఈ తేదీపై స్పష్టత వస్తుంది.

'ఆరే'సిన గిరినాథ్

మధ్యప్రదేశ్ 91 ఆలౌట్

ఇండోర్: ఆంధ్ర-మధ్యప్రదేశ్ మధ్య జరుగుతున్న రంజీ రసవత్తరంగా సాగుతోంది. పర్యాటక జట్టును తక్కువ స్కోరుకే ఆలౌట్ చేశామన్న మధ్యప్రదేశ్ ఆనందాన్ని మీడియం పేసర్ గిరినాథ్ రెడ్డి దూరం చేశాడు. గిరినాథ్ (6/29) దెబ్బకు ఎంపీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 91 పరుగులకే కుప్పకూలింది. ఎన్వీ ఓఝా (30) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 24/3తో రెండోరోజైన మంగళవారం ఆటను కొనసాగించిన మధ్యప్రదేశ్ 67 పరుగులు జత చేసి మిగిలిన 7 వికెట్లను కోల్పోయింది. అనంతరం ఆంధ్ర జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసేసరికి 64 ఓవర్లలో 7 వికెట్లకు 198 పరుగులు చేసింది. దీంతో పర్యాటక జట్టుకు 239 పరుగుల ఆధిక్యం లభించింది. క్రీజులో కర్ణ్ షిండే (45), శశికాంత్ (8) ఉన్నారు. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకు ఆలౌటైంది.


గిరినాథ్ (6/29)

వెల్‌డన్ టీమిండియా


ఇమ్రాన్ ఖాన్

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించిన భారత్‌ను పాకిస్థాన్ ప్రధాని, మాజీ క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ అభినందించారు. 'ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచిన తొలి ఉపఖండ జట్టుగా నిలిచినందుకు కోహ్లీ, టీమిండియాకు శుభాకాంక్షలు' అని ఇమ్రాన్ ట్వీట్ చేశారు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత క్లిష్ట పర్యటనల్లో ఒకటైన ఆసీస్‌లో టెస్టు సిరీస్ విజేతగా నిలిచిన కోహ్లీ సేనకు పాక్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ కూడా శుభాకాంక్షలు తెలిపాడు.


రిచర్డ్స్

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా గడ్డపై చిరస్మరణీయ ప్రదర్శన చేసిన భారత జట్టుపై వెస్టిండీస్ బ్యాటింగ్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్ ప్రశంసలు కురిపించాడు. 'ఈ శుభ సందర్భంలో కోహ్లీ, భారత జట్టును అభినందిస్తున్నా. ఆసీస్ టూర్ ఎప్పుడూ కఠినమే. కానీ, మీరు విజయాన్ని రుచి చూశార'ని రిచర్డ్స్ తన వీడియో సందేశంలో చెప్పాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన చటేశ్వర్ పుజారాను ప్రత్యేకంగా అభినందించాడు.



విశాఖపట్నంలో మంగళవారం జరిగిన టీ10 క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమం సందర్భంగా సన్మానం అందుకుంటున్న టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్

సెమీస్ రేస్‌లో బెంగళూరు

● పీబీఎల్‌లో ముంబైపై విజయం


శ్రీకాంత్

బెంగళూరు: కిడాంబి శ్రీకాంత్ జైత్రయాత్ర కొనసాగడంతో.. ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్‌లో బెంగళూరు ర్యాప్టర్స్ సెమీస్ రేస్‌లో నిలిచింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 5-0తో ముంబై రాకెట్స్‌ను చిత్తుగా ఓడించింది. ఈ విజయంతో ర్యాప్టర్స్ మొత్తం 18 పాయింట్లతో టాప్-4 కు చేరుకుంది. చెన్నై స్మాషర్స్, బెంగళూరు మధ్య జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్ సెమీస్ బెర్త్‌ను ఖరారు చేయనుంది. పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్ 15-14, 15-13తో ఆండ్రెస్ యాంటన్‌సెన్‌పై నెగ్గి 4-0తో ర్యాప్టర్స్ విజయాన్ని ఖరారు చేశాడు. అంతకు ముందు మహిళల సింగిల్స్‌ను బెంగళూరు ట్రంప్‌గా ఎంచుకోగా.. టి ర్యాంగ్ వు 15-4, 11-15, 15-7తో శ్రేయాన్సీపై నెగ్గి రెండు పాయింట్లు అందించింది. పురుషుల డబుల్స్‌లో అహ్‌సాన్-సెథియవాన్ జోడీ 15-11, 15-11తో కిమ్ జి జుంగ్-లి యంగ్ డేపై గెలిచి ర్యాప్టర్స్‌ను 3-0 ఆధిక్యంలో నిలిపింది. మరో పురుషుల సింగిల్స్‌లో బెంగళూరు ప్లేయర్ సాయి ప్రణీత్ 12-15, 15-5, 15-13తో సమీర్ వర్మపై గెలిచాడు. దీన్ని ముంబై ట్రంప్‌గా ఎంచుకోవడంతో పాయింట్ కోత పడింది. చివరగా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో కిమ్ జి జుంగ్-జెబేదియా బార్నాడ్జ్ జోడీ 15-14, 15-13తో లారెన్ స్మిత్-మార్కస్ ఎల్లీస్‌పై గెలిచి రాకెట్స్‌కు ఒక పాయింట్ అందించినా.. ట్రంప్ మ్యాచ్‌లో ఓడడంతో అది కూడా పోయింది.

ఆసీస్ ఆట పాతాళానికి!

90వ దశకం చివర్లో.. 2000వ దశకంలో క్రికెట్‌ను రెగ్యులర్‌గా చూసిన అభిమానులకు ఆస్ట్రేలియా జట్టు ప్రాభవం గుర్తుండే ఉంటుంది. అప్పట్లో ప్రపంచ క్రికెట్‌పై వారి గుత్తాధిపత్యానికి అన్ని జట్లు దాసోహమన్నాయి. బ్యాటింగ్.. బౌలింగ్.. ఫీల్డింగ్ ఒకటేమిటి అన్ని విభాగాల్లోనూ వారు తురుపుముక్కలే. ఆ జట్టు ఆటకు ముగ్ధుడవని క్రికెట్ ప్రేమికుడు లేడనడంలో అతిశయోక్తి లేదు. ఆ తర్వాత కూడా ఫర్వాలేదు కానీ.. గత ఏడాదికాలంగా ఆసీస్ ఆట పూర్తిగా గతి తప్పుతోంది. బాల్ టాంపరింగ్ ఉదంతంతో స్టార్ ఆటగాళ్లు దూరమవడం.. తాజాగా భారత్ చేతిలో చావుదెబ్బ ఆ జట్టు ఆత్మస్థయిర్యాన్ని పూర్తిగా దెబ్బతీసింది.

(ఆంధ్రజ్యోతి క్రీడావిభాగం)

ప్రపంచ క్రికెట్‌లో సూపర్ పవర్‌గా వెలిగిన ఆస్ట్రేలియా ఇలాంటి పరిస్థితిలో ఉండడం ఆశ్చర్యకరమే. మార్క్ టేలర్, స్టీవ్ వా జమానా నుంచి 2015 వన్డే ప్రపంచకప్ గెలుచుకునే దాకా వారిది అత్యుత్తమ జట్టే. ఆ సమయంలో ఎలాంటి అంతర్జాతీయ టోర్నీ జరిగినా విజేత ఆసీసే అనే అభిప్రాయం వినిపించేది. 1999 నుంచి 2007 వరకు వరుసగా మూడు ప్రపంచకప్‌లు గెలవడమే కాకుండా 2006 నుంచి 2009 వరకు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కూడా ఆస్ట్రేలియా జట్టుదే. డిఫెండింగ్ వరల్డ్ చాంపియన్ కూడా ఈ జట్టే. అందుకే ఇలాంటి పెద్ద టోర్నమెంట్స్ జరిగినపుడు ఇతర దేశ క్రికెట్ జట్లతో పాటు వారి అభిమానులు కూడా ఆశలు వదులుకునేవారు. ఎందుకంటే గెలిచేందుకు ఇతర జట్లకు చాలా తక్కువ అవకాశాలుండేవి. ఈ దండయాత్ర అన్ని ఫార్మాట్లలోనూ.. అన్ని దేశాల్లోనూ సాగింది. దీనికి విరుద్ధంగా ఏ జట్టయినా ఆసీస్‌ను మట్టికరిపిస్తే అదో పెద్ద ఘనతగానే భావించేవారు.

అందరూ దిగ్గజాలే..: అప్పట్లో ఓపెనర్లుగా హేడెన్, లాంగర్ నిలకడైన ఆరంభాలతో అదరగొడితే మిడిలార్డర్‌లో పాంటింగ్, స్టీవ్ వా, మార్టిన్ క్రీజులో పాతుకుపోయేవారు. ఆ తర్వాత రోజుల్లో హస్సీ, క్లార్క్ మిడిలార్డర్‌లో మెరుపులు మెరిపించిన వారే. ఇక ప్రపంచంలోనే అత్యుత్తమ వికెట్ కీపర్ గిల్‌క్రిస్ట్ విన్యాసాలను మర్చిపోగలమా! చివర్లో తన డాషింగ్ ఆటతో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించేవాడు. ఇక బౌలింగ్ విభాగంలో మెక్‌గ్రాత్, బ్రెట్ లీ, గిలెస్పీలతో పాటు స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ సుడులు తిరిగే బంతులకు బ్యాట్స్‌మెన్ విలవిల్లాడేవారు. ఆసీస్ ఆధిపత్యానికి వీరందరి సమష్టి రాణింపే కారణం. ఈ కాలంలో అవతలి జట్టు ఎంత బలంగా ఉంది, అక్కడి పరిస్థితులేమిటనే విషయాలు ఆసీస్ అసలు లెక్క చేసేదే కాదు. ఎక్కడికి వెళ్లినా తమదైన శైలిలో ఆడి విజయం సాధించేది.



ప్రభ తగ్గుతోంది..: ఒక్కసారిగా దిగ్గజ ఆటగాళ్లు నిష్క్రమించిన కొద్దీ ఆసీస్ ప్రదర్శనలోనూ మార్పు రాసాగింది. దీనికి తోడు గతేడాది వెలుగు చూసిన బాల్ టాంపరింగ్ ఉదంతం ఆ జట్టును బాగానే కుదిపేసింది. ఒక్కసారిగా వారి ఆట కూడా అధఃపాతాళానికి పడిపోయింది. జట్టుకు ప్రధాన ఆకర్షణగా ఉన్న స్మిత్, వార్నర్‌లపై ఏడాది నిషేధంతో కుప్పకూలింది. దీంతో ఎక్కడికెళ్లినా విజయాలే కనిపించే ఆ జట్టుకు ఇప్పుడు అవి అందకుండా ఊరిస్తున్నాయి. కొత్త కెప్టెన్ పెయిన్ ప్రభావం చూపలేకపోతున్నాడు. ప్రస్తుతం జట్టులో ఖవాజా ఒక్కడే పేరున్న ఆటగాడిగా కనిపిస్తున్నాడు. గత జనవరి నుంచి ఇప్పటిదాకా ఆ జట్టు నుంచి ఒక్క శతకం మాత్రమే రావడం దారుణం. ఇప్పుడు అక్కడి దేశవాళీల్లో ఏ ఒక్క ఆటగాడికి కూడా 40కిపైగా సగటు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమే. 2018లో ఒక్క టెస్టు సిరీస్ కూడా గెలవలేదు. దేశవాళీతో పాటు క్షేత్రస్థాయిలో మార్పులు తీసుకొచ్చి జట్టును పటిష్ట పర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మార్పుతో స్మిత్, వార్నర్ నిషేధం ముగిసి జట్టులోకి వస్తే ఓ గాడిన పడతారేమో..!

ప్రక్షాళన జరగాల్సిందే..

భారత్‌తో దారుణ ఓటమి తర్వాత ఆస్ట్రేలియా జట్టుపై విమర్శలు పెరిగాయి. పూర్తి ప్రక్షాళన జరగాల్సి ఉందని మాజీ స్పిన్నర్ షేన్ వార్న్ అభిప్రాయపడ్డాడు. 'స్మిత్, వార్నర్ జట్టులోకి వస్తే కాస్త ప్రభావం ఉంటుందేమో. కానీ అంతకన్నా ముఖ్యంగా ఆసీస్ క్రికెట్‌లో ప్రక్షాళన జరగాలి. ముఖ్యంగా అండర్-23 వ్యవస్థ బాగాలేదు. ఇందులో మార్పులతో పాటు అకాడమీలో శిక్షణ పెంచాలి' అని వార్న్ సూచించాడు.


వార్న్

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.**



matha • pitha • guru • daivam

FOR INTERNATIONAL STANDARDS COUPLED WITH OUR VALUES

Formally instituted in Tirupati 26 years ago by the versatile actor Dr M. Mohan Babu, Chairman & Visionary, Vidyanikethan inspires every student to develop her/his potential as discipline driven, creative-minded, honest and responsible. In addition to the technological advancement of the Western world, we inculcate our traditional values to those beliefs so as to give a compelling cutting-edge to our students.

BEING ADVANCED IN MULTIPLE WAYS

- Extensive skill development plans
- Training in Fine Arts (Music, Art & Craft, etc.)
- Extra focus on Communication Skills
- Enhancement through Cambridge English
- Time-tested and global teaching methodologies
- Advanced Teacher Training Programmes
- Free lunch facility (for Day Scholars too)
- Fully Wi-Fi enabled campus
- Spacious grounds and extensive Sports Training
- Counselling for young adults
- Career counselling & Guidance

ONE OF THE BEST INTERNATIONAL BOARDING SCHOOLS IN INDIA



Sree Vidyanikethan's boarding facility is of outstanding repute for its seamless features:

- Nutritious & balanced diet (Veg/Non-Veg) planned by reputed Dietician
- Ergonomic furniture from Italy
- Spacious AC dormitories
- Round-the-clock Medical emergency facilities
- Purified drinking water treated with Reverse Osmosis
- Absolute hygienic dining facilities
- Utmost commitment of care and well-being
- 24x7 CCTV surveillance and many more...

Admissions open for 2019 - 2020 from Grades IV to IX & XI
Day scholar & Residential Facility | CBSE & IGCSE Curricula

SREE VIDYANIKETHAN International School

Tirupati
Tirupati Campus Phone : +91 877 3066777
Address : Sree Vidyanikethan International School, Sree Sainath Nagar, Tirupati Andhra Pradesh - 517102

Hyderabad
Hyderabad Campus Phone : +91 9160 999988
Address : Sree Vidyanikethan International School, Sanskruthi Township, Pocharam, Hyderabad, Telangana - 500088

admissions@vidyanikethan.edu | www.vidyanikethan.edu